ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారము, నవంబరు 20, 2007

శా. ప. III స. వాల్యూం -- V నంబరు -- 3

శక సంవత్సరము - 1929, కార్తీకం - 29

## TUESDAY, THE 20th NOVEMBER, 2007

### L.C. III S. VOL-- V No. - 3

29 - Karthik, 1929 - S.E.

#


శాసన పరిషత్తు సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటి ఛైర్మన్ | : | శ్రీ మహమ్మద్ జానీ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి వరద రామారావు |
| | | శ్రీ బి.కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా.(శ్రీమతి)మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి. రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె.బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగోరామ్ |
| | | శ్రీమతి పి.సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి.వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి.సుశీల |

------

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు చర్చలు
# అధికార నివేదిక

## ( శాసన పరిషత్తు )
## (మూడవ సమావేశము : తొమ్మిదవ రోజు )
## మంగళవారము, నవంబరు 20, 2007
## సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది
## ( గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానములో వున్నారు )

&&&&&&&&&&

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. ప్రకటన

ప్రభుత్వ బిల్లులు చర్చకు తీసికొనుట గురించి

3. ప్రభుత్వ తీర్మానము

తెలుగుదేశం పార్టీ సభ్యులను సస్పెండు చేయుటను గురించి

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

5. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

6. ప్రభుత్వ తీర్మానము

1. కెజి బేసిన్‌లో లభ్యమవుతున్న నేచురల్ గ్యాస్‌ను రాష్ట్రావసరాలకు వాడుకోవడం గురించి
2. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు, రైతులకు పంట పండించడానికయ్యే ఖర్చులో 50 శాతం ఎక్కువగా యివ్వవలసిందిగా కోరుతూ.

7. **70** వ నియమం క్రింద అత్యవసర ప్రజా ప్రాముఖ్యము గల అంశము

వరంగల్‌లోని సెంట్రల్ జైలులో ఉన్న పరిస్థితుల గురించి

8. ప్రభుత్వ బిల్లులు

2007, భూసేకరణ (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు
(2007/ఎల్.ఎ.బిల్లు నెం. 29)(శాసనసభ ఆమోదించిన విధముగా)
2007, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య, దంతవైద్య సంస్థల (పాక్షిక స్వయం ప్రతిపత్తి సంస్థలుగా మార్పుచేయుట) బిల్లు (2007/ఎల్.ఎ.బిల్లు నెం.30)
(శాసనసభ ఆమోదించినవిధముగా)
2007, ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు విద్యా సంస్థల నిర్వహణ గ్రాంటు(క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు (2007/ఎల్.ఎ.బిల్లు నెం.32) (శాసనసభ ఆమోదించిన విధముగా)
2007, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థలు దేవాదాయాల (సవరణ) బిల్లు
(2007/ఎల్.ఎ.బిల్లు నెం.7) (శాసనసభ ఆమోదించిన విధముగా)
2007, ఆంధ్రప్రదేశ్ జీతాలు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (మూడవ సవరణ) బిల్లు (2007/ఎల్.ఎ.బిల్లు నెం.31) (శాసనసభ ఆమోదించిన విధముగా)
2007, ఆంధ్రప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయ బిల్లు (2007/ఎల్.ఎ.బిల్లు నెం.23 )
(శాసనసభ ఆమోదించిన విధముగా) (ఆమోదించబడినవి)

9. లఘుచర్చ ( కొనసాగింపు)

జలయజ్ఞం – ఆయకట్టు అభివృద్ధి గురించి

10. శాసన పరిషత్తు మూడవ సమావేశపు గణాంకవివరముల పట్టిక

----------

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానములను గురించి

MR. CHAIRMAN: There are four adjournment motions today. Sri Dadi Veerabhadra Rao garu and others have given the notice of adjournment motion regarding providing remunerative price to the paddy.

(INTERRUPTIONS)

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం): అధ్యక్షా, వరికి గిట్టుబాటుధరను పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా రైతులు రేపు రాష్ట్ర బంద్‌కి పిలుపు ఇవ్వడం జరిగింది. దాని విషయం నేడు ఇక్కడ చర్చించాల్సి ఉంది. మద్దతుధర పెంపు విషయమై, రాత్రి శాసనసభలో చాలా మంది సభ్యులు అక్కడే పడుకొనే పరిస్థితి వచ్చింది. మద్దతు ధర డిక్లేర్ చేయాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి, కేంద్ర ప్రభుత్వం వరికి మద్దతు ధర ఇచ్చే వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ difference of amount ని చెల్లించి, వెయ్యి రూపాయల మద్దతు ధర ఈ సంవత్సరం నుండే వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ విషయమై ప్రభుత్వం ప్రకటన చేయాలి. క్వశ్చన్ అవర్‌ని రద్దు చేసి ఈ విషయమై చర్చించాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: The concerned Minister is replying in the other House.

శ్రీ సి. సీతారాములు(అసెంబ్లి): అధ్యక్షా, అది ముఖ్యమైన విషయ కాబట్టి చర్చించాలని కోరుతున్నాము.

MR. CHAIRMAN: Mr. Dileep Kumar! You have given the notice of adjournment motion regarding the threat to employment of artisans due to corporatization of small and petty business.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, ఈ రిలైన్స్ వారు ప్రపంచంలోనే ధనవంతులు. వీరు ఈనాడు దేశంపై బడి కూరగాయల షాప్స్, మంగలి షాప్స్ పెడుతున్నారు. మన సామాజిక వ్యవస్థపై దీని ప్రభావం చాలా ఉంటుంది. ఈ వ్యవస్థపై ఆధారపడిన వారు చాలా మంది ఉన్నారు. చిన్నా చితక కూరగాయల వ్యాపారుల జీవితాలు నాశనమైపోతున్నాయి. ఇప్పుడు లక్షలాది మంది నాయి బ్రాహ్మణులు రోడ్డుపై పడే పరిసిస్థితి వస్తుంది. ఈ పరిస్థితి చాలా సీరియస్‌గా ఉంది. కాబట్టి దీనిపై చర్చించాలి.

మిస్టర్ ఛైర్మన్ : సంబంధిత అంశంపై డస్కషన్ వచ్చినప్పుడు మీరు కూలంకషంగా చర్చించండి.

శ్రీ కపిల్వాయ్ దిలీప్‌కుమార్ : ఎజండాలో ఆ అంశం లేదు కదా.

MR. CHAIRMAN: You were there in the B.A.C. meeting. Sri Subba Reddy gave the other notice for adjournment motion on educational system. Today, the business is listed in the agenda. You will be given opportunity at that time.

(టి. ఆర్.ఎస్. సభ్యులు రిలయన్స్ ఫ్రెష్ షాప్స్‌ని నిషేధించాలని ప్లకార్డులను పట్టుకొని నినాదాలు చేశారు.)

Satyanarayana garu, please take your seat. This is Legislative Council, don't make it a shouting hall.

శ్రీ కపిల్వాయ్ దిలీప్‌కుమార్ : మేము ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(టి.ఆర్.ఎస్. సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

## ప్రకటన

## ప్రభుత్వ బిల్లులను చర్చకు తీసుకొనుట గురించి

MR. CHAIRMAN: I am to announce to the House that the following Bills will be taken up today i.e., 20th November, 2007 for discussion in the Council. The amendments to the Bills will be received upto 11.30 a.m., today.

1) The Land Acquisition (Andhra Pradesh Amendment) Bill, 2007 (L.A. Bill No.29 of 2007) (As passed by Legislative Assembly.)

2) The Andhra Pradesh Government Medical and Dental Institutions (Conversion into Semi-Autonomous Institutions) Bill, 2007 (L.A. Bill No. 30 of 2007) (As passed by Legislative Assembly.)

3) The Andhra Pradesh Private Educational Institutions Maintenance Grant (Regulation) (Amendment) Bill, 2007 (L.A. Bill No.32 of 2007) (As passed by Legislative Assembly.)

4) The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2007 (L.A. Bill No.7 of 2007) (As passed by Legislative Assembly.)

5) The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Third Amendment) Bill, 2007, (L.A. Bill No.31 of 2007) (As passed by Legislative Assembly.)

Now, I will take up the Question Hour.

శ్రీ డి. రామిరెడ్డి(ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : ఈ రోజు మీరు సభలో బిల్స్ టేకప్ చేస్తానని అంటున్నారు. మా దగ్గర సంబంధిత బిల్ ప్రతులు లేవు. మాకు ఆ కాపీలను ఇప్పించాల్సిందిగా కోరుతున్నాము.

శ్రీ దాడి వీరభద్రరావు : వరికి మద్దతు ధరపై చర్చించాలని కోరుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : సంబంధిత శాఖ మంత్రిగారు శాసనసభలో రిప్లై ఇస్తున్నారు. ఈ రోజు చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి.

శ్రీ దాడి వీరభద్రరావు : వరికి మద్దతు ధర కూడా కూడా ముఖ్యమేకదా.

మిస్టర్ ఛైర్మన్ : చాలా ఎజండా ఉంది. Let the Minister complete his speech. I will talk to the Minister for Legislative Affairs Minister during the tea break. ఈ ఎజండా ప్రక్కన పెడదామంటారా? సంబంధిత మంత్రి గారు వచ్చే వరకు హౌజ్ అడ్జర్న్ చేసుకొని కూర్చుందామంటారా?

D.SRINIVAS: Sir, I would like to appeal to the Hon'ble Members. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ మూవ్ చేసిన తరువాత, క్వశ్చన్ అవర్ సస్పెండ్ చేయడమా లేదా ఎలా చేయాలి అన్న అంశాలు పూర్తిగా ఛైర్మన్ విచక్షణకు లోబడి ఉంటాయి.

MR. CHAIRMAN: I have already made it very clear. Let us adjust the time and discuss this subject.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, చర్చ అనేది పర్పస్‌ఫుల్‌గా ఉండాలి. సంబంధిత మంత్రులు అవేలబుల్‌గా ఉండి వారు నోట్ చేసుకొని సమాధానం చెపితే బాగుంటుంది. శాసనసభలో ఇదే అంశంపై చర్చ జరుగుతోంది. సంబంధిత మంత్రులు అక్కడ ఉన్నారు. ఇక్కడ వారు లేకుండా, సబ్జక్టుకి సంబంధం లేని మంత్రి ఉన్నప్పుడు డిస్కస్ చేయాలని సభ్యులు కోరడం భావ్యం కాదు. ఈ అంశంపై నేను సమాధానం ఎలా చెపుతాను. మీరు కూడా మంత్రి గా చేశారు కదా. ఇప్పుడే మీరు అన్నారు. కేంద్ర ప్రభుత్వం సొమ్ము ఇచ్చే వరకు రాష్ట్ర ప్రభుత్వం తన భుజానవేసుకొని బ్యాలెన్స్ అమౌంట్ చెల్లించాలని చెప్పారు. That means మీరు ఖచ్చితంగా అధికారంలోకి రామని నిర్ధారణ చేసుకొన్నారు. మీరు అధికారంలోకి వస్తారన్న కొద్ది ఆశ అయినా ఉందా. Let us not get into controversy. సంబంధిత మంత్రి ఉన్నప్పుడు, ఛైర్మన్‌కి సలహా ఇవ్వవచ్చు. అక్కడ చర్చ జరుగుతోంది. Let us see the outcome there. అక్కడ జవాబులు వస్తాయి. Let us wait.

MR. CHAIRMAN : We will discuss this subject. Let us adjust the time and take up this item for discussion. The concerned Minister is giving reply in the other House.

శ్రీ దాడి వీరభద్రరావు : ఈ సభ కూడా ముఖ్యమైనదే కదా.

MR. CHAIRMAN: Yes. అందుకనే డిస్కస్ చేద్దామని అన్నాను కదా.

శ్రీ దాడి వీరభద్రరావు : ·ముఖ్యమంత్రి గారు ప్రకటన చేశారు. వెయ్యిరూపాయలు అందిస్తానుని చెప్పడం జరిగింది. అది సాధించే వరకు రాష్ట్ర ప్రభుత్వమే భరించే పరిస్థితిలో ఉండాలి. ఈ విధంగా ప్రభుత్వాన్ని ప్రకటనైనా చేయమనండి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతుల ఆందోళనను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ అంశానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే చర్చ చేయాలని కోరుతున్నాన ం.

ఉ. 10.10

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, అసెంబ్లీలో మంత్రిగారు అక్కడ రిప్లై ఇస్తున్నారు. అనేక ఇతర కార్యక్రమాలున్నప్పటికీ వారు అక్కడ జవాబు ఇస్తున్నారు. చర్చ జరుగుతున్నది. Let us see the outcome. మీరు అసలు ఇక్కడ చర్చ జరుగుతుందా అని కొన్ని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాని, డిమాండు చేసినప్పుడు ప్రాక్టికల్‌గా ఉండాలి.

శ్రీ డి. వీరభద్ర రావు : అధ్యక్షా, క్వశ్చనవర్ ని అడ్జర్న్ చేసి ఇక్కడ రిప్లై ఇవ్వండి. సభను మరో రెండు రోజులు కొనసాగించండి. ఇక్కడ తొమ్మిది రోజులు సభ పెట్టారు. ఈ రోజు 9 వ రోజు. అక్కడ 10 రోజులు సభ నడిచింది. మరో ఒకటి రెండు రోజులు చర్చ జరిగేలా సభను నడిపించండి. ప్రధానమైన బిల్స్ ఉన్నాయి. వాటిని డీటెయిల్డుగా చర్చించుకోవచ్చు.

(అంతరాయం )

(ఈ దశలో '' వరికి వేయి రూపాయల మద్దతు ధర ఇవ్వాలి '' అని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

MR. CHAIRMAN: Let us not waste the time of the House. We will discuss it in the B.A.C. During the tea break, I will call all the Floor Leaders and Legislative Affairs Minister and discuss the possibility of considering your suggestion.

( గౌ. సభ్యులు శ్రీ సి. సీతారాములు సభనుంచి వాకౌట్ చేశారు. )

MR. CHAIRMAN: The first question is treated as answered.

(అంతరాయం )

Mr. Yadagiri, don't make it a shouting hall. This is a legislative body.

శ్రీ కె. జనార్ధన్ రెడ్డి (నామినేటెడ్): అధ్యక్షా, ( ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి ) మీకు కావలసిన విధంగా సభ జరుగుతున్నది. అదే విధంగా అక్కడ మీరు రాత్రంగా పడుకుని ట్రెయిన్ అయి ఇక్కడకు వచ్చి ఈ విధంగా చేస్తే బాగుంటుందా సార్? ఛైర్మన్ గారూ మీరు ఈ విధానంపై చర్య తీసుకోవాలి.

శ్రీ కె. ఆర్. అమోస్ (అసెంబ్లి): సోదరా, వినండి. అధ్యక్షా, ఇప్పుడు సభ్యుల హక్కులకు కొద్దిగా ఇబ్బంది అవుతున్నది. దయచేసి వారు వేరే ఫార్మ్‌లో రావాలి. ఆల్రెడీ మనందరం చెప్పాము. సభ ద్వారా మంత్రి గారు చెప్పారు. అసలు ఇన్సిడెంట్ ఏమైందో తీర్మానం చేయాలంటే ఏమి జరిగిందో ఏమిటో కనుక్కోవాలని వారు చెప్పారు. మళ్లీ ఈ రోజు ఈ కార్యక్రమం చేయడం ఏమిటి? ఇది లెజిస్లేటివ్ బాడీ. ప్రతి ఒక్క సభ్యునికీ ఇందులో హక్కు ఉంటుంది. ఈ రోజు సభ లాస్ట్ డే. దయచేసి సభ్యులందరూ కోపరేట్ చేయండి. ఎస్ఎన్‌క్యు ఉంది. ఇతర క్వశ్చన్స్ ఉన్నాయి. మీకు తెలుసు మనం ప్రజలకు ఈ హౌస్ నుంచి సమాధానం చెప్పాలి. ఛైర్మన్ గారు మా రెస్క్యూకు రావాలి. హౌస్ డెకోరాన్ని కాపాడాలి.

SRI PUVVADA NAGESHWARA RAO(Assembly): We are all equally concerned. Different political parties have taken different stands and reacting. They have got their own freedom. మీ ఆమోదంతో మీరు చర్చ పెట్టినా మేం అంగీకరిస్తాం . పెట్టక పోయినా అభ్యంతరం లేదు. పెట్టకపోతే రెగ్యులర్ బిజినెస్‌కు రావడానికి మేం సిద్ధంగా ఉన్నాం . ఇంకా అదర్ మాటర్స్ ఉన్నాయి.

(అంతరాయం )

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, వరికి మద్దతు ధర విషయమై శాసన సభలో 10 రోజులుగా చర్చ జరుగుతున్నది. ప్రజలందరూ కూడా ఈ అంశం పై శాసన మండలిలో కూడా చర్చిస్తారనే భావంతో ఉన్నారు.

కాని మన కౌన్సిల్ లో చర్చ జరగడం లేదు. ఇక్కడ రైతుల విషయం పట్టించుకోవడం లేదనే అపప్రధ వారిలో కలుగుతోంది. దానిని తొలగించడానికి అయినా ఈ రోజు ఇక్కడ తప్పకుండా చర్చ పెట్టండి.

శ్రీ బి. మోహన రెడ్డి (మెదక్, నిజమాబాద్, అదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, మీరు చర్చ చేద్దాము అని చెప్పారు. ఈ అంశంపై తర్వాత చర్చ చేస్తే బాగుంటుందని భావిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : శాసన సభ వ్యవహారాల మంత్రి గారు చర్చ జరిపిన తర్వాత, వారు అక్కడ పూర్తి చేసి ఇక్కడకు వచ్చిన తర్వాత మాట్లాడదాము.

(అంతరాయం )

(ట్రెజరీ బెంచెస్ నుంచి ఈ కింది విధంగా నినాదాలు చేశారు. )

'' సభా హక్కులను కాపాడాలి.''

'' పెద్దల సభను గౌరవించాలి. ''

'' రైతు వ్యతిరేకి చంద్రబాబు నాయుడు''

'' సభా హక్కులను, గౌరవాన్ని కాపాడాలి. ''

శ్రీ బి. రాధా కృష్ణయ్య (నామినేటెడ్): అధ్యక్షా, రేపటి నుంచి బియ్యం ఎంతకు అమ్ముతారు? సామాన్యుడు, పేద వాడు రూ. 18 కి కెజి బియ్యం కొనుక్కోలేడు. ఆ ధర రేపటి నుంచి ఇంకా పెరుగుతుంది. రైతులకు మనం ఏం సమాధానం చెప్పాలి అధ్యక్షా? మనం వాళ్లకు సమాధానం చెప్పాలి.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (అసెంబ్లి): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులు , మనం అందరం ఈ చర్చ మొదలు పెడతాం అన్నారు. కంటిన్యూ చేస్తాం అన్నారు. మేం ఎవరం వరి మద్దతు ధరకు వ్యతిరేకం కాదు. కాబట్టి దానిపై చర్చకు ముందే ఉంటాము. మీ వల్లనే మీరు ఆ రోజు కోపరేట్ చేయకపోవడం వల్లనే చర్చ జరగలేదు. కాబట్టి దయచేసి సభ్యులంతా కోపరేట్ చేసినట్లైతే దీనిని చర్చిద్దాము.

మిస్టర్ ఛైర్మన్: వీరభద్రి రావు గారూ కూర్చోండి. ప్రస్తుత పరిస్థితులలో ఇంత కంటే అత్యవసరమైన , ప్రాధాన్యత కలిగిన, ఉపయోగకరమైన , అత్యంత ప్రాధాన్యత గల అంశం ఇంకోటి ఉండదు. కాబట్టి దీనిని చర్చించ కుండా మనం సభను వాయిదా వేస్తే రైతులలో రామిరెడ్డి గారు చెప్పినట్లుగా అపప్రథ వస్తుంది. కాబట్టి చర్చ జరుపుదాము. అందరు సభ్యులూ చర్చ కావాలనే అంటున్నారు.

శ్రీ డి. వీరభద్ర రావు : చర్చకు వ్యతిరేకించే సభ్యులు కూడా ఉన్నారు. కొంత మంది సభ్యులు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులందరూ కూడా చర్చ కావాలనే అంటున్నారు. అక్కడ మంత్రి గారు సమాధానం చెబుతున్నారు. ఇప్పుడు ఇక్కడ చర్చ కావాలంటే ఎలా సాధ్యం ? We will sort it out.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, అన్ని పార్టీల వారి ఆలోచనలూ ఒక నిమిషం ప్రక్కన పెట్టి ప్రాక్టికల్‌గా ఒక ఆలోచన చేద్దాము. చర్చ జరిగినందుకు ఫలితం దక్కాలి. సంబంధిత మంత్రి గారు చర్చను విని దానికి సమాధానం చెప్పాలి. లేకపోతే ఈ చర్చకు ఫలితం ఉండదు. పత్రికలలో రాస్తారు. జనం చదవాలన్న ఉద్దేశ్యం మాత్రమేనా మీది? మంత్రి గారి నుండి సమాధానం అవసరం లేదా? ఇప్పుడు ఇక్కడ ఎవరూ చర్చకు వ్యతిరేకంగా లేరు. అక్కడ చర్చ సజావుగా జరుగుతున్నది. తీర్మానం, ఇష్యూకు కూడా అక్కడ డిస్కషన్ చేస్తున్నారు. ఒక గంట సేపు ఆగితే అక్కడి వాతావరణం, వ్యవహారం మనకు తెలుస్తుంది. ఆ తర్వాత మంత్రులు ఇక్కడకు వస్తారు. Let us take up the other business. Very important business is listed in today's agenda. They are wasting the time of the House. I request the Members to kindly cooperate

ఉ. 10.20

డాక్టర్ కె. నాగేశ్వర్(మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : అధ్యక్షా, మీరు అనుమతిస్తే ఒక పరిష్కార సూత్రం చెబుతాను. మంత్రిగారు వచ్చేంతవరకు ఆగడానికి మాకు అభ్యంతరం లేదు గానీ, మాకున్న అనుమానం ఏమంటే, సమావేశం ముగిసే లోపల కూడా మంత్రిగారు రారేమో, చర్చ జరగదేమోననే అనుమానం వుంది. తెలుగుదేశం పార్టీ సభ్యులకు, అదే విధంగా ప్రభుత్వానికి కూడా సూచిస్తున్నాను. ముందు క్వశ్చన్ అవర్ నడవనీయండి, క్వశ్చన్ అవర్ తర్వాత కూడా మంత్రిగారు రాకపోతే, ఇదే అంశంపై చర్చిస్తే వేరే మంత్రిగారు నోట్ చేసుకుని సంబంధిత మంత్రిగారికి దాన్ని నివేదిస్తే సమస్య పరిష్కారమవుతుంది. క్వశ్చన్ అవర్ అయిన వెంటనే టేకప్ చేద్దాం . అసెంబ్లీలో చర్చ ముగిసినా ముగియకపోయినా ఇక్కడ ఎంఎస్‌పి పై చర్చ చేపడతామనే హామీ మీరు ఇవ్వండి .

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇంతకు ముందు కూడా మేము వాయిదా తీర్మానం ఇచ్చి చర్చిద్దామన్నాం, అది చర్చకు రాలేదు. ఛైర్మన్‌గారి అనుమతి వున్నప్పటికీ ఆ అంశం చర్చకు రాలేదు కాబట్టే ఇప్పుడు ఎంఎస్‌పి పై చర్చించాలని పట్టుబడుతున్నాం . క్వశ్చన్ అవర్ వాయిదా వేసి వెంటనే వరికి మద్దతు ధరపై చర్చ చేపడదాం .

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు – వరికి మద్దతు ధర కావాలి – అంటూ నినాదాలు చేశారు. )

MR. CHAIRMAN: What is this shouting? It is not a shouting hall. Slogans చేయడానికి వచ్చారా మీరిక్కడికి?

SRI D. SRINIVAS: Meanwhile, let us go into the business. అసెంబ్లీ పరిస్థితి ఏమిటో మా విప్‌గారు తెలుసుకుంటారు. దాన్ని బట్టి we will go ahead.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇక్కడ కూడా వెంటనే చర్చను టేకప్ చేయండి .

మిస్టర్ ఛైర్మన్ ః మేము పట్టిన కుందేటికి మూడే కాళ్లంటే ఎలాగండీ? The Government has made it very clear. The concerned Minister is giving reply in the other House and once the reply is over there the Minister will come to this House.

శ్రీ దాడి వీరభద్రరావు ః ఇది జాయింట్ రెస్పాన్సిబిలిటీ సార్, మంత్రిగారిని నోట్ చేసుకోమని చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్ ః ఇప్పుడు మునిగిపోయిందేమీ లేదు కదా, క్వశ్చన్ అవర్ తర్వాత టేకప్ చేద్దాం . The Government with all sincerity said that they would take up the matter. Let us wait.

(INTERRUPTIONS)

Veerabhadrara Rao garu, you tell your Members to resume their seats.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, ఎంఎస్‌పి పై ఇప్పుడే చర్చ చేపట్టాలి, క్వశ్చన్ అవర్‌ను వాయిదా వేయండి.

MR. CHAIRMAN: At this stage, everything becomes difficult.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, ఈరోజు ఆఖరి రోజు . ఇప్పుడు మొదలుపెడితేనే చర్చ పూర్తవుతుంది, లేకపోతే కాదు, మంత్రిగారిని స్టార్ట్ చేయమనండి.

మిస్టర్ ఛైర్మన్ ః ఆఖరి రోజు కాబట్టే ఈవిధంగా డిస్టర్బ్ చేస్తున్నారా? నిన్న ఎడ్యుకేషన్ మీద చర్చ కావాలన్నారు, it was posted for today. అది కూడా వద్దన్నారు, మీరు వేయించుకున్న రూల్ 70, స్టార్డ్ క్వశ్చన్స్ వద్దు, షార్ట్ నోటీసు క్వశ్చన్స్ వద్దు.

శ్రీ దాడి వీరభద్రరావు ః(మైకు లేదు) మేము వద్దనడం లేదు సార్, సమావేశాలను రెండు రోజులు పొడిగించండి.

మిస్టర్ ఛైర్మన్ ః సభ సవ్యంగా జరిగితే కదా పొడిగించడానికి, సభ జరగకపోతే పొడిగించే క్వశ్చన్ ఎక్కడ వస్తుంది?

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ ఫ్లోర్ లీడర్‌కు మైకు ఇవ్వాలని అడిగారు.)

MR. CHAIRMAN: No mike to any one. Shouting కోసమా మైకు? The Government is trying to accommodate your view. Please understand it. Please, don't waste the time of the House.

శ్రీ పొగాకు యాదగిరి (అసెంబ్లి)ః అధ్యక్షా, ఇందిరా పార్కులో అఖిలపక్ష నాయకులందరూ ఆమరణ నిరాహార దీక్షలు చేస్తున్నారు, రేపు రాష్ట్ర బంద్ పాటించబోతున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు ఇంకా – వరికి మద్దతు ధర వెయ్యి రూపాయలు ప్రకటించాలి – అంటూ గట్టిగా నినాదాలు చేస్తున్నారు.)

MR. CHAIRMAN: I request the Minister to give reply to the first question.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## హైదరాబాదు నగరం చుట్టుపక్కల ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు

ప్రశ్న నెం . 81 (213)

శ్రీ కె. ఆర్. ఆమోస్ – గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రభుత్వం 2006 అక్టోబరులో జిహెచ్ఎంసి లోని కుత్బుల్లాపూర్, మల్కాజ్‌గిరి, అల్వాల్, రాజేంద్రనగర్ సర్కిళ్లలో మూడు పట్టణ ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేసిందన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అట్టి కేంద్రాలను ఏర్పాటు చేయడంలో జాప్యానికి గల కారణాలేమిటి?

ఇ) అట్టి కేంద్రాలను ఎప్పటిలోగా ప్రారంభించడమవుతుంది?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి(శ్రీ సంభాని చంద్రశేఖర్)ః**

అ) అవునండీ

ఆ) అట్టి పట్టణ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం కోసం పరికరాలు, ఫర్నీచర్‌ను సేకరించడంలో జాప్యం జరిగింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ 22.10.2007 తేదీన సంస్థలకు సేకరణ ఉత్తర్వులను జారీ చేశారు.

ఇ) పట్టణ ఆరోగ్య కేంద్రాలు 2007 నవంబర్ నుండి పూర్తిగా పని చేస్తాయి.

(ఈదశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి కూర్చుని – ఎంఎస్‌పి పై చర్చ జరగాలి, వరికి మద్దతు ధర ప్రకటించాలి అంటూ గట్టిగా నినాదాలు చేస్తున్నారు. వీరికి సంఘీభావం వ్యక్తం చేస్తూ టిఆర్‌యస్ సభ్యులు శ్రీ హెచ్.ఏ. రెహ్మాన్ కూడా వెల్‌లో కూర్చుని – తెలంగాణాలో వరికి మద్దతు ధర ప్రకటించాలి అంటూ నినాదాలు చేశారు. )

MR. CHAIRMAN: I appeal to all the Members to go and sit in the seats allotted to them. You are provided with honourable seats. I do not know as to why you prefer the seats in the Well of the House. మిమ్ములను మీరే డీగ్రేడ్ చేసుకుంటున్నారు.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లి)ః అధ్యక్షా, వారి నాయకుల హయాంలో పెట్టిన నియమ నిబంధనలను తీసుకెళ్లి వీళ్లే తుంగలో తొక్కేసే తీరు కనబడుతోంది. గతంలో వున్నటువంటి శాసనసభలో , తెలుగు దేశం పార్టీ హయాంలో యనమల రామకృష్ణుడుగారు స్పీకర్‌గా వున్నపుడు పెట్టిన నియమ నిబంధనలను

దయచేసి పాటించండి. మీ పార్టీ హయాంలోనే ఎథిక్స్ కమిటీని ఏర్పాటు చేశారు, ఆ కమిటీ సూచనలను పాటించండి, సభ గౌరవ మర్యాదలను కాపాడమని కోరుతున్నాను.

MR. CHAIRMAN: I request the Leader of Opposition to ask his Members to resume their seats. The mood of the House is to go with the question hour. The concerned Minister is in the other House. Let the question hour be completed. After that the matter will come before the House.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు): అధ్యక్షా, అధ్యక్షా, ఇది పెద్దల సభ, సభా మర్యాదలను పాటించాలి. సభ గౌరవ మర్యాదలను కాపాడవలసిన బాధ్యత మనందరి మీదా వుంది. మనమందరమూ సభ గౌరమర్యాదలను కాపాడే ఆలోచన చేయాలి. క్వశ్చన్ అవర్ అయిన తర్వాత ఎంఎస్‌పి పై తప్పకుండా చర్చ చేపడదాం, చర్చించాలని మేము కూడా కోరుతున్నాం, దానికి సంబంధించి మంత్రి గారు వచ్చిన తర్వాత చర్చించవచ్చు, మేము కూడా మీకు మద్దతు తెలుపుతున్నాం .

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఈ అంశంపై ప్రభుత్వం అసెంబ్లీలో చాలా సీరియస్‌గా డిస్కస్ చేస్తోందని చెబుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారూ, వాళ్లు సభ జరగనీయకూడదనుకుంటే మీరు మాత్రం ఏమిచేస్తారు? You are not agreed for that. మీరు ఏమి చెబితే అది జరగాలా హౌస్‌లో? The House cannot be run like this. మీరంతా చదువుకున్న వారు, elected by the Graduates, elected by the Teachers. What can I say?

ఉ. 10.30

శ్రీ డి. శ్రీనివాస్: నేను అపీల్ చేస్తున్నాను. ఆ హౌస్‌లో ప్రతిపక్ష పార్టీగా తెలుగుదేశం పార్టీ ఉంది అలాగే ఇతర పార్టీలు కూడా ఉన్నాయి. అక్కడ చాలా బాగా చర్చ జరుగుతుంది. ఇంత జరుగుతున్నప్పుడు ఇక్కడ ఈ విధంగా చేయడం అనవసరం. అక్కడ అది అయిపోనివ్వండి. అప్పటివరకూ మనం బిజినెస్ కొనసాగిద్దాము. వెయ్యి రూపాయల మద్దతు ధరకి వ్యతిరేకంగా ఎవరూ లేరు.

(అంతరాయం)

అధ్యక్షా, పెద్దల సభకు తగ్గట్లుగా లేదిది. మనం ఈ సభను గౌరవంగా నడుపుకుందాము. కొంప మునగిపోయింది ఏమి లేదు. దయచేసి, నేను అపీల్ చేస్తున్నాను. Kindly co-operate. క్వశ్చన్ అవర్ జరగనివ్వండి. అక్కడ పరిస్థితులను తెలుసుకుందాము. అక్కడ అది అయిపోగానే అందరూ ఇక్కడికి వస్తారు. తరువాత మనం చర్చిద్దాము. సంబంధం ఉన్న వారు ఇక్కడ ఉంటే బాగుంటుంది. దానికి జవాబు రావాలి కదా. అసెంబ్లీలో అక్కడ జరుగుతుంది. Once again, I am appealing to Hon'ble Members to kindly co-operate.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, నిన్న పార్లమెంట్‌లో కూడా అక్కడ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. ఇది రైతుల సమస్య

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం): అధ్యక్షా, ఈ యం.ఎస్.పి ఇష్యూ పైన మా ఫ్రంట్ యొక్క సానుభూతి రైతులకి ఉందని మనవిచేస్తున్నాను. క్వశ్చన్ అవర్ అవ్వగానే ఈ ఇష్యూ పైన వారితో సహకరిస్తాము. క్వశ్చన్ అవర్ కానివ్వండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు(అసెంబ్లి): అధ్యక్షా, మేము మెయిన్ అపోజిషన్‌ని రిక్వస్ట్ చేస్తున్నాము. మీరైనా చెప్పండి. There is a democratic process. They have got a procedure to follow. ఈ పేండిమోనియం అవసరం లేదు. హౌస్ నడవాలి, హౌస్ నడిపించడానికి ఆలోచించండి.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపురం, కర్నూలు) : అధ్యక్షా, నేను బాధతో చెబుతున్నాను. మొన్న రెండు రోజుల క్రితం ఇదే విషయం పై ప్రస్తావించడం జరిగింది. క్వశ్చన్ అవర్ యొక్క ప్రాధాన్యతను గుర్తించాలని నేను గౌరవసభ్యులను కోరుతున్నాను. సంబంధిత మంత్రి గారు లేరు. దీనిపై చెప్పే అవకాశం ఇప్పుడు లేదు. వ్యవసాయపు పనిచేసే వారందరికీ మద్దతు ఉంటుంది. గౌరవ ప్రతిపక్షపార్టీసభ్యులకు నేను మనవి చేసేది ఏమిటంటే, ఈ విషయం పై అందరికీ ఒకే అభిప్రాయం ఉంది క్వశ్చన్ అవర్ అయిన తరువాత దీనిని టేకప్ చేసి ఆ అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, నేను అబ్జెక్ట్ చేస్తున్నాను. ఇక్కడికి రండి కూర్చోండి అని వారు మాట్లాడుతున్నారు. నాకు అర్థం కావడం లేదు.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, మూడ్ ఆఫ్ ది హౌస్ చూసారు. వేరే పార్టీల అభిప్రాయాలు కూడా తీసుకున్నారు. ఒక వైపు అసెంబ్లీలో చర్చ జరుగుతుంది. అందరూ దీనికి అనుకూలంగా ఉన్నారు. ముఖ్యమంత్రి గారు వర్కింగ్ కమిటీలో డిస్కస్ చేశారు. ఇది కేవలం ఆంధ్రదేశానికి మాత్రమే సంబంధించింది కాదు. అక్కడ యాభై రూపాయలు ఇచ్చారు. ఎన్ని సార్లు డిస్కషన్ చేసినా వీళ్లు కోపరేట్ చెయ్యడం లేదు. బిజినెస్ కొనసాగించాలి. క్వశ్చన్ అవర్ అయిన తరువాత వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని with heavy heart we will have to send them out. అది వారికి ఇష్టం లేదు. కోపరేట్ చెయ్యాలని ఫైనల్‌గా నేను అడుగుతున్నాను.

MR. CHAIRMAN: I have to name them.

శ్రీ కొణతల రామకృష్ణ: అధ్యక్షా, మీ ద్వారా గౌరవసభ్యులక విన్నవిస్తున్నాను. ఈ ప్రభుత్వం రైతు బాంధవ ప్రభుత్వం. రైతుకు మేలైన కార్యక్రమాలు, గతంలో చెయ్యలేని కార్యక్రమాలు చేస్తుంది. ఈ ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుంది. అదే విధంగా ఇతర పార్టీలు రైతులకు యం.ఎస్.సి ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నాము. ఇందులో వేరే భావం లేదు. అదృష్టవశాత్తు తెలుగుదేశం వారు కూడా రైతుల గురించి ఆలోచిస్తున్నారు.

(ప్రధాన ప్రతిపక్షనాయకులచే అంతరాయం)

అధ్యక్షా, ఇప్పుడు ఎక్కువగా ఆలోచిస్తున్నారు. ఒకటే ఉదాహరణ. 2003-04లో వాళ్లు వ్యవసాయ రంగానికి, సాగునీటికి ఇతర అనుబంధ రంగాలకు నాలుగువేల కోట్ల రూపాయలు కేటాయిస్తే మేము ఈ సంవత్సరం బడ్జెట్‌లో ...

(ప్రధాన ప్రతిపక్షనాయకులచే అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: వీరభద్రరావు గారు ఆయన మీ జిల్లా మినిస్టర్. మీరు మూడు సార్లు మాట్లాడారు. మీ జిల్లా మినిస్టర్ గారు మాట్లాడితే మీకు ఇబ్బందా?

శ్రీ కొణతల రామకృష్ణ: అధ్యక్షా, వారు మాట్లాడుతున్నప్పుడు మేము ఓపికగా విన్నాము. శ్రద్ధతో విన్నాము. వారు కూడా ఆ రకంగా ఉంటే మంచిది ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. ఆ విధంగా ఉచితంగా రైతులకు కరెంట్ ఇవ్వడం జరిగింది. అసెంబ్లీలో ఇప్పుడు చర్చ జరుగుతుంది. అక్కడ ప్రతిపక్షనాయకులు చంద్రబాబు నాయుడు గారు ఉన్నారు. అక్కడ చర్చ జరుగుతుంది, అన్ని పార్టీల వాళ్లు చర్చిస్తున్నారు. మంచి తీర్మానం కూడా ప్రవేశపెడతారు. ఫలప్రదమైన చర్చ జరగాలి. పువ్వాడ నాగేశ్వరరావు గారు, చుక్కా రామయ్య గారు చెప్పారు. సభా సమయం వృధా కాకుండా క్వశ్చన్ అవర్ తీసుకుందాము. మీరు ఎప్పుడు అనుమతిస్తే అప్పుడు చర్చిద్దాము.

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, క్వశ్చన్ అవర్ అయిన తరువాత మాట్లాడుదాము. మేము కష్టపడి ఎడ్యుకేషన్ సబ్జెక్ట్ పెట్టుకున్నాము. రోశయ్య గారు వచ్చారు. ఇప్పుడు ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. దయచేసి సభ్యులు సహకరించాలని కోరుతున్నాను. వరి మద్దతు ధర గురించి మాట్లాడడానికి ఎవరూ వ్యతిరేకంగా లేరు. సమయం అంతా వృధా అవుతుంది. సభను నడిపించవలసిందిగా కోరుతున్నాను.

(ప్రధాన ప్రతిపక్షనాయకులచే అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: వీరభద్ర రావు గారు నేను అపీల్ చేస్తున్నాను. I request the Members to resume their seats.

(ప్రధాన ప్రతిపక్షనాయకులచే అంతరాయం)

వీరభద్రరావు గారు నాకు బాగా తెలుసు. మాకు కూడా పొలం ఉంది. నేను పొలంలో పని చేసాను. మా నాన్నగారు కూడా రైతు. నేను వేరుశెనగ తీసాను, అన్నీ చేసాను.

ఉ. 10-40

నాకు తెలుసు. అందుకే చెబుతున్నాను. రైతుల పేరు మనం ఇక్కడ వాడుకోవద్దు.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ప్రభుత్వానికి డైరక్షన్ ఇవ్వండి.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, మిత్రులందరూ ఇక్కడ కూర్చుంటే నాకు బాధ కలుగుతుంది

మిస్టర్ ఛైర్మన్: నాకు కూడా బాధగా ఉంది.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, మాకన్నా మీకు బాధ ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే సభను నడిపించే వారు మీరు కదా! వచ్చిన వెంటనే నేను వీరిని చూసేసరికి బాధ కలిగింది. ఈ విషయంలో విరుద్ధమైన అభిప్రాయాలుంటే చర్చమీద లాగుడు, పీకుడు, వాద ప్రతివాదాలు ఉంటాయి. ధాన్యానికి మద్ధతు ధర పెంచాలనే విషయంలో రెండో అభిప్రాయం లేదు కాబట్టి మిత్రులందరినీ కోరుతున్నాను. ప్రభుత్వం కూడా అదే కోరుతోంది. గౌరవసభ్యులు నాగేశ్వర్‌గారు కోరుతున్నారు, తెరాస మిత్రులు, వామపక్ష మిత్రులు సీతారాములు కూడా కోరుతున్నారు. రైతు సంఘాలకు మన సభలో ప్రాతినిథ్యం లేదు. ఈ సభలో ఉన్న విద్యావంతులు, ఉపాధ్యాయ వర్గంలోని రామయ్యగారికి కూడా రెండో అభిప్రాయం లేదు. చాలా కాలంగా ముఖ్యమంత్రిగారు అఖిలపక్ష సమావేశం నిర్వహించి నాయకత్వం చేస్తే బాగుంటుందని, కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలన్నీ వివరించి కొంచెం వెనక్కు కూడా వెళ్లి వెనుకటి రోజులలో మద్ధతు ధరలు ఎలా పెరిగాయో ఆ వివరాలు కూడా ఇచ్చి ఒక మాట చెప్పారు. కొంత మంది యాభై రూపాయలు వరి ధాన్యానికి మద్ధతు ధర పెరిగితే మా కృషి వల్ల పెరిగిందని అంటున్నారు. ఆ క్రెడిట్ వారినే తీసుకొమ్మనండి. మాకు వద్దు. అందరం కలిసి ప్రయత్నం చేసినా ధర ఇంకా పెరిగితే కూడా ఆ క్రెడిట్ కూడా మాకు వద్దు. ప్రధాన ప్రతిపక్ష పార్టీనే ఆ క్రెడిట్ తీసుకోమనండి. కానీ రైతుకు మేలు జరగాలి.

(శ్రీ దాడి వీరభద్రరావుచే అంతరాయం)

మాకు ఇస్తే సంతోషం. మొత్తం మీరు తీసుకున్నా నేను మిమ్మల్ని స్వార్థపరులని అనను. ఏమైనా కానీ బహుశా మిత్రులు యాదగిరి గారికి ధాన్యానికి గతంలో ఉన్న మద్ధతు ధరల గురించి తెలిసే ఉంటుంది.

(శ్రీ పొగాకు యాదగిరిచే అంతరాయం)

నేను అప్పీల్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను. అప్పీలు వినడంలేదు. సభ సజావుగా నడిచేదానికి వారు తయారుగాలేరు. మిగతా సభ్యుల కార్యక్రమాలున్నాయి. సభ అంటే రూలింగ్ పార్టీ కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్ష తెలుగుదేశంల సొత్తు కాదు. మిగిలిన పార్టీలు ఏమైనవి? వారి సమస్యలు ఏమవుతాయి? వారికి కూడా అవకాశం కల్పించాలి. కొన్ని సందర్భాల్లో వారికి సూచనలు ఇస్తే అంగీకరించిన సందర్భాలున్నాయి. మంచి సూచనలు ఇచ్చినపుడు అంగీకరించేందుకు ప్రయత్నిస్తే బాగుంటుంది. ఈ సభా గౌరవం పెరుగుతుంది, హుందాగా ఉంటుంది. మంచి సలహాలు మాకెందుకని వారు అనుకుంటే అది వారి ఇష్టం. కావున ఆ విషయం మీద ఏకగ్రీవ తీర్మానం ప్రవేశపెట్టడానికి వచ్చాను. కానీ, దురదృష్టవశాత్తు ఈ పని నిర్వహించవలసి వస్తుంది. కావున బాధా తప్త హృదయంతో అయినా విధిని నిర్వహించాలి. లేకపోతే సభను గాలిలో వదిలివేయడానికి ప్రభుత్వం తయారుగా లేదు. సభలో ఆరోగ్యవంతమైన చర్చ జరగడానికి ఇప్పుడు వీలు లేదు. Today is the last day of our session. దయచేసి వారిని కూర్చోమనండి.. మీ నిరసనగానీ, డిమాండ్‌గానీ మేమే కాదు, రాష్ట్ర ప్రజలందరూ కూడా అర్థం చేసుకున్నారు. మీరు పంపించాల్సిన మెసేజ్ ప్రజలకు వెళ్లింది. రైతులలో మీరు చేస్తున్న కృషికి మంచి అభిప్రాయం వస్తుంది. సంతృప్తి పొందండి. కాదు అంటే,..........

## ప్రభుత్వ తీర్మానము

## తెలుగుదేశం పార్టీ సభ్యులను సస్పెండు చేయుటను గురించి

Chairman Sir, with your permission, I beg to move:

"That under sub rule (2) of Rule 308 of Ad hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, the following Members be suspended from the service of the House for the day:

Sri Bommidi Narayana Rao
Sri Chigurupati Vara Prasad
Sri Chennadi Sudhakar Rao
Sri Dadi Veerabhadra Rao
Sri Ibrahim Bin Abdullah Masquati
Smt. Masala Padmaja
Sri Mallula Lakshmi Narayana
Sri Nimmakayala China Rajappa
Sri Palle Raghunatha Reddy
Sri Sidda Raghava Rao
Sri Venkata Siva Reddy Mundla
Sri P. Yadagiri
Sri Yelamanchili Venkata Babu Rajendra Prasad
Sri B. Raghavendra Reddy
Sri A. Revanth Reddy "

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That under sub rule (2) of Rule 308 of Ad hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, the following Members be suspended from the service of the House for the day:

Sri Bommidi Narayana Rao
Sri Chigurupati Vara Prasad
Sri Chennadi Sudhakar Rao
Sri Dadi Veerabhadra Rao
Sri Ibrahim Bin Abdullah Masquati
Smt. Masala Padmaja
Sri Mallula Lakshmi Narayana
Sri Nimmakayala China Rajappa
Sri Palle Raghunatha Reddy
Sri Sidda Raghava Rao
Sri Venkata Siva Reddy Mundla
Sri P. Yadagiri
Sri Yelamanchili Venkata Babu Rajendra Prasad
Sri B. Raghavendra Reddy
Sri A. Revanth Reddy "

(PAUSE)

The motion was carried and the Members were suspended from the service of the House for the day.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, నేను వెల్‌లో కింద కూర్చోలేదు. నేను సీట్లోనే ఉన్నాను.

శ్రీ కె.రోశయ్య: మీరు కింద లేకపోయినా, వారందరికి నాయకత్వం వహిస్తున్నది మీరే కదా.

MR.CHAIRMAN: All the Members suspended may please leave the House. QNo.82(481) deemed to have been ansered (Annexure-1). Now Q.No.83.

(Then the Members suspended left the House.)

శ్రీ కె.దిలీప్‌కుమార్‌: అధ్యక్షా, మద్ధతు ధర్‌పై ఆందోళన చేస్తున్న మిత్రులను సభ నుంచి సస్పెండ్ చేసినందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(టిఆర్‌యస్ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

## రికవరీ ఏజెంట్లచే బలవంతంగా బకాయిల వసూళ్లు

ప్రశ్న నెం. 83 (271)

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పు గోదావరి) – గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కొన్ని ఫైనాన్స్ కంపెనీలు తమ రుణగ్రస్తులనుండి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) ఈ కంపెనీలు నియమించిన రికవరీ ఏజెంట్లు దురుసుగా ప్రవర్తిస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఇ) ఆ ధోరణులను నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

**హోం శాఖ మంత్రి ( శ్రీ కె. జానారెడ్డి) :**

అ) అవునండి.

ఆ) అవునండి.

ఇ) ఆ ధోరణులను నియంత్రించడానికి సంబంధిత పోలీసు అధికారులు దిగువ పేర్కొన్న చర్యలు తీసుకుంటున్నారు:–

1. రికవరీ ఏజెంట్లపై ఆరు కేసులు రిజిస్టర్ చేయడమైంది.
2. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాద్వారా విస్తృతంగా ప్రచారం చేయడమవుతున్నది.
3. రికవరీ ఏజెంట్లు, వారి బ్యాంకర్లపై న్యాయపరంగా గట్టి చర్య తీసుకోవడమవుతున్నది.
4. చట్టం ప్రకారం నిందితులను ప్రాసిక్యూట్ చేయడమవుతున్నది.

శ్రీ గిడుగు రుద్రరాజు: అధ్యక్షా, కార్పోరేట్ రంగంలోని కొన్ని ప్రైవేట్ బ్యాంకుల్లు, ఫైనాన్స్ ఇన్‌స్టిట్యూషన్స్ రికవరీ ఏజెంట్లుగా గూండాలను నియమించుకొని వారిద్వారా సంస్థలకు, బ్యాంకులకు రుణగ్రహీతలు తీసుకొన్న మొత్తాలను రికవరీ చేయాలని ప్రయత్నిస్తున్నారు. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 సెక్షన్ 5 బి ప్రకారం ఆర్థిక సంస్థలు అన్నీ కూడా వారు డిపాజిట్స్ తీసుకోవడానికి గానీ , లోన్స్ ఇవ్వడానికి అవకాశముంది. అయితే

వీరు ఐపిసి 441 ప్రకారం రికవరీ ఏజెంట్లను నియమించి ఆస్తులను గానీ, లోన్ తీసుకున్న వారి ఇంటికి వెళ్లి వారిని వేధించడం, రీపేమెంట్ కోసం బాధించడం జరుగుతోంది. ఇటీవల సుప్రీంకోర్టు కూడా ఒక జడ్జిమెంట్‌ను వెలువరించింది. ఈ మధ్యన హైదరాబాదులో యాదయ్య అనే వైద్య, ఆరోగ్య శాఖలోని ఉద్యోగి ఐసీఐసీఐ బ్యాంకువారి వేధింపులకు గురై చనిపోయాడు.

ఉ.10.50

రెండు వాయిదాలు కట్టలేదనే నెపంతో అతన్ని తీసుకువెళ్లి బాధించడం ద్వారా చనిపోయినాడు. నేను మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే రాష్ట్రంలో దీన్ని రెగ్యులేట్ చేయడానికి ఏదైనా మెకానిజం వుందా? అంటే ఈ ఫైనాన్షియల్ కార్పోరేషన్లు గాని, ఇన్‌స్టిట్యూషన్లు గాని ఏ ప్రాతిపదిక మీద రికవరీ ఏజెంట్లను పెడుతున్నారు? Is there any penal provision governed by the rules and regulations of the Government of India or the State Government? అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని ఫైనాన్స్ ఏజెన్సీలు ఈ రికవరీ ఏజెంట్లను నియమించుకున్నాయి? హ్యూమన్ రైట్స్ కమిషన్ వాళ్లు ఇచ్చినటువంటి డైరెక్షన్ ప్రకారం స్టేట్ గవర్నమెంట్ ఈ ఐసిఐసిఐ బ్యాంకు మీద ఏవైనా చర్యలు తీసుకుందా? అదే విధంగా అతను చనిపోయినందుకు ప్రభుత్వం గాని, ఈ బ్యాంకులు గాని ఏదైనా కాంపెన్సేషన్ ఇవ్వడం జరిగిందా? అని మీ ద్వారా మినిష్టరు గారిని అడుగుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, ఈ యాదయ్య కేసు విషయంలో Cr.No.475/07, U/s 341, 342, 365, 304 r/w 34 IPC was registered at Panjagutta Police Station and all the accused were arrested and remanded to judicial custody. The case is being charge sheeted. ఆ తరువాత ఇప్పటివరకు ఇటువంటి కేసులు 6 నమోదు చేయడం జరిగింది. కొన్ని కేసుల్లో ఇన్‌వెస్టిగేషన్ కొనసాగుతోంది. కొన్ని కేసుల్లో కాంప్రమైజ్ అయ్యారు. ఈ వసూళ్లకు సంబంధించిన విషయంలో ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదు. భారతీయ రిజర్వు బ్యాంకు ఇచ్చిన కొన్ని గైడ్‌లైన్స్ వున్నాయి. వాటి ప్రకారమే వాళ్లు వ్యవహరించాలి. దీనికి భిన్నంగా వాళ్లు వ్యవహరిస్తే అంటే చట్టం ప్రకారం, క్రిమినల్ కోడ్‌కి వ్యతిరేకంగా వ్యవహరించినా, ఉల్లంఘించినా వారి మీద కేసులు రిజిష్టరు చేయడం జరుగుతుంది. వాళ్లకు కూడా ఒక కోడ్ ఆఫ్ కాండక్ట్ వుంది. మాకు తెలిసిన సమాచారం ప్రకారం The banks and their Agents should not resort to intimidation or harassment of any kind either verbal or physical against any person in the debt collection efforts including acts intended to humiliate publicly. ఇవి అర్.బి.ఐ. నుంచి వున్న జనరల్ గైడ్‌లైన్స్. ఈ గైడ్‌లైన్స్‌ను ఆధారం చేసుకొని, ఆ బ్యాంకుల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌లు ఆ కోడ్‌ను దృష్టిలో పెట్టుకుని ఏజెంట్స్‌తో అగ్రిమెంట్ అవుతారు. ఆ విధంగా కొన్ని గైడ్‌లైన్స్ ఇచ్చి వాళ్లు వసూలు చేయడానికి ఏర్పాటు జరిగింది. అది సాధారణంగా వున్నటువంటి విషయం. ఆ విధంగా జరుగుతున్నపుడు, చట్ట విరుద్ధంగా వ్యవహరించిన ఏజెంట్లపైన గాని, బ్యాంకర్స్‌పైన గాని మేము పోలీసు ద్వారా యాక్షన్ తీసుకోవడం, లేక మాకు విజ్ఞప్తి చేసుకున్న సంబంధిత కేసుల్లో యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు (కృష్ణా, గుంటూరు)ః అధ్యక్షా, కృష్ణా, గుంటూరు రెండు జిల్లాల్లో కొన్ని ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల కార్యక్రమాల వల్ల గత రెండేళ్లుగా సుమారుగా 50 మంది మరణించారు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ ః మీరు గమనించే వుంటారు. ఇటీవల రిజర్వుబ్యాంకు గవర్నరు శ్రీ వై.వి. రెడ్డి గారు కూడా చాలా స్పష్టంగా హెచ్చరించారు. రికవరీ ఏజెంట్ల ద్వారా మీరు ఇలాంటి వేదింపులకు గురిచేస్తే అసలు ఏజెంట్లనే పెట్టుకోనివ్వము అని చెప్పారు. మేము ప్రభుత్వాన్ని అడిగేదేమంటే, ఈ రికవరీ ఏజెంట్ల సమస్య ఒక్కటే కాదు, ఇందులో ప్రైవేట్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ సృష్టించే సమస్యలు చాలా వున్నాయి. క్రెడిట్ కార్డులు సరెండర్ చేసినా కూడా బిల్లులు వస్తున్నాయి. నేను క్రెడిట్ కార్డు సరెండర్ చేసిన తరువాత కూడా నాకు ఇంకా బిల్లులు వస్తూనే వున్నాయి. చాలా ప్రైవసీ అటాక్స్ జరుగుతున్నాయి. ప్రతిరోజు మీకు లోన్ కావాలా? అంటూ నాకు 4 ఫోన్లు వస్తున్నాయి. అందువల్ల సమగ్ర చట్టం చేసే ఆలోచన ప్రభుత్వం ఏదైనా చేస్తోందా? నేను గత సమావేశంలో దీని పైన షార్ట్ డిస్కషన్ నోటీసు ఇచ్చాను, అది డిస్కషన్‌కి రాలేదు. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, మీరు ఇప్పటికైనా ఒక కాంప్రెహెన్సివ్ యాక్టు తీసుకురావాలి. ఎందుకంటే ఈ ప్రైవేట్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ చేతుల్లో కన్స్యూమర్లు రకరకాల నష్టాలకు గురిఅవుతున్నారు, హిడెన్ చార్జెస్ వసూలు చేస్తున్నారు. క్రెడిట్ కార్డు యూజర్స్ మోసపోతున్నారు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఒక కాంప్రెహెన్సివ్ యాక్టు ఏదైనా ప్రభుత్వం తెస్తుందా? అని అడుగుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి ః అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి పోలీసుకు సంబంధించినంతవరకు క్రిమినల్ చర్యలు తీసుకునే విషయంలో చిట్‌ఫండ్ యాక్ట్ ప్రకారం గాని, ఇతర యాక్ట్ ప్రకారం గాని, ఇప్పుడున్నటువంటి చట్టాల ప్రకారం గాని వారు చేసే ఆగడాలను నిరోధించడానికి, వారు చేసే తప్పుడు కార్యకలాపాలను అరికట్టడానికి వీలు లేకపోతే తప్పకుండా చట్టంలో మార్పులు చేసుకుంటాము. నాగేశ్వర్ గారు క్రెడిట్ కార్డులకు సంబంధించి తెలియజేశారు. ఈ బ్యాంకింగ్ సిస్టంకు సంబంధించి గాని, అందులో జరిగే అవకతవకలకు సంబంధించి గాని, ఇదంతా కూడా బ్యాంకులకు సంబంధించిన విషయం. ఇప్పుడు మనముందున్న ప్రశ్నకు, ఈ ప్రశ్నకు ఉన్నటువంటి సంబంధం వేరని గౌరవసభ్యులు గమనించాలి. ఐనప్పటికీ దీన్ని దృష్టిలో పెట్టుకొని ఈ శాఖకు సంబంధించినంతవరకే కాకుండా చిట్‌ఫండ్స్‌కు సంబంధించి లేక ఆర్థిక లావాదేవీలకు సంబంధించి మా శాఖకు ఎంతవరకు సంబంధం వుందో పక్కనే వున్న ఆర్థిక శాఖా మంత్రి గారికి తెలియజేస్తాను. వారు కూడా వింటూనే వున్నారు. లేకపోతే, మేము ఇద్దరం కలసి సమన్వయంగా వాటిని నిరోధించడానికి అవసరమైన చట్టం కూడా ఏదైనా తక్కువ వుంటే తప్పకుండా దాన్ని బలోపేతం చేస్తాము.

MR. CHAIRMAN: Question No. 84 (468) is withdrawn by the Member.

Now, the Question No. 85, Mr. G. Tippeswamy, put your Question for Minister for Endowments.

## దేవాలయ భూముల దురాక్రమణ

ప్రశ్న నెం ః 85 (283)

శ్రీ జి. తిప్పేస్వామి (అసెంబ్లి) – గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) రాష్ట్రంలోని చాలా దేవాలయ భూములను ఆక్రమించారన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అట్టి ఆక్రమిత భూములను గుర్తించి, సదరు భూములను ఇందిరమ్మ గ్రామాలు పథకం క్రింద కేటాయించి గృహాలను నిర్మించాలన్న ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా?

**దేవాదాయ శాఖా మాత్యులు ( శ్రీ జె. రత్నాకర్ రావు ):**

అ) లేదండి.

అ) అట్టి ప్రతిపాదన ఏది లేదు.

శ్రీ జి. తిప్పేస్వామి ః అధ్యక్షా, అందరికీ బాగా తెలుసు. ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం ద్వారా మన రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని లక్షల ఇళ్లు దాదాపు 50 నుండి 60 లక్షలు ఇళ్లు కట్టించేందుకు అవకాశం వుంది, కడుతున్నారు కూడా. మరి పూర్వం గ్రామానికి ఎన్ని ఇళ్లు కట్టేవారో తెలియదు గాని, ఈ రోజు గ్రామానికి అదనంగా ఒక గ్రామమే తయారయ్యే అవకాశం వుంది. ఇటువంటి ఇళ్లకు స్థలాభావం చాలా వుంది. మరి దేవాదాయ శాఖకు సంబంధించిన భూములు చాలా గ్రామాల్లో వున్నాయి. మీ ద్వారా మ ంత్రి గారిని అడిగేదేమంటే ఇందిరమ్మ ఇళ్లకు దేవాదాయ శాఖ భూములేవైతే వున్నాయో వాటిని ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా నేను అధికారులతో మాట్లాడితే, ఈ భూములపైన హైకోర్టులో స్టే కూడా వుంది అంటున్నారు. అందువలన, ఏకగ్రీవంగా ఒక నిర్ణయం తీసుకుని, ఈ భూములేవైతే ఇందిరమ్మ ఇళ్లకు, కాలనీలకు అవసరం వుంటుందో ఆ ఇళ్లకు కావాల్సినటువంటి స్థలాలు ఇవ్వడానికి హైకోర్టు ద్వారా ఏకగ్రీవంగా ఒక ఆర్డర్ కూడా తీసుకురావలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. తప్పకుండా మంత్రిగారు దీనిపైన సమగ్రమైన ఆదేశాలు జారీ చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకర్ రావు ః అధ్యక్షా, ఈ ఇందిరమ్మ ఇళ్ల స్థలాలకు సంబంధించి దేవాదాయ శాఖా చట్టము 30/87 క్రింద దేవాదాయ శాఖకు చెందిన భూములను ఇందిరమ్మ గ్రామాలకు ఇళ్ల స్థలాలుగా ఇచ్చే వీలు లేదు. రెండవది హైకోర్టు W.P.No. 1181/2005 ఆర్డర్‌లో వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ వేలం వేయడానికి వీలులేదని చెప్పడం జరిగింది. ఇదివరకు ఏదైతే వుందో ప్రభుత్వం దేవాదాయ శాఖకు సంబంధించిన భూములు ఎవరికైనా ఇవ్వాలనుకున్నా గాని ఇవ్వడానికి వీలు లేదు అని హైకోర్టు ఒక ఆర్డర్ పాస్ చేసింది. దాని వల్ల ఇవ్వలేని పరిస్థితి వుంది. ఎక్కడైనా అవసరమనుకున్నపుడు హైకోర్టును సంప్రదించి హైకోర్టు ద్వారానే క్లియరెన్స్ తీసుకుని ఇచ్చే వీలుంది. ఈ మధ్య కొంతమందికి ఇళ్ల స్థలాలకు సంబంధించి మా దృష్టికి రావడం జరిగింది. అయితే మేము కలెక్టరు గారికి చెప్పడం జరిగింది. ఈ భూములు ఇందిరమ్మ ఇళ్లకు అవసరమున్నది కాబట్టి, హైకోర్టు పర్మిషన్ అడగమని చెప్పడం జరిగింది. అందులో మేము ఎలాంటి అభ్యంతరం చెప్పదలుచుకోలేదు. ఆ విధంగా హైకోర్టు వారి ద్వారా తీసుకున్న స్థలాలు ఇందిరమ్మ ఇళ్లకు ఇచ్చే వీలు పడుతుందే తప్ప, స్వతహాగా మేము ఇచ్చే వీలు లేదు. ప్రభుత్వం ఇదివరకు వున్న భూములకు

కూడా అనుమతి ఇవ్వడం లేదు. హైకోర్టు మా అనుమతి లేకుండా బహిరంగంగా వేలం వేయడానికి వీలు లేదు అని ఆర్డరు ఇచ్చింది కాబట్టి చెప్పడం జరుగుతుంది. కాబట్టి ఇవ్వడానికి వీలు లేకుండా ఉన్నటువంటి విషయాన్ని జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువచ్చి తద్వారా తీసుకునే అవకాశం వుంది.
ఉ.11.00

## గుంటూరు జిల్లా ఓగేరు వాగులో పడవ ప్రమాదం

ప్రశ్న నెం.86 (473)

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు – గౌరవనీయులైన రెవన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గుంటూరు జిల్లా, పెదనందిపాడులోని ఓగేరు వాగులో పడవ తలక్రిందులై 9 మంది వ్యక్తులు మృతి చెందిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా:

(ఆ) అయితే, గుంటూరు జిల్లాలోని అనేక వాగులలో అట్టి ప్రమాదాలను నివారించేందుకు తీసుకున్న రక్షిత చర్యలేమిటి?

**రెవన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారి తరఫున (శ్రీ కొణతాల రమకృష్ణ):**

(అ) అవునండి.

(ఆ) రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో ఓగేరు వాగుపై వంతెనను నిర్మించేందుకోసం సాగునీటి శాఖ సూపరింటెండింగి ఇంజనీరు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. జిల్లాలోని ప్రజలు ప్రతినిత్యం దాటాల్సినట్టి సదరు వాగులు / డ్రెయిల్ల అన్నింటిపైన వంతెనలు / కాలిబాట వంతెనలను నిర్మించాలని సూచించడమయింది.

వాగుల ప్రదేశాలలో నివసించే, పడవలపై ప్రయాణించే స్థానిక ప్రజలకు పడవలు, దోనెలు, బల్లకట్టు మొదలైన వాటిపై సామర్థ్యానికి మించి ప్రయాణించరాదని సంబంధిత తహసిల్దారు / పోలీసులు సదరు ప్రాంతాలలో సమావేశాలు నిర్వహించడం ద్వారా ప్రసార మాధ్యమం ద్వారా అవగాహన కల్పించడమవుతున్నది. అదేవిధంగా, పడవ సామర్ధ్యానికి మించి వ్యక్తులను తీసుకెళ్లరాదని పడవ యజమానులను / నడిపే వారిని ఆదేశించడమవుతున్నది.

శ్రీ కె.యస్.లక్ష్మణరావు : అధ్యక్షా, గత నెలలో గుంటూరు జిల్లా, పెదనందిపాడు ప్రాంతంలోని అన్నవరం అనే గ్రామం దగ్గర ఓగేరు వాగులో పడవ మునిగి 9 మంది మరణించారు వారికి ప్రభుత్వ యంత్రాంగం కూడా సహాయం అందించింది, నేను కాదనడం లేదు. కాని ఇటువంటి ప్రమాదాలు ఆ జిల్లాలో ఇది మొదటిది కాదు చివరిది కూడా కాదు బహుశా, ఇటువంటివి గత రెండు సంవత్సరాలలోనే ఆరు నుండి ఏడు సార్లు ఈ పడవ ప్రమాదాలు జరిగాయి. అట్లా జరిగినప్పుడు కూడా అక్కడ వంతెనలు నిర్మిస్తామని ఫుట్ బ్రిడ్జేస్ నిర్మిస్తామని హామి ఇచ్చారు, ఆ హామీలు ఇంతవరకు అమలు జరగలేదు. మీ ద్వారా మంత్రిగారిని కోరేది

ఏమిటంటే, ఇటాటి ప్రమాదకరమైన వాగులు లేక కాలువలు ఎక్కడైతే ఉన్నాయే అక్కడ కచ్చితంగా బ్రిడ్జెస్ నిర్మించేవిధంగా చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా.రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు) : అధ్యక్షా, పడవ ప్రమాదంలో 9 మంది చనిపోయిన మాట వస్తవం. అందులో నలుగురు పెద్దవాళ్లు, అయిదుగురు బాలికలు, వ్యవసాయ కూలీలుగా ఉన్న వాళ్లు చనిపోయారు. మంత్రిగారు వారి సమాధానంలో కోటిన్నర రూపాయలతో బ్రిడ్జి కన్‌స్ట్రక్షన్‌కు సంబంధించిన ప్రపోజల్ ఇరిగేషన్ డిపార్టుమెంట్ వాళ్లు పంపించారు అన్నారు. అక్కడ ఓగేరు వాగు మీద బారుకండి, actual గా ఓగేరు strengthening of the tank bund వాటికి సంబంధించిన పదహారు కోట్లరూపాయలతో ఒక ఎస్టిమేషన్ తయారు అవుతుందంటే, ఆ ప్రక్కన మొన్న జరిగిన అన్నారం అనే విలేజి అండి, దానిక్రింద రాజుపాలెం అనే విలేజి దగ్గర కూడా ఒక వంతెన కావాలనే ప్రపోజల్ ఒకటి వుంది. మరి ఈ ఎస్టిమేషన్ దాని గురించి పంపించారా? దీనిగురించి పంపించారా తెలియదు. రాజుపాలెం దగ్గర, అట్లాగే అన్నవరం దగ్గర మరియు ఉప్పలపాడు దగ్గర, ఈ గ్రామాలన్నింటిలో కూడా ఎక్కువ మంది రైతులు, వ్యవసాయ కూలీలు ప్రొద్దున లెగిస్తే వాగుదాటి అవతల ప్రక్కకి వెళ్లే పరిస్థితులు వున్నాయి గానుక బాగా ప్రాధాన్యతగా పెట్టుకొని మూడు వంతెనలను నిర్మించే కార్యక్రమం చేపట్టాలని, మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, గత అక్టోబర్ 20వ తేదీన 11 మంది ప్రయాణిస్తూ, 9 మంది చనిపోయారు. ఆ చనిపోయిన వారందరికి కూడా ఆపద్బంధువు సి.యం.రిలీఫ్ ఫండ్ నుంచి చినపోయిన వారి ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున పరిహారం ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు తెలియపరిచినట్లుగా, చాలా చోట్ల ఇటువంటి ప్రమాదాలు నిత్యము జరుగుతున్నాయి. వీటికి సంబందించి, ప్రభుత్వం ఒక నిర్ధిష్టమైన ప్రణాళికతో అక్కడ వంతెనలు నిర్మించాలనే ఆలోచనతో, ఎక్కడైతే ఇటువంటివి జరుగుతున్నాయో అక్కడ బోటు ఆపరేటర్స్ సంబందించి ప్రివెంటీవ్ యాక్షన్ తీసుకోవడానికి పర్మిషన్స్ స్ట్రీమ్ లైన్ చేయాలని, అది ఇప్పుడు అన్-లైసెన్డ్స్ బోట్ ఆపరేటర్సు, బోట్ యొక్క సామర్థ్యం తక్కువ వుంటే దాని సామర్థ్యాన్ని మించి ఎక్కువ మంది ప్రయణించడం వల్ల ఇటువంటి దుర్ఘటనలు ఈ మధ్య కాలంలో ఎక్కువగా జరుగుతున్నాయి. వీటిని అరికట్టల్సిన సామాజిక భాధ్యత ప్రభుత్వంతోబాటు, అక్కడ వున్న ప్రజల మీద కూడా వున్నది. గ్రామ కట్టుబాటుతో కొద్దిగా మోనిటర్ చేయవలసిన అవసరం వుంది. గౌరవ సభ్యులు అడిగినట్లు, శాశ్వత ప్రాతిపధిక మీద ఇక్కడ ఉన్నటువంటి, వాగులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారని అడిగారు. సుమారు, ఇప్పటికే కోటి యాభై లక్షల రూపాయలతో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి ప్రతిపాదనలు వచ్చాయి, అవి ప్రభుత్వం పరిశీలనలో వున్నాయి. తప్పనిసరిగా అవి మంజూరు చేసి అక్కడ వంతెన నిర్మించే ఏర్పట్లు చేయడమే కాకుండా, ఇప్పుడే శ్రీనివాస్ గారు అడిగినట్లు, అన్నారం అనే గ్రామానికి సంబందించి మీకు సింగిల్ లైన్ బ్రిడ్జ్ ఒకటి నిర్మించడానికి ప్రతిపాదనలు ఇరిగేషన్ డిపార్టుమెంట్ నుంచి వచ్చాయి. అంతేకాకుండా, మరొకటి కూడా శ్రీనివాస్ గారు అడిగారు, అది రాజుపాలెం సబందించినది. ఈ రాజుపాలెంకు సబందించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి వచ్చాయి. వాటికి సంబందించినటువంటి అడ్మినిస్ట్రేటీవ్, టెక్నికల్ శాంక్షన్ కూడా త్వరలో ఇచ్చి వచ్చే సీజన్‌లో అక్కడ కావలసిన పనులు ఏర్పాటు చేయడానికి, పనులు మొదలు పెట్టడానికి కావలసిన ఏర్పట్లు చేయడం జరుగుతుంది. ఇవే కాకుండా, అక్కడ ఉన్నటువంటి కాల్వల విషయంలో సుమారుగా ప్రభుత్వం ముందు చాలా ప్రతిపాదనలు వున్నాయి. వివిధ స్థాయిలలో అవి తప్పనిసరిగా వాటికి సంబందించిన ఫుట్ బ్రిడ్జేస్ కాని, డబల్ లైన్ బ్రిడ్జేస్ కాని

ఏర్పాటుచేయడానికి సుమారు ఆరు, ఏడు ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గర వున్నాయి. అవి అన్నీ కూడా మంజూరు చేయడం జరుగుతుంది.

డా.రాయపాటి శ్రీనివాస్: అధ్యక్షా, మొన్న తొమ్మిది మంది చనిపోయింది అన్నారం గ్రామానికి సంబంధించి అండి, అంటే రాజుపాలెంకు సంబందించి సమస్య ఉన్నది, అట్లాగే ఉప్పలపాడు దగ్గర ఓగేరు వాగుకు సంబంధించి సమస్య వుంది, వాటిని కూడా మీరు పరిశీలన చేసి ఎస్టిమేట్స్ పంపించాలని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, ఉప్పలపాడుకు సంబందించి కూడ సింగిల్ లైన్ బ్రిడ్జ్ అక్కడ నిర్మించాలనే ప్రతిపాదన వుంది, అది కూడా ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఇంకా కూడా అక్కడ క్రిష్టా డెల్టా మొడర్నైజేషన్‌లో సంబందించి, కొండపాటూరు, కాకుమాను అనే దగ్గర కూడా ఒక ప్రతిపాదన వుంది. అది మొడర్నైజేషన్‌లో హైలెవెల్ బ్రిడ్జ్ డబల్ లైన్ బ్రిడ్జ్ నిర్మించడానికి కావలసిన ఏర్పాట్లు క్రిష్టా మొడర్నైజేషన్‌లో జరుగుతోంది. గౌరవ సభ్యులు లక్ష్మణరావు గారు చెప్పినట్లు క్రిష్టా డెల్టా మొడర్నైజేషన్ ఈ ప్రభుత్వం చేపడుతుంది, ఆవిధంగా చేపట్టినప్పుడు, ఈ వీకైన గట్లన్నింటిని కూడా పటిష్టం చేసి లైనిగ్ వేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

ఉ.11.10

## కార్పొరేటు ఆసుపత్రులలో పేదలకు రాయితీలు

ప్రశ్న నెం. 87 (457)

శ్రీ బి. కమలాకర్‌రావు (నామినేటెడ్)– గౌ. వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) 30 శాతం అవుట్ పేషంట్ సర్వీసులను పేదలకు ఉచితంగా సమకూర్చాలనే నిబంధనతో రాష్ట్రంలోని కార్పొరేటు ఆసుపత్రులకు భూమి కేటాయింపు, వైద్య పరికరాల దిగుమతి, ఇతర సెస్సుల చెల్లింపులలో అనేక రాయితీలను కల్పిస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ప్రస్తుతం అట్టి నిబంధనలను కార్పొరేటు ఆసుపత్రులు నెరవేరుస్తున్నాయా?

(ఇ) లేనట్లయితే, అవి నెరవేరుస్తున్న నిబంధనలను పర్యవేక్షించడానికి ఏదేని స్వతంత్ర ఏజెన్సీని నియమించడమవుతుందా?

(ఈ) కార్పొరేటు ఆసుపత్రులతో సమానంగా ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి పర్చడానికి ఏదేని ప్రతిపాదన ఉందా?

**వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి ) :**

(అ) అవునండీ, కనీసం 15 శాతం పడకలను ఉచితంగా పేదలకు రిజర్వ్ చేయాలన్న షరతుకు లోబడి హైదరాబాద్ జిల్లా గోల్కొండ తాలూకా, బంజారాహిల్స్‌లోని షేక్‌పేట గ్రామంలో సర్వే నం. 403 లో 30

ఎకరాల విస్తీర్ణం గల భూమిని మార్కెటు విలువ చెల్లింపుపై దక్కన్ మెడికల్ సెంటర్ (ప్రస్తుతం అపోలో ఆసుపత్రిగా పేరు మార్చిన) పేరిట కేటాయించడం జరిగింది. అదే విధంగా, ఎల్.వి. ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు రంగారెడ్డి జిల్లా, రాజేంద్ర నగర్ మండలం, కిస్మత్‌పూర్ గ్రామం వద్ద మార్కెటు విలువ చెల్లింపుపై 5 ఎకరాల 19 గుంటల భూమిని కేటాయించడం జరిగింది. డయాగ్నోస్టిక్ సర్వీసులతోపాటుగా 40 శాతం పేషంట్ సర్వీసులను ఉచితంగా పేదలకు సమకూర్చాలని, ఆసుపత్రులలో 10 శాతం పడకలను నెలకు రూ. 500 ల కంటే తక్కువ ఆదాయం గల కుటుంబాలు చికిత్స కోసం రిజర్వ్ చేయాలనే నిబంధనతో వైద్య పరికరాలను దిగుమతి చేసుకోవడానికి 62 సంస్థలు కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు ప్రయోజనాన్ని వినియోగించుకున్నాయి.

(ఆ) అవునండీ

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఈ)కార్పొరేటు ఆసుపత్రులతో సమానంగా వైద్య సేవలను సమకూర్చడానికి ప్రభుత్వ ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడమవుతున్నది.

SRI B. KAMALAKAR RAO : I have got many supplimentaries. With your kind permission, I will ask a couple of questions. అధ్యక్షా, 28-9-1996న కార్పొరేట్ హాస్పిటల్స్ మీద వేసిన శాసనసభా సంఘం ఒక నివేదికను సమర్పించింది. నిబంధనల ప్రకారం పేద వాళ్లకు ఉచిత వైద్యం అందించని ప్రయివేట్ హాస్పిటల్స్ యొక్క లైసెన్సు రద్దు చేయాలని సిఫార్సు చేయడంతోపాటు, కార్పొరేట్ హాస్పిటల్స్ పనితీరు మెరుగుపరిచే విషయంలో అనేక సిఫార్సులు చేసింది. ఎ.పి. ప్రయివేట్ మెడికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌ను 2002 సం.లో చేసినప్పటికీ, ప్రయివేటు హాస్పిటల్స్‌ను నియంత్రించేందుకు ఇప్పటి వరకు విధి విధానాలు ఖరారు చేసినట్లుగా లేదు. 2004, జూలైలో జరిగిన శాసనసభ సమావేశాలో గౌ.ఆర్థిక మంత్రిగారు మాట్లాడుతూ హామి ఇచ్చారు. దాన్ని కూడా అమలు చేయలేదు. ఇప్పటి వరకు చట్టం క్రింద నియమ నిబంధనలు రూపొందించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఒక నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేసి, దానికి తగినన్ని అధికారాలు ఇచ్చి, రాయితీలు పొందిన హాస్పిటల్స్ పేద రోగులకు ఉచిత వైద్యం అందించే విషయంలో నియమ నిబంధనలు అమలు చేసేటట్లు ఫీజులు మినహాయించేటట్లు చేస్తుందా?

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, ఒక కమిటీని వేసి, కొన్ని హాస్పిటల్స్ పర్యవేక్షణ కొరకు పంపడం జరిగింది. పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించే హాస్పిటల్స్ కొన్ని ఉన్నాయి. సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రి, నవీన్ డెంటల్ హాస్పిటల్, తిరుపతి, అరవింద నేత్రాలయ మీనాక్షి డయాగ్నోస్టిక్ సెంటర్, ఎండోక్రైనాలజీ సెంటర్, హైదరాబాద్, ఎ.పి.సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్, హైదరాబాద్, రుక్ స్మయిల్ హాస్పిటల్, హైదరాబాద్, అశ్విని హాస్పిటల్, గుంటూరు, సౌమ్య మల్టీ స్పెషాలిటీ, సికింద్రాబాద్, అమరావతి మెడికల్ సైన్స్, గుంటూరు, రాజ్ ఎమర్జన్సీ హాస్పిటల్, రాజమండ్రి, ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్, హైదరాబాద్, విజేత హాస్పిటల్, విజయవాడ, విజయ కంటి హాస్పిటల్, గుంటూరు. అదే విధంగా డిఎమ్‌ఇ మరియు నోడల్ ఆఫీసర్ కలిసి అపోలో హాస్పిటల్, మెడిసిటీ హాస్పిటల్‌ను సందర్శించడం జరిగింది. అపోలో ఆసుపత్రి వాళ్లు ప్రతి గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు జరుపుతున్నారు. అదే విధంగా మూడు నెలలకు ఒకసారి, అక్కడక్కడ గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. మెడిసిటీ హాస్పిటల్‌ను కూడా వాళ్లు సూపర్‌వైజ్ చేశారు. అయితే ఆరోజు రికార్డు లేదని హాస్పిటల్ వాళ్లు రికార్డులు చూపించలేదు. తెల్లరంగు రేషన్‌కార్డుదారులకు, పేద ప్రజలకు వాళ్లు

*ఉచిత వైద్యం మరియు తగ్గింపు ధరలు  చికిత్సలు అందిస్తున్నారు.  అదే విధంగా హైదరాబాద్‌లోని ఆంధ్ర మహిళా సభ కూడా అందిస్తోంది.  1981 సం.లో  అపోలో హాస్పిటల్‌కు అప్పటి మార్కెట్ రేటు ప్రకారం స్థలం* ఇచ్చిన మాట  నిజమే.

SRI B.KAMALAKAR RAO : I am talking about Regulatory Authority system in which rules were framed..  I am asking whether those rules and regulations are to regulate the private hospital establishment ?

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, ప్రయివేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ రిజిస్ట్రేషన్ మరియు రెగ్యులేషన్ రూల్స్ 2007, 28-4-2007వ తేదీన ప్రవేశపెట్టబడ్డాయి.  స్టేట్  లెవల్‌లో, డిస్ట్రిక్ట్ లెవల్‌లో కమిటీలను ఇప్పుడే రూపొందిస్తున్నాము.  త్వరలోనే తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ మల్లు  భట్టి విక్రమార్క(ఖమ్మం) : అధ్యక్షా, పేద వాళ్లకు ఉచిత  వైద్య  సౌకర్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం  అమలు చేస్తున్న విధానం వల్ల ఎంతో మందికి మేలు జరుగుతోంది.  హాస్పిటల్స్ ఏర్పాటు కొరకు అనేక వైద్య సంస్థలు గవర్నమెంట్‌కు అప్లికేషన్స్ పెట్టుకుని, చాలా రాయితీలు పొందాయి.  ప్రభుత్వం నుండి ఆ విధంగా సహాయ సహకారాలు తీసుకున్న తర్వాత కూడా, పేదలకు  ఉచిత వైద్యం అందించని  హాస్పిటల్స్ ఎన్ని ఉన్నాయి?   అటువంటి హాస్పిటల్స్ మీద ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో మంత్రిగారు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో 62 సంస్థలు కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు ప్రయోజనాన్ని వినియోగించుకున్నాయని చెప్పారు.  ఆ 62 సంస్థల పేర్లను సభ ముందు పెట్టడానికి మంత్రిగారు అంగీకరిస్తారా?  అదే విధంగా ప్రభుత్వం నుండి రాయితీలు పొందిన హాస్పిటల్స్ ఏ శాతం మేరకు పేదలకు ఉచిత వైద్యం అందించాలో తెలిపే బోర్డులను, రేషన్ షాపుల్లో ధరలు సూచించే బోర్డులు మాదిరిగా, డిస్‌ప్లే చేయడాకి మీరేమైనా ఆలోచిస్తారా?  రెండవది, ఉచిత చికిత్సలు చేస్తున్నారు.  అయితే ఊరికే  వైద్య సలహాలు మాత్రమే ఇస్తున్నారా, లేకపోతే బ్లడ్ టెస్ట్ వంటి టెస్టులు చేస్తున్నారా లేదా స్పెసిఫిక్‌గా చెప్పాలి.

శ్రీ సిహెచ్ సీతారాములు (అసెంబ్లి): అధ్యక్షా, కార్పొరేట్  హాస్పిటల్స్‌కు ప్రజల సొమ్మును  కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి.  ఇప్పుడే మంత్రిగారు చెప్పారు 30 శాతం పేద ప్రజలకు వైద్యం అందిస్తున్నారని.  ఇది పచ్చి అబద్ధం.  కాకపోతే ఔట్ పేషెంట్ విభాగంలో జ్వరం గోళీ, ఇంకో గోళీ ఇచ్చి పంపిస్తుండవచ్చు.  వాస్తవానికి పేదలకు వాళ్లు 30 శాతం ఉచిత వైద్య సేవలు అందించడం లేదు.  కార్పొరేట్ హాస్పిటల్స్ మీద అజమాయిషీ చేసే కమిటీ ఏదైనా ఉందా?  లేకపోతే, ఇప్పటికైనా అటువంటి కమిటీ వేస్తారా? లేదా హౌజ్ కమిటీ   వేసే అవకాశం ఉందా?  కార్పొరేట్ ఆసుపత్రులతో సమానంగా వైద్య సేవలను సమకూర్చడానికి ప్రభుత్వ ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడమవుతుందని మంత్రిగారు చెప్పారు.  కాని నేను ఇప్పుడు మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను--ఒక  సీరియస్ యాక్సిడెంట్ కేసును నిన్న నిమ్స్  హాస్పిటల్‌కు తీసుకునిపోతే, అక్కడి డాక్టర్లు ఏమి చెప్పారంటే, మా దగ్గర 27 వెంటిలేటర్స్ మాత్రమే ఉన్నాయి, కాని ఈ రోజు 30 మంది వచ్చారు, కాబట్టి  కార్పొరేట్ హాస్పిటల్స్‌కు పోండి అని స్పష్టంగా చెప్పారు.  నిమ్స్ హాస్పిటల్ పరిస్థితే ఈ విధంగా ఉంటే మిగతా కార్పొరేట్ హాస్పిటళ్లో పేద రోగులకు  న్యాయం  జరుగుతుందా?  కాబట్టి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కావలసిన ఎక్విప్‌మెంట్, తగిన వసతులను కల్పించేందుకు ఈ ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈనాడు కార్పొరేట్ హాస్పిటల్స్ వ్యాపార సంస్థలుగా మారిపోయాయి. ముఖ్యంగా ప్రభుత్వ సహాయ సహకారాలు పొందిన కార్పొరేట్ హాస్పిటల్స్ పేద వాళ్లకు ఉచిత వైద్య సహాయం అందిస్తున్నాయని చెప్పి అంటున్నారు. ఏయే హాస్పిటల్స్ ఎవరెవరికి ఉచిత వైద్యం అందించాయి, ఎవరెవరికి ఉచితంగా ఆపరేషన్లు చేశాయి, ఏయే హాస్పిటల్స్ ఉచిత వైద్య సలహాలు అందించాయో తెలిపే లబ్దిదారుల లిస్టులను ప్రతి నెలా ప్రభుత్వానికి అందచేస్తున్నాయా? ఆ విధంగా అందించేందుకు చూసే సిస్టమ్ ఏదైనా ఉందా? ప్రతి నెలా లబ్దిదారుల లిస్టును ప్రభుత్వం తెప్పించుకుంటే బాగుంటుంది.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వోద్యోగులకు గుర్తింపు పొందిన హాస్పిటళ్లో చికిత్స పొందేందుకు ఉద్యోగస్తులు తమ ఐ.డి. కార్డులను చూపిస్తే సరిపోతుందని జి.ఓ. 74, 105 ల్లో స్పష్టంగా పొందుపరిచారు. అదే సౌకర్యాన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌కు కూడా వర్తింప చేసేందుకు ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా?

శ్రీ ఎం . మాణిక్యరావు(అసెంబ్లి): నేను ప్రత్యేకంగా మనవి చేసేది, అపోలో హాస్పిటల్‌కు ప్రభుత్వం రాయితీలు ఇచ్చినందువల్ల పేదలకు ఉచితంగా 15, 30 శాతం వైద్యం అందించాలని అగ్రిమెంట్ కుదుర్చుకోవడం జరిగింది. అది వ్రాతపూర్వకంగా ఉంది. కాబట్టి, Whether this Government is adhering to that agreement or not . If the hospital authorities are not adhering to that agreement, please take back that land from them.
ఉ.11.20

నా క్వశ్చన్ ఏమిటంటే, అపోలో ఆసుపత్రి మీద మన గవర్నమెంట్ కంట్రోల్ వుందా ? Sir, 30 acres of land was given to them at the rate of Rs.15/- per sq. yard. But we have got hardly any control over that. It was told by the Cabinet at the time of allotment that the said land should only be used for medical purposes. Is it happening now ? The Government should think about all these things.

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు వెలిబుచ్చిన ఆవేదనను నేను అర్ధం చేసుకున్నాను. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను ఉపయోగించుకుని నిబంధనల మేరకు సదుపాయాలను ఉపయోగించుకోని ప్రైవేటు ఆసుపత్రులపై కఠినమైన చర్యలను తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా నిమ్స్ గురించి మాట్లాడారు. అక్కడ నిమ్స్‌లో పరికరాలను ఏర్పాటు చేయడం గురించి అడిగారు, దానికి ఒక ప్రత్యేకమైన క్వశ్చన్‌ను వేయమనండి. ఎందుకంటే దానికి సంబంధించిన పూర్తి సమాచారం నా వద్ద లేదు.

నిమ్స్ గురించి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంది. నిమ్స్‌ను అభివృద్ధి చేయడానికి బీబీనగర్‌లో 161 ఎకరాలను కేటాయించడం జరిగింది, అక్కడ ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయబోతున్నాము. ఆ విధం గా దానిని అభివృద్ధి చేసినపుడు గౌరవ సభ్యులు అడిగినట్లుగా వెంటిలేటర్ల సంఖ్యను కూడా పెంచడం సాధ్యమవుతుంది. నిమ్స్ గురించి చాలా సమాచారం వుంది, అదంతా చెప్పాలంటే ఒక ప్రత్యేకమైన ప్రశ్నను వేయమనండి.

అదే విధంగా కస్టమ్స్ రాయితీలు పొందిన హాస్పిటల్స్ 62 వున్నాయి, వాటి యొక్క లిస్ట్ ఇవ్వమని అన్నారు. అది కూడా గౌరవ సభ్యులకు పంపించడం జరుగుతుంది. ఏది ఏమైనా కాని, ఈ ఆసుపత్రులను గురించి ప్రతి సభ్యునికీ బాధ్యత వుంది. 10 సంవత్సరాల నుంచీ ఏ పరిస్థితులలో డవలప్మెంట్ లేకుండా ఆగిపోయిన దానిని ఇప్పుడు మేము కదిలిస్తున్నాము. ఒక్కటొక్కటిగా చేసుకొస్తున్నాము. ప్రభుత్వం విధించిన షరతులను పాటించని, పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించని ప్రైవేటు ఆసుపత్రుల యొక్క గుర్తింపును రద్దు చేయడం జరుగుతుందని సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

నోటీసు బోర్డులలో డిస్ప్లే చేయడం గురించి చెప్పారు, తప్పకుండా ఏర్పాటు చేస్తాము, దాని గురించి వారం రోజుల క్రితమే నిర్ణయం తీసుకున్నాము. ప్రతిపక్ష సభ్యులకు కూడా చెప్పాము, రెవ్యూ మీటింగులను గూడా పెట్టబోతున్నాము డిసెంబరు మొదటి వారంలో రెవ్యూ మీటింగ్లును పెట్టి దానికి మెంబర్సును కూడా ఆహ్వానిస్తాము.

శ్రీ మల్లు భట్టీ విక్రమార్క : ప్రభుత్వం విధించిన షరతులను పాటించని ఆసుపత్రులపై చర్యలు తీసుకున్న వాటి సంఖ్య ఎంత ?

శ్రీమతి గల్లా అరుణ కుమారి : నేను ముందరే చెప్పాను, ఇక మీదట తీసుకోవడం జరుగుతుంది. ఇంతకు ముందు ఏమి చర్యలు తీసుకున్నారో నాకు తెలియదు, ఇక మీదట తీసుకోవడం జరుగుతుంది, ఆ సమాచారాన్ని మీకు పంపించడం జరుగుతుంది.

శ్రీ పి.సుధాకర రెడ్డి : ప్రభుత్వ ఉత్తర్వులలో వున్న అంశమైనా కాని, గుర్తింపు పొందిన ఆసుపత్రులను గుర్తిస్తారా లేదా ? ప్రభుత్వోద్యోగులకు ఐడెంటిటీ కార్డు ఆధారంగా చికిత్స చేస్తారా లేదా ?

శ్రీమతి గల్లా అరుణ కుమారి : తగిన చర్యలు తీసుకుంటామని చెప్పాను కదా. మళ్లీ మళ్లీ వేసిన ప్రశ్నే వేస్తున్నారు.

MR. CHAIRMAN : Question No. 88 is postponed at the request of the Member.

శ్రీ పి.సుబ్బారెడ్డి : సర్, ఇంతకు ముందు క్వశ్చన్ పోస్ట్పోన్ అయినట్లుగా వుంది. అయినా వారికి అవకాశం ఇచ్చారు.

మిస్టర్ ఛైర్మన్ : వారికి అట్లా అవకాశం ఇవ్వలేదు.

శ్రీ పి. సుబ్బారెడ్డి : సర్, మీరు ఇచ్చిన రికార్డులోనే ఆ క్వశ్చన్ విత్డ్రా అయినట్లుగా వుంది. నా క్వశ్చన్ ఏమిటంటే, నా క్వశ్చన్కు ముందు క్వశ్చన్ వద్ద విత్డ్రా చేసినట్లుగా వ్రాసారు. కాని వారికి అవకాశం కల్పించారు.

MR. CHAIRMAN : Please take your seat. Now, next question.

## తెలుగు భాషకు ప్రాచీన హోదా

ప్రశ్న నెం. 89(495)

సర్వశ్రీ రుద్రరాజు పద్మరాజు, గిడుగు రుద్ర రాజు, షేక్ హుస్సేన్ (నామినేటెడ్)- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(అ) ప్రపంచంలో అతి ప్రాచీన భాషలలో తెలుగు భాష ఒకటిగా వున్న విషయము వాస్తవమేనా ?

(ఆ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలుగు భాషను నిర్లక్ష్యం చేస్తున్న విషయం వాస్తవమేనా ?

(ఇ) అయితే, ప్రాచీన భాషగా గుర్తింపు, హోదాను పొందడానికి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రభావితం చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి ?

**ఉన్నత విద్యాశాఖా మంత్రి(ముఖ్యమంత్రి గారి తరవున ) ( శ్రీ డి. శ్రీనివాస్ )ః**

(అ) అవునండీ

(ఆ) లేదండీ

(ఇ) కేంద్ర ప్రభుత్వం తెలుగును ప్రాచీన భాషగా గుర్తించడం కోసం, గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు శాసన సభలో ప్రతిపాదించిన అధికారిక తీర్మానాన్ని సభ 22-6-2006 తేదీన ఏకగ్రీవంగా ఆమోదించింది. తెలుగుకు ప్రాచీన భాష హోదాను కల్పించాలనే అభ్యర్థనతో సదరు తీర్మానాన్ని 14-3-2006 తేదీన కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించడంపై సమాచారాన్ని సేకరించి, దానిని కేంద్ర ప్రభుత్వానికి సమకూర్చడానికి సాంస్కృతిక, క్రీడల శాఖ మంత్రి అధ్యక్షతన ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని కూడా ఏర్పాటు చేయడమయింది. టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మను, సభ్యులతో కలిసి గౌరవనీయులైన ప్రధాన మంత్రిని కలిసి, త్వరగా తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించ వలసినదిగా అభ్యర్థించడం జరిగింది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు సమాధానమిస్తూ, తెలుగును ప్రాచీన భాషగా గుర్తించాము, అందుకు గాను కేంద్రంతో మాట్లాడడం జరిగింది, దీనికి ఒక టాస్క్‌ఫోర్స్‌ను వేసాము సాంస్కృతిక శాఖా మంత్రి గారి ద్వారా అని చెప్పారు. 14-3-2006 వ సంవత్సరంలో టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మీకు తెలుసు, తెలుగు భాష యొక్క మాధుర్యం గురించి కాని, తీయదనం గురించి కాని, విదేశస్తులు కూడా వేనోళ్ల పొగిడారు. నాడు సి.పి. బ్రౌన్ కాని, సర్ ఆర్థర్‌కాటన్ కాని ఎందరో మహనీయులు తెలుగు భాష గొప్పతనాన్ని వర్ణించారు. సి.పి.బ్రౌన్ అయితే తెలుగు భాష గురించి మాట్లాడుతూ, ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని చెప్పారు. అదే విధంగా శ్రీకృష్ణదేవరాయలు దేశ భాషలందు తెలుగు లెస్స అని చెప్పారు. ఆయన తెలుగులో ఆముక్తమాల్యద అనే గ్రంధాన్ని స్వయంగా రచించారు.

సి.పి. బ్రౌన్ గారు తెలుగు మీద చేసినంత పరిశోధనల గురించి మనకు తెలుసు. నేను అడిగేది 14-3-2006 న కేంద్రానికి సాంస్కృతిక క్రీడా శాఖా మంత్రి అధ్యక్షునిగా టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. సుమారుగా 1 సంవత్సరం 6 నెలల కాలమైంది. మన రాష్ట్రంలోనే కాకుండా వివిధ రాష్ట్రాలలో, ఇతర దేశాలలో 10 కోట్ల మంది తెలుగు భాషను మాట్లాడే ప్రజానీకం వున్నారు. నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రగడ వంటి మహనీయులు తెలుగు జాతి కోసం చేసిన కృషిని గురించి మన ఇతిహాసాల పీఠికలలో కూడా ప్రస్తావించారు.

నేను మంత్రి గారిని అడుగుతున్నాను, దీనిని మరింత వేగవంతం చేయడం ద్వారా తెలుగు భాష యొక్క ప్రాచుర్యంకు కాని, దాని గుర్తింపుకు కాని మనం కృషి చేయాలని కోరుతూ, ఈ 1 సంవత్సరం 7 నెలల కాలంలో జరిగిన కార్యక్రమాలను గురించి, చేసిన కృషి ఏమిటనేది చెప్పాలని మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

ఉ. 11.30

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, పద్మరాజుగారు సుదీర్ఘంగా తెలుగు భాష ప్రాధాన్యత గురించి బ్రహ్మాండంగా చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఏ అంశాలైతే ఒక భాషని గుర్తించడానికి నిబంధనగా పెట్టారో వాటిలో తెలుగు ఫిట్ ఇన్ అయింది. టాస్క్‌ఫోర్సు కాన్‌స్టిట్యూట్ చేసిన తరువాత, ప్రధాన మంత్రితో కలవడం, ప్రధానమంత్రి హామీ ఇవ్వడం జరిగింది. టాస్క్‌ఫోర్సు మంత్రులు, సంబంధింత కల్చరల్ మినిస్టర్ శ్రీమతి అంబికా సోనీ గారితో పర్స్యూ చేస్తున్నారు. అంశం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉంది. త్వరలో ప్రాచీన భాష హోదా తెలుగుకు వస్తుంది. తెలుగుభాషా అధికార సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ.బి.కె. ప్రసాద్ గారు కూడా పర్స్యూ చేస్తున్నారు. కొద్ది రోజుల్లో ఖచ్చితంగా ఈ హోదా లభిస్తుంది. సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మన శాసనసభలో కూడా తెలుగుకు ప్రాచీన భాష హోదా కల్పించాలని యునానిమస్ రిజొల్యూషన్ పాస్ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వ హయాంలోనే ఇది వస్తుంది. అతి త్వరలో వస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ షేక్ హుస్సేన్ : ఆధ్యక్షా, 1022, 1062 మధ్య ప్రాంతంలో రాజమండ్రిని రాజధానిగా చేసుకొని వేంగీ రాజ్యాన్ని రాజరాజనరేంద్రుడు పరిపాలించాడు. ఆయన ఆస్థాన కవి, పండితుడు అయిన నన్నయ్య భట్టారకుడు సంస్కృతములో జయము అని పిలవబడిన మహాభారతాన్ని తెలుగులోకి అనువాదం చేయడం జరిగింది. దీన్ని ఆధారంగా చేసుకొని కేంద్ర ప్రభుత్వం కేవలం వెయ్యి సంవత్సరాలు మాత్రమే తెలుగు భాషకి అయిందని, ఇంకా 1500 సంతవ్సరాలు కావాలని అంటున్నారు. నేను మనవి చేసేదేమంటే, ఒక మహోత్కృష్ట కావ్య నిర్మాణం కావడానికి భాష అ రోజు ఉందంటే, దానికి గతంలో ఐదు, ఆరు వందల సంవత్సరకాల చరిత్ర ఉంటే తప్ప అది సాధ్యం కాదు. అటువంటి పటిష్టమైన పరిపుష్టమైన వ్యాకరణం ఉద్భవించిందంటే ఈ భాష ఉందన్నది కేంద్ర ప్రభుత్వం దృష్టిలోకి తీసుకు వెళ్లాలి. ఖచ్చితంగా తెలుగుకు ప్రాచీన భాష హోదా సాదించే విషయంలో అందరు ఐక్యంగా కృషిచేయాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఈ విషయంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. క్రీస్తు పూర్వంలో కూడా తెలుగులో శాసనాలు చేశారు. తెలుగు లిపి ఉంది. నేను ఎమ్.ఎల్.ఏ. గా ఉన్నప్పుడు ఈ విషయాలన్నీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను.

శ్రీ విటాపు బాలసుబ్రహ్మణ్యం(ప్రకాశం, నెల్లూరు,చిత్తూరు) : అధ్యక్షా, తెలుగు యొక్క సాహిత్యం ప్రాచీనమైనదని మాత్రమే వారు ఎస్టాబ్లిష్ చేశారు. తెలుగు భాష ప్రాచీనతను ఎస్టాబ్లిష్ చేసుకోకపోవడం వల్ల, తమిళులు సంగము సాహిత్యాన్ని చూపించి కీ.పూ. రెండు వేల సంవత్సరాలకు పూర్వమే, సాహిత్య హోదా ఉందని చెప్పి దానితో ఈ ప్రాచీన హోదా తెచ్చుకొన్నారు. మన సాహిత్యం ప్రాచీనమైందా లేక భాష ప్రాచీనమైందా అన్నది ఎస్టాబ్లిష్ చేయలేక చతికిల పడ్డాము. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. భారతదేశంలో చనిపోయిన భాషల్లో తెలుగు కూడా ఒకటి అని యునెస్కో ప్రకటించింది. దీనికి మీరేమి చేస్తున్నారు?

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మిత్రులు, తెలుగు పండితులు మన సభలో ఉన్నారు. వారి పాండిత్యం ముందు నేను నాప్రతిభను చూపించలేను. కానీ, నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం eligibility factor అనేది issue కాదు. Eligibility has been established. Procedures మాత్రం ఉన్నాయి. తప్పకుండా తెలుగుకు ప్రాచీన భాష హోదా వస్తుంది. ప్రాచీన హోదా సాధించడానికి ప్రభుత్వం అన్నిరకాలుగా చిత్తశుద్ధితో ఉంది. పర్స్యూ చేసి తప్పకుండా సాధిస్తానుని తెలియజేస్తున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, ప్రాచీన భాష హోదాకు సంబంధించి డా. వైఎస్. రాజశేఖరరెడ్డి గారు చేసిన సభా తీర్మానానికి అభినంధిస్తున్నాను. ప్రాకృతిక భాషలో తెలుగు..........

MR. CHAIRMAN : Kindly give a brief speech. Confine to the point. Don't go into more details.

శ్రీ గిడుగురుద్రరాజు : అధ్యక్షా, మీరు బెదరకొట్టకండి.. గిడుగు రామ్మూర్తి, గిడుగు సీతాపతి అనే స్కాలర్స్ ఉండేవారు. గ్రాంధికభాష కూడా ఉంది. వ్యావహారిక భాషా పితామహుడిగా గిడుగు రామ్మూర్తి గారిని కొనియాడారు. ఈ సంవత్సరం వారి సెంటెనరీ సెలబ్రేషన్స్ జరుగుతున్నాయి. వారి పేరున ఏదైనా విశ్వవిద్యాలయానికి గానీ, లేక అధికార భాషా సంఘానికి గానీ పెట్టి, రాష్ట్ర చరిత్రలో వారి పేరు చిరస్థాయిలో నిలిచి పోయేట్లు గిడుగు రామ్మూర్తి గారి పేరు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, చాలా ఆనందంగా ఉంది. తెలుగు భాషపైన ఇంత మంది సభ్యులు శ్రద్ధతో మాట్లాడుతున్నారు. ప్రభుత్వం తెలుగు భాషకు ప్రాచీన భాష హోద కల్పించేందుకు ఉన్న ఎలిజిబిలిటీ క్రైటీరియాలో అన్ని విధాలా ఇది ఫిట్ ఇన్ అయింది. అందుకే ప్రాచీన భాష హోదా సాధిస్తామని చెప్పాను. ఇక్కడి భాష వింటుంటే విద్యాశాఖ మంత్రిగా నేను ఎంతో ఆనందిస్తున్నాను. I will request the Vice Chancellor, Telugu University, అలాగే అధికార భాషా సంఘం అధ్యక్షుణ్ణి ఒక సెమినార్ ఏర్పాటు చేయమని చెపుతాను అప్పుడు సభ్యులందరూ, ఎవరెవరు మాట్లాడతారో మాట్లాడుకోండి. గిడుగు రుద్రరాజు గారు చెప్పారు. Let him అది వేరే ప్రశ్న. దీనితో సంబంధం లేదు. కాబట్టి ఈ ప్రశ్నను క్లోజ్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : రోశయ్యగారు, తెలుగు భాషకు ప్రాచీన హోదా కల్పించే విషయంలో మీరేమైనా స్పందిస్తారా?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఈ విషయంలో అందరికి ఏకాభిప్రాయం ఉంది. ఇక్కడున్న వారందరికి తెలుగు భాషపై ప్రేమ ఎక్కువగానే ఉంది. తెలుగు వాడుక భాషగానే కాకుండా, తెలుగులో నే మన కార్యక్రమాలు ప్రచారం చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నాము. తెలుగుకు ప్రాచన భాష హోదా కల్పించే విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు కొన్ని అభ్యంతరాలు తెలిపారు. ఆ అభ్యంతరాలకు తగు సమాధానాలు పంపించారు. వారు సరిపోయిందని నోటి మాటగా చెపుతున్నారు. వారుచెప్పిన మాటలను దృ

ష్టిలో పెట్టుకొని, ఇంకేమైనా సమాచారం కావాలంటే సబ్మిట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. తెలుగు భాషకు ప్రాచీన భాష హోదా వస్తుందన్న సంపూర్ణమైన విశ్వాసం ఉందని తెలియజేస్తున్నాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## అంబులెన్సుల కొనుగోలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.90-ఎ(6-ఎన్.)

సర్వశ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి , రుద్రరాజు పద్మరాజు, ఎస్. ఇంద్రశయన్ రెడ్డి(అసెంబ్లి), కొంపల్లి యాదవరెడ్డి (అసెంబ్లి)- గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ఈ సంవత్సరంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ 200 అంబులెన్స్‌లను కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) రాష్ట్రంలో వివిధ పి.హెచ్.సి.ల వద్ద భారీ సంఖ్యలో అంబులెన్స్‌లు నిరుపయోగంగా వున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ ఎస్ చంద్రశేఖర్ ):**

అ) అవునండి రూ.9,49,79,410/- ల మొత్తం వ్యయంతో 2006-07సంవత్సరానికి ఎన్ఆర్‌హెచ్ఎమ్ నిధుల క్రింద 200 అంబులెన్స్‌లను సేకరించడమయింది.

ఆ) లేదండి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గార్కి విజ్ఞప్తి చేసేది ఏమంటే, రూరల్ ఏరియాల్లో గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించినటువంటి ముఖ్యమైన అంశం అంబులెన్స్‌లు.

**ఉ.11.40**

అధ్యక్షా, నేను మీ ద్వారా మనవి చేసేది……. గ్రామీణ ప్రాంతాలలో అంబులెన్స్ సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అసలు కంప్లెయింట్ ఏమిటంటే అంబులెన్స్ అనేవి ఎమర్జెన్సీ పర్పస్ కోసం యూజ్ చేస్తాము. వాటి విషయంలో చాలా చోట్ల సరియైన మానిటరింగ్‌లేక, వాటి కండిషన్ సరిగా లేక దారిలో ఇబ్బందులెదురై అవి సకాలంలో చేరుకోకపోవడం వల్ల పేషెంట్లు అనేక ఇబ్బందులు పడాల్సిన సంఘటనలు జరుగుతున్నాయి. అందుకోసం ఒక ప్రత్యేక మెకానిజం ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నది. మనిషికి నీరు ఎంత అవసరమో వైద్యం కూడా అంతే అవసరం. ఇది ప్రాథమిక అసరం కాబట్టి మంత్రివర్యులు ప్రభుత్వపరంగా నిర్లక్ష్యం వహించే డాక్టర్లపై కాని, సిబ్బందిపై కాని తగిన చర్యలు తీసుకోవాలి. ఇందులో సమాచార లోపం కూడా వుంది. ఈ రోజున సమాచార వ్యవస్థ బాగా అభివృద్ధి చెందింది. కాబట్టి ప్రభుత్వపరంగా మీడియా మాధ్యమం ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మండల కేంద్రాలలో కూడా తగిన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలి. అంబులెన్స్ కోసం ఒక

జనరల్ నంబర్ వుంటుంది. అయినప్పటికీ ఆ నంబర్‌కు ఫోన్ చేసినా సకాలంలో అంబులెన్స్ పంపడంలో కొంత సిబ్బంది నిర్లక్ష్యం కూడా వుంది. కాబట్టి అంబులెన్స్ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సకాలంలో రోగులకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి. కానిఅదేవిధంగా ప్రస్తుతమున్న అంబులెన్స్ సంఖ్యను కూడా పెంచాల్సిన అవసరమున్నది. దీనికోసం బడ్జెట్‌లో స్పెషల్ అలొకేషన్‌చేయాలి. ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం కూడా రాజీవ్ గాంధి రూరల్ హెల్త్ మిషన్ పేరుతో ప్రత్యేక నిధులిస్తున్నది. వాటిని ఉపయోగించి అంబులెన్స్ వ్యవస్థను ఇంకా మెరుగుపరచి గ్రామాలలో ట్రాన్స్‌పోర్టేషన్ కోసం ఖర్చు పెట్టుకోలేని పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ అంబులెన్స్ వ్యవస్థను స్ట్రిక్ట్ మానిటరింగ్ మరియు స్ట్రిక్ట్ విజిలెన్స్‌తో మంచి కోఆర్డినేషన్ మరియు మెకానిజంతో నడిచే విధంగా పేదప్రజలకు పూర్తిగా ఉపయోగపడేవిధంగా తగిన చర్యలు చేపట్టవలసిందిగా గౌరవ మంత్రి గారికి చైర్మన్ గారి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సంభాని చంద్ర శేఖర్ః అధ్యక్షా, ప్రభుత్వం 200 అంబులెన్సులను తీసుకున్న విషయాన్ని సభకు ఇంతకుముందే మనవి చేశాను. అందులో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆధ్వర్యంలో 55, APVP కమీషనర్ ఆధ్వర్యంలో 107, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో 38 కలిపి టోటల్ 200 అంబులెన్సులు వారికి ఇవ్వడం జరిగింది. తరువాత సత్యం వారిఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటైన EMRI - 108 కి 122 అంబులెన్సులను విత్‌డ్రా చేసి వాటిని EMRI కి హేండోవర్‌చేయడం జరిగింది. వాటిలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నుండి 40, APVP కమీషనర్‌నుండి 57, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నుండి25 మొత్తం 122 EMRI కి ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆధ్యర్యంలో 15, APVP కమీషనర్ ఆధ్వర్యంలో 50, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆధ్యర్యంలో 13 కలిపి మొత్తం 78 నడుస్తున్నాయి. ఎక్కడ కూడా లోపం వుందని కాని డ్రైవర్ లేకుండా అని కాని ప్రశ్నలు ఉత్పన్నం కాకుండానే నడుస్తున్నాయి.

శ్రీ రుద్రరాజు పద్మరాజుః అధ్యక్షా, ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం 200 అంబులెన్సులను కొనడం, వాటిని, సత్యం ఆధ్వర్యంలోని EMRI కి ఇవ్వడం మంచిదే. సత్యం వారు చేస్తున్నసేవ అనిర్వచనీయం. ఎక్కడ ఏ దుర్ఘటన జరిగినా నిమిషాలలోనే వాళ్లు అక్కడికి చేరుకునేవిధంగా వారు చేస్తున్న కృషి ప్రశంసనీయం. అదేవిధంగా ఆరోగ్యశాఖామాత్యులు దానిని చక్కగా సమన్వయం చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నది.

రాబోయే రోజుల్లో మరిన్ని అంబులెన్సులను కొనుగోలు చేయడం ద్వారా మరింత మంది సామాన్య ప్రజానీకానికి అవసరమైన వైద్య సేవలు అందించటానికి చర్యలు తీసుకుంటారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ సంభాని చంద్రశేఖర్ః అధ్యక్షా, EMRI 108 కి మొదటివిడతలో ప్రభుత్వం 310 అంబులెన్సులనివ్వడం జరిగింది. రెండవ విడతలో తమతో మనవి చేసినట్లు 122 అంబులెన్సులివ్వడం జరిగింది. అంతకుముందుసత్యం వారి దగ్గర వున్న 70 అంబులెన్సులు కూడాకలుపుకొని ప్రస్తుతం 502 అంబులెన్సులు చాలా చురుగ్గాపని చేస్తూ దరిదాపు15,500 ప్రాణాలను గోల్డెనవర్‌లో రక్షించిన ఘనత కూడా 108కి వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, రాబోయే రోజుల్లో మరిన్ని అంబులెన్సులను కొనుగోలు చేసే విషయం గురించి చెప్పమనండి.

శ్రీ సంభాని చంద్ర శేఖర్: సభ్యులు మనవి చేసినట్లు మండలానికి రెండు అంబులెన్సుల చొప్పున కొనుగోలు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది కాబట్టి వాటి సంఖ్యను ఇంక్రీజ్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## ఆయుధముల లైసెన్సుల జారీ

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 90-బి (5.బి)**

సర్వశ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్, ఆర్.సత్యనారాయణ (మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్) హెచ్.ఎ రహ్మాన్(అసెంబ్లి) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. పోలీసు శాఖ గత 5 సంవత్సరాల కాలంలో ప్రైవేటు వ్యక్తులకు జారీ చేసిన ఆయుధ లైసెన్సుల సంఖ్య ఎంత?

ఆ. జిల్లా వారీగా వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది?

ఇ. అఖిల భారత చెల్లుబాటును కలిగి ఉన్న వ్యక్తుల సంఖ్య ఎంత?

ఈ. గత రెండు సంవత్సరాల కాలంలో సైబరాబాదులో అఖిలభారత చెల్లుబాటు రెన్యువల్స్ కోసం పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య ఎంత, అందుకు గల కారణం ఏమిటి?

**హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :**

అ. పోలీసు శాఖ, పోలీసు కమీషనరేట్‌ల పరిధిలో మాత్రమే ఆయుధ లైసెన్సులను జారీ చేస్తోంది. కాగా, జిల్లాలలో, జిల్లా కలెక్టరు లైసెన్సులను జారీ చేస్తారు.

గత 5 సంవత్సరాలలో హోం శాఖ జారీ చేసిన లైసెన్సులతో సహా పోలీసు శాఖ ప్రైవేటు వ్యక్తులకు జారీ చేసిన ఆయుధ లైసెన్సుల వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి.

హైదరాబాద్ సి.పి ............ 526
సైబరాబాద్ సి.పి .............. 445
విజయవాడ సి.పి ........... 104
విశాఖపట్నం సి.పి ............. 255

ఆ. పోలీసు శాఖ జిల్లాలలో ఎట్టి ఆయుధ లైసెన్సులను జారీ చేయదు.

ఇ. పై కమీషనరేట్‌లలో ఆఖిల భారత చెల్లుబాటు లైసెన్సును కలిగి ఉన్న వ్యక్తుల సంఖ్య క్రింది విధంగా ఉంది.

హైదరాబాద్ .........124

సైబరాబాద్ ........... 406
విజయవాడ ..........03
విశాఖపట్నం సి.పి. ....... 50

ఈ. సంబంధిత వారి నుండి పరిశీలన నివేదిక అవసరమయి ఉన్నందున సైబరాబాద్‌లో అఖిల భారత చెల్లుబాటు లైసెన్సుల రెన్యువలు కోసం 33 కేసుల పెండింగ్‌లో ఉన్నాయి.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్‌: సార్, ఈ వెపన్ లైసెన్సులు వెదర్ ఆలిండియా వాలిడిటీ ఆర్ లోకల్ లైసెన్సులు ఒక పద్ధతి ప్రకారంగా ఇవ్వడం లేదని ఈ మధ్య హైదరాబాదు నగరంలో జరిగిన సంఘటనల ద్వారా స్పష్టంగా తెలుస్తుంది. బార్లో వుండి ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి తుపాకితో కాల్పులు జరిపాడు. ఒక రౌడీ షీటర్ కాల్పులు జరిపితే పోలీసులకు దెబ్బలు తగిలాయి. సరే, ఇంకొక సంఘటన కూడా జరిగింది. కాని దానిని ఇక్కడ చెప్పడం ఇష్టం లేదు. అసలు ఈ గన్ లైసెన్సులనేవి ఏ ప్రాతిపదికన ఇస్తున్నారు? దీనిని ఒకసారి ఆలోచిస్తారా? నేను ఒక ఎమ్ఎల్‌సీగా నాకున్న గన్ లైసెన్స్ విషయంలో ఒకసారి రెన్యూవల్ అయిన దానిని మరల రెన్యూవల్ కోసం అప్లికేషన్ పెట్టుకున్నాను. ఎమ్ఎల్‌సీకి మీరే సెక్యూరిటీగా గన్‌మెన్ ఇచ్చారు. అట్లాగేగన్ లైసెన్స్ కూడా మీరే ఇచ్చారు. దాని రెన్యూవల్‌కు వనియర్ నుంచి గతి లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, రౌడీషీటర్లకు ఎప్పుడు పడితే అప్పుడు లైసెన్సులు దొరుకుతున్నాయి. ఎమ్ఎల్‌సీ అయిన నాకు మాత్రం వనియర్ అయినా రెన్యూవల్‌కు దిక్కులేదు. ఇది చాలా సీరియస్ అంశం సార్...... లా అండ్ ఆర్డర్‌పరిస్థితి ఇలా వుంటే మీకు కూడా ప్రమాదమే. ఇది మీ దృష్టికి తీసుకొస్తున్నాను. అసలు నేను కమీషనర్ గారితో ప్రత్యేకంగా మూడు సార్లు మాట్లాడాను. ఒక ఎమ్ఎల్‌సీకి వెపన్ లైసెన్స్ రెన్యూవల్ చేయకుండా వున్నారంటే అసలు ఎమ్ ఎల్‌సీలకు వెపన్ అవసరం లేదంటే చెప్పండి. దానిని సరెండర్‌చేస్తాను. ఒక వేళ మీకు త్రెట్ వుంది కాబట్టి గన్‌మెన్ ఇచ్చాము. అదేవిధంగా గన్ లైసెన్స్ కూడా ఇచ్చాము అంటే మరి ఆ గన్ లైసెన్స్‌ను రెన్యూవల్ చేయడానికి చర్యలు తీసుకోండి. మూడు సార్లు అడిగిన తరువాత ఒక ఎమ్ఎల్‌సీ విషయంలోనే ఇట్లా చేస్తే ఎట్లా సార్? ఇది పద్ధతిగా లేదు. ప్రత్యేకంగా ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకురావడం కోసం నేను ఈ ప్రశ్న వేశాను. దయచేసి హోం మంత్రి గారు దీనిని సరిచేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు సభా సమయాన్ని వృథా చేసే బదులు ఈ విషయాన్ని గతంలోనే నా దృష్టికి తెచ్చివుంటే ఈ పాటికి సమాధానం అక్కడే దొరికేది వారికి అయినప్పటికీ సభ విస్తృ తంగా తెలుసుకోవడానికి అవకాశం వచ్చింది.

శ్రీ కె. దిలీప్ కుమార్: ప్రజా ప్రతినిధులు అధికారులతో మాట్లాడుతున్నప్పుడు వారికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా వుంటుంది సార్...... ఒక్కసారి కాదు, రెండు మూడు సార్లు చెప్పినా అధికారులు స్పందించకపోతే ఏ రకంగా ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోగలం సార్? నేను కూడా గతంలో ఆఫీసర్‌గా పని చేశాను. నేను ఆల్వేజ్ ప్రాంప్ట్‌గా రెస్పాన్స్ ఇచ్చాను. మరి కొందరు అధికారులు ఆ విధంగా ప్రవర్తిస్తే వారి మీద విశ్వాసం సన్నగిల్లుతుంది అటు ప్రజలకు కాని ఇటు ప్రజా ప్రతినిధులకు కాని. దానిని రెక్టిఫై చేయడం కోసమే నేను అడుగుతున్నాను తప్ప మీ దగ్గరకు రావడానికి క్షణం పట్టదు. మీ దృష్టికి ఈ రకంగానైనా తీసుకొస్తే బాగుంటుందనిపించింది.
ఉ. 11.50

కొందరు అధికారులు అలా ప్రస్తావిస్తే ఎంటైర్ సెటప్ మీద ప్రజలకు ప్రతినిధులకు అవిశ్వాసం ఏర్పడుతుంది. దీనిని రెక్టిఫై చేయడం కోసం మీ దగ్గరకు రావడానికి క్షణంపట్టదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః తన గురించి అడిగినట్లు కాకుండా సామాన్యుడి గురించి ఉన్న సభ ఇది. తన కేసు ఫోకస్ చేస్తున్నట్టుగా ఉంది.

శ్రీ కె. దిలీప్ కుమార్ః శాసన సభ, శాసన మండలి సభ్యులకు ఇంపార్టెన్సు ఇవ్వకుండా రౌడీ షీటర్సుకు, రియల్ ఎస్టేట్ వారికి వెపన్సు ఇస్తున్నారని ప్రశ్న వేయడం జరిగింది. నా వెపన్ లైసెన్సు ఇవ్వనందుకు బాధ లేదు.

శ్రీమతి మజ్జి శారద(నామినేటెడ్) ః లేడీస్ అని చెప్పి నాకు ఇంత వరకు లైసెన్సు ఇవ్వలేదు. గత పది సంవత్సరాలుగా అప్లై చేశాను. లేడీస్‌కు ఎందుకని అంటున్నారు. వారికి అవసరం లేదా? ఐపిఎస్ అధికారులు, పైలట్సుగా లేడీస్ ఎంతోమంది ఉన్నారు. లేడీస్ అని లైసెన్సు ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం?

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, రౌడీలకు, క్రిమినల్సుకు లైసెన్సులు ఇవ్వడం వీలు కాదు. లైసెన్సులు పొందిన తరువాత ఎవరైనా వెపన్సును మిస్‌యూజ్ చేస్తే వెంటనే వాటిని సీజ్ చేయడం జరుగుతుంది. ఇది రెన్యువల్‌కు సంబంధించింది. యాంటిసిడెంట్సు, క్యారక్టర్‌ను చూసి వీళ్ల వెపన్‌ను భద్రంగా ఉంచగలరా లేదా మిస్‌యూజ్ కాకుండా చూస్తారా లేదా అని అనేక కోణాల నుండి వెరిఫై చేసి ఆత్మరక్షణార్థం వాడుతున్నారా, ఇతర షూటింగ్ కొరకు వాడుతున్నారా అని ఆలోచించి వెపన్ లైసెన్సు అయినా రెన్యువల్ అయినా చేసే ముందు వెరిఫై చేసుకొని మంజూరు చేస్తాము. ఆ విధమైన పద్ధతిని అవలంబిస్తాము. రెన్యువల్ అనేది ఆలస్యం కాకూడదు. ఈ మధ్యకాలంలో అటువంటి కేసులు చాలా తక్కువ. కొన్ని కేసులు వెరిఫికేషన్‌కు వెళ్లినప్పుడు క్రింది యూనిట్‌లో వెరిఫికేషన్ ఆలస్యం అయితే ఆ విధంగా జరుగుతుంది. అటువంటి కేసులను వెంటనే చేయడం జరుగుతుంది. సోదరి లేడీస్ గురించి డిస్క్రిమినేషన్ అని అన్నారు. అదేమి లేదు. ఆడవారు అయినా, మగవారైనా అప్లై చేసుకోవచ్చు. కాని భద్రంగా ఉంచగలరా, లేదా అని చూస్తాము.

శ్రీమతి ఎమ్.శారదః ఐదు సంవత్సరాలు భద్రంగా ఉంది. రెన్యువల్ సమయంలో ఆపారు.

శ్రీ కె. జానారెడ్డిః రెన్యువల్ విషయం పరిశీలిస్తాను. ఇది ఒరిస్సా బోర్డర్‌లో ఉన్న వారికి మావోయిస్టులు ఉన్న చోట వారికి ఇబ్బంది కలుగకుండా సభ్యులను దృష్టిలో ఉంచుకొని చేయవలసిన అవసరం ఉంది. అత్యవసరాన్ని మీ భద్రతకు సంబంధించి ఆలోచించిన తరువాత తప్పనిసరిగా వారికి ఇష్యూ చేస్తాము. వారికి బాధలు లేకుండా ఎమ్ఎల్ఏ హోదాలో అవసరమైన భద్రత కల్పిస్తున్నాము. సేఫ్ కస్టడీలో పోలీస్ స్టేషన్‌లో వెపన్ ఉంటే భద్రంగా ప్రభుత్వమే కాపాడినట్టు అవుతుంది.

శ్రీ సిహెచ్.సీతారాములుః మైనారిటీల రిజర్వేషన్ విషయంలో షార్ట్ నోటీసు క్వశ్చన్ ఇచ్చాను. నిన్న అడ్మిట్ అయింది. కాని మీరు రేపు చర్చకు అవకాశం ఇస్తానని అన్నారు. ఈ రోజు అవకాశం ఇవ్వలేదు. నేను గతంలో రెండు ప్రశ్నలు వేశాను.

మిస్టర్ ఛైర్మన్ః ఈ రోజు రాలేదు కదా.

శ్రీ సిహెచ్ . సీతారాములుః మంత్రులు రావడం లేదని క్వశ్చన్‌కు జవాబు రావడం లేదు. కనీసం రిటన్ స్టేట్‌మెంట్ అయినా ఇవ్వవచ్చు కదా.

MR. CHAIRMAN : Kindly resume your seat. There is an important resolution to be moved.

## ప్రభుత్వ తీర్మానము

## కెజి బేసిన్‌లో లభ్యమవుతున్న నేచురల్ గ్యాస్‌ను రాష్ట్రావసరాలకు వాడుకోవడం గురించి

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, అనేక మంది మిత్రులు రామిరెడ్డిగారు, నాగేశ్వరరావుగారు, దిలీప్ కుమార్ గారు , సీతారామ్‌గారు మాట్లాడుతూ కేజి బేసిన్‌లో లభ్యం అవుతున్న గ్యాస్‌ను మన రాష్ట్ర ప్రయోజనాలకు వాడుకుందామని అన్నారు. రాష్ట్ర సరిహద్దు లలో కేజి బేసిన్ గ్యాసును మనం వాడుకోకుండా వేరే రాష్ట్రాల వారు తీసుకువెళుతుంటే గుడ్లప్పగించి చూడడం మంచిది కాదని అన్నారు. ఒక రెజల్యూషన్ మూవ్ చేద్దామని సూచనగా చెప్పారు. ప్రభుత్వం ఆలోచించి ముఖ్యమంత్రిగారితో మాట్లాడి చేయడం జరిగింది. ఈ రెజల్యూషన్‌ను చదివి వినిపిస్తాను.

**Sir, I beg to move :**

**" That the Andhra Pradesh State Legislative Council through its Unanimous Resolution appeals to the Government of India to protect the interests of Andhra Pradesh with regard to the Gas Reserves located in Krishna Godavari Basin.**

**The people of the State have high expectations on the gas reserves, as they significantly contribute to the all-round development of the State. The Legislative Council urges the Central Government to allocate 50% of the profit gas that they receive from Krishna Godavari Basin to Andhra Pradesh, free of cost, as the gas reserves are found in the coastal area of Andhra Pradesh.**

**It is further requested that the remaining part of the profit gas should be utilized by the Central Government in Andhra Pradesh at an Administered Price Mechanism for the Industrial Development of the State.**

**The Andhra Pradesh Legislative Council appeals to the Government of India to have a relook at the Gas Pricing Formula, keeping in mind the affordability factor of each of the sectors. It is urged that the Government of India may follow Differential Pricing Policy to different sectors. Gas prices for Fertilizer and Power Sectors may be fixed at substantially lower prices. The Council specifically urges the Central Government to ensure gas allocation to all the Stranded Power and Fertilizer Projects in the State including revival of sick units like Ramagundam Fertilizer factory, before allocating the gas for any project outside the State.**

**It is also urged that adequate gas should be allocated to Andhra Pradesh for catering to the City Gas Distribution.**

**Sir, through you, I request this august House to unanimously pass the Resolution.**

MR. CHAIRMAN : Resolution moved..

Now, the question is :

“ **That the Andhra Pradesh State Legislative Council through its Unanimous Resolution appeals to the Government of India to protect the interests of Andhra Pradesh with regard to the Gas Reserves located in Krishna Godavari Basin.**

**The people of the State have high expectations on the gas reserves, as they significantly contribute to the all-round development of the State. The Legislative Council urges the Central Government to allocate 50% of the profit gas that they receive from Krishna Godavari Basin to Andhra Pradesh, free of cost, as the gas reserves are found in the coastal area of Andhra Pradesh.**

**It is further requested that the remaining part of the profit gas should be utilized by the Central Government in Andhra Pradesh at an Administered Price Mechanism for the Industrial Development of the State.**

**The Andhra Pradesh Legislative Council appeals to the Government of India to have a relook at the Gas Pricing Formula, keeping in mind the affordability factor of each of the sectors. It is urged that the Government of India may follow Differential Pricing Policy to different sectors. Gas prices for Fertilizer and Power Sectors may be fixed at substantially lower prices. The Council specifically urges the Central Government to ensure gas allocation to all the Stranded Power and Fertilizer Projects in the State including revival of sick units like Ramagundam Fertilizer factory, before allocating the gas for any project outside the State.**

**It is also urged that adequate gas should be allocated to Andhra Pradesh for catering to the City Gas Distribution.**

(Pause)

The motion was adopted and the Resolution was passed unanimously.

MR. CHAIMAN : Now, the House is adjourned for Tea-Break for 15 minutes.

**( The House then adjourned at 12-01 PM for Tea-Break )**

(" టీ " విరామానంతరం సభ మధ్యాహ్నం12.34 నిముషములకు ప్రారంభమైనది)
(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, రాష్ట్రంలో అంటే చట్ట సభలో కాని బయట కాని పొలిటికల్ పార్టీస్, రైతు సంస్థలు వ్యవసాయం పట్ల మక్కువ కలిగినటువంటి వారు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. కేంద్రప్రభుత్వం ప్రకటించిన ధర ఎకనామికల్‌గా లేదు, వ్యవసాయదారుడికి గిట్టుబాటు కావడం ఏదు, ఆ ధరలు పెంచాలని అందరూ కోరారు. దీంట్లో ఒక పార్టీ ఒక అభిప్రాయం మరొక పార్టీకి మరొక అభిప్రాయం లేనే లేదు. ఇలాంటి డిమాండ్‌పై విడివిడిగా కాకుండా, అందరం కలిసి ఒక తీర్మానం ద్వారా కేంద్రప్రభుత్వానికి తెలియపరిస్తే బాగుంటుందని భావిస్తున్నాను. శాసనసభలో అలాంటి తీర్మానాన్ని ఆమోదించారు. మీ అనుమతితో ఈ తీర్మానాన్ని చదివి వినిపిస్తున్నాను.

## ప్రభుత్వ తీర్మానము

**స్వామినాధన్ కమిషన్ సిఫార్సుల మేరకు, రైతులకు పంట పండించడానికయ్యే ఖర్చులో 50 శాతం ఎక్కువగా యివ్వవలసిందిగా కోరుతూ.**

SRI K. ROSAIAH : Sir, I beg to move: కేంద్రప్రభుత్వం వారు రైతుల జీవన స్థితిగతులు మెరుగుపరచటానికి తీసుకొన్ని అనేక చర్యలకు ప్రభుత్వం అభినందనలు తెలియజేస్తూ, ఈ సంవత్సరం వ్యవసాయ ఉత్పత్తులకు ప్రకటించిన మద్దతు ధర రైతు పండించటానికయ్యే ఖర్చులకు తగిన రీతిలో లేదని, గిట్టుబాటయ్యే విధంగా లేదని తెలియజేస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకకఠంతో కేంద్రప్రభుత్వాన్ని రైతు పండించిన పంటలకు మద్దతు ధర పెంచడం ద్వారా రైతులు గౌరవప్రదమైన జీవనం గడపటానికి, స్వామినాథన్ గారి కమీషన్ సిఫార్సుల మేరకు పండించిన పంటకయ్యే ఖర్చులో 50 శాతం ఎక్కువగా ఇవ్వాల్సిందింగా ఈ శాసన మండలి ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

MR. CHAIRMAN: Motion moved. Now the question is:

"కేంద్రప్రభుత్వం వారు రైతుల జీవన స్థితిగతులు మెరుగుపరచటానికి తీసుకొన్ని అనేక చర్యలకు ప్రభుత్వం అభినందనలు తెలియజేస్తూ, ఈ సంవత్సరం వ్యవసాయ ఉత్పత్తులకు ప్రకటించిన మద్దతు ధర రైతు పండించటానికయ్యే ఖర్చులకు తగిన రీతిలో లేదని, గిట్టుబాటయ్యే విధంగా లేదని తెలియజేస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకకఠంతో కేంద్రప్రభుత్వాన్ని రైతు పండించిన పంటలకు మద్దతు ధర పెంచడం ద్వారా రైతులు గౌరవప్రదమైన జీవనం గడపటానికి, స్వామినాథన్ గారి కమీషన్ సిఫార్సుల మేరకు పండించిన పంటకయ్యే ఖర్చులో 50 శాతం ఎక్కువగా ఇవ్వాల్సిందింగా ఈ శాసన మండలి ఏకగ్రీవంగా తీర్మానించడమైనది. "

(PAUSE)

The Motion was adopted and the Resolution was passed unanimously.

శ్రీ సిహెచ్. సీతారాములు: అధ్యక్షా, ఒక సవరణ. మెట్ట పంటలు అనేది లేదు.

శ్రీ కె. రోశయ్య: ఆ సందేహం వస్తుందని అనుకున్నాను. మొత్తం ఎసెన్షియల్ కమాడిటీస్ అన్నీ ఉన్నాయి. అవన్నీ తెలిసే చదివి వినిపించలేదు. ఒక్క వరికే కాదు, వ్యవసాయ ఉత్పత్తులన్నిటికీ కూడా ధరలు పెంచాలనేది మన అందరి అభిప్రాయం. దానికి అనుగుణంగానే తీర్మానం చేస్తున్నాము.

MR. CHAIRMAN: The list given by the Minister is treated as part of the Resolution.

Now, under Rule 311 to raise the matter regarding payment of pending bills for the works executed under integrated low cost sanitation scheme in Medak Municipality.

SRI PUVVADA NAGESWARA RAO: Sir, there is a procedure. సార్, కాల్ అటెన్షన్స్, రూల్. 311 తరువాత బిల్స్.

MR. CHAIRMAN: I will take up. We are taking Call Attention and 311. Both we are taking.

శ్రీ డి. రాజేశ్వర్‌రావు: అధ్యక్షా, హడ్కో స్కీమ్ క్రింద వీకర్ సెక్షన్స్‌కు కొన్ని కన్‌స్ట్రక్షన్స్ చేపట్టడం జరిగింది. మూడు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉంది. వీకర్ సెక్షన్ కన్‌స్ట్రక్షన్స్‌కి సంబంధించిన బిల్లును వేరే రకంగా డైవర్ట్ చేశారు. ఇమ్మీడియేట్‌గా వారికి బిల్స్ పే చెయ్యాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మ. 12 .40

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, ఇంటిగ్రేటెడ్ లోకాస్ట్ శానిటేషన్ పథకంకింద మెదక్ జిల్లాలోని మెదక్ మున్సిపాలిటీని ఎంపిక చేయడం జరిగింది. మిత్రులు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు ఇంతకు క్రితం ఇరవై ఐదు లక్షల రూపాయలు చెల్లించవలసి ఉంది. దానిలో 17 లక్షలు చెల్లించడం జరిగింది. ఇంకా ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే చెల్లించవలసింది. ఆ మొత్తాన్ని కూడా త్వరలోనే చెల్లిస్తామని మీద్వారా రాజేశ్వరరావుగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, మన సభ సమావేశాలు ప్రారంభమై ఇప్పటికి తొమ్మిదిరోజులు అయింది. మొదటిరోజు నుంచి నేను మనవిచేస్తున్నాను. గతంలో కూడా జలయజ్ఞంమీద చర్చ జరిగింది. ఇప్పుడు కూడా చర్చ జరుగుతోంది. జలయజ్ఞంమీద చర్చను నేను ప్రారంభించిన సందర్భంలో కూడా నేను పోలవరం ప్రాజెక్టు అనగా ఇందిరాసాగర్ ప్రాజెక్టు నిర్మాణంవల్ల ఖమ్మం జల్లాలో మునిగిపోయే భాగానికి సంబంధించి ఎక్కువ భాగం గిరిజనులు, హరిజనులు నివాసం ఉండే ప్రాంతాలే ఎక్కువగా ఉన్నాయని చెప్పాను. ఇందులో చాలా డిస్క్రిమినేషన్ ఉంది. ఇతర ప్రాజెక్టుల కింద ఇచ్చే పునరావాస పథకాలు ఖమ్మం జిల్లాలో పోలవరం ఇందిరాసాగర్ ప్రాజెక్టు కింద ఇచ్చే పునరావాస పథకాలకు తేడా ఉంది. ఇది చాలా అన్యాయం. పైగా పోలవరం ప్రాజెక్టువలన ఖమ్మం జిల్లాలోని ఒక్క ఎకరానికి కూడా నీరు రాదు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన ముంపుకు గురయ్యే ప్రాంతంలో ఖమ్మం జిల్లాలో ఎకరానికి లక్షా ఇరవై ఐదువేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఈ సమాచారం మంత్రిగారి సమాధానంలోనే ఉంది.

ఈ ప్రాజెక్టు నిర్మాణంవల్ల ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలలోని 205 గ్రామాలలోని 33,000 కుటుంబాలు తట్టాబుట్టా సర్దుకొని తరలిపోవాలి. వారు ప్రక్క ప్రాంతానికి వెళ్లడం కాదు. సుదూర ప్రాంతాలకు వలసవెళ్లాలి. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో కొన్ని వందల కిలోమీటర్లు బ్యాక్‌వాటర్స్ వస్తాయి. ఇందువలన పెద్దఎత్తున ప్రాంతం ముంపుకు గురవుతుంది. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులతో పోల్చి చూస్తే ఈ ప్రాజెక్టు వల్ల ఎక్కువ ప్రాంతం ముంపుకు గురవుతుంది. ముంపుకు గురవుతున్న ప్రాంతంలో గిరిజనులు, హరిజనులు ఎక్కువగా నివసిస్తున్నారు. ఈ నిర్మాణంవల్ల అడవుల సమతుల్యత ఎక్కువగా దెబ్బతింటుంది. మనం ప్రాజెక్టు కడితే వీలైనంత తక్కువ నష్టంతో కట్టమని నేను అడుగుతున్నాను. ముంపుకు గురై గ్రామాలు వదిలిపోతున్నవారు ఏడుస్తూ ప్రభుత్వాన్ని తిట్టుకుంటూ ఖాళీ చేస్తే ప్రభుత్వంలోని పెద్దలకు శ్రేయస్కరం కాదు. పూర్తిగా కాకపోయినా కొంతమేరకైనా వారిని సంతోషపరిచి, పునరావాస చర్యలు చేపట్టి పంపిస్తే వారు బాధపడుతూ వెళ్లరు. ఏ ప్రాంతంలోవారినైనా అక్కడినుంచి తరలిస్తుంటే వారికి కొద్దోగొప్పో సౌకర్యాలు ఇస్తూ పంపించాలని అడిగాం.

ఇందులో మంత్రిగారేమో ఏమీ చెప్పకుండా నాన్‌కమిటల్‌గా మే, 2005లో జీవో జారీచేశారు. ఆ జీవో ప్రకారం పునరావాస ప్యాకేజి వర్కవుట్ చేశామని చెపుతున్నారు. వారు సభలో ఈ సమయంలో ఉంటే బాగుండేది. వారు సభలో లేనందుకు నేను అభ్యంతరమేమీ చెప్పడంలేదు. He knows me very well. నిర్వాసితులవుతున్న హరిజనులు, గిరిజనులకు మరింత ఆకర్షణీయమైన ప్యాకేజీ ఇవ్వాలి. ఇతర ప్రాంతాలలో, జిల్లాల్లో నిర్వాసితులవుతున్న వారికి ఇచ్చినట్లు ఈ ప్రాజెక్టు నిర్వాసితులకు కూడా నష్టపరిహారం, పునరావాసం కల్పించాలి. వరంగల్ జిల్లాలో, కరీంనగర్ జిల్లాలో ఇస్తున్న విధంగా భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారం ఇవ్వాలి. ఇతర ప్రాంతాల్లో ఇస్తున్న విధంగా ఏ ఏ ప్యాకేజీలో ఏవిధంగా వర్తిస్తున్నాయో ఇక్కడ కూడా అదే విధంగా ఇవ్వండి. ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి తారతమ్యం ఉండకూడదు. ఎందుకంటే ఈ ప్రాజెక్టు నిర్మాణంవల్ల ఎక్కువ సారవంతమైన నల్ల రేగడి భూమి కోల్పోతున్నారు. ఈ సారవంతమైన భూములను కారుచౌకగా తీసుకోవాలని చూస్తున్నారు. కావున వాస్తవ పరిస్థితులేమిటో తెలుసుకోవాలి. నాకు తెలిసినంతవరకు తరలించబోయే కుటుంబాలలోని సగం కుటుంబాలు వారికున్న అప్పులు, పునరావాసం కింద వచ్చే మొత్తం ఇచ్చినా తీరవు.

అక్కడ ఎకరాకు లక్షా పదిహేను వేలు మాత్రమే ఇస్తున్నారు. వేరు, వేరు కాంపొనెంట్స్ ఇందులో ఉన్నాయి. హౌసింగ్, సైట్ ఇవన్నీ కలిపి కాంపొనెంట్స్ డీటైల్స్ చెబుతారు. ఇతర ప్రాంతాల్లో ఇస్తున్న వాటితో పోల్చి చూస్తే ఇక్కడ ఇస్తున్న మొత్తం చాలా తక్కువ ఉన్న పరిస్థితి కనిపిస్తుంది. పునరావాసంకింద ఒక్క ఎకరా కూడా సేద్యయోగ్యమైన భూమి నిర్వాసితులకు ఇవ్వకుండా ఖాళీ చేపిస్తున్నారు. అన్ని ప్రాజెక్టులు వేరు, ఈ ప్రాజెక్టు వేరు. It was discussed. అక్కడ ఉంటున్నవారి నోరు కొట్టి వేరే ప్రాంతంలోనివారికి నీరు తీసుకపోయే ప్రయత్నం చేస్తున్నారని విమర్శ వచ్చింది. అంత పెద్ద మాటలు అనడం నాకు ఇష్టం లేదు. మీకు హృదయం, విశాల భావం ఉంటే తప్పకుండా మీరు తారతమ్యాలు పాటించకుండా ఇతర ప్రాంతాల్లో ఎంత మొత్తం నష్టపరిహారంగా ఇస్తున్నారో అంత మొత్తం ఇక్కడ కూడా పునరావాసం కింద ఇచ్చే ప్రయత్నం చేయాలి. అందులో తెలంగాణా ప్రాంతంలోని జిల్లాల మధ్య ఇస్తున్న నష్టపరిహారంలో తేడా ఉండకూడదని మీద్వారా నేను మరొకసారి ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను.

ఫ్లడ్‌ఫ్లో ఛానల్‌లో ఒక పంట పండే భూమికి లక్షా యాభైవేలు, రెండు పంటలు పండే భూమికి లక్షా యాభైవేలు, శ్రీపాదసాగర్ ప్రాజెక్టులో ఒక పంట పండే భూమికి లక్షా డెబ్బై వేలు, మిడ్ మానేరులో రెండు లక్షల పది వేలు అలాగే మెట్ట పంట ఒక పంట పండే భూమికి ఎకరాలకు లక్ష రూపాయలు, ఫ్లడ్ ఫ్లో ఛానల్‌లో లక్షా అరవై వేలు, శ్రీపాదసాగర్‌లో లక్షా యాభై వేలు, మిడ్‌మానేరులో ఇస్తున్నారు. ఇవిగాక ఇతర కేటగిరీలు కూడా ఉన్నాయి. వారి దగ్గరనుంచి వచ్చినవాటిని మీద్వారా పంపిస్తాను. కానీ ఖమ్మం జిల్లాకు సంబంధించి లక్షా పదిహేను వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. అంతకంటె సారవంతమైన భూమి. ఇక్కడి నుంచి నిర్వాసితులవుతున్నవారు పూర్తిగా వెళ్లిపోవాలి. అక్కడి ప్రజలు హరిజనులు, గిరిజనులు కావున రెచ్చగొడితే రెచ్చిపోతారు. విల్లంబులు పట్టుకొస్తారు. ఈ ప్రాజెక్టు ముందుకు పోవాలి. వీలైనంత తొందరగా కట్టుకోవాలి. కానీ దానివలన నిర్వాసితులవుతున్న వారికి వీలైనంత ఎక్కువ మొత్తం ప్యాకేజీ ఇచ్చి సంతోషంగా పంపించాలని నేను నా ఆందోళనను 311 నిబంధన కింద మీద్వారా తెలియజేస్తున్నాను.

మంత్రిగారు పలు ప్రాంతాలు తిరిగి వచ్చారు. ఈ విధంగా తారతమ్యం లేకుండా పోలవరం ప్రాజెక్టుద్వారా ముంపుకు గురయ్యే 33,000 కుటుంబాల్లో 15,277 కుటుంబాలు గిరిజనులు. అందులోనూ

కోయలు, కొండ రెడ్లు. 5748 కుటుంబాలు హరిజనులు. మిగిలిన 12,300 కుటుంబాలు వెనుకబడిన తరగతులవారు, ఇతరులు. అందువలన నిర్వాసితులయ్యే 33,000 కుటుంబాల్లో 21 వేల కుటుంబాల వారు హరిజనులు, గిరిజనులు పూర్తిగా అటవీ ప్రాంతంలో నివసించేవారు. వీరంతా చత్తీస్‌ఘడ్, ఒరిస్సా సరిహద్దుల్లో వారు నివసిస్తున్నారు. వారికి అన్యాయంచేస్తే, ఎంతో కొంత ఇస్తే తీసుకొని వెళతారనే భావంతో ఉంటూ, వారు ఆందోళన చేసే పరిస్థితిలో లేరనే అభిప్రాయంలో వారున్నట్లు కనిపిస్తుంది. అది భావ్యం కాదు. ఆ ప్రాజెక్టును చేపట్టే ఏ దశలోనైనా సానుకూల దృక్పథంతో ఆలోచించిడానికి కృషిచేయాలి. అదే సందర్భంగా ప్రాజెక్టువల్ల మునిగిపోయే ప్రాంతంలోని నిర్వాసితులక వీలైనంత ఎక్కువ మంచి ప్యాకేజ్ ఇస్తే వారు సంతోషంగా వెళతారు. ఇతర ప్రాంతాల్లో ఇస్తున్న పరిహారానికి సమతుల్యత పాటించమని చెబుతున్నాను. నేను ఆ ప్రాంతానికి చెందినవాడిని. ఈ ప్రాజెక్టు నిర్మాణంవలన మా ఇల్లు కూడా మునిగిపోతుంది. మాకు పెద్ద నష్టం వచ్చేది లేదు. కానీ నిర్వాసితులయ్యే ముప్పై మూడు వేల కుటుంబాలకు కాస్త ఆసరా ఈ ప్రభుత్వం ఇచ్చిందని, వేరే ప్రాంతాలకు వెళతామని వారు చెప్పాలి. నిర్వాసితులయ్యే కొందరు రాజమండ్రికి, సత్తుపల్లికి, ఖమ్మంకు వెళుతున్నారు. టెంపుల్ టౌన్ అయిన భద్రాచలం ఉండడంవల్ల అనేక జిల్లాలనుంచి ప్రజలు ఇక్కడికి వచ్చారు. మ. 12.50

మంత్రిగారు కొద్దిగా హృదయపూర్వకంగా ఈ డిస్‌క్రిమినేషన్ లేకుండా ఈ ప్యాకేజీ ఎట్లా అయినా మీరు ఆర్‌ఆర్ ప్యాకేజీ అన్నీ వర్కవుట్ చేస్తున్నారు. దీనిలో ఇతర ప్రాంతాలలోపట ఇవి ఇవ్వడానికి ప్రయత్నించండని నేను చెబుతున్నాను. మీరు ఇచ్చేది అంతా కూడా నాగార్జున గ్రామీణ బ్యాంకులకో, కోపరేటివ్ సొసైటీ బ్యాంకులకో ఆ రైతులు మొత్తం కట్టుకొని ఏమీ లేకుండా ఎటాచ్‌మెంట్‌కి వెళ్లే పరిస్థితి వుంది. అందువల్ల ఏ పరిస్థితులలో కూడా ఈ అటాచ్‌మెంట్ కోసం ఈ డబ్బులు ఇవ్వడానికి వీలు లేదని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎంత అయితే ప్రిన్సిపల్ అమౌంట్ వుందో అందులో అంతకంటే ఎక్కువ వడ్డీ ఆ రైతు చెల్లించవలసి వచ్చింది అనుకోండి. మీరు ఏదైనా రద్దు చేయండి. వాడు ఎట్లా అయినా పొట్ట చేతబట్టుకొని ఖాళీ చేసి పోవాలి కదా. ఆ పొయ్యేవాడి మీద ఇంకా ఈ ప్రిన్సిపల్ తరువాత ఇంట్రెస్ట్ క్యుములేటివ్ ఎఫెక్ట్‌తో ఎందుకు ఇవ్వాలండీ? మీరు అనేక ప్రాంతాలలో ఇస్తూ వున్నారు కదా. ఆ ఇచ్చే దానిలో ఎంత కాంపోనెంట్ వుంటుందండీ? నేను మొన్న కూడా చెప్పాను. ఇరవై, ఇరవై అయిదు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు ఆ ప్రాజెక్టులో. ఆఫ్టరాల్ రిహాబిలిటేషన్ కోసం ఒక యాభై కోట్లు అదనంగా అయితే ఏమవుతుందండీ ఈ లక్ష కోట్లలో? Is it a big thing? అందుకని స్టేట్ లెవల్‌లో మీరు హృదయపూర్వకంగా ఆలోచించి ఇందిరా సాగర్ (పోలవరం ప్రాజెక్టు ) చాలా కాలం నుండీ వుంది. మీరు దయచేసి ఈ ప్రాజెక్టుకు కావలసినటు వంటి ఆలోచనలు చేసి ఈ రిలీఫ్ కార్యక్రమాన్ని ప్రతిపాదించమని చెబుతూ మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవనీయులైన పువ్వాడ నాగేశ్వరరావు గారి స్టేట్‌మెంట్ మీద కుస్తీ పట్టవలసిన అవసరమే లేకుండా మొట్టమొదటగా వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నాను.

( '' వారంటే అంత అభిమానం '' అంటూ సభ్యుల నుండి కామెంట్ )

అభిమానం కోసం కాదు, విషయాల మీద ఇన్ని దశాబ్దాల తరువాత ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నప్పుడు వివిధ పక్షాల ఆందోళన కార్యక్రమంలో భాగంగా వెలుగులోకి వచ్చిన అంశాలను పరిగణనలోనికి తీసుకుంటే వారు ఈ చట్ట సభలో ఒక చక్కని మాట చెప్పారు. We are for the project అన్నారు, చాలా ధన్యవాదాలు.

ఇతర రాజకీయ పక్షాలు కూడా దీనిని అర్థం చేసుకోవాలనే నేను కోరుతున్నాను. మీరు ఇట్లా,ఇట్లా అంటారనే నేను మొదట వారికి ధన్యవాదాలు తెలిపి, మీరు కూడా నేర్చుకోవాలని అంటున్నాను అది ముందే ఊహించే. అయితే ఇక్కడ ఒక మాట మాత్రం చాలా స్పష్టంగా చెప్పుకోవలసిన అవసరం వుంది. ఈ జలయజ్ఞం కార్యక్రమంలో ముఖ్యంగా మానవతా ధృక్పథమే ఈ జలయజ్ఞం ప్రాజెక్టుకు పునాదులని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు పరిగణనలోనికి తీసుకున్న తరువాతనే పునరావాసమే, మెరుగైన పునరావాసమే ఈ ప్రాజెక్టుల పునాదులు కావాలనే విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పిన పిదప ఈ పునరావాస కార్యక్రమాల మీద మన దేశంలో వున్న అన్ని రాష్ట్రాలలోను వున్న పునరావాస కార్యక్రమాలను కూడా సమీక్షించాము. కేంద్ర ప్రభుత్వం యొక్క పునరావాస కార్యక్రమాలను కూడా, చట్టాన్ని కూడా తీసుకొని సమీక్షించాము. ఈ సమీక్షలలో ముందు పర్యావరణవేత్తల అభిప్రాయాలను కూడా పరిగణనలోనికి తీసుకున్నాము. ముఖ్యంగా ఆందోళన చేస్తున్నటువంటి ప్రముఖులు ఎవరైతే దేశంలో వున్నారో, వారిని కూడా స్వయంగా ప్రభుత్వమే తనంతట తానే పిలిపించి ఈ పునరావాస పథకాలను చాలా మెరుగ్గా మేము చేయబోతున్నాము. దానికి మీ సలహాలు, సూచనలు ఇవ్వమని అన్నాము. అదే విధంగా వరల్డ్ వాటర్ ఫోరమ్ అనే సంస్థ కూడా ప్రభుత్వం చేత రెండు సార్లు సుదీర్ఘంగా చర్చలు జరిపించారు. ఆ తరువాత సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌లో సంబంధిత జిల్లా కలెక్టర్లు, తరువాత పునరావాసానికి సంబంధించిన అన్ని విభాగాల అధికారులను రాష్ట్ర స్థాయిలో అనేక పర్యాయాలు సమీక్షించి నిర్ణయాలు తీసుకొని దేశంలోనే మొట్టమొదటిసారిగా మెరుగైన పునరావాస పథకాన్ని చట్టం తీసుకువచ్చి కార్యక్రమాలు రూపకల్పన చేస్తున్నాము. ఈ సందర్భంగా అక్కడక్కడా వచ్చే వివాదాలు గానీ, అక్కడక్కడా వచ్చే పరిష్కారాలకు కాని తావు ఇవ్వకుండా ఈ ముంపుకు గురయ్యే వారికి, తరువాత స్థలాలు కోల్పోయే వారికి మెరుగైన పునరావాసం కల్పించి వారి బాధను కొంతవరకైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మానవతా దృక్పథంతో చేయాలనే ఉద్దేశ్యముతో ఈకార్యక్రమాలు చేపట్టాము. ముఖ్యంగా ఇందులో భూములు కోల్పోతున్నటువంటి విషయాలలో ఈ ప్రభుత్వం గతంలో కంటే కొత్త విధానాన్ని ప్రవేశ పెట్టి న్యాయస్థానాలను ఆశ్రయించకుండా దశాబ్దాల తరబడి ఈ వివాదలు వుండకుండా నిరాశ్రయులైన వారు, భూములు కోల్పోతున్న వాళ్లు న్యాయస్థానాల చుట్టూ తిరగకుండా అక్కడికక్కడే కన్‌సెంట్ అవార్డు పేరుతో ఈ మూడంచెల విధానాన్ని తీసుకువచ్చి ముందుగా జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రాథమిక భూసేకరణ స్థాయిలో మూడు దశల స్థాయిలలో దీనిని తీసుకోవడం జరుగుతుంది. దీనికి ప్రాతిపదిక ఆయా ప్రాంతాలలో వున్న భూముల రిజిస్ట్రేషన్‌లు గానీ, తరువాత దానికి కావలసిన విషయాల మీద కూలంకషంగా చర్చించి, ప్రభుత్వం దగ్గర నిర్భంధ భూసేకరణ చట్టం వున్నప్పటికీ కూడా ఈ ప్రభుత్వం మాత్రం ఈ రోజు వరకూ ఒక్క ఎకరాన్ని కూడా నిర్భంధ భూసేకరణ క్రిందకు తీసుకోకపోవడం అందుకు ఉదాహరణని, తార్కాణమని నేను మనవి చేస్తున్నాను. ఇది భూములు కోల్పోయే వారి ఒప్పందం మేరకు ఏదో భయపెట్టో, లేకుంటే బెదిరించో చేసేటటువంటిది కాదు. గ్రామాలలో అధికారులు తిరిగి ఒప్పించే కార్యక్రమాలు చేస్తున్నారు. ఎక్కడైనా, ఏదైనా వ్యత్యాసం వుంటే ఆ సంబంధిత, ఆయా ప్రాంతాలలో వుండే ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కూడా ఈ కార్యక్రమాలను పూర్తి చేయమని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇక్కడ ఈ పునరావాస పథకంలో ఈ ఒక్క ప్రాజెక్టులోనే దాదాపు 2,051 కోట్ల రూపాయలు దీని క్రింద ఖర్చు అవుతుందని అంచనా వేసి శాంక్షన్ చేశాము. ఈ పునరావాస కార్యక్రమాలే కాకుండా భూసేకరణ కార్యక్రమం అదనంగా వుంది. ఇప్పటి వరకూ మూడు లక్షల నలభై ఒక్క వేల ఎకరాలను భూసేకరణ క్రింద చేస్తే ఒక్క ఎకరం కూడా నిర్భందముగా తీసుకోలేదు. ఇది కేవలం కన్‌సెంట్ అవార్డు క్రింద తీసుకున్నాము. రాష్ట్ర స్థాయి కమిటీలకు కూడా కేవలం అరడజను కేసులు మాత్రం రెఫర్ చేయబడ్డాయి అని ఈ సందర్భముగా నేను ఇక్కడ గుర్తు చేస్తున్నాను. ఇది ప్రాథమిక స్థాయిలో నిర్ణయించి దానికి కలెక్టరు

స్థాయిలో, జిల్లా స్థాయిలో వుండే కమిటీ యాభై శాతం మేరకు, అదే విధంగా రాష్ట్ర స్థాయి కమిటీకి మరింత పెంచే విధంగా కూడా అవకాశాలు కల్పించి వారిని ఆదుకోవాలనే ముఖ్య ఉద్దేశ్యంగా చేస్తున్నాము. దీనిలో ముఖ్యంగా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా వ్యత్యాసం వుంది, వివక్ష వుంది అని అంటున్నారు. వ్యత్యాసం వుంది గానీ, వివక్ష లేదని మేము సవినయంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఎల్ఎండిలో ఒక రేటు వుంటుంది, ఆదిలాబాద్‌లో వున్న గోదావరి తీర ప్రాంతములో వున్న రేట్లు ఎట్లా వున్నాయో తెలుసు, కాని ఇక్కడ ఖమ్మంలో వున్న రేట్లు వేరుగా వున్నాయి. కాని నా దగ్గర వున్న సమాచారం మేరకు ఖమ్మంలోపట, పోలవరం క్రింద దాదాపు డ్రై ల్యాండ్‌కు ఒక లక్షా పదిహేను వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. అదే ఎల్ఎండిలో 75 వేలు మాత్రమే వుంది. ఇరిగేటెడ్ డ్రై ల్యాండ్‌కు ఖమ్మంలో ఒక లక్షా ముప్పయి వేలు వుంది. వెట్ అయితే ఇరిగేటెడ్ ఏరియాకు ఒక లక్షా నలభై అయిదు వేల రూపాయలు వుంది. ఈ రేట్లు ఏవైతే వున్నాయో ఆయా ప్రాంతాలలో వుండేటటువంటి రిజిస్ట్రేషన్ వ్యాల్యూస్ మీద, దానికంటే మరింత అదనంగా మూడంచెల విధానంలో వారి ఒప్పందం మేరకు చేసే ప్రక్రియ. ఎక్కడైనా, ఏవైనా ప్రత్యేక పరిస్థితులు వుంటే తప్పనిసరిగా పరిశీలిద్దాం. కాని ప్రాజెక్టుకు, ప్రాజెక్టుకు వ్యత్యాసం వుందని చూపి, ఇది సమానం చేయాలనేదే మరిన్ని సమస్యలు ఉత్పన్నం చేసే అవకాశం వుంటుంది. కాబట్టి దయచేసి సభ్యులు గానీ, రాజకీయ పక్షాలు కానీ లేకపోతే పర్యావరణ మీద వున్నవారు గానీ లేక నిర్వాసితుల మీద ప్రేమతోటి, మానవతా ధృక్పథం తోటి స్పందించే ఎవరైనా గానీ ఇది దయచేసి ఆ కోణంలో చూడకూడదు. ఆ కోణంలో చూసినట్లయితే రాష్ట్రం అంతటా ఒకే రేటు ఇచ్చే పరిస్థితులు వుండవు. దానికి న్యాయపరమైన, చట్టపరమైన అనేక చిక్కులు వచ్చే అవకాశం వుంది. కాబట్టి దయచేసి ఆ కోణంలో చూడవద్దు. ఒకవేళ ఏదో ఒక ప్రాంతములో ఎక్కువ రేటు కావాలంటే తప్పనిసరిగా దానిని దృష్టిలో పెట్టుకొని ఈ వివిధ మూడు స్థాయిలలో వుండే కమిటీల ద్వారా చేయించే అవకాశం తప్పనిసరిగా వుంది. గతంలో చేశాము, ఇప్పుడు కూడా చేస్తాము. మీకు ఆందోళన వద్దు, అనుమానం అంతకన్నా వద్దు. ఈ ప్రభుత్వం మీ అభిప్రాయాల మేరకే, మీరు ఈ రకంగా అనుకుంటారు కాబట్టి వాళ్లను మంచి ఉద్దేశ్యంతో తీసుకుపోయే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో, దేశంలోనే మెరుగైనవి చేస్తున్నాము. ఇది మెరుగైనది, మెరుగైనదని చెప్పినంత మాత్రాన వాళ్లకు ఇంకింత మెరుగు కావాలని సామాన్యంగా రాజకీయపక్షాలలో వుంటూనే వుంటుంది. కాని అవసరం మేరకు తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము. ఇక ఇక్కడ చాలాసార్లు ఈ రిహేబిలిటేషన్ ప్యాకేజీని సవరించాము. ఇప్పుడు దీనిలో కూడా నిర్వాసితులు అయ్యే వారికి, ఇళ్లు కోల్పోయే వారికి, ఇంటి నిర్మాణం కొరకు గతంలో ప్యాకేజీ ప్రకటించినప్పుడు నలభై వేల రూపాయలు వుంటే మొన్ననే ముఖ్యమంత్రి గారు దానిని యాభై వేల రూపాయలుగా గ్రాంట్‌గా పెంచి, మరొక మూడు వేల రూపాయలు అడిషనల్‌గా పెంచి యాభై మూడు వేల రూపాయలు చేయడం జరిగింది.

మ. 1.00

ఇది ప్రత్యేకంగా ఏ రాష్ట్రంలో ఎక్కడా కూడా లేదు. గతంలో 20 వేల నుంచి 25,000 మాత్రమే వున్నాయి. అది కూడా పూర్తికానటువంటి పరిస్థితులలో ప్రత్యేకంగా సోమశిల ప్రాంతంలో గాని, మిగతా ప్రాంతాల్లో గాని, ఈ సమస్యలు ఇంకా ఉత్పన్నం అవుతున్న సందర్భంలో మళ్లీ నిర్వాసితులు ప్రభుత్వానికి నివే దించకముందే, ఎవరూ కోరకముందే పరిస్థితులను అధ్యయనం చేసుకొని త్వరితగతిన పూర్తి చేసే కార్యక్ర మంలో భాగంగానే ఈ కార్యక్రమం చేశాము. అదేవిధంగా వీళ్లను ఆదుకోవడానికి అనేక చర్యలు కూడా వున్నాయి. ముఖ్యంగా సబ్‌సిస్టెన్స్ అలవెన్సు కింద రు. 24,000 ఇవ్వడం జరుగుతుంది. లాస్ ఆఫ్ లైవ్‌లీ హుడ్ కింద రు. 75,000, ట్రాన్స్‌పోర్టు అలవెన్సు కింద రు. 5,000, కాటిల్‌షెడ్‌కు రు. 3,000, చేతివృత్తుల వారికి పునరావాస కార్యక్రమంలో భాగంగా రు. 25,000 ఇవ్వడం జరుగుతుంది. కూలీలకు దాదాపు 725 రోజుల కూలీ కింద దాదాపు రు. 62,500 ఒకేసారి వాళ్లకు ఇచ్చే కార్యక్రమం కూడా ఈ పునరావాస కార్యక్ర

మంలో పొందుపరచబడింది. ఇది కాకుండా గిరిజనులకు ఇప్పుడు చెప్పిన రేట్లు అన్నింటికి కూడా 50 శాతం అధికంగా ఇచ్చే కార్యక్రమం కూడా ఇందులో పెట్టాము. ఈ విధంగా మెరుగైన పునరావాసాన్ని కల్పించి వాళ్లకు మనోక్షోభ లేకుండా, వాళ్లు ఏదో కోల్పోతున్నాము అనే భావన లేకుండా మళ్లీ పునరావాస కార్యక్రమాల్లో భాగంగా రోడ్లు, పాఠశాలలు, హాస్పిటల్స్, విద్యుత్తు , త్రాగునీరు వంటి సౌకర్యాలు కూడా పూర్తి స్థాయిలో అను ర్చేందుకు ప్రత్యేకంగా ప్రయత్నిస్తున్నాము. ఎక్కడైనా, ఏదైనా ప్రత్యేక సమస్యలు వుంటే తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లైతే అది మీలాగే, మీరు పనిచేస్తున్నట్టుగానే, మీరు ఆలోచిస్తున్నట్టుగానే మేం కూడా ఆలోచించి, ఆ కార్యక్రమంలో ఇబ్బందులు లేకుండా చేసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందని మనవి చేస్తున్నాను.

(సభ్యులు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుగారికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరడంతో అంతరాయం )

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, మిమ్మల్ని అందుకనే అడిగాను. మీరు కూడా నా రెస్క్యూకి రావాలి.

మిస్టర్ చైర్మన్ : ఎప్పుడూ వస్తూనే వున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మేము బాధితులమండి. పోలవరం ప్రాజెక్టు వల్ల బాధిత జిల్లా ఒక్క ఖమ్మం జిల్లా. తరువాత తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలో చాలా నామమాత్రం. 5 శాతం కూడా వుండదు. లాభపడేది ఎక్కువ, నష్టపోయే జిల్లా మాత్రం ఒక్క ఖమ్మం జిల్లా. ఏ ప్రాజెక్టులో అయినా ఆ జిల్లాలో ఒక వెయ్యి ఎకరాలో, పదివేల ఎకరాలో సేద్యానికి వస్తుంది. కానీ ఇక్కడ ఒక ఎకరం కూడా సేద్యానికి రాదు. ఇందాక నేను చెప్పిన లక్షా ముప్పై వేలు, లేకపోతే ఈ యాభై వేల ఎకరాలో మొత్తం మునిగిపోయేవే, ముప్పై వేల కుటుంబాలు whether they are tribes, SCs, BCs అవన్నీ కూడా ¯éÔ¶ý¯@þ… అయ్యేవే, అందులో అనుమానం అవసరం లేదు. మీరు చెప్పే మాటలు బాగానే చెబుతున్నారు. కానీ ఆందులో ఆచరణ ఏమిటి అనేది నాకు కావాలి. నేను చీఫ్ మినిష్టరు గారిని అడిగాను. మేము డెలిగేషన్‌తో వెళ్లి కూడా అడిగాము. వారిని ఒక పబ్లిక్ మీటింగ్‌కు పిలిచి, బాధితులంతా అక్కడకి వస్తే , రిఫ్యూజీస్‌గా అన్ని పార్టీల వాళ్లూ వస్తే ఆ మీటింగ్‌కు వచ్చి వారు చెప్పారు we will consider the rehabilitation scheme with large heart. మిడ్ మానేరు ప్రాజెక్టు ఆయన చెబితేనే వచ్చింది. మాకు వరంగల్ జిల్లా పక్కన వున్నటువంటి మిడ్‌మానేరు ప్రాజెక్టు, దేవాదుల ప్రాజెక్టు, శ్రీ పాదసాగర్ ప్రాజెక్టు లేకపోతే ఫ్లడ్ ఫ్లో చానెల్ ఇవన్నీ కూడా ఒకే ప్రాంతానికి సంబంధించినవి.

మిస్టర్ చైర్మన్ : మనం పోలవరం గురించి మాట్లాడుతున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : పోలవరమేనండి, పోలవరం గురించే మాట్లాడుతున్నాము. ఇక్కడ రివర్ బెడ్ అంతా కూడా గోదావ రి. అప్‌లాండ్ ఏరియాలో ఎక్కువ ఏదో చెబుతున్నారు. నేను ఈ హౌస్‌కు చెప్పవలసిన ఒక ఫ్యాక్ట్ ఏమిటంటే, for the last 35 years there were no registrations in that area. How can you calculate it ? నేనంటాను ఆ ప్రాంతంలో వంద రెట్లు భూముల ధరలు పెరిగాయి. కానీ ఇప్పుడు అవేమి లెక్కలోకి రావు కదా? వాళ్లకి రికార్డ్స్ ఏముంటాయి? అనేక ప్రాంతాల్లో గొడవల గురించి వింటూనే వున్నాము. భూముల విలువలకు సంబంధించి రిజిష్ట్రేషన్‌లు లేవు కాబట్టి, లేకపోతే null and void అయినాయి కాబట్టి ఈ వెనుకబడిన ప్రాంతాల్లో ఏదిపడితే అది ఇద్దాము అని, మరీ ముఖ్యంగా ఒక్క ఎకరం కూడా సేద్యానికి రానటువంటి ఖమ్మం జిల్లాలో ఇద్దాము అని అనుకోకండి. You must see geo-political

situation. Don't underestimate it. You are already in trouble. అందుకనే మేము ఈ రెస్క్యూకి వచ్చిననాడు కూడా చెప్పాము with large heart we want to take up responsibility. ఈ ప్రాంతంలో సమతౌల్యాన్ని పాటిస్తూ వుంటే ఆంధ్రదేశంలో వచ్చేటువంటి ఈ ప్రాజెక్టుల్లో ప్రాధాన్యతా క్రమం అంటున్నాము. It has got some value. The word itself has got some value ఈ ప్రాధాన్యతా క్రమాన్ని మీరు పాటించకపోతే అనవసరంగా ఇతర ప్రాంతాల్లో సమస్యలు వస్తాయి. ఈ ప్రాంతంలో కూడా సమస్యలు వస్తాయి. అందువల్ల ఈ ప్రాంతంలో వున్న రైతాంగాన్ని, పేద ప్రజలను ఒప్పించడానికి, మెప్పించడానికి మీరు మరింత బాధ్యతగా ఈ ప్రాజెక్టుల నిర్వాసితులకు ఇచ్చే రీహాబిటేషన్ స్కీమును అమలుపరచవలసిన అవసరం వుంది. Don't take it. మళ్లా రిజిస్ట్రేషన్స్ అనకండి. ఇతర విషయాలు కూడా దృష్టిలో పెట్టుకోవలసి వుంటుంది. మిడ్‌మానేరు ప్రాజెక్టుతో సరిసమానంగా అని చీఫ్ మినిష్టరు గారు అన్నారు. దయచేసి మళ్లీ ఒకసారి ఎంక్వైరీ చేయండి. స్టేట్ లెవల్‌లో మీరు భారీగా ఆలోచిస్తున్నామని అంటున్నారు కాబట్టి, ఆ ప్రాజెక్టులలో ఇది కూడా భారీగా ఆలోచించవలసిన ప్రాజెక్టు. ఇంకా చెబుతున్నాను అది అడవి ప్రాంతం, నక్సల్ ప్రభావిత ప్రాంతం, ఇరువైపులా చత్తీస్‌గఢ్ మరియు ఒరిస్సా లాంటి నక్సల్ ప్రభావిత రాష్ట్రాలు వున్నాయి. ఈ బ్యాక్‌గ్రౌండ్‌తో వున్న ప్రాజెక్టులు కాబట్టి మీరు ఇబ్బంది పడే పరిస్థితి తీసుకురాకుండా, దయచేసి అర్థం చేసుకోమని , పెద్ద మనస్సుతో ఆలోచించమని కోరుతున్నాను. అధ్యక్షా, మీ ద్వారా ఈ కంపారిటివ్ స్టడీ గురించి దీన్ని పంపిస్తున్నాను.

మిస్టర్ చైర్మన్ ః మీరు జలయజ్ఞంలో మాట్లాడండి, ఈ రోజు ఈ అంశం లిస్టులో వుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, మార్కెట్ రేటును దృష్టిలో పెట్టుకుని చూస్తే మాత్రం రిజిస్ట్రేషన్ విలువలు చాలా తక్కువగా వున్నాయి. I am totally in confirmation with you. 30, 35 సంవత్సరాల నుంచి ఏజెన్సీ ఏరియాలో ఎక్కడ కూడా రిజిస్ట్రేషన్‌లు జరుగలేదు. రిజిస్ట్రేషన్లు జరగాలంటే గిరిజనుల మద్యే జరగాలి. అది కూడా జరుగలేదు. గిరిజనేతరులు కొనే అవకాశమే లేదు. అందుకోసమే రిజస్ట్రేషన్ వేల్యూ తక్కువగా వుంది. ఐనప్పటికీ మార్కెట్ ప్రైస్ అనే దాని మీద మార్కెట్‌లో అక్కడక్కడా ఆయా ప్రాంతాల్లో వుండే రేట్ల మీద రిజస్ట్రేషన్ విలువ ప్రాతిపదికగా తీసుకోకుండా ఇది చేయడం జరిగింది. దీనిలో ముఖ్యమైన అంశం ఇప్పుడు చేపడుతున్న భూసేకరణ విధానం. అది కూడా కన్సెంట్ మేరకే, ఒప్పందం మేరకే గాని, ఏదో బలవంతం చేసి తీసుకునే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం ఎప్పుడూ బలవంతంగా ఒక్క అంగుళం భూమి కూడా రైతుల నుంచి, నిర్వాసితుల నుంచి తీసుకోదలుచుకోలేదు. అందుకే ఏమి చేసినా మార్కెట్ ధరలు గాని, రిజిస్ట్రేషన్ వేల్యూ గాని, ఇప్పుడు మానవతా దృక్పదంతో కొంత ఎక్కువ ఇచ్చినా ఇబ్బంది లేదు, పర్వాలేదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇప్పటివరకు ఇన్ని లక్షల ఎకరాలు తీసుకున్నది. మీకు దయచేసి ఆందోళన వద్దు. మూడంచెల విధానం వుంది. ఎక్కడైనా ప్రత్యేక పరిస్థితుల్లో, ఏదైనా వుంటే తప్పనిసరిగా న్యాయం చేసే విధంగా ప్రభుత్వం చేస్తుంది. అదేకాకుండా గిరిజనులకు, గిరిజన ప్రాంతాలకు 50 శాతం ఎక్కువ పునరావాస ప్రయోజనాలు ఇచ్చినప్పటికి గిరిజనులు గిరిజనేతర ప్రాంతానికి తరలివెళ్లే పరిస్థితి వుంటే మరో 25 శాతం అదనంగా ఇచ్చే సదుపాయం కూడా ఇందులో పొందుపరచబడింది. అదేవిధంగా గిరిజనులకు భూమికి భూమి కొనడానికి, ఇవ్వడానికి దాదాపు 32,000 ఎకరాలు గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమం జరుగుతుంది కాబట్టి, ఎట్టి పరిస్థితులలో నిర్వాసితుల పట్ల ఈ ప్రభుత్వం ఎటువంటి వివక్ష చూపకుండా వారి ఒప్పందం మేరకు, మానవతా దృక్పదంతో ఈ కార్యక్రమాలు తప్పనిసరిగా అమలుచేద్దాము. అవసరమైతే, రాష్ట్ర స్థాయి కమిటీల వరకు కూడా తీసుకువెళ్లి ఆ తరువాత కూడా ఏదైనా సమస్య వుంటే ముఖ్యమంత్రి గారు స్వయంగా

జోక్యం చేసుకుని ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించే అవకాశాలు వున్నాయి. అందుచేత ఎట్టి పరిస్థితులలో కూడా ఏ ఒక్కరూ బాధపడకుండా చూస్తాము. సాధారణంగా సొంత స్థలాన్ని విడిచిపెట్టి పోవాలంటే ఎవరికైనా కష్టమే. అది చాలా బాధాకరంగా వుంటుంది, దాన్ని ఊహించగలుగుతాను. ఉదాహరణలు అవసరం లేదనుకుంటాను. కాని, అందరికీ కూడా అదే బాధ వుంది. ఒకసారి నేను 5 ½ సంవత్సరాలు అమెరికాలో ఒకే ఇంటిలో వున్నాను. ఆ ఇల్లు ఖాళీ చేసి వేరే ఇంటికి వెళ్లిన తరువాత ఒక నెల రోజులు వరకు సాయంకాలం ధ్యాస తెలియకుండా అదే ఇంటికి కారు నడుపుకుని పోయే పరిస్థితి వుండేది. Your attachment is so great for that place. ఇది మేము అర్థం చేసుకుంటున్నాము. అందుకే ఇటువంటి భావం రాకుండా వుండే విధంగా, వాళ్లకి కష్టం కలుగకుండా వుండే విధంగా ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు తీసుకుటుంది. దయచేసి ప్రత్యేకమైన పరిస్థితులు ఏవైనా వుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. నేను ముందే చెప్పాను, మానవతా దృక్పధమే ఈ ప్రాజెక్టులకు పునాదులు. ఈ ప్రాజెక్టులు ఒకరి శ్రమను, ఒకరి కష్టాలను పునాదులుగా చేసి చేసేవి కాదు. దీన్ని దయచేసి దృష్టిలో పెట్టుకోమని, తప్పనిసరిగా ప్రభుత్వం ముందుకు వస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సార్, కన్సెంట్ రావడానికి సి.ఎం. గారు మన మధ్యలో లేరు. ఈ ప్రాజెక్టుల్లో బాధితులమని పాజిటివ్‌గా ఆలోచిద్దాము. ఇవాళ కన్సెంట్ కన్సెంట్ అంటున్నారు. ఈ కన్సెంట్ రావడానికి how much trouble we have taken? you are underestimating it. బాగానే చేస్తున్నారు. ఈ కన్సెంట్ రావడానికి మేము చాలా శ్రమ తీసుకున్నాము.
ము.1.10

అన్ని పార్టీలలో భాధ్యతాయుతమైన వ్యక్తులున్నారు. :I don't want to quote. How much trouble we have taken?

మిస్టర్ చైర్మన్: తరువాత జలయజ్ఞం అంశం ఉంది కాబట్టి అప్పుడు దీనిని లేవనెత్తండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, జల యజ్ఞం అంటే ముంచేదేగా. ఎప్పుడైనా మునిగిపోయేదే. ఎకరానికి రూ.10,000 లు గాని రూ.20,000 లు గాని పెంచితే, they will .be benefitted
చాలా మందికి ఉపయోగం వుంటుంది. మాకు సంబందించినంత వరకు జలయజ్ఞం అంటే మునిగిపోవడమే కదా.

శ్రీమతి పుల్లా పద్మావతి(అసెంబ్లి) : అధ్యక్షా, జలయజ్ఞం గురించి వారు పాజిటివ్‌గా ఆలోచిస్తే బాగుంటుంది. జలయజ్ఞం అంటే మునిగి పోవడం ఏమిటి?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, జలయజ్ఞం ద్వారా మంచి ఉంది కాబట్టే, I spoke at length. మొన్న నేను మాట్లాడిన దానిలో కూడా దీనిని తక్కువ అంచనా వేసి చెప్పలేదు. రాష్ట్రం యొక్క సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడాలనీ, అవసరమైన సలహాలు ఇచ్చాం. నేను విజ్ఞప్తి చేసేదేమిటంటే, సిఎం గారితో ఏదో హైలెవల్‌లో మీటింగ్ ఉందంటున్నారు, కనుక దానికి సంబంధించిన బాధితులు ఎవ్వరైతే కన్సెంట్ ఇచ్చామని చెప్పారో, ఆ గిరిజలను, గిరిజనేతర పేదప్రజలను, దళితులలోని వివిధ వర్గాలను ఒకసారి సమావేశ

పర్చండి. Try to satisfy them as early as possible. మా సంపూర్ణమైన మద్దతు ఇప్పుడు ఎట్లా ఇస్తున్నామో, భవిష్యత్తులో కూడా ఇస్తాం, కాబట్టి ఇప్పుడేమి గొడవ అవసరం లేదు.

మిస్టర్ చైర్మన్: ఇప్పుడు మద్దతు ఇవ్వండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : ప్రాజెక్టులు పూర్తి కావాలి, అక్కడున్న బాధితులకు న్యాయం జరగాలి, వారు కష్టపడకుండా బయటకు పోవాలి కాబట్టి దానికి కావాల్సిన ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఒక మంత్రిగా , ఇప్పటికిప్పుడే ఒక ప్రాంతానికి ఇన్ని వేలు ఎక్కువ ఇస్తామని కాని, ఇన్ని వేలు తక్కువ ఇస్తామని కాని చెప్పడం సాధ్యమవుతుందా? కాని సమస్యల పట్ల సానుకూలంగా స్పందించడానికి ప్రభుత్వం గట్టి నిర్ణయంతో ఉంది. ఇప్పటికిప్పుడే నిర్ణయం చేస్తే మిగతా ప్రాజెక్టుల విషయంలో కూడా చాలా సమస్యలు ఉత్పన్నమౌతాయి. దానికి విధి, విధానాలున్నాయి. ఆ విధానాల ప్రకారం ఒక ప్రాంతంలో ప్రత్యేక సమస్యలు ఉద్భవించినప్పుడు వాటిని పరిష్కరించేందుకు మేము సానుకూలంగా స్పందిస్తామనీ, పెద్దలు నాగేశ్వరరావు గారికి అటువంటి అనుమానం అవసరం లేదని నేను చెబుతున్నాను.

## 70 వ నియమం క్రింద అత్యవసర ప్రజా ప్రాముఖ్యము గల అంశము
## వరంగల్‌లోని సెంట్రల్ జైలులో ఉన్న పరిస్థితుల గురించి

గౌ. హోం శాఖా మంత్రి (శ్రీ కె. జానా రెడ్డి) : ఖైదీల వైద్య అవసరాలు తీర్చడానికి వరంగల్‌లోని సెంట్రల్ జైలులో 40 పడకల ఆసుపత్రి వుంది. వరంగల్‌లోని సెంట్రల్ జైలులోని ఆసుపత్రి సిబ్బంది విధానం, దాని ప్రస్తుత స్థితి ఈ క్రింది విధంగా వుంది.

| | | |
|---|---|---|
| 1. సివిలు అసిస్టెంట్ సర్జనులు | ... | 2 |
| 2. పాథాలిజిస్టు | .. | 1 (ఖాళీ) |
| 3. ఫార్మాసిస్టులు | .. | 2 |
| 4. ల్యాబ్ టెక్నీషియన్ | .. | 1 |
| 5. వార్డు బాయ్ | .. | 1 |
| 6. ల్యాబ్ అటెండంట్ | .. | 1 |
| 7. మేల్ నర్సింగ్ ఆర్డర్లీ | .. | 1 |

* వరంగల్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం నుండి డెప్యూటేషన్‌పై వరంగల్‌లోని సెంట్రల్ జైలులో మరొక ల్యాబ్ టెక్నీషియన్ పనిచేస్తున్నారు.

2. వరంగల్‌లోని సంట్రల్ జైలులో 19.11.2007 తేదీనాటికి 1417 మంది ఖైదీలు వున్నారు. 2007 సంవత్సరంలో వరంగల్‌లోని సెంట్రల్ జైలులో 17 మంది ఖైదీలు వివిధ కారణలవల్ల చనిపోయారు. వైద్య చికిత్స లేకపోవడం, వైద్య సిబ్బంది కొరత, పారిశుద్ధ్యం లేదా వరంగల్‌లోని సెంట్రల్ జైలులో నెలకొనివున్న

అపరిశుభ్రత పరిస్థితుల వల్ల ఈ ఖైదీలు చనిపోయారని చెప్పడం సరికాదు. ఖైదీల ఆరోగ్యాన్ని సంరక్షించాడానికి తగిన జాగ్రత్తలను తీసుకోవడమవుతున్నది. తీవ్రంగా అస్వస్థులైన ఖైదీలను బయటి ప్రభుత్వ ఆసుపత్రులకు పంపడమవుతున్నది. అత్యవసర పరిస్థితి సమయంలో, ఖైదీలను ఉత్తమ చికిత్స కోసం ప్రభుత్వ వ్యయంతో నిమ్స్ వంటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులకు పంపడమవుతున్నది.

గత 3 సంవత్సరాల కాలంలో బయటి ఆసుపత్రులకు పంపిన ఖైదీల వివరాలు క్రింది విధంగా వున్నాయి.

| సంవత్సరం | స్థానిక ఆసుపత్రులు (మహాత్మగాంధీ మెమోరియల్ ఆసుపత్రి , ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రి , టి.బి. ఆసుపత్రి | హైదరాబాదులోని ఉస్మానియా జనరలు ఆసుపత్రి , హైదరాబాదులోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ |
|---|---|---|
| 2005 | 1724 | 16 |
| 2006 | 2410 | 24 |
| 2007 | 3061 | 36 |

పైన పేర్కొన్న 17 కేసులలో వరంగల్‌లోని సెంట్రల్ జైలులో ప్రాణాలను కాపాడే ఔషధాలను సమకూర్చుతూ సకాలంలో, సత్వర చికిత్సను అందించినప్పటికి, ఖైదీలు వరంగల్‌లోని ఎం.జి.ఎం, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. 17 మంది ఖైదీలు చనిపోవడానికి సిబ్బంది కొరత లేదా పారిశుద్ధ్యం లేకపోవడం లేదా అపరిశుభ్ర పరిస్థితులు మొదలగునవి కారణాలుగా పేర్కొనలేం. పై కేసులన్నిటిలో మరణ విచారణ, పోస్ట్‌మార్టెం లను నిర్వహించడమయింది. దీనితోపాటుగా, వరంగల్‌లోని పోలీసు స్టేషన్‌లో కేసులను కూడా నమోదు చేయడం జరిగింది.

2004-2005 నుండి ఇప్పటి వరకు మందులపై చేసిన వ్యయాన్ని దిగువ పేర్కొనడమైంది.

1. 2004 -2005 .. .. .. రూ. 10,00,000-00
2. 2005- 2006 .. .. .. రూ. 9,99,980-00
3. 2006 - 2007 .. .. .. రూ. 13,49,663-00
4. 2007 - 2008 .. .. .. రూ. 10,06,000-00

గౌరవనీయులైన మంత్రులు, ఎం.పి.లు, ఎం ఎల్‌ఏలు, శాఖ సీనియర్ అధికారులు, హైదరాబాదులోని జైళ్ళు డైరెక్టరు జనరల్ & ఇన్‌స్పెక్టరు జనరల్, తెలంగాణా ప్రాంత జైళ్ళు డి.ఐ.జి., వరంగల్ రేంజి పోలీసు ఇంటలిజెన్సి డి.ఐ.జి, పోలీసు డి.ఐ.జి., వరంగల్ జిల్లా కలెక్టరు, వరంగల్ పోలీసు సూపరింటెండెంటు, వరంగల్ జిల్లా ఆరోగ్య వైద్య అధికారి, వరంగల్ జిల్లా సెషన్స్ జడ్జి, వరంగల్ జల్లా లీగల్ సర్వీసుల కార్యదర్శి మున్నగువారు వరంగల్ సెంట్రల్ జైలును సందర్శించారు. వారి సందర్శనలతో ఈ అధికారులు, ప్రముఖ వ్యక్తులు, ఖైదీలతో

పరస్పరం సంభాషించారు. జైలు నిర్వాహణకు సంబందించి ఆరోగ్య, పారిశుధ్య ఇతర అంశాలను తనిఖీ చేశారు.

2002-03 నుండి 2004-05 వరకు వరంగల్ సెంట్రల్ జైలు పారిశుధ్యం, ఆరోగ్యకర వాతావరణాన్ని మెరుగుపర్చడానికి " జెలు సంస్కరణలపై అభ్యుదయ ప్రణాళిక " పథకం క్రింద రూ.31,62,000-00 లను ఖర్చు చేయడమైంది. జైలులో ఆరోగ్యకరమైన వాతావరణం వుండేటట్లు చూడడానికి ప్రతిరోజు బ్లీచింగ్ పౌడరు, ఫినాయిల్‌ను చల్లడమవుతుంది. దోమలను నియంత్రించడానికి, క్రమం తప్పకుండా పొగను వదలడమవుతున్నది. వంటగదిలో ఎలక్ట్రిక్ ప్లైకిల్లర్స్‌ను కూడా ఏర్పాటు చేయడమైంది.

అదనంగా ఒక సివిల్ అసిస్టెంట్ పదవిని 3 మేల్ నర్సింగ్ ఆర్డర్లీ పదవులను ఏర్పాటు చేయడం కోసం వరంగల్ జిల్లా జడ్జి 28-03-2005 తేదీ గల డబ్ల్యు పి. నెం, 21364/2004 లో గౌరవ హైకోర్టు చేసిన సిఫారసులను ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నదని మనవి చేస్తున్నాను. అవసరం ఐతే గౌరవ సభ్యులు కూడా ఒకసారి ఆ జైలును సందర్శించి తగిన సూచనలు, సలహాలను ప్రభుత్వానికి అందిస్తే తగిన విధంగా ఆ సదుపాయాలను ఏర్పాటు చేయడము జరుగుతుంది. అధ్యక్షా, నేను ఈ నెల 29 న వరంగల్ లోను, 30 వ తేదీన ఖమ్మంలోను ఉంటాను. ఖమ్మంలో జైలును ప్రారంబోత్సవం ఉన్నది కనుక వారు నా వెంట వస్తే బాగుంటుంది.

(సభ్యుల హర్షధ్వానాలు)

డా. పి.వి. రంగారావు : అధ్యక్షా, క్వశ్చన్ పేపర్ లీక్ అయిన తరువాత ఫస్ట్ క్లాస్ ఆన్సర్ వస్తే ఎంత అద్భుతంగా ఉంటుందో మంత్రి గారి ఆన్సర్ అంత చక్కగా వుంది. వరంగల్ జైలు చాలా ప్రాచీనమైనది. నిజాం కాలం నాటిది. అప్పుడు దానిని సుబే .... సుభా ..... అని పిలిచేవారు. ఆ సుభా తరువాత సెంట్రల్ జైలుగా మారింది. 1962 మార్చి 12న మా నాన్న గారు మొట్టమొదటి సారి మంత్రైనప్పుడు జైళ్ళ శాఖ మంత్రిగా ఆ జైలు మీద ప్రత్యేకమైన అభిమానంతో చివరకు ముఖ్యమంత్రి అయ్యేదాకా కూడా ఆ జైళ్ళ శాఖను ప్రత్యేకంగా చూసారు. దాని మీద అభిమానం పెంచుకున్నారు.

మ. 1.20

సంస్కరణలు జైళ్ల శాఖల మీద ప్రత్యేకంగా ఆ రోజుల్లో 1960లో దో ఆంఖే బారా హాథ్ అనే సినిమా శాంతారామ్‌ది వచ్చింది.

MR. CHAIRMAN: You come to the subject .That is long history.

డా. పి.వి.రంగారావు: అధ్యక్షా, ఆ సబ్‌జెక్టుకు, ఈ సబ్‌జెక్ట్‌కు సంబంధం వుంది. ఆ సినిమా వచ్చిన తరువాత జైళ్లలో ఖైదీలకు సంస్కరణలు తీసుకురావాలనే ఒక గొప్ప సంస్కరణ మొట్టమొదటిసారిగా ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రారంభం అయ్యింది ఆ రోజుల్లోనే. 17 మంది చనిపోయారని మినిస్టర్ గారు ఒప్పుకున్నారు. 17 మంది చనిపోతే, వాళ్లు సరైన విధంగా మెడికల్ ఫెసిలిటీస్ అందుతూ చనిపోయారని చెప్పారు, హాస్పటల్‌లో చనిపోయారని చెప్పారు, పోస్టుమార్టం జరిగిందని చెప్పారు. కాదు అనేదానిని చాలా సమర్థవంతంగా సమర్థించారు, కాని చావడం మాత్రం చావడమే. నా ఉద్దేశం ఏమిటంటే జైళ్ల శాఖకు ప్రత్యేకమైన సంస్కరణల

విభాగం ఏర్పాటు చేసి, సభ్యులతో హౌస్ కమిటి ఒకటి ఏర్పాటు చేస్తే బాగుంటుంది. మినిష్టర్ గారు రమ్మన్నారు చాలా సహృదయంతో వారితో వెళ్లడానికి మాకు అభ్యంతరం లేదు. కాని మినిష్టర్ గారితోబాటుగా వెళ్లితే బాగుంటుంది. జైళ్లలో ఖైదీల పరిస్థితి చాలా విచిత్రంగా వుంది. వారి పనికి తగిన వేతనం లభించడంలేదు. 30 పడకల ఆసుపత్రి వుంది, తగినంతమంది సిబ్బంది లేరు. నేను మంత్రిగారిని అడిగేది ఏమిటంటే ప్రతేకంగా అదనపు సిబ్బందిని మీరు ఏర్పాటు చేస్తారా? ఎన్నిరోజులలో ఏర్పాటు చేస్తారు? వైద్య సిబ్బంది కొరత వుంది ఆ సిబ్బంది కొరత తీర్చడానికి ఎన్ని రోజులు సమయం తీసుకుంటారు?. రెండవది, అక్కడ 900 మంది వుండాల్సిన అవసరం వుంటే, 1200 మంది, 1400 మంది, 1500 మంది వున్నారని మంత్రిగారు ఒప్పుకున్నారు. మిగతా 500 మంది కోసం మీరు అదనముగా ఏర్పాట్లు ఎన్ని రోజుల్లో చేస్తారు? ఎన్నిరోజుల్లో కొత్త బ్లాక్సు కట్టడానికి అవకాశం వుంటుంది? అది ప్రవేశానికి మమ్ములను తీసుకువెళ్లితే సంతోషిస్తాం.

శ్రీ జి. వెంకట రమణారెడ్డి(వరంగల్): అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ, 17 మంది చనిపోయారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నప్పటికీ కూడా వారికి సరైన వైద్యం అందిస్తున్నా చనిపోయారని చెప్పారు. కాని వారు మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్నప్పుడు వారు ఒక రోజు జైళ్ల సందర్శన కార్యక్రమానికి పోయినప్పుడు నేను కూడా వారితో వెళ్లడం జరిగింది. కాని అక్కడ పెద్ద ఆసుపత్రి 30 పడకలది వుంది, కాని తగినంతమంది వైద్యులు గాని, వైద్యులకు సహకరించేందుకు కాంపౌండర్సు కాని వారికి సహకరించేందుకు తగిన సిబ్బంది లేదనేది వారి మాటల్లోనే చెపుతూ చెప్పారు. కాబట్టి ఈ సందర్భంగా అడుగుతున్నాను, అక్కడ సరిపోయేటువంటి 24 గంటలు మెడికల్ ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి డాక్టర్ యొక్క అవసరం వుంది కాబట్టి, తక్షణమే వారియొక్క నియామకానికి ఏర్పాట్లు చేయాలి. అంతేకాకుండా, ఈ రోజు ఎం.ఎల్.ఏలు మిగతా ప్రజాప్రతినిధులు, అధికారులు ఎప్పటికీ వెళ్లి చూస్తాం అంటున్నారు. కాని అనుకున్న స్థాయిలో అక్కడ జరగడంలేదు. ఎందుకంటే ఎప్పుడో ఆగష్టు 15 నాడో , అక్టోబర్ 2 నాడో ఏదో ఒక రోజు పోయే పరిస్థితి వుంది. కాని అక్కడ జైల్లో వుండే వారియొక్క సంక్షేమం గురించి ఒక కమిటిని ఏర్పాటు చేయాలి, దానిని రివైవల్ చేయాల్సిన అవసరం వుంది. ఎందుకంటే, అక్కడ జరిగే విషయాలు ఏదో పత్రికలలో రెండు, మూడు రోజులు నిరాహార దీక్ష చేస్తేనో, ఏదో రకంగా ఉద్యమాలు చేస్తూ గాని బయటకు రావు. ఎందుకంటే, ఆ ఖైదీలు ఏదో తప్పుచేసి, ఆవేశంలో తప్పుచేసి ఖైదిలుగా అయినటువంటి వారు కాని, విచారణలో ఉన్న ఖైదీలు చాలా మంది వున్నారు. అదేవిధంగా క్రొత్త గా ఒక బ్లాకు కూడా కడతావున్నారు ఆ బ్లాకు కూడా తక్షణమే పూర్తి చేయాలి. చాలా మందిని 60 మంది, 70 మంది వుండే బారెక్స్‌లో ఎక్కువమంది ఖైదీలు రావడం వల్ల వారిని బాగా నింపడం వల్ల అక్కడ ఉండే సదుపాయాలు, బాత్ రూములు కాని, మంచినీరు సమస్యగాని సరిగా వుండదని అక్కడ వుండేటువంటి చాలా మంది నక్స్‌లైట్‌లుగా వున్నవారికి బారెక్స్‌లు సపరేట్‌గా వున్నాయి. అక్కడ అనేకమైన సమస్యలు అనునిత్యం జైళ్ల పైన ప్రత్యేకమైన కథనాలు రావడం వల్ల ఈ రోజు ప్రభుత్వం ఇన్ని మంచి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ కూడా ఈ ఖైదీల వచ్చేటువంటి వార్తల వల్ల ప్రభుత్వానికి కొంత అప్రదిష్ట పరిస్థితి వచ్చేది వుంది కాబట్టి, దీని పైన సంబంధిత మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడంలో ముందు ఉంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

అధ్యక్షా, మంత్రిగారితో వెళ్లనప్పుడు కూడా ఖైదీలను చాలా మంది శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను విడుదల చేయాలని వారు ప్రాదేయపడి చెప్పుకున్నారు. ఎందుకంటే మరి వారి మంచి సత్ప్రవర్తన గల ఖైదీలను గతములో విడుదల చేసిన ఆనవాయితి లేకుండా పోయిందని చెప్పినారు కాబట్టి, పెద్దమనస్సుతో రాష్ట్ర

ప్రభుత్వం శిక్ష అనుభవిస్తున్న చాలా కాలం నుంచి జైళ్లలో ఉన్న ఖైదీలను విడుదల చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసినదిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.యాదవ రెడ్డి(అసెంబ్లి): అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చాలా సుధీర్ఘమైన సమాధానం ప్రశ్నలకు ముందు చెప్పారు సంతోషం. గౌరవ సభ్యులు రంగారావు గారు, రమణా రెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు రెయిజ్ చేసారు, వాటిని నేను మళ్లీ రిపీట్ చేయదలచుకోలేదు. కాని, ఇక్కడ ముఖ్యమైన ఒక వైద్య రంగానికి సంబంధించిన విషయాలను గురించి మంత్రిగారు ఎక్కువ చెప్పడం జరిగింది. అది ఒకటి కాదు. మంత్రివర్యులు చెప్పారు, 29 వ తేది వారు వెళ్లుతున్నామని, దానికి ప్రత్యేకంగా ఒక కమిటీ వేసి దాని రిపోర్టు ఇచ్చే విధంగా ప్రభుత్వం మీ ద్వారా ప్రభుత్వానికి ఆదేశిస్తే బాగుంటుందని తమరి ద్వారా కోరుతున్నాను. రెండవది 40 బెడ్ల ఆస్పత్రి వుంది అక్కడ శాంక్షన్డ్ డాక్టర్సు పోష్టులు రెండు ఉన్నాయి. కాని డాక్టర్లు లేరు, అవుట్ సోర్సింగ్ ద్వారా ఈ ఇద్దరు డాక్టర్సను ఆన్ రిక్విజిషన్ పిలుస్తూ వుంటారు. మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం తప్పు అయితే ఖండించాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అవుట్ సోర్సింగ్ చేసినపుడు వారికి రావలసిన రుసుము ప్రభుత్వ నార్మ్స్ ప్రకారం చాలా తక్కువ వుంటుంది, కాబట్టి, ఎప్పుడు రిక్వేస్ట్ చేసినా వాళ్లు చాలాసార్లు ఆ రోజంతా గడిచినా రాకపోవడంతో అక్కడ ఖైదీలకు చాలా ఇబ్బంది కలుగుతుంది. రెండవది, లేడి డాక్టర్ది శాంక్షన్డ్ పోష్టు లేదనే సమాచారం మా దగ్గర వుంది. ఈ మధ్య వచ్చారేమొ మాకు తెలియదు, లేడి డాక్టర్ కాని నర్సు కాని లేరు. దాదాపు వందమంది ఉమెన్ ప్రిజనర్స్ వున్నారు. వారికి లేడి డాక్టర్ కాని, లేడి నర్సు కాని సేవలో గాని అవుట్ సోర్సింగ్లో గాని ఇప్పటివరకు లేరు, దానివల్ల మహిళా ఖైదీలకు చాలా ఇబ్బంది అవుతుంది.

మిష్టర్ ఛైర్మెన్: హోమ్ మినిష్టర్ గారు ఆన్సర్ చేస్తున్నారు ఇది.

శ్రీ కె.యాదవ రెడ్డి: అధ్యక్షా, హోమ్ మినిష్టర్ గారినే అడుగుతున్నాను, వారే చెప్పాలి, జైళ్లలో ప్రిజనర్స్కు వైద్యానికి సంబంధించి పోస్టులు గనుక వారే చెప్పలి. మీ ద్వారా ఈ పోస్టులను ఎప్పటివరకు శాంక్షన్ చేపిస్తారు? చాలా ముఖ్యమైన విషయం ఈ డాక్టర్స్ అవుట్ సోర్సింగ్ వలన రాలేకపోతున్నారు కాబట్టి, వెంటనే రెగ్యులర్ బేసిస్లో డాక్టర్లను అక్కడ నియమించి జైలులో ఉన్న వారి ఆరోగ్యం గురించి ఈ ఉన్న ఇబ్బందులను తీర్చడానికి ఎంత కాలం తీసుకుంటారు. ఈ కమిటి ఒక వేళ నియమిస్తే త్వరలోనే చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.దిలీప్ కుమార్: అధ్యక్షా, I draw the attention of the Minister through you Sir. ఇప్పుడు జైళ్లు లోపల ఉన్న స్పేస్ ఖైదీలకు సరిపోవడం లేదు, అక్కడ కిక్కిరిసిన ప్లేస్లో లిమిటెడ్ ప్లేస్లో పెడుతున్నారు, అక్కడ సౌకర్యాలు సరిగా లేవని అందుకే వారి అటెన్షన్ మీ ద్వారా ప్రత్యేక జైలు గురించి, వరంగల్ జైలు లోపల, సరైన సిబ్బంది లేదు. వైద్య సదుపాయాలు లేవు, శానిటేషన్ లేదు, ఈ సందర్భంగా కూడా వారిని అడుగుతున్నాను ఇది పార్టుగా, గతములో మీరు చెర్లపల్లిలో ఒక మోడ్రన్ జైలు పెట్టారు, వైజాగ్లో పెట్టారు. మరి ఈ ప్రోగ్రాంని మీరు కంటిన్యూ చేస్తారా? మోడ్రనైజేషన్ ఆఫ్ ప్రిజన్స్ క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మీకు ఎన్ని గ్రాంట్లు ఇచ్చిన, ఆ ఇచ్చిన గ్రాంట్లు అసలు మీరు వాడుకొంటున్నారా? ఆ గ్రాంటు ద్వారా సౌకర్యాలు, స్టాఫ్ రిక్రూట్మెంట్ చేస్తున్నారా? కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి నిధులు వస్తున్న

విషయం వాస్తవమా? కాదా? మరి ఈ నిధులను మీరు సక్రమంగా వాడుకుంటే ఈ జైళ్ల పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఎందుకు వుంది? ఎంత నిధిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రిజన్ మొడ్రనైజేషన్ కోసం ఇచ్చింది? అది ఎప్పటివరకు ఖర్చు చేస్తారు? వరంగల్ జైల్ కూడా చెర్లపల్లి, విశాఖపట్నం జైళ్ల స్తాయిలో మోడ్రన్ ప్రిజన్‌గా మార్పు చేసే ప్రతిపాధన మీ దగ్గరేమైనా వుందా?

మ.1.30

శ్రీ ఎన్.రాజలింగం(అసెంబ్లి): అధ్యక్షా, వరంగల్ సెంట్రల్ జైలు అది, 4 జిల్లాల జైళ్లకు సంబంధించిన ఖైదీ పేషంట్సును అక్కడకి తీసుకునివస్తున్నారు. శిక్షపడ్డ వాళ్లు ఈ 4 జిల్లాలకు సంబంధించిన వాళ్లను ఈ సెంట్రల్ జైలుకు తీసుకునివస్తున్నారు. తెలంగాణా ప్రాంతలో ఒక ముఖ్యమైన ప్రాంతానికి సంబంధించి జైలుకు సంబంధించి, హైకోర్టు ఆదేశించింది, సిబ్బందిని , డాక్టర్సును పెంచాలని దానికి మంత్రిగారు ఒప్పుకున్నారు. దురదృష్టకరం ఈ ప్రజాసామ్యయుగంలో ప్రతిది కోర్టు ఇంటర్‌ఫియర్ అయి ఆదేశించే పరిస్థితి ఉండద్దని మనవిచేస్తున్నాను. ప్రస్తుత పరిస్థితులలో జనశక్తి లీడర్ రాజన్న అనే అతను కాంగ్రెస్‌లో వుండే ఎంఎల్ఏలు కూడా మిత్రులు అట, అటువంటి వ్యక్తి అక్కడ ఉండడం సంఘ వ్యతిరేక శక్తులు కూడా చాలామంది అక్కడకు వచ్చే పరిస్థితులు వుంటాయి కనుక ఇటువంటి పరిస్థితులలో జైళ్ల శాఖ మంత్రిగారు ప్రత్యేక శ్రద్ద తీసుకొని వైద్య, ఆరోగ్యపరమైన పరిస్థితులు చూడవలసిన అవసరం వున్నదని మనవిచేస్తున్నాను. ఎయిడ్సు అనేటటువంటి భయంకరమైన వ్యాధులు ఈ సమాజంలో ఇప్పుడు వస్తున్నాయి కనుక ఎయిడ్సు పేషెంట్సుకు బలవర్దకమైన ఆహారం ఇవ్వవలసిన పరిస్థితి వుంటుంది. వారికి దినసరి ఎంత ఖర్చు పెడుతున్నారు, 9 మంది జైలర్సు వుండే దగ్గర 1500 మంది వుంటున్నారు ఆ పరిస్థితులు వేరు వారికి రోజు తినడానికి కావలసిన పౌష్టికాహార పరిస్థితులు లోపించి ఎయిడ్సు వున్న దగ్గర ఈ 17 మంది చనిపోవడానికి కారణం అనిపిస్తుంది కనుక దినసరి ఎంత ఖర్చు పెడుతున్నారు? పైగా ఈ సెంట్రల్ జైలుకి ప్రత్యేకత వున్నది. హ్యాండీ కాఫ్ట్స్ కూడా తయారు అవుతాయి అందులో, వ్యవసాయం ఉత్పత్తులు, కూరగాయలు పండిస్తున్నారు ఇటువంటి ఉన్నకూడా బలవర్దక ఆహారం లోపంవల్ల ఇవి జరుగుతున్నాయని నా ఉద్దేశ్యం, మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను.

శ్రీమతి పుల్లా పద్మావతి: అధ్యక్షా, పెద్దలు అందరు చెప్పిన విధంగా వారితో ఏకీభవిస్తున్నాను. ఈ మెడికల్ విషయానికి వస్తే జైల్లో డాక్టర్సు కేవలం దగ్గు, జ్వరం , చిన్నచిన్న రోగాలకే అక్కడ వైద్యం చేస్తున్నారు. కాస్త కాంప్లికేషన్ అయితే ఎంజి.ఎం, ఆసుపత్రికి పంపిస్తున్నారు. ఎంజిఎం ఆసుపత్రికి పంపించే క్రమంలో తప్పకుండా ఎక్స్‌కార్టు అవసరం వుంటుంది. ఎక్స్‌కార్టు ఇన్‌టైమ్‌లో రాక ఖైదీలు ఇబ్బంది పడుతున్నారు. సిబ్బంది కొరత మెయిన్‌గా వున్నది. భోజన విషయంలో రైస్ మటుకే సివిల్ సప్లయి వాళ్లు సప్లయి చేస్తున్నారు. మిగతావి పప్పుదినుసులు అవి టెండర్సు వేసి కాంట్రాక్టరు ద్వారా సప్లయ్ చేయడం జరుగుతోంది. దాంట్లో తక్కువ టెండరు కోట్ చేసి నాణ్యత లేని సరుకు సప్లయి చేసే సరికి ప్రభుత్వం ఇస్తున్న నిధులు కూడా ఖైదీలకు అందడం లేదనేది వాస్తవం అది కూడా మీ ద్వారా మంత్రివర్యులకు చెబుతున్నాను. పప్పు దినుసులు అవి సివిల్ సప్లయి ద్వారా సప్లయి చేస్తే వారికి న్యాయం జరుగుతుందని నేను అనుకుంటున్నాను. వారు కూడా జీవితంలో ఒడుదొడుకులు ఎదురై ఇట్లాంటి పరిస్థితులలో వాళ్లు జైళ్లలో మగ్గుతున్నారు. వాళ్లు కూడా మనలాంటి సమాజంలో వుండవలసిన వ్యక్తులే. కాని వాళ్ల పరిస్థితులు బాగాలేక, వాళ్లు పరిస్థితులకు లోబడి, కొన్ని సమస్యలను ఎదుర్కొని వాళ్లు జైలు పాలైన విషయం మనం నమ్మాల్సిందే. వారిని ఆధ్యాత్మికంగా ట్రీట్ చేస్తూ, వ్యక్తిత్వంగా వాళ్లని వికాసం చేస్తూ యోగాలాంటివి , ఇలాంటివి ఇప్పిస్తూ పోతూవుంటే వాళ్లను మనం

సంస్కరించే విధంగా, జైళ్లు అంటే సంస్కరించాలి అన్న దానికి  మనం ప్రూవ్ చేసుకొనే విధంగా వుంటుంది కనుక దాని విషయంలో మంత్రిగారు ఆలోచించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, క్లుప్తంగా వీళ్లు అంతా సందర్శించి అనేక మంది సూచనలు చేశారు. రెగ్యులర్‌గా ప్రతి జైలుకు ఒక కమిటి వుంటుంది. ఆ విధమైనటువంటి కమిటి ఇప్పుడు వరంగల్‌లో ముగ్గురు, నల్గురు , ఒక సోషల్ వర్కరు, ఒక డాక్టరు, ఒక విద్యావేత్త, ఇతర సభ్యులు 6 మంది సభ్యులతో ఒక కమిటి వున్నది.  ఆ కమిటి సందర్శించి సూచనలు చేయవచ్చు, సలహాలు ఇవ్వవచ్చు, అదనంగా మరొక కమిటి అవసరం లేదని భావిస్తున్నాను. ఓవర్‌లోడ్ గురించి వాస్తవం,ఇప్పుడు  కొంతమంది ఎక్కువ మంది ఉన్న మాట వాస్తవం . కాని ఈ విషయాన్ని సభ్యులు అందరు గమనించాలి, ఈ భారతదేశంలో ఉన్న 28 రాష్ట్రాలలో మన రాష్ట్రం 20వది, అంటే మనకంటే 19 రాష్ట్రాలలో ఓవర్‌లోడ్ వున్న విషయాన్ని మీరు దృష్టిలో వుంచుకోవాలి. ఆ రాష్ట్రాలు మధ్యప్రదేశ్, బీహార్, గుజరాత్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, అస్సాం, అయినప్పటికి దానిని మీకు కంపారిజన్ ఇచ్చి సంతృప్తిపర్చాలని నా ఉద్దేశ్యం కాదు. కాని దేశంలో ఉన్నటువంటి పరిస్థితిని గమనిస్తూ మన రాష్ట్రం మెరుగ్గా వున్నదని చెప్పడానికి నా ప్రయత్నం . దానితోబాటు అయినా ఇంకా ఎకామిడేషన్ పెంచుకో డానికి మేము మోడ్రనైజేషన్ నిధులు పూర్తిగా వినియోగించుకుంటున్నాము, మోడ్రనైజేషన్ నిధులు, ఆ తరువాత ప్రభుత్వం కూడా దానికి మ్యాచింగ్ కూడ దానికి కొంత బడ్జెటు చేస్తుంది. ఆ భాగంగానే వరంగల్ జైలులో 4 బ్లాకులు ఇప్పుడు నిర్మాణ దశలో ఉన్నాయి, ఒక నెలలో పూర్తి అవుతుంది. అది మూడు వందల మందికి కెపాసిటి పెరుగుతుంది. అంటే ఇప్పుడు 400 మంది ఎక్కువ వున్నారు. ఇప్పుడు 300 మంది కెపాసిటి పెంచింది ఓవర్‌లోడు తగ్గుతుంది. ఒక నెల, నెల పదిహేను రోజుల్లో పూర్తి అవుతుంది నేను గౌరవ సభ్యులకు  మనవిచేస్తున్నాను. అయితే సిబ్బంది విషయంలో మీరు చెప్పారు మీరు అందరు ఒకటి అర్థం చేసుకోవాలి. సెంట్రల్ జైల్సు 7 ఉన్నాయి,రాజమండ్రి, విశాఖపట్టణం,కడప, చర్లపల్లి మొదలైనవి. ఇవి అన్ని కూడా ఈ 7 జైల్సు కూడా సిబ్బంది ఇదే పేటర్న్‌లో వున్నది అనే విషయాన్ని  గుర్తు చేస్తున్నాను. ఇది ఒకటి, రెండు తక్కువ వుంటే ఎప్పటికప్పుడు ప్రయత్నం చేస్తున్నాము. అక్కడ 30 బెడెడ్, 40 బెడ్ హస్పటల్లో ఎంతమంది ఉండాలో అంతమంది ఉంటారు, కాని బెడ్స్‌కు ఓవర్ లోడ్ అయితే మేము అవసరమైన ప్రక్కన అంటే మొత్తం రాష్ట్రానికి అవసరమైన ఆసుపత్రులు ఎట్లానో జైల్లో వుంటే ప్రిజనర్సుకు కూడా ఆసుపత్రులు  అంతే, ఉస్మానియాకు, నిమ్స్‌కు, మహాత్మాగాంధీ అవసరమైతే ఎన్ని హాస్పటల్సు అవసరమో ఒక్క జబ్బు వచ్చినటువంటి ఏ ప్రిజనరు కూడా హాస్పటల్లో వసతి లేని కారణాన ఆగడానికి వీలులేదు. అక్కడ ఎక్స్‌పర్టు కాకపోతే ఎక్స్‌పర్టు డాక్టరు దగ్గరకు తీసుకుపోవడం అనేది జరుగుతుంది. మీకు వివరాలు ఇచ్చినాను సుమారు  వరంగల్ జైలులో వున్నటువంటి  ప్రిజనర్సులో 3 వేల మందిని మొత్తం హాస్పటల్సుకు తీసుకుపోయినటువంటి విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను.  నియామకం ఈ జైల్ శాఖ ఆధ్వర్యంలో  నియామకం జరుగదు  ఔటు సోర్సింగ్ ద్వారా జరగదు. డాక్టర్సుకు సంబంధించి రెగ్యులర్ డాక్టర్సు కాని లేక కాంట్రాక్టు డాక్టర్సు కాని లేక ఇతరత్రా కాని మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటు నుంచి వారు అవసరమైన సిబ్బందిని అక్కడ నుంచి పంపిస్తారు. అందుచేత ఔటుసోర్సు జైల్ శాఖ చేయదు అని,ఆర్డర్లీ నర్సింగ్ ఆది ఒక్కటి మాత్రమే చేస్తుంది. ఇక్కడ సిబ్బంది కొరత ఏమి లేదు, ఉన్నటువంటి ప్యాటర్న్‌లో సిబ్బంది వున్నది. అయినప్పటికిని  వివిధ సూచనలు మీరు ఇచ్చినట్లుగనే  ఒక గౌరవ జడ్జిగారు ఇచ్చిన సూచనలు కూడా దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు  3 నర్సింగ్ ఆర్డర్లీని ఇంకొక సివిల్ సర్జెన్ డాక్టరుని కూడా నియామకం చేయడానికి ప్రభుత్వ పరిశీలనలో వున్నది. సాధ్యమైనంత త్వరలో ఆర్థిక శాఖ మంత్రి గారి పరిశీలనకు పోతున్నది  బహుశ ఒకటి రెండు నెలలో మంజూరు కూడా అవుతుంది.

మ. 1.40

ఆ తర్వాత, జైలులో బియ్యం, పప్పులు కొనుగోలు చేసే దాంట్లో ఏవో ఇబ్బందులున్నట్లు సోదరి చెప్పారు. కొనుగోలు విషయంలో కొంత ఎక్కువ తక్కువ ఖర్చులు అవుతుండవచ్చు. ఒక నిర్ణీత స్కేలు ప్రకారం ఖైదీలకు భోజనం పెట్టాలి. వంటకాల్లో స్వచ్ఛమైన పప్పులు, కూరగాయలు వాడవలసిందే.. అందులో అవకతవకలు జరిగితే తప్పనిసరిగా చర్య తీసుకోవడం జరుగుతుంది. గౌ.సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఖైదీకి రోజు వారీ ఖర్చు ఎంత అవుతుందని అడిగారు. రోజుకు సుమారు రూ. 100 నుండి 102 లు వరకు ఒక్కొక్క ఖైదీకి మొత్తం ఖర్చు అవుతుంది. అంటే పారిశుద్ధ్యం, సిబ్బంది జీతభత్యాలు కలుపుకుంటే అంత అవుతుంది. కేవలం భోజనానికి అయితే, రోజుకు రూ. 22, 23 లు అవుతుంది.

అదే విధంగా జైలు సంస్కరణల గురించి చెప్పారు. దేశంలో జరుగుతున్న వివిధ సంస్కరణలను దృష్టిలో పెట్టుకుని, మన రాష్ట్రంలో కూడా జైళ్లను సంస్కరించడానికి ప్రయత్నిస్తున్నాము. దేశ, విదేశాల్లో జరుగుతున్న సంస్కరణలను దృష్టిలో పెట్టుకుని, భారతదేశంలో ఇప్పటి వరకు లేని విధానాన్ని ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాము. Community Servicing Offenders Act అని ఒక చట్టాన్ని ప్రభుత్వం ఆమోదించింది. దాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదం కొరకు పంపించడం జరిగింది. ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే, ఒక సంవత్సరం లోపల శిక్ష పడిన వారిని జైలుకు పంపకుండానే, వారి చేత సామాజిక సేవ చేయించడంతోనే వారి శిక్షా కాలం ముగింప చేయాలని. దీని వల్ల జైలులో ఓవర్ క్రౌడింగ్ సమస్య తగ్గిపోతుంది. చిన్న చిన్న శిక్షలు పడిన వారు జైలులోనే ఎక్కువ కాలం మగ్గిపోకుండా ఉండేందుకు ఈ చట్టం వీలు కల్పిస్తుంది. సాధ్యమైనంతవరకు ఆ చట్టాన్ని నా హయాంలోనే అమలు జరిగితే అదొక హిస్టారికల్ ఈవెంట్‌గా ఉంటుందని నేను భావిస్తున్నాను, ఆశిస్తున్నాను....

(గౌ.సభ్యుల నుండి హర్షాతిరేకం)

ఖైదీల వెతల గురించి మనందరికీ తెలిసిందే. వారి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలనే ఉద్దేశ్యంతో, వారికి క్షమాభిక్ష పెట్టాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని, వాటి ఆమోదం కొరకు రాష్ట్రపతికి పంపించే దశలో కొంత మంది సుప్రీంకోర్టుకు వెళ్లడం మూలంగా కొన్ని hurdles వచ్చాయి. సుప్రీంకోర్టు ఇచ్చిన స్టే ను వెకేట్ చేయించడానికి ప్రయత్నిస్తున్నాము. అది వెకేట్ అయిన తర్వాత క్షమాభిక్ష విషయాన్ని ప్రభుత్వం తప్పనిసరిగా పరిశీలిస్తుంది.

జైలులో అకామడేషన్ పెంచాలని, సిబ్బంది పెంచాలని, సంస్కరణలు తీసుకుని రావాలని, ఖైదీల పట్ల మానవతా దృక్పథంతో వ్యహారించాలని స్థూలంగా గౌ.సభ్యులు ఇచ్చిన సూచనల్ని ప్రభుత్వం తప్పకుండా దృష్టిలో పెట్టుకుని, ఇంత కంటే మెరుగైన విధంగా ఖైదీల పరిస్థితులను తీర్చిదిద్దడానికి కృషి చేయగలమని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : సార్, ఎడ్యుకేషన్ ఏమైంది?

మిస్టర్ ఛైర్మన్ : అందుకే అజెండాలో రిప్లయ్ కింద పెట్టాము కదా !

శ్రీ దాచూరి రామిరెడ్డి : సార్, జలయజ్ఞం మీద మేము ఒక్క మాట అయినా మాట్లాడకుండా రిప్లయ్ ఎట్లా ఇస్తారు?

మిస్టర్ ఛైర్మన్ : రామిరెడ్డిగారూ, నేనేమంటున్నాను అంటే, రిప్లయ్ ఇప్పిస్తే, ఆ తర్వాత కావాలంటే క్లారిఫికేషన్స్ అడగవచ్చు.

శ్రీ సిహెచ్. సీతారాములు : దాని వల్ల లాభం ఉండదు అధ్యక్షా. జలయజ్ఞం ఆయినంత పూర్తి చేయండి అధ్యక్షా. కావలిస్తే, వర్కింగ్ లంచ్ పెట్టండి.

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములుగారూ, ఈరోజు ఈవెనింగ్ సిట్టింగ్ ఉంది.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే, వారి ఆదుర్దాను అర్థం చేసుకుంటున్నాను. ఇప్పటికే ఒకటి నలభై అయిదు అయింది. చాలా మంది పెద్ద వాళ్లు ఉన్నారు. వారికి భోజనానికి ఇబ్బంది అవుతుంది. మీరు ఆలోచించండి సార్. అందరూ అంగీకరిస్తే, ఇప్పటికి హౌజ్‌ను అడ్జర్న్ చేసుకుని, సాయంత్రం నాలుగునర్నకు పెట్టుకుందాము. నాలుగున్నర నుండి మనకు ఉన్న సమయంలో మీరు ఏవైతే అంశాల్ని చర్చించాలనుకుంటున్నారో ఇప్పుడు చెప్పండి, వాటిని వ్రాసుకోండి. ఫస్ట్ ఇది, రెండు ఇది, మూడు ఇది అని వ్రాసుకుని, దానికి టైమ్ ఫిక్స్ చేసుకుని ఇన్ టైమ్‌లో అవన్నీ పూర్తయ్యేటట్లు చూడండి. లేకపోతే మరలా సాయంత్రం కూడా కూర్చొని, మాది రాలేదు, మాది రాలేదు అని పద్ధతి బాగుండదు. సరే బిల్సు ఉన్నాయి. కాబట్టి సాయంత్రం కూర్చొని చిన్న చిన్న బిల్సు కాబట్టి వెంటనే పాస్ చేసేసుకుని, తరువాత డిస్కషన్స్ టేకప్ చేద్దాము. బిల్స్ అయిపోగానే, ఏయే అంశాలు తీసుకోవాలో ఒకటి, రెండు, మూడు అని ప్రయార్టీస్ వ్రాయండి.

శ్రీ బి. మోహన్ రెడ్డి : బిల్స్ కన్నా ముందు ఎడ్యుకేషన్ తీసుకోండి.

శ్రీ కె. రోశయ్య : ముందు వెనకా అని పట్టుదల ఏమి లేదు నాకు. కాని బిజినెస్ కావాలంటే, ఏ పర్పస్ కోసమైతే ఈవినింగ్ సెషన్ పెట్టుకున్నామో, ఆ బిజినెస్‌ను అంటే బిల్స్‌ను పాస్ చేసేసుకుని మిగతా అంశాలు తీసుకుందాము.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ, బిసి లకు సంబంధించిన డిస్కషన్ వారం రోజుల నుండి రావడం లేదు. వారం రోజుల కిందట అది మూడవ అంశంగా ఉంటే, ఇప్పుడు అయిదవ అంశంగా లిస్ట్ అయింది. కాబట్టి బిల్స్ అయిపోగానే ఎస్సీ, ఎస్టీ, బిసిల సంక్షేమం మీద డిస్కషన్ తీసుకోండి.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే, మీరు ఇప్పుడే ప్రయార్టీస్ తయారుచేయండి. లేకపోతే బయటకు వెళ్లిన తర్వాత మాది రాలేదు, మాది రాలేదు అనేది వద్దు. మనకు ఉన్న లిమిటెడ్ టైమ్‌ను దృష్టిలో పెట్టుకుని, ప్రధానంగా I request the Floor Leaders to kindly cooperate with the

Government to complete its agenda. అలాగే బలహీన వర్గాల సబ్జెక్టు గురించి అంటున్నారు. జలయజ్ఞం అంటున్నారు. అందుకనే ఈ మూడింటిలో జలయజ్ఞం టేకప్ చేసి, ఎడ్యుకేషన్ టేకప్ చేసి, బలహీన వర్గాల ఇష్యూ టేకప్ చేయండి . ఈ మూడు సరిపోతాయా?

శ్రీ బి. మోహన్ రెడ్డి : జలయజ్ఞం మీద రిప్లయ్ ఎప్పుడైనా ఇవ్వొచ్చు. తొందరేముంది? ఎడ్యుకేషన్ తర్వాత జలయజ్ఞం పెట్టండి.

శ్రీ కె. దిలీప్ కుమార్ : సార్, జలయజ్ఞం మీద చర్చ పూర్తి కాలేదు. అది తీసుకోండి.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మీరు చెప్పండి ఏది ముందు, ఏది తర్వాత అని. గవర్నమెంట్ బిల్స్ పాస్ కావాలి. తర్వాత మీ ప్రయార్టీస్ ఏమిటో చెప్పండి.

మిస్టర్ చైర్మన్:జలయజ్ఞం తరువాత బిల్స్ కంప్లీట్ చేసి తరువాత మిగతా యిస్యూస్ చర్చిద్దాము.

మ.1.50

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టరు గారు చెప్పిన విధంగా గవర్నమెంటు బిల్సు, ఆ బిజినెస్ పూర్తి చేయడం కోసం ఈవినింగ్ సెషన్ పెట్టుకున్నాం. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టరు గారు చెప్పిన విధంగా మీరు తిరిగి 4.30 గంటలకు హౌసు స్టార్టు కాగానే గవర్నమెంటు బిల్సు కంప్లీట్ చేయండి. ఇప్పటికే జలయజ్ఞం ఇష్యూ సగం పూర్తి అయిపోయింది. మరి కొందరు సభ్యులు మాట్లాడేక, మినిస్టరు గారు జవాబు చెప్పవలసి ఉంది. ఆ ఇష్యూ కంప్లీట్ అయినాక రెండవది, మూడవది ఏం చేద్దాం అనేది తమరు నిర్ణయించండి. ఆ విధంగా పూర్తి చేద్దాం.

మిస్టర్ ఛైర్మన్ : జలయజ్ఞం కంప్లీట్ చేసిన తర్వాత, బిల్స్ కంప్లీట్ చేసిన తర్వాత, then you can discuss. Now the House is adjourned to meet again at 4.30 p.m. today.

(The House then adjourned at 1.48 p.m. to meet again at 4.30 p.m. on the same day.)

## (సభ సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమైనది)

## (గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో వున్నారు)

## ప్రభుత్వ బిల్లులు

## 2007, భూసేకరణ (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

**(2007/ఎల్.ఎ.బిల్లు నెం. 29) (శాసనసభ ఆమోదించిన విధంగా)**

**(ఆమోదించబడినది)**

SRI KONATHALA RAMAKRISHNA : Sir, on behalf of Minist

er for Revenue, I beg to move:

"That the Land Acquisition (Andhra Pradesh Amendment) Bill, 2007 be taken into consideration."

MR. CHAIRMAN: Motion moved. Now discussion on the Bill.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, ఈ బిల్ అమెండ్‌మెంట్ విషయమై సభలో పెట్టడం జరిగింది. ఇది శాసనసభ ఆమోదం పొందింది. ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ 1894కి సంబంధించి, 1926వ సంవత్సరంలో డిస్ట్రిక్ట్ కలెక్టర్స్‌ని ఎంపవర్ చేస్తూ ప్రభుత్వం అధికారాలు బదిలీ చేయడం జరిగింది. భూములు సేకరించే విషయంలో, ప్రాజెక్టు డైరెక్టరుని, స్పెషల్ కలెక్టర్స్‌ని డిస్ట్రిక్ట్ కలెక్టర్స్‌ని ఎవరైతే ఎంపవర్ చేశారో, వారికి ఆ అధికారాలు కూడా బదిలీ చేసే విధంగా వీరికీ ఎక్స్‌టెండ్ చేశారు. కానీ గౌరవ ఆంధ్రప్రదేశ్ హై కోర్టు వారు, డిస్ట్రిక్ట్ కలెక్టర్స్‌కి మాత్రమే ఇచ్చిన, ఎంపవర్ చేసిన రైట్స్ కాబట్టి వీరికి ఇచ్చే అవకాశం లేదని, వీరు కాంపిటెంట్ అథారిటీ కాదని హై కోర్టు రూలింగ్ ఇచ్చింది. దానికి అనుగుణంగా , ఈ రోజు అమెండ్‌మెంట్ తీసుకు వచ్చి డిస్ట్రిక్ట్ కలెక్టర్ స్థానే కలెక్టర్ అనే పేరును తీసుకురావడం జరిగింది. కలెక్టర్ అనే డిస్క్రిప్షన్‌లో డెప్యూటీ కమీషనర్, డిస్ట్రిక్ట్‌కలెక్టర్/ officers specially appointed for this purpose. ఎవరైతే అధికారులు ఈ ల్యాండ్ అక్విజిషన్‌కి అధికారం ఇస్తారో వారంతా కూడా కలెక్టర్ క్యాటగిరికి వస్తారనే ఉద్ధేశ్యంతో అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. ఈ అమెండ్‌మెంట్‌కి చర్చ కూడా అవసరం లేదనుకొంటాను. గౌరవ సభ్యులు చర్చ లేకుండా ఈ బిల్‌ని ఆమెదించాలని కోరుతున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి : కలెక్టర్ అంటే జిల్లా కలెక్టర్ వస్తారా, లేక సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్స్ కూడా వస్తారా?

శ్రీ కొణతాల రామకృష్ణ : కలెక్టర్ అంటే డిస్ట్రిక్ట్ కలెక్టర్‌తోబాటు, అక్కడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు ఉంటే ప్రాజెక్ట్ డైరెక్టర్స్ వస్తారు. లేదూ అక్కడ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్స్ ఉంటారు. వారు కూడా ఈ క్యాటగిరి క్రింద రావడానికి రైట్ ఉంటుంది. వారు కూడా డి.డి. అండ్ డియన్ పబ్లిష్ చేయడానికి ఆస్కారం ఉంటుంది.

శ్రీ జి. తిప్పేస్వామి :సబ్ కలెక్టర్ కూడా ల్యాండ్ అక్వయిర్ చేయవచ్చు కదా.

శ్రీ కొణతాల రామకృష్ణ : సబ్ కలెక్టర్ కూడా ల్యాండ్ అక్వయిర్ చేయవచ్చు, డెజిగ్నేటెడ్ వారందరికి వర్తిస్తుంది.

MR. CHAIRMAN: Now, the question is:

"That the Land Acquisition (Andhra Pradesh Amendment) Bill, 2007 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 4, Clause 1 - Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 4, Clause 1 - Enacting Formula and Long Title were added to the Bill."

SRI KONATHALA RAMAKRISHNA (MINISTER FOR COMMERCIAL TAXES): Sir, on behalf of Minister for Revenue, I beg to move:

"That the Land Acquisition (Andhra Pradesh Amendment) Bill, 2007 be passed"

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Land Acquisition (Andhra Pradesh Amendment) Bill, 2007 be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

## 2007, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య, దంతవైద్య సంస్థల (పాక్షిక స్వయం ప్రతిపత్తి సంస్థలుగా మార్పుచేయుట) బిల్లు (2007/ఎల్.ఎ.బిల్లు నెం.30) (శాసనసభ ఆమోదించిన విధముగా)

(ఆమోదించబడినది )

SMT. GALLA ARUNA KUMARI (MINISTER FOR MEDICAL EDUCATION AND HEALTH INSURANCE): Sir, I beg to move:

"That the Andhra Pradesh Government Medical and Dental Institutions (Conversion into Semi-Autonomous Institutions) Bill, 2007 be taken into consideration."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Government Medical and Dental Institutions (Conversion into Semi-Autonomous Institutions) Bill, 2007 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 39, Clause 1 - Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 39, Clause 1 - Enacting Formula and Long Title were added to the Bill."

శ్రీ జెల్లి విల్సన్ (అసెంబ్లి): అధ్యక్షా, ఇంత హడావిడిగా బిల్స్‌ని మన సభలో పెట్టడం ఏమిటి.

MR. CHAIRMAN : Please take your own time. I will allow.

శ్రీ జెల్లి విల్సన్ : అధ్యక్షా, ఉదయం 10 గంటలకు బిల్స్ చదువుకోడానికి ఇచ్చారు. దీనిపై అధ్యయనం చేద్దామంటే సమయం లేదు. భవిష్యత్తులోనైనా బిల్స్‌ని ముందుగానే సభ్యులకు అందజేసే వెసలుబాటు కల్పించాలని మనవి చేస్తున్నాను. మెడికల్ అండ్ డెంటల్ కాలేజీల్లో డాక్టర్లను నియమించి విషయంలో మెడికల్ అండ్ డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనలను కాదని ఇప్పుడు మేనేజ్‌మెంట్ వారికి ఇవ్వడం, ఆ ప్రామాణికాలు కాపాడేట్లు, ఆ సామర్థ్యం అది చేయాలని చెపుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, రాష్ట్రమొత్తం మీద 11 మెడికల్ కాలేజీలు ఉన్నాయి. 687 ప్రొఫెసర్ పోస్టులు ఉన్నాయి. అందులో 220 పోస్టులు వేకెంట్‌గా ఉన్నాయి. ప్రొఫెసర్ పోస్టు మామూలుగా ఇప్పుడు శ్రీకాకుళం, అదిలాబాద్, వరంగల్‌లలో కొత్తగా పెట్టము. అవే కాకుండా అనంతపూర్, కర్నూలు, తిరుపతి ఉన్నాయి. ఎంతమంది డాక్టర్స్ ని హయర్ చేసినా వారు వెళ్లడం లేదు. డెప్యుటేషన్‌పైన, పి.జి. కోర్సుల్లో ఇంత పర్సంటేజీ ఎక్కువగా ఇస్తామంటే వారు వెళ్లి, మళ్లీ హైదరాబాద్‌కో, విశాఖపట్టణానికో ప్రయత్నాలు చేసుకొని రావడం జరుగుతోంది. ఎమ్.సి.ఐ. నియమ నిబంధనల ప్రకారం అమలు చేయడానికి ఈబిల్ పెట్టడం జరిగింది. ఐదు శాతం కన్నా ఎక్కువ వేకెన్సీలు ఉంటే ఎమ్.సి.ఐ. రికగ్నిషన్ క్యాన్సిల్ అవుతుంది. ఇప్పటికే కొన్ని రికగ్నిషన్స్ రాకుండా క్యాన్సిల్ అవుతున్నాయి. దాని తరువాత ఎంతో కష్టపడి రికగ్నిషన్ తెచ్చుకొన్నాము. ఈ రెండు సంవత్సరాల్లోనే 94 మంది ప్రొఫెసర్స్ రిటైర్ అవుతున్నారు. డాక్టర్ల కొరత కూడా ఉండడం వల్ల ఈ బిల్‌లొ సెమి అటానమస్‌గా పెట్టడం జరిగింది. గవర్నమెంట్ కాలేజీల్లో, గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో, ఈ కార్పోరేట్ హాస్పిటల్స్ యొక్క పోటి ఎక్కువగా ఉంది. ప్రభుత్వం డాక్టరుకి పది వేల రూపాయలు ఇస్తుంటే, కార్పోరేటు హాస్పటల్స్ వారు 20 వేలు ఇవ్వడం, 20 వేల రూపాయలు మన దగ్గర ఇస్తుంటే వారు రు.40 వేలు ఇవ్వడం ఆ విధంగా డబ్బుకి విలువ లేకుండా తీసుకువెళ్లిపోతున్నారు. అందుకని, సెమి అటానమస్‌గా చేసుకొంటే జీతాలు పెంచుకోడానికి, రిటైర్‌మెంట్ వయస్సు పెంచుకోడానికి వెసలుబాటు ఉంటుంది. బెటర్ సర్వీస్, బెటర్ ఎడ్యుకేషన్ ఇవ్వాలన్న ఉద్ధేశ్యంతోనే ఈ సెమి అటానమస్‌గా పెట్టిడం జరిగింది. పేదవారికి వైద్యం అందించే విషయంలో డబ్బు కలక్ట్ చేస్తారా అన్న అనుమానం సభ్యుల్లో ఉండవచ్చు. అదేమి ఉండదు. డాక్టర్స్‌ని ఆకర్షించి నిలుపుకోడానికి ఇది చేస్తున్నాము. ఈ బిల్‌ని గౌరవ సభ్యులందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

సా 4.40

శ్రీ ఆర్. వెంకట రామరెడ్డి (నిజమాబాద్)ః అధ్యక్షా, ఆనరబుల్ ఛైర్మన్ సార్, దీనికి సంబంధం వుందో,లేదో నాకు తెలియదు గానీ చాలా మటుకు మేడం, ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు గ్రామీణ ప్రాంతాలలో అసలు డాక్టరు పోస్టులు చాలా వేకెంట్‌గా వున్నాయి. దానికి అనుగుణంగా సెమీ-అటానమస్ ఇస్తే వాళ్లు ఫిలప్ చేసుకుంటారనే ఆలోచనతో వుంది. ఇప్పుడు మీతో కోరేదేమిటంటే అసలు ఒక మెడికల్ విద్యార్థి మీద ప్రభుత్వం ఎంత ఖర్చు పెడుతుంది? మేము చదువుకున్న ఆ రోజులలో ఒక లక్ష రూపాయలు ఎంబిబియస్‌కు, నలభై అయిదు వేల రూపాయలు ఇంజనీరింగ్ మీద వుండేది. ఇంత ప్రభుత్వ ధనం ఒక విద్యార్థి మీద పెట్టినప్పుడు there is a compulsory rule. ఒక నాలుగేళ్లో, రెండేళ్లో, మూడేళ్లో వాళ్లు ఆ ప్రాంతాలలో పనిచేయడానికి అనుగుణంగా యాక్ట్ తెచ్చి, ఎమెండ్‌మెంట్ చేస్తే తప్ప ఈ డాక్టర్స్ గానీ, అసలు

కపుల్స్ అయితే పనిచేసే ప్రసక్తి లేదు. ఎందుకంటే వాళ్లు పెద్ద ఫ్యామిలీస్ నుండి వస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు పోవడం లేదు. కాబట్టి ఎడ్యుకేషన్ మీద ప్రభుత్వం మాత్రం ఖర్చు పెట్టిస్తుంది. ఈ బిల్లుకు సంబంధం వున్నా, లేకపోయినా మంత్రిగారిని నేను కోరేదేమిటంటే ..... సో, మేము కోరేది ఇట్లాంటిది వారికి చేస్తున్నాను, వారు పరిగణించాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః చాలా మంచి సలహాలు ఇచ్చారు గౌరవ సభ్యులు. ఒక్కో స్టూడెంట్ పైన ముప్పయి లక్షలు ఖర్చు పెడుతుంది గవర్నమెంట్. అయినా కానీ దీని పైన చర్య తీసుకొనడానికి ఎంసిఏ., వాళ్లను అడుగుతున్నాము. కనీసం రెండు సంవత్సరములు అయినా కొంచెం ఇంటీరియర్‌గా వెళ్లి పని చేయడానికి, చేసే దానికి, రూరల్ సర్వీసు చేయడానికి, దాని పైన చర్యలు చేపట్టాలని ఆలోచిస్తున్నాము. గాని ఇది మానవత్వానికి సంబంధించిన ప్రశ్న అధ్యక్షా వారు వేసింది. ప్రతి ఒక్కరూ డాక్టరు కోర్సు చదివిన వాళ్లు మనకై మనం వెళ్లి రూరల్ సర్వీసు కనీసం రెండు సంవత్సరములు అయినా చేయాలనే ఉద్దేశ్యం వస్తే చాలా బాగుంటుంది. కాని మెడికల్ సర్టిఫికేట్ రాగానే ఫారిన్ వెళ్లడం లేకపోతే ఎక్కడైనా పెద్ద సిటీలలో వుండి ప్రైవేటు ప్రాక్టీసు చేసుకుందామనే ఉద్దేశ్యంలో వాళ్లు వున్నారు కాబట్టి ఇవన్నీ చాలా కష్టమవుతుంది కాబట్టి ఎంతో మందిని ఈ క్లినికల్ పోస్టులు మొత్తం 408 వుంటే 105 ఖాళీ వున్నాయి, అంటే 25.7 శాతం. నాన్-క్లినికల్ పోస్టులు 184 గానూ 65 ఖాళీలు వున్నాయి. సూపర్ స్పెషాలిటీ 95కు గాను 50 వున్నాయి. నేను ఇంతకు ముందే చెప్పాను. ఈ 94లో మరలా ప్రొఫెసర్స్ రిటైర్ అవుతున్నారు. కాని వాళ్లను కూడా తీసుకువచ్చి పెన్షన ప్లస్ 40 వేలు ఇస్తామంటే కూడా ఇద్దరు, ముగ్గురు కూడా రావడం లేదని నా దృష్టికి వచ్చింది. కొంతమంది ప్రొఫెసర్స్ వాలంటరీ రిటైర్‌మెంట్ కావాలని చెప్పి రెండేళ్లు వుండగానే వచ్చి అడుగుతున్నారు. ఇటువంటి కష్టాలు అన్నీ వున్నాయి. వారు చెప్పినట్లుగా మరి కౌన్సిల్‌తో అడిగి ఈ రెండేళ్లు కనీసం చేసేటట్లుగా చేయాలని చెప్పి ప్రభుత్వం ఆలోచిస్తుంది. కేంద్రంతో సంప్రదించి చర్యలు తీసుకుంటుంది.

శ్రీ సిహెచ్. సీతారాములు (అసెంబ్లి)ః అధ్యక్షా, ఈ బిల్లులు చాలా ముఖ్యమైన బిల్లులు. కాని దురదృ ష్టం ఏమంటే మాకు మధ్యాహ్నం ఇచ్చారు ఈ పుస్తకాలు. అసలు ఇవి ఎట్లా వున్నాయో కూడా చూడలేదు. మమ్ములను చర్చలలో పాల్గొనమనడం మాత్రం చాలా అన్యాయం. ఇంత హడావుడిగా బిల్లులను పాస్ చేసుకోవడం మంచిది కాదు. ఇంత ముఖ్యమైన బిల్లులలో కొంత మంచి అవకాశం ఇచ్చి, ఒక రోజైనా ఒక సంపూర్ణమైన చర్చ జరిగితే మంచి సూచనలు వస్తాయి. మరింత మంచి సేవ ప్రజలకు చేయడానికి ప్రభుత్వానికి అవకాశం వస్తుంది. కాని ఇంత హడావుడిగా చేస్తే, మమ్ములను సలహాలు అడిగితే మేము చెప్పగలిగే అవకాశం లేదు. కాని ఈ పద్ధతికి మాత్రం మేము నిరశన తెలియజేస్తున్నాను.

శ్రీ కె. దిలీప్ కుమార్ ః సార్, తమరు మాకు ట్రయినింగ్ క్లాసులు ఇప్పించారు. మొదటి పాయింట్ ఆ ట్రయినింగ్‌లో చెప్పినాయన ఈ బిల్లులు మీ దగ్గరకు వచ్చినప్పుడు చాలా కూలంకషంగా చర్చించాలి. మీకు వున్న డ్యూటీలలో అదే ముఖ్యమైన డ్యూటీ అని చెప్పారు. మధ్యాహ్నం పన్నెండు గంటలకు ఈ బిల్లులు మాచేతులలో పెట్టి గంట తరువాత మీ అభిప్రాయం చెప్పమంటే ఏమిటండీ, ఎట్లా చదువుతామండీ గంటలు, గంటలు ఈ పుస్తకాలు? చాలా ఇచ్చారు. దయచేసి నెక్స్ట్ టైం కొంచెం ముందుగా ఇస్తే చదువుకొని వస్తారు.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. బిల్లుకు సఫీషియంట్ టైం ఇస్తే మీరు అడగడానికి మీ సలహాలు కూడా పనికివస్తాయి. గవర్నమెంట్ ఉద్దేశ్యం ఆఖరి

నిమిషంలో ఇవ్వాలని కాదు. కాని మనకు దురదృష్టవశాత్తూ జరుగుతుంది ఏమంటే మనం షెడ్యూలు చేసుకున్న బిజినెస్ ఆ రకంగా నడవడం లేదు.

మిస్టరు ఛైర్మన్ : వెనక్కిపోతుంది.

శ్రీ కె. రోశయ్య : అట్లా,ఇట్లా కొత్త కొత్తవి ఏవేవో రకరకాలు జరుగుతున్నాయి. ఇవాళ మనకు లాస్ట్ డేట్. నిన్న అసెంబ్లీలో పాస్ అయ్యేంతవరకూ కూడా ఇక్కడ ఇవ్వలేకపోయాము. ఈసారి వీలైతే ఛైర్మన్ గారూ, మీరు కూడా అంగీకరిస్తే కొన్ని బిల్స్ ఇక్కడే ఇంట్రడ్యూస్ చేసి, ఇక్కడ పాస్ చేసినతరువాత they will be taken into the Lower House.

ఛైర్మన్ : అది బాగుంది, ఈ సూచన బాగుంది.

శ్రీ కె. రోశయ్య : కొన్ని ఇక్కడ చేద్దాము, కొన్ని అక్కడ చేద్దాము.

మిస్టర్ ఛైర్మన్ : అప్పుడు టైం కలిసి వస్తుంది.

శ్రీ కె.ఆర్. అమోస్ (అసెంబ్లి): మంత్రి గారు ఈ బిల్లు ద్వారా బీద ప్రజల దగ్గర నుండి ఏమీ ఫీజు వసూలు చేయమని అన్నారు. ఫండ్స్ ఎట్లా క్రియేట్ చేయాలన్నప్పుడు the consisting ................ అని అన్నారు. అయితే ఫీజు ప్రైవేటు ఇన్‌స్టిట్యూట్‌లా ఈ ఇన్‌స్టిట్యూట్స్‌లో వసూలు చేయమని అన్నారు. ఇంకొకటేమిటంటే ప్రొఫెసర్స్‌కు ప్రైవేటు వాళ్లు యాభై వేలు ఇచ్చి, మనం తక్కువ ఇస్తే రావడం లేదు కాబట్టి వాళ్లు ఎక్కువ అడిగినంతనే ఎక్కువ ఇవ్వవలసి వస్తుంది. కాబట్టి ఎప్పటికప్పుడు అడిషనల్ ఇన్‌వెస్ట్‌మెంట్ వస్తుంది, అడిషనల్ ఖర్చులు వస్తున్నాయి. మరి ఎక్కడి నుండి రెయిజ్ చేస్తారు ఈ డబ్బు అడిషనల్‌గా ఎక్స్‌పెండీచర్ చేయడానికి? గవర్నమెంట్ ఇచ్చేది ఏదైతే ఫిక్స్‌డ్ అమౌంట్ వుంటుందో ఫర్ ఇన్‌స్టిట్యూషన్ అది రన్ చేయడానికి ఏం చేస్తారనేది నా క్వొశ్చన్.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, ఈ సెమీ అటానమస్ చేస్తే డొనేషన్‌లు కూడా కలెక్ట్ చేసుకోడానికి వీలుంటుంది. అదే విధంగా సెంట్రల్ నుండి కూడా కొంత డబ్బు వస్తుంది. ఇప్పుడు ప్రైం మినిష్టరు స్వశ్య సురక్షా యోజన అని పెట్టి ఈ అటానమస్‌గా వుండే హాస్పిటల్స్ వారికి డబ్బులు పంపిస్తున్నారు. ఇది ఫుల్ అటానమస్ కాదు, సెమీ అటానమస్. అంటే బెటర్ ఎడ్యుకేషన్ కోసం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేసట్టినా కూడా ఖాళీలు భర్తీ కావడం లేదు. ఇదివరకే మీకు చెప్పాను, రిటైరైన ప్రొఫెసర్స్‌లకు పెన్షన్‌తోబాటు నలభై వేలు ఇస్తామని అన్నా వారు రావడం లేదు. ఈ ప్రభుత్వ సర్వీసులకు డాక్టర్లకు పి.జి. కోటా పెంచినా కూడా కొన్ని కాలేజీలకు పోస్టు చేసినా కూడా వారు జాయిన్ కావడం లేదు. ఈ ఇబ్బందులన్నీ పెట్టుకొని సెమీ అటానమస్ చేయడం జరిగింది. ఇది చాలా సింపుల్, ఇది కాంప్లికేటెడ్ ఏమీ కాదు. సెమీ అటానమస్ చేస్తే మరి ఎంసిఏ., నిబంధనల నుండి విముక్తి కావడానికి, కేంద్రం నుండి డబ్బులు రావడానికి, మనం కొంత డబ్బులు అలాట్ చేయడానికి, డొనేషన్‌లు వసూలు చేయడానికి ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతోనే ఈ సెమీ అటానమస్ చేయడం జరిగింది. ఇది వారు అర్థం చేసుకొని దీనిని వారు సపోర్టు చేస్తే బాగుంటుంది.

Sir, I beg to move:

" That the Andhra Pradesh Government Medical and Dental Institutions (Conversion into semi Autonomous Institutions)Bill, 2007, be passed.:

Chairman: Motion moved. The question is:

" That the Andhra Pradesh Government Medical and Dental Institutions (Conversion into semi Autonomous Institutions)Bill, 2007, be passed.:

(Pause )

The motion was adopted and the Bill was Passed.

## 2007, ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు విద్యా సంస్థల నిర్వహణ గ్రాంటు(క్రమబద్ధీకరణ)(సవరణ) బిల్లు (2007/ఎల్.ఎ.బిల్లు నెం.32) (శాసనసడి ఆమోదించిన విధముగా)

(ఆమోదించబడినది )

SRI DAMODAR RAJA NARASIMHA:Sir, I beg to move:

"" That THE ANDHRA PRADESH PRIVATE EDUCATIONAL INSTITUTIONS MAINTENANCE GRANT (REGULATION)(AMENDMENT)BILL, 2007 (L.A. BILL NO. 32 OF 2007) (AS PASSED BY LEGISLATIVE ASSEMBLY) be taken into consideration"

MR. CHAIRMAN:Motion moved. Now discussion on the Bill..

SRI DAMODAR RAJA NARASIMHA Sub-Section 1 of Section 3 of Andhra Pradesh Private Educational Institutions Maintenance Grant (Regulation)Act 11 of 1995 provides that it shall be competent for the Government specify by order such percentage of the teaching grant as maintenance grant payable to private educational institutions receiving Grant-in-Aid from the Government for each financial year commencing from the 1st April, 1978. Under the provision the Government fixed 4.5%, 3.00%,2.00% of the teaching grant for payment of maintenance Grant for the period from 01.04.1978 to 31.031986 and 01.04.1994 onwards respectively vide G.O.Ms No. 320 Education dated 16.09.1994.

Many Private Aided Managements are claiming for payment of Maintenance Grant from the year 1978 to 2006 by filing Writ Petition before the Hon'ble High Court of Andhra Pradesh and the High Court is directing to pay the arrear claims of Ithe maintenance grant though it was claimed after a period of 10 to 15 years and in some cases, even after 20 years. In many of the District Educational Offices, the old files pertaining to the Maintenance Grants sanctioned/ released are not available, and they are deputing Auditors in routine way to verify the records and the claims are entertained as furnished by the Managements. This exercise is resulting in payment of huge amounts as arrears of Maintenance Grant to the Managements. Normally as per Law of limitation the suits for recovery should be filed within a period of 3 years.

In order to curtail flow of funds, it is proposed to amend Sub Section 1 of Section 3 of the said Act suitably toavoid claims of arrears of Maintenance Grant beyond a period of theree years.

As the Legislature of the State was not in session then having been prorogued it had been decided to give effect to the above decision immediately by promulgating an Ordinance for the purpose.

The Bill seeks to replace the said Ordinance.

సా.4.50

శ్రీ పి.సుబ్బారెడ్డి ః అధ్యక్షా, ఈ బిల్లును మంత్రిగారు ప్రవేశపెట్టిన ఉద్దేశ్యాన్ని చెప్పారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్‌క్లూడింగ్ క్రిస్టియన్ మైనారిటీస్ అండ్ ఉర్దూ మైనారిటీస్ వారు రాష్ట్ర ప్రభుత్వం ఇతోధికంగా పాఠశాలలు నెలకొల్పలేని పరిస్థితులలో ప్రైవేటు మేనేజ్‌మెంట్ వారికి పాఠశాలలను నెలకొల్పుకోడానికి అవకాశం ఇవ్వడం జరిగేది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ, రాక ముందు కూడా ఈ మేనేజ్‌మెంట్ స్కూల్స్ ప్రారంభమయ్యాయి. ఆ సిస్టమ్‌లోనే మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు అప్పుడెప్పుడం లోనే 1982 యాక్ట్ ద్వారా , అంతకు ముందు వున్న నేపధ్యంలో వారికి 6 శాతం మెయిన్టెనెన్స్ గ్రాంట్స్ ఇచ్చేవారు.

ఆ తదుపరి పే స్కేల్స్ పెరిగిన నేపధ్యంలో – అంటే టీచర్ల పే స్కేల్స్‌ను బట్టి మెయిన్టెనెన్స్ గ్రాంట్ ఇస్తారు. మరి పే స్కేల్స్ పెరిగిన నేపధ్యంలో దీనిని మెయిన్టెయిన్ చేయలేము, స్కూల్స్ మూసివేసుకోండనే పద్ధతిలో ప్రభుత్వానికి రిప్రజంట్ చేయడం జరిగింది. ఈ నేపధ్యంలో ఆఖరికి విధి లేని పరిస్థితులలో ఆ గ్రాంట్‌ను ఎప్పటి నుంచి తగ్గుదల చేసారో, దాని మీద కోర్టుకు వెళ్లారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకుని దాదాపు 20 సంవత్సరాల నుంచీ వున్న అరియర్స్‌ను పే చేయలేని పరిస్థితులలో ఇది మూవ్ చేస్తున్నారు కాబట్టి ఇది మంచిదని నా అభిప్రాయం.

మరీ ఆ పాఠశాలల మేనేజ్‌మెంట్ వారు మేము మెయిన్‌టెయిన్ చేయలేము, మెయిన్టెనెన్స్ గ్రాంట్ ఇస్తే తప్ప కనీసం చాక్ పీసెస్ వగైరా ఖర్చులకైనా ఇవ్వాలి, లేకపోతే మెయిన్టెయిన్ చేయలేము, మీరే తీసుకోండని అంటే, ఒక వేళ ప్రభుత్వానికి వారు స్కూల్స్‌ను హాండోవర్ చేస్తామంటే, తీసుకోవడానికి మనం సిద్ధంగా వున్నామా ? అటువంటి ప్రొవిజన్ ఇందులో పెట్టడానికి అవకాశం వుంటుందా ? ఇప్పటికే ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కూడా గత ప్రభుత్వం చేసిన యాక్ట్‌ను తిరగదోడి, 37/05 యాక్ట్ అని స్కూల్ ఎడ్యుకేషన్‌లో ఇచ్చారు. కాలేజ్ ఎడ్యుకేషన్ వారు 26/05 యాక్ట్ అని మరొక యాక్ట్ – మొత్తం 2 యాక్ట్‌లు వున్నాయి. ఈ నేపధ్యంలో బిల్ వస్తోంది. ఇటువంటి పరిస్థితులలో సదరు మేనేజ్‌మెంట్ కాలేజెస్ కాని, స్కూల్స్ కాని, అందులో వున్న టీచర్లను హాండోవర్ చేసుకుని అన్‌ఎయిడెడ్‌గా మనం గవర్నమెంట్ నుంచి ఒక్క పైసా ఖర్చు లేకుండా వారు నడపడానికి అవకాశం కల్పిస్తారా ? మెయిన్టెనెన్స్ గ్రాంట్స్ ఇవ్వలేనపుడు స్కూల్స్‌ను క్లోజ్ చేసుకుంటామని చెప్పినట్లయితే, ఇందులో అటువంటి ప్రొవిజన్ లేదు కాబట్టి మీరు అటువంటి అవకాశం కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి.వెంకట రమణారెడ్డి ః అధ్యక్షా, ఈ బిల్ యొక్క ఉద్దేశ్యం, రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే క్లెయిమ్స్‌ను చాలా ఏళ్ల తరబడి క్లెయిమ్ చేసే పరిస్థితి వుంది కాబట్టి, దానిని రెగ్యులరైజ్ చేయడానికి ప్రవేశపెట్టినందున ఎటువంటి చర్చా లేకుండా అందరూ యునానిమస్‌గా పాస్ చేయాలని తమరి ద్వారా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లును ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉద్దేశ్యాలను చూస్తే, చాలా బాధగా వుంది. వారికి మేనేజ్‌మెంట్ గ్రాంట్‌కు కావలసిన సమాచారానికి సంబంధించిన పాత ఫైల్స్ దొరకకపోవడం వల్ల ఈ రకమైన నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని వారు చెప్పడమనేది గవర్నమెంట్ యొక్క ప్రతిష్టకు సంబంధించిన అంశం. మీ దగ్గర ఆ స్కూల్స్‌ది కాని, కాలేజెస్‌ది కాని మేనేజ్‌మెంట్ గ్రాంట్‌కు సంబంధించిన సమాచారం లేదంటే మాకు చెప్పండి, మా దగ్గర ఆ సమాచారం వుంది. ఏ స్కూల్‌కు ఆ స్కూల్ కాకుండా కన్‌సాలిడేటెడ్‌గా ఇన్‌ఫర్మేషన్ ఇచ్చేవారు. ఒక్కొక్కసారి 2, 3 ఏళ్లకు ఇచ్చేవారు. అందువల్ల మేము సేకరించి ఆ సమాచారాన్ని ఇస్తాము. ఇటువంటి రిపోర్టు ప్రభుత్వం యొక్క ప్రతిష్టను దెబ్బ తీస్తుంది.

మీరు ఎందుకు ఇస్తున్నారు మేనేజ్‌మెంట్ గ్రాంట్‌ను ? బిల్డింగ్ మెయిన్టెనెన్స్ వంటి చిన్న చిన్న కంటింజెన్సీలకు, కంటింజెంట్ సిబ్బందిని పెట్టుకోవడానికీ ఈ గ్రాంట్ ఇచ్చారు. మీరు ఇచ్చే మేనేజ్‌మెంట్ గ్రాంట్ లేకపోతే స్వీపర్ ఛార్జెస్, వాచ్‌మెన్ ఛార్జెస్, చిన్న చిన్న బిల్డింగ్ రిపేర్లు ఎవరు ఇస్తారు ? మీరు కార్పొరేటు స్కూల్స్, కాన్‌సెప్ట్ స్కూల్స్ వస్తే, వేలాది ఎకరాలు ఇస్తాము, కోట్లాది రూపాయలు ఇస్తామనే వ్యాపార దృష్టితో వారిని ప్రోత్సహిస్తారు. కేవలం సేవా దృక్పథంతో పనిచేసే వారికి మీరు వాతలు పెడుతున్నారు. ఇది ఆరోగ్యకరమైన ఆలోచన కాదు. ప్రభుత్వ స్కూల్స్ ఎట్లా పనిచేస్తున్నాయో, ఎయిడెడ్ స్కూల్స్ కూడా అట్లానే పని చేస్తున్నాయి.

మనకు అన్ ఎయిడెడ్ స్కూల్స్ బోలెడు వున్నాయి. మరొక ముఖ్య విషయం సభ దృష్టికి తీసుకురావాలి. మేనేజ్‌మెంట్ స్కూల్స్‌లో వున్న ప్రతి పోస్టుకూ డిపార్ట్‌మెంట్ రూల్స్ ప్రకారం, డిపార్ట్‌మెంట్ కమిటీ సెలక్ట్ చేసి అప్రూవ్ చేసిన వారిని ఆ పోస్టులలో వేసారే తప్ప మేనేజ్ మెంట్ వారికి ఇష్టం వచ్చిన వారిని అందులో వేసుకున్నటువంటి వారు అందులో ఒక్కరూ లేరు. కాబట్టి మినిమమ్ మేనేజ్‌మెంట్ గ్రాంట్ కూడా లేకపోతే మేనేజ్‌మెంట్ స్కూల్స్‌ను నడపడం చాలా కష్టం. అటువంటి స్కూల్స్‌ను టేకోవర్ చేస్తారా అని సుబ్బారెడ్డి గారు అడిగారు.

1969లో గవర్నమెంట్ ఒక పాలసీ డెసిషన్ తీసుకుని, మొత్తం మేనేజ్‌మెంట్ స్కూల్స్‌ను టేకోవర్ చేసుకున్నారు. మీరూ అట్లాగే టేకోవర్ చేసుకోండి. మన గవర్నమెంట్ స్కూల్స్‌కు కంటింజెన్సీ ఇవ్వకుండా నడుస్తాయా ? మన గవర్నమెంట్ స్కూల్స్‌కు, మునిసిపల్ స్కూల్స్‌కూ కంటింజెన్సీ ఇస్తున్నాము. వీరు తెలుగు మీడియమ్ వారు, ఫీజులను వసూలు చేయడానికి కూడా లేదు. వ్యాపార దృష్టితో వాటికి కట్ చేయడం చాలా అన్యాయం.

శ్రీ బి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, అసలు గ్రాంట్ అనేది మనం ఎందుకు ఇస్తున్నామంటే, స్కూల్స్ నిర్వహణ ప్రభుత్వానికి చాలా కష్టసాధ్యమైనపుడు క్రిస్టియన్ మేనేజ్‌మెంట్ వారు ముందుకు వచ్చి స్కూల్స్ నిర్వహిస్తామంటే మనం వారికి పర్మిషన్ ఇచ్చి మనం గ్రాంట్ ఇన్ ఎయిడ్ కూడా మంజూరు చేయించాము. రాను రాను చిన్న మొక్క మహా వృక్షమైపోయింది. మనం చెప్పిన మాట వినరు, మన టైమ్ టేబుల్ ఫాలో కారు. అనేకమైన విధాలుగా అక్కడ జరుగుతోంది. మన అజమాయిషీ కూడా ఆ స్కూల్స్ మీద అంతంత మాత్రంగానే వుంది. ఆ స్కూల్స్‌ను పరిరక్షించడానికి లేదు. కాబట్టి నేను అనేది మనం టీచర్ల యొక్క గ్రాంట్ ఇన్ ఎయిడ్ భరిస్తున్నాము. సొమ్ము ఒకడిది, సోకు ఒకడిది ఎందుకు కావాలి ? మనం హాండోవర్

చేసేసుకుంటే సరిపోతుంది. టీచర్ల జీతాలు మనమే ఇస్తున్నాము, మేనేజ్‌మెంట్ గ్రాంట్ మనమే ఇస్తున్నాము, అటువంటప్పుడు వేరే ఆయనకు పవర్స్ ఇచ్చి ఆయన చేతిలో మన సంస్థలను ఎందుకు పెట్టాలి ?

మరి టేకోవర్ చేసే పరిస్థితి లేనపుడు మూడేళ్ల పాటు పెట్టడం సమంజసం కాదు. ఎందుకంటే ఇన్‌టైమ్‌లో ఇస్యూ చెయ్యము. అవి డిఇఒ ఆఫీసుకు వెళ్లి, అక్కడ నుంచి వారికి చేరాలంటే చాలా ఆలస్యమవుతుంది. మనం మళ్లీ మెయిన్టెయిన్ చేసుకోలేకపోతే మరల మేనేజ్‌మెంట్ గ్రాంట్ ఇస్తాము. 3 ఏళ్ల లోపల క్లియర్ చేసుకోవాలని మనం కండిషన్ పెడుతున్నాము.

సా. 5.00

కాబట్టి మనం స్పష్టంగా హ్యాండోవర్ చేసుకోవడమా, లేక మనమే మెయిన్టెయిన్ చేయడమా అన్నది ఒకసారి ఆలోచన చేయాలి. అలా చేయనప్పుడు ఈ 3 ఏళ్ల సమయం చాలా తక్కువ అవుతుంది. కాబట్టి దానిని 5 ఏళ్లు చేస్తే బాగుంటుందని ఆలోచన. ఎలాగూ మనం డబ్బు ఇస్తున్నాం . కాబట్టి చక్కగా చేస్తే బాగుంటుందని నా సజెషన్.

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, మా పాఠశాల విద్యాశాఖా అమాత్యుల వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రైయివేటు విద్యా సంస్థల నిర్వహణ గ్రాంటు మీద క్రమబద్ధీకరణ చేయాలన్న తలంపుతో ఈ బిల్లు ప్రవేశ పెట్టారు. కానీ ఈ బిల్లులో ఉండేటువంటి ముఖ్యోద్దేశం, అధికారులలో ఉండేటువంటి అలసత్వం, అంటే 3 సంవత్సరాలు పైబడి కూడా బకాయిలు చెల్లించకపోవడం , ఆ చెల్లించకపోయినటువంటి బకాయిలను ఎలా ఎగ్గొట్టాలన్న తాపత్రయంతో ఈ బిల్లు ప్రవేశ పెట్టినట్లుగా తెలుస్తోంది. ఇటువంటి విధానం మన ప్రభుత్వ పరిపాలనలో ఉండటానికి వీలు లేదు. ఎట్టిపరిస్థితుల్లో గ్రాంట్ సంవత్సరం ఒకసారి చెల్లించాలి. అసలు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉన్నటువంటి పాఠశాలల పరిస్థితులు చాలా దీనపరిస్థితిలో ఉన్నాయి. ఈ రోజు అన్ని పాఠశాలలు మూతపడేటువంటి పరిస్థితి వచ్చింది. 1995 సంవత్సరానికి ముందు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో ఉన్న మా ప్రధాన కార్యదర్శి గారు చెబుతూ, అయ్యా, జిల్లాపరిషత్, మండల పరిషత్, మునిస్పల్ అన్ని పాఠశాలలూ కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ కిందనే వస్తాయి అన్నారు. . అందుచేత మీకు కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద ఇచ్చే ఏదయితే మెయిన్టెనెన్సు గ్రాంటు ఇక నుంచి చెల్లించమనే భావన కూడా వచ్చేటువంటి భావన , ప్రమాదం దీనిలో ఉంది. అందుచేత ఈ జిల్లాపరిషత్, మండల పరిషత్, మున్సిపల్ స్కూల్సు ఈ గ్రాంట్ ఇన్ ఎయిడ్ పరిధిలో వస్తున్నాయి.

గతంలో ఈ మెయిన్టెనెన్సు గ్రాంటు కోసం మేము కూడా ఎన్నో పోరాటాలు చేశాం . 1995 సంవత్సరానికి ముందు 10 సంవత్సరాల పాటు మెయిన్టెనెన్సు చెల్లించని ఉదంతాలు కోకొల్లలు ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం దాని మీద ఒక స్పష్టతతో ముందుకు రావాలి. గతంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ 6 శాతం ఉండేది 4 శాతం అయింది. అది 4 శాతం నుంచి 3 శాతం అయింది. ఈ 3 శాతం నుంచి ఇప్పుడు 2.5 శాతం అయింది. ఇది శాలరీ గ్రాంట్ మీద ఆధారపడి ఉండేటువంటిది కాబట్టి, ఎటువంటి గ్రాంటు అయినా గానీ క్రమపద్ధతిలో చెల్లించేట్లుగా బిల్లు ఉండాలి గాని, దానిని ఎగ్గొట్టేటట్లుగా బిల్లు ప్రవేశ పెట్టడం చాలా శోచనీయమైన విషయం . దీనికి మేము బాగా బాధపడుతున్నాం . ఇటువంటి బిల్లును ఇక ముందు మా పాఠశాల విద్యా శాఖా మంత్రి గారిని ప్రవేశ పెట్ట వద్దని కోరుతున్నాము.

డా. రాయపాటి శ్రీనివాస్ : అధ్యక్షా, ఒకప్పుడు ప్రభుత్వం పాఠశాలలు ఏర్పాటు చేయలేని పరిస్థితిలో ఉన్నప్పుడు, పేదల కోసం ప్రత్యేకంగా ఒక సేవా దృక్పథంతో ఈ ఎయిడెడ్ పాఠశాలలను ఎర్పాటు చేసి ఎనలేని సేవలందించి మెరిట్ విద్యార్థులను అందించిన ఘనత ఆ పాఠశాలలకు ఉంది. అయితే, ఈ రోజు ఇచ్చిన ఈ బిల్లులో 10 సంవత్సరాల నుంచి మెయిన్టెనెన్సు బకాయిలు ఇవ్వలేదు కాబట్టి దీనిని మేం క్రమబద్ధీకరిస్తామని చెబుతున్నారు. ఈ రోజు స్కూల్సు కట్టలేని పరిస్థితులు , పూర్తి అధ్వాన పరిస్థితులలో మనం ఉన్నాము. ఒకప్పుడు, ఏ పోస్టులు నింపుకోవాలన్నా, డిఇఒ పర్మిషన్తో అక్కడ ఉన్న ఉపాధ్యాయ పోస్టులను నింపుకునే వారు. కాని ఇప్పుడు దాని మీద కూడా ప్రభుత్వం బ్యాన్ విధించింది. ఉపాధ్యాయ పోస్టలపై బ్యాను, మెయిన్టెనెన్సు గ్రాంటు కూడా ఇవ్వడం లేదు. మెడికల్ రీఎంబర్స్ మెంట్ కూడా ఇవ్వడం లేదు. ఆ ఎయిడెడ్ పోస్టులలో ఉన్న వారికి జీతం మాత్రమే మనం ఇస్తున్నాము. ఇటువంటి పరిస్థితులలో ఆ పాఠశాలకు ఉన్న మెయిన్టెనెన్సు గ్రాంటును మనం ఇవ్వక పోతే , ఇక ఆ పాఠశాలలో చదివే విద్యార్థులకు మనం పూర్తి న్యాయం చేయలేము. ప్రభుత్వ పాఠశాలలను మనం ఏవయితే సొంత పాఠశాలలుగా భావిస్తున్నామో అలాగే ఎయిడెడ్ పాఠశాలలను కూడా సొంత పాఠశాలలుగా అనుకోవాలి, అందులోనూ ఇందులోనూ కూడా పేద విద్యార్థులు, ఒకే వర్గానికి చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారు. కాబట్టి, దీనిపై సరైన విధానం ప్రభుత్వం ప్రకటించాలని గౌరవ మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు : సార్, ఈ బిల్లులో 3 సంవత్సరాలు దాటితే క్లెయిమ్ చేయడానికి వీలు లేదని ఉంది. కాని ప్రభుత్వమే డబ్బు సకాలంలో చెల్లించకపోతే ఏమిటి అన్నది ఈ బిల్లులో లేదు. నా సవరణ ఏమిటంటే, ప్రభుత్వం సంవత్సరం సంవత్సరం కావలసినటువంటి నిధులు ఇచ్చినప్పటికీ వాళ్లు క్లైం చేసుకోకపోతే అని ఉంటే మంచిది. ఆ సవరణ చేస్తే ఉపయోగంగా ఉంటుందని నా సూచన.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ఈ ఆబ్జెక్టివ్లు చదువుతూ ఉంటే ప్రభుత్వం ఒక ప్రధానమైన ప్రిన్సిపుల్ని నిరాకరించినట్లు కనపడుతున్నది. ప్రభుత్వం పెద్ద పెద్ద బిల్డింగ్స్ కడుతోంది. టాయిలెట్సు కడతారు. కాని వాటి మెయిన్టెనెన్సు చేయరు. అంటే బిల్డింగ్సు కడతారు గాని దానియొక్క మెయిన్టెనెన్సు బాధ్యత మాత్రం వారు తీసుకోరు. ఏ పర్పస్తో అయితే వారు బిల్డింగ్స్ కడుతున్నారో , వాటి వల్ల ఉపయోగకరంగా ఉండటం లేదు. కాబట్టి , మెయిన్టెనున్సు ఇవ్వకపోవడం ఒక తప్పు, దానిని ఎగ్గొట్టడం ఇంకొక తప్పు అని నేను మనవి చేస్తున్నాను. కాబట్టి ప్రభుత్వం ఈ మెయిన్టెనెన్సు మీద ఇలాంటి బిల్లు తీసుకు రావద్దని నా అభిప్రాయం .

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, మీ ద్వారా నేను మినిస్టరు గారిని రిక్వెస్టు చేస్తున్నాను. ఈ బిల్లు ఉపసంహరించుకోండి సార్. ఒక వేళ ఒక క్లాజ్ పెట్టండి రామయ్య గారు చెప్పినట్లు, ఒక వేళ వారు మూడు సంవత్సరాలలోపు క్లైమ్ చేయకపోతే అనే అంశం పెట్టాలి . క్లైమ్ చేసుకున్న తర్వాత బియాండ్ క్లియరెన్సు గవర్నమెంట్ ఇవ్వలేకపోతే దానికి వడ్డీతో సహా చెల్లించే ప్రతిపాదన పెట్టండి. అది ఇంకా బెటర్. ఎందుకంటే , ఎయిడెడ్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులంతా పూర్ స్టూడెంట్సు. వారికి వేరే లాభాపేక్ష లేదు. వ్యాపారానికి సంబంధించిన సంస్థలు కావవి. సోషల్ సర్వీస్ చేస్తున్నారు వారు. కనుక ఈ బిల్లు అన్నది పబ్లిక్కి రాంగ్ సిగ్నల్స్ ఇస్తున్నది.

శ్రీ విటాపు బాల సుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు,చిత్తూరు) : అధ్యక్షా, మెయిన్టెనెన్సు గ్రాంట్ గురించి ఈ బిల్లు చూస్తే మొత్తం మీద ఎయిడెడ్ ఇన్స్టిట్యూషన్స్ పై ప్రభుత్వ వైఖరి ప్రతిబింబిస్తోంది. మహా వృక్షాల లాంటి బ్రహ్మాండమైన ఇనిస్టిట్యూషన్సును గత తెలుగు దేశం ప్రభుత్వం పోస్టులు ఫిలప్ చేయకుండా సర్వ నాశనం చేయడం అన్నది జరిగింది. స్వాతంత్ర్య సమర యోధులు పెట్టినటువంటివి, గొప్ప గొప్ప జాతీయోద్యమంలో వెలసినటువంటి కాలేజీలు ,స్కూల్సులో కూడా దాదాపు 15 ఏళ్లుగా అపాయింట్మెంట్సు లేకుండా చేసినందువల్ల నిర్వీర్యం అయిపోయాయి. ఈ రోజు శిథిల దేవాలయాలుగా కనిపిస్తున్నాయి. ఇప్పుడు మీరు 3 సంవత్సరాలు మెయిన్టెనెన్సు గ్రాంట్ క్లైమ్ చేయకపోతే లేదు అని చెప్పడం ద్వారా, మేం కూడా ఈ ఎయిడెడ్ స్కూల్సును ఇలాగే దివాలా తీయించదలచుకున్నాము అన్నట్లుగా ఈ ప్రభుత్వం మెసేజ్ ఇచ్చినట్లు అవుతున్నది. ఇది చాలా ప్రమాదకరమైనటువంటి ఘంటిక. దయ ఉంచి దీనిని ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ బి. కమలాకర రావు : అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశ్యాలను, కారణాలను బలపరుస్తూ, అసలు ప్రైయివేటు స్కూల్సుకు ఎయిడ్ ఇచ్చిన సందర్భంలో , ఈ స్కూల్సు వ్యాపారంగా నడుస్తున్నాయా? సేవా భావంగా నడుస్తున్నాయా ? అన్నది పెద్ద విషయం . మన టీచర్సు రిప్రజెంటేటర్సు, ఇంకా విద్యావేత్తల మాటలు విన్న తర్వాత నేను మాట్లాడ దలచుకోలేదు. కాని ఈ సేవాభావంతో చేసే సంస్థలు ఎన్ని ఉన్నాయి? వ్యాపారంగా చేసే సంస్థలు ఎన్ని ఉన్నాయి అన్న దానిని పర్యవేక్షణ చేసే విభాగం మన దగ్గర ఏమన్నా ఉన్నదా?

రెండవది అధ్యక్షా, ఈ ప్రైయివేటు ఎయిడెడ్ స్కూల్సు అసలు ఎక్కడ స్టార్ట్ చేస్తున్నారు? సిటీలో ఎన్ని , విలేజీలలో ఎన్ని స్టార్ట్ చేస్తున్నారు? అసలు ఇవి ఎన్ని గ్రామాలలో ఉన్నాయి? ఎంతవరకూ కొనసాగుతున్నాయి? ఇది పెద్ద విషయం . అసలు బిల్లు విషయంగా, ఆ సందర్భంగా నేను మాట్లాడ వలసిందికాదు. తమరు టైం ఇచ్చారు కనుక దానిని నేను ఉపయోగించుకుంటున్నాను.

మొన్ననే మన విద్యా శాఖా మంత్రి గారు చెప్పారు. మనం జూనియర్ కాలేజీలకు లైసెన్సులు ఇవ్వడానికి తయారుగా ఉన్నాము. కాని మండల స్థాయి నుంచి అప్లికేషన్సు రాలేదు అని నిన్నగాక మొన్ననే మన విద్యా శాఖా మంత్రి గారు చెప్పారు. దానికి మండల స్థాయిలో మా విద్యాశాఖ జూనియరు కాలేజీలను తయారు చేసేందుకు వ్యవస్థ తయారుగా లేదని కూడా ఆ శాఖ మంత్రి గారు చెప్పారు. నేను ఒక బ్యాక్ వర్డ్ మండలంలో పుట్టినా, అదృష్టంతో ఒక మంచి టీచరు దొరికారు కాబట్టి నేను ఐఐటికి వెళ్లాను అధ్యక్షా. కానీ ఈ రోజు ఎంతమంది ఊళ్లల్లో ఉన్నారు? ఎంత మంది విద్య లేక కష్టపడుతున్నారు? ఎంతమంది అవకాశం లేకుండా ఈ సమాజంలో ఉన్నారు అధ్యక్షా? ఈ విషయాలన్నీ కూలంకషంగా చర్చించడానికి రానున్న కాలంలో మీరు అవకాశం ఇస్తారని ఆశిస్తూ ముగిస్తున్నాను అధ్యక్షా.
సా.5.10

శ్రీ చుక్కా రామయ్యః అధ్యక్షా, కమలాకర్ రావ్ గారికి ఒక దురభిప్రాయం వుంది. ప్రైవేట్ స్కూల్స్ వేరు. ఎయిడెడ్ స్కూల్స్ వేరు. అన్ ఎయిడెడ్స్కూల్స్ వేరు. ఈనాడు కార్పోరేట్ రంగమంతా అన్ ఎయిడెడ్ రంగంలో కొనసాగుతున్నది. కాని ఎయిడెడ్ స్కూల్స్ గతంలో పెట్టినప్పుడు మహా త్యాగాలు చేసి భిక్షం తీసుకొచ్చి ఏర్పాటు చేశారు. హిందూ కాలేజీ లాంటివిషయానికొస్తే మహా త్యాగులు వాటిని ఏర్పాటు చేశారు.

అలాంటి స్కూళ్లపై వారు ఆ విధంగా వ్యాఖ్యానం చేయడం ఉచితం కాదు. ఫీజులు లేకుండా భిక్షం తీసుకొచ్చి నడిపారు. మహా త్యాగుల గురించి ఇటువంటి వ్యాఖ్యానాలు చేయడం మంచిది కాదనుకుంటున్నాను.

శ్రీ బి.కమలాకర్ రావు: అధ్యక్షా, నా మీద అభియోగం మోపారు కాబట్టి దానిని క్లారిఫై చెయ్యాలని అనుకుంటున్నాను. హిందూ కాలేజి, క్రిస్టియన్ లయోల కాలేజి లాంటి కాలేజీలు ఏ విధంగా పెట్టారు. I would request Sri Chukka Ramaiah garu to withdraw his remarks.

శ్రీ సి. దామోదర రాజనరసింహ: ఛైర్మన్ సార్, నా రిప్లై తరువాత సభ్యులు ఎవరైనా అసంతృప్తితో ఉంటే మరలా ప్రశ్నలు వేయండి. నేను రిప్లై చెబుతాను. Just give me some time. ఈ బిల్లుకు సంబంధించిన అమెండ్‌మెంట్ చిన్న అమెండ్‌మెంట్. This is with regard to maintenance grant. పెద్దలు రామయ్య గారు, సుధాకర్ రెడ్డి గారు, రామిరెడ్డి గారు కమలాకర్ గారు మాట్లాడారు. ఈ బిల్లు తెచ్చి ఎయిడెడ్‌స్కూల్స్ యాజమాన్యాలకు డబ్బులు చెల్లించకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దయచేసి అది సరికాదు. కాబట్టి సభ్యులు go through the bills wherein it was clearly stated that some aided institutions have been claiming maintenance grant by going to the court. ఇందులో రామయ్య గారు, రాంరెడ్డి గారు, సుబ్బారెడ్డి గారు మాట్లాడిన విషయాలను క్లారిఫై చేస్తాను. Basically this Government is not against providing maintenance grant, but పది సంవత్సరాలు, పదిహేను సంవత్సరాలు, 18 సంవత్సరాలు, 20 సంవత్సరాల మెయింటనెన్స్ గ్రాంటు చెల్లించాలంటే ఒకేసారి ఏ విధంగా ప్రొవైడ్ చెయ్యాలి. రెండు, మూడు సంవత్సరాలు వరుసగా మీరు క్లెయిమ్ చేస్తే ఓ.కె ఇంకా వారు మాట్లాడుతూ ప్రైవేట్ యాజమాన్యాలకు మీరు భూములు ధారాదత్తం చేస్తున్నారని అన్నారు. విద్యను ప్రైవేటీకరిస్తున్నారని అన్నారు. రాంరెడ్డి గారు పరోక్షంగా రూరల్ పబ్లిక్ స్కూల్స్ గురించి ప్రస్తావించారు. దానిని నివృత్తి చెయ్యడం నా బాధ్యత. మేము ఎక్కడా భూమిని ధారాదత్తం చెయ్యడం లేదు. రూరల్ పబ్లిక్ స్కూల్స్ అంటే నాట్ అర్బన్ not semi urban schools మేము స్థాపించబోయే పబ్లిక్ స్కూల్స్ ఎక్కడైతే ఎకరం ధర సగటున రెండు, మూడు లక్షల చొప్పున ఉంటుందో అక్కడ మొదటి ఫేజ్‌లో అయిదారు ఎకరాలను కేటాయిస్తాము. దాని ధర సుమారు పది, పదిహేను లక్షలు విలువ కలిగి ఉంటుంది. మొదటి ఫేజ్‌లో సుమారు రు. 10,15 లక్షల విలువ కలిగిన భూమిని వారికి కేటాయిస్తే దానిపైన వారు సుమారు పన్నెండు కోట్ల రూపాయలతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడం జరుగుతుంది. ఆ విధంగా వాళ్లు పన్నెండు కోట్ల రూపాయలు వారు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసిన తరువాత సంబంధిత జిల్లా అధికారి, డి.ఇ.ఒ గాని కలెక్టర్ గాని సాటిస్‌ఫై అయిన తరువాత క్రీడల కోసం సుమారు పది ఎకరాలు కేటాయిస్తాము. అంటే, ఓవరాల్ 15 ఎకరాలు కేటాయించడం జరుగుతుంది. అంటే, ముప్పై లక్షల విలువైన భూమిని వాళ్లు రు. పన్నెండు కోట్లు ఇన్వెస్ట్ చేసిన తరువాత ప్రొవైడ్ చేస్తున్నాము. అంటే ఇందులో ప్రభుత్వం వాళ్లకు భూమిని ధారాదత్తం చేస్తుందనేది పొరపాటు. దానికి తోడు లక్ష్మణరావు గారు, శ్రీనివాసులు నాయుడు గారు ఒక మాట అన్నారు. ఎయిడెడ్ స్కూల్స్ ఎక్కడెక్కడ ఎస్టాబ్లిష్ చేశారో Government has to provide grant. అందులో రెండవ ఆలోచనే లేదు. రామయ్య గారు హిందూ కాలేజీ గురించి ఒక ఉదాహరణ చెప్పారు. ఈ ఎయిడెడ్ స్కూల్స్, 50,60,70,100 సంవత్సరాల చరిత్ర ఉన్నాయి. వాటిలో టీచర్స్ పోస్టులను ఫిలప్ చేయవలసి ఉంది. ఆ విషయాన్ని పరిశీలించి భవిష్యత్‌లో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని సభకు తెలియజేస్తూ ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు: ప్రభుత్వం ఇన్‌టైంలో డబ్బు ఇవ్వడం లేదు. దానికి సవరణ చేయాలంటే సమాధానం రాలేదు.

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి: పది సంవత్సరాల గ్రాంట్ అయినా నిలుపుదల చేస్తారా?

శ్రీ సి. దామోదర రాజనర్సింహ: ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంటులకు మెయింటనెన్స్‌గ్రాంట్ అంటే చాలా విలువ గలది. ఏ మేనేజ్‌మెంట్ అయినా ఆ గ్రాంట్ నిర్లక్ష్యం వహించి తీసుకోకుండా ఉంటుందా? డబ్బు ఇస్తామంటే ఏ మేనేజ్‌మెంట్ అయినా చెయ్యి చాపుతుంది. ఈ గ్రాంట్ కోసం ఏ మేనేజ్‌మెంట్ అయినా ప్రతి ఏటా అప్లై చెయ్యనివ్వండి. ప్రభుత్వం గ్రాంట్ ఇస్తుంది. ఒక వేళ ఏ సంవత్సరం అయినా మిస్ అయితే రెండవ సంవత్సరం లేక మూడవ సంవత్సరం అయినా గ్రాంట్ ఇస్తాము. లా ఆఫ్ లిమిటేషన్ ఏమంటుంది? Within three years they are supposed to claim the maintenance grant. But beyond 3 years అదిసబబు కాదు.

శ్రీ బి. మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ మెయింటనెన్స్ గ్రాంట్‌కి సంబంధించి తీసుకోవడంలో మేనేజ్‌మెంట్‌కి కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయి. మూడేళ్ల కంటే ప్రభుత్వం అయిదేళ్లు చేస్తే బాగుంటుంది. దానిని ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః అధ్యక్షా, మూడేళ్ల కంటే మించితే చెల్లించము అని పెట్టారు. నేను బాధతో చెబుతున్నాను. మంత్రి గారు మూడేళ్లకు మించి లా పర్మిట్ చెయ్యదని అంటున్నారు. గత ప్రభుత్వంలో అంతకు ముందున్న అధికారులకు లా పర్మిట్ చెయ్యదు అనే విషయం తెలియదా? లా పర్మిట్ చెయ్యనప్పుడు పది, పదిహేను సంవత్సరాల నుండి ఎరియర్స్ చెల్లించలేదని కోర్టుకు వెళ్తే వాటిని చెల్లించాలని కోర్టు ఏ విధంగా డైరెక్షన్ ఇచ్చింది? వాళ్లు ఇన్‌టైంలో క్లెయిమ్ చెయ్యకపోవడానికి మన అధికార వర్గమే కారణం. వాళ్లు సరైన టైంలో క్లెయిమ్ చెయ్యలేదు. కాబట్టి ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. మూడేళ్లకు మించి లా పర్మిట్ చెయ్యదన్న విషయం తెలిసీ వాళ్లకు ఆ అరియర్స్ చెల్లించాలని కోర్టు ఏ విధంగా డైరెక్షన్ ఇచ్చింది?

సా. 5.20

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ ఏమన్నారంటే, నార్మల్‌గా ఫైనాన్షియల్ ట్రాన్జాక్షన్స్‌లో టైమ్ లిమిటేషన్ ఉంటుంది, ఏదైనా ట్రాన్జాక్షన్ వుంటే మూడేళ్ల లోపు క్లెయిమ్ చేయాలన్నారు. క్లెయిమ్ చేయకుండా వదలిపెట్టేసి ఎప్పుడో పదేళ్ల తర్వాత వచ్చి క్లెయిమ్ చేసి, ఆ క్లెయిమ్ ఇవ్వకపోతే కోర్టుకెళ్లి తీసుకొస్తున్నారు. నేను మెడికల్ అండ్ హెల్త్ మినిష్టర్‌గా వున్నపుడు చూస్తూ వచ్చాను సార్, ఒక డాక్టర్ 17 సంవత్సరాలు ఎక్కడున్నాడో తెలియదు, తర్వాత వచ్చినపుడు ఏమి డాక్టర్‌గారు ఎక్కడున్నారు ఇన్నాళ్లంటే, మా మదర్‌కు ఫివరిష్‌గా వుంటే నేను మెంటల్‌గా అప్‌సెట్ అయ్యానన్నాడు . అప్‌సెట్ అయితే మూడు నెలలు, ఆరు నెలలు వుంటారు గానీ ఈవిధంగా సంవత్సరాల పాటు ఉంటారా అని అంటే – తర్వాత ఉత్తరాలు రాస్తున్నాను, మన డిపార్టుమెంటు నుంచి జవాబు రాలేదని అన్నారు. తర్వాత కోర్టుకెళితే చెవులు పిండి దాదాపు రూ. 38 లక్షలు కట్టమన్నారు. ఇలాంటి కేసులుంటే, మీరు మేధావులు దయచేసి ఆలోచించండి . మేనేజ్‌మెంటు గ్రాంటును ఇయర్లీ తీసుకోవాలి, మాకు గ్రాంటు అక్కర్లేదు, గ్రాంటు లేకుండా నడుపుకుంటామంటే అది వేరే విషయం . గ్రాంటు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం తీసుకోవలసి వుంటుంది, అయినా రెండేళ్లు తీసుకోకపో

యినా ఫర్వాలేదంటున్నాం, మూడేళ్ల తర్వాత కూడా క్లెయిమ్ చేయకపోతే ఫర్వాలేదంటే ఎలా? ఎంత కాలమైనా క్లెయిమ్ చేయకపోయినా ఆయన ఒక ఫైన్ మార్నింగ్ వచ్చి అడిగితే దాన్ని ఆమోదించమంటే ఎలా? ఇదివరలో ఏదో పొరపాటునో, గ్రహపాటునో ఆవిధంగా జరిగింది, ఇక ఆ పద్ధతి కొనసాగడం మాత్రం మంచిది కాదు.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి ః అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులుగారు చెప్పినట్లుగా, ఎయిడెడ్ సంస్థలకు గ్రాంటు ఇచ్చే పద్ధతి ఎలా వుందంటే, డిఇఓగారు ప్రొసీడింగ్స్ ఇవ్వాలి, ప్రొసీడింగ్స్ ఇచ్చిన తర్వాతే వాళ్లు క్లెయిమ్ చేస్తారు. మెయిన్‌టెనెన్స్ గ్రాంటు ఏదైతే ఉందో ఆ గ్రాంటు క్లెయిమ్ చేయడానికి సిద్ధంగా వున్నారు. కాని ఆ క్లెయిమ్ చేయమని చెప్పే అథారిటీ ఎవరైతే ఉన్నారో వారికి ఆ అథారిటీ లేదు. రెగ్యులేట్ చేయమని చెబుతున్నాం, మేము కూడా రెగ్యులేట్ చేయవద్దని అనడం లేదు. మీరన్నట్లుగా ఆ బిల్లులు ప్రవేశపెట్టండి . They must claim every year, they must claim within three years. ఆవిధంగా క్లెయిమ్ చేయకపోతే మేనేజ్‌మెంటు మిస్టేక్ అవుతుంది. క్లెయిమ్ చేసినప్పటికీ ప్రభుత్వం ఇవ్వకపోతే ఎలా?

శ్రీ సి. దామోదర రాజనర్సింహః సార్, ఈ బిల్లు చాలా క్లియర్‌గా వుంది, వారు క్లెయిమ్ చేసిన తర్వాత పేమెంటు చేసే బాధ్యత ప్రభుత్వానిది. పెద్దలు రోశయ్యగారు కూడా అదే మాట చెప్పారు. మొదటి సంవత్సరం క్లెయిమ్ చేయరు, రెండో సంవత్సరం చేయరు, మూడో సంవత్సరం కూడా చేయరు, చివరికి చేస్తామంటున్నారు. Law of Limitation ఏమంటుందంటే, ఏ క్లెయిమ్ అయినా మూడు సంవత్సరాల లోపు చేయాలని . ఆ రకంగా ఎయిడెడ్ స్కూల్స్‌కు రక్షణ కల్పిస్తున్నాం . ఇదొక జ్ఞానోదయం, మూడు సంవత్సరాల లోపల చేసుకుంటే మేము పేమెంట్ చేస్తామని చెబుతున్నాం .

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Private Educational Institutions Maintenance Grant (Regulation) (Amendment) Bill, 2007 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2, 3, 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN:"That Clauses 2, 3, 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause0

The motion was adopted and Clauses 2, 3, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI C,DAMODARA RAJANARSIMHA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Private Educational Institutions Maintenance Grant (Regulation) (Amendment) Bill, 2007 be passed"

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Private Educational Institutions Maintenance Grant (Regulation) (Amendment) Bill, 2007 be passed"

(Pause)

The Motion was adopted and the Bill was passed.

## 2007, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థలు దేవాదాయాల (సవరణ) బిల్లు (2007/ఎల్.ఎ.బిల్లు నెం.7) (శాసనసభ ఆమోదించిన విధంగా)

(ఆమోదించబడినది )

శ్రీ జె. రత్నాకర్ రావు : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ధార్మిక , హిందూ మత సంస్థలు మరియు ఎండో మెంట్స్ సవరణ చట్టం, 2007 – సెలెక్ట్ కమిటీ ఇచ్చిన రిపోర్టు ప్రకారంగా పరిశీలనకు సమర్పిస్తున్నాను.

అధ్యక్షా, ఈ చట్ట సవరణ ఎందుకనే విషయం చాలా వివరంగా చెబుతాను. దేవాలయ వ్యవస్థను పటి ష్టపరచడానికి, చిన్నచిన్న దేవాలయాల పునరుద్ధరణకు, ధూప దీప నైవేద్యాలు నిరంతరం కొనసాగించేందుకు, భక్తుల భాగస్వామ్యంతో దేవాలయాలను భక్తి కేంద్రాలుగా తీర్చిదిద్దుటకు, దేవాలయ వ్యవస్థ సజావుగా, ధార్మిక విలువలతో, పారదర్శకతో, హిందూ సాంప్రదాయాలకు అనుగుణంగా నడవడానికి, ధార్మిక పరిషత్ అనే ఒక కొత్త సంస్థ ను నెలకొల్పడానికి, దేవాలయాలలో పని చేసే ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇచ్చేందుకు ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడం, పెద్ద దేవాలయాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించి భక్తులకు సక్రమమైన సేవలు అందించి ఆలయ అభివృద్ధికి అనుకూలమైన పరిస్థితులను కలిస్తుంది. చిన్నచిన్న దేవాలయాల మీద ఆర్థిక భారం తగ్గించి స్వయంప్రతిపత్తి ఇచ్చుట కొరకు, దేవాలయ భూములు చేసుకుంటున్న పేద కౌలు రైతులకు వెసులుబాటు కల్పించుటకు, దేవాలయ భూములకు సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించడానికి ప్రత్యే కంగా ఒక ట్రిబ్యునల్‌ను స్థాపించుట కొరకు . సాంప్రదాయమైన అర్చక కుటుంబాల సభ్యులకు ప్రాతినిథ్యం ఇస్తూ, ఆగమ శాస్త్రాన్ని అనుసరించి దేవాలయాలలో సక్రమంగా అర్చన, ఆరాధన కొనసాగించి పవిత్రతను కాపాడుటకు, తిరుమల దివ్యక్షేత్రం పవిత్రతను కాపాడడం కోసం, దేవాలయ సిబ్బంది సంక్షేమం కొరకు ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయుటకు ఈ చట్ట సవరణ చేస్తున్నాం . చిన్న దేవాలయాల అభివృద్ధి, కామన్ గుడ్ ఫండ్ నుంచి కనీసం 25 శాతం ధూప దీప నైవేద్యం కొరకు కేటాయించడం జరుగుతుంది. సంవ త్సరానికి రెండు లక్షల రూపాయల ఆదాయం కంటె తక్కువ వున్న దేవాలయాలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉండ నక్కర్లేదు. దీని వల్ల 30 వేల దేవాలయాలకు ఆర్థిక భారం తగ్గుతుంది. ప్రసుత్తం రూ. 5వేల కంటె ఎక్కువ ఆదాయం వున్న ఆలయాలు ఎండోమెంట్స్ అడ్మినిస్ట్రేటివ్ ఫండ్‌కు కంట్రిబ్యూషన్ కట్టాలి, అయితే దీన్ని సవ రిస్తూ రూ. 50 వేల కంటె తక్కువ ఆదాయం వున్న ఆలయాలు ఈ కంట్రిబ్యూషన్ కట్టనక్కర్లేదు. రూ. 5 వేల కంటె తక్కువ ఆదాయం వున్న ఆలయాలకు వెసులుబాటు కల్పిస్తూ, ఆలయ భూముల మీద వచ్చే ఆదా యం, భక్తులు సమర్పించుకునే కానుకలు ఆలయ సిబ్బంది భృతికి ఉపయోగపడుతుందని ఈ మార్పు తీసుకొ స్తున్నాం .

ధార్మిక పరిషత్ ఒక కొత్త రూపకల్పన . దేవాలయ వ్యవస్థను పటిష్టపరచడానికి, హిందూ సాంప్రదా యాలకు, నిగమాగమన శాస్త్రాలకు అనుగుణంగా భక్తి ప్రవత్తులు పెంచి, పవిత్రతకు ప్రాధాన్యతను ఇచ్చి, వచ్చే భక్తులకు వసతులు పెంచి ఆలయ అభివృద్ధికి సక్రమమైన ప్రణాళిక చేసే బాధ్యత ఈ పరిషత్‌పై ఉంటుంది. దీనికి చాలా అధికారాలు ఇవ్వడం జరిగింది. ఈ మార్పుల వల్ల పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణ ప్రణా ళిక రూపొందించడం, అమలుపరచడం, విశ్లేషించి త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం కలుగు

తుంది. ఈ పరిషత్‌లో ఎవరుంటారుంటే – దేవాలయ శాఖా మంత్రి అధ్యక్షులుగా, దేవాదాయ, ధర్మాదాయ కమిషనర్ కార్యదర్శిగా, ప్రిన్సిపల్ సెక్రటరీ(రెవెన్యూ) , తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సభ్యులుగా వుంటారు. సెక్షన్–6 క్రింద 8 రకాల మఠాలున్నాయి, వీరి తరపున 8 మంది, అదే విధంగా ట్రస్టుబోర్డు అధ్యక్షులు సభ్యులుగా వుంటారు. హిందూ ధర్మం పట్ల ఆసక్తి కలిగిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ సీనియర్ అధికారి సభ్యులుగా వుంటారు. దేవాదాయ శాఖలో రిటైర్ అయి అనుభవం కలిగిన అధికారి కూడా ఈ పరిషత్‌లో వుంటారు. హైకోర్టు నుంచి రిటైర్ అయి, భక్తి ప్రవత్తులు కలిగి వుండి, వ్యవస్థను మెరుగుపరచాలనే తపన కలిగిన వ్యక్తి సభ్యులుగా వుంటారు. 62 సంవత్సరాలు పైబడిన ప్రముఖ న్యాయవాదికి కూడా స్థానం కల్పించాం పరిషత్‌లో . ఇద్దరు ప్రముఖ దాతలు కూడా సభ్యులుగా ఉంటారు. ఇద్దరు ఆగమ పండితులు సభ్యులుగా వుంటారు. భక్తి భావం కలిగిన ఛార్టర్డ్ ఎకౌంటెంట్ కూడా పరిషత్‌లో సభ్యులుగా వుంటారు. ఆలయ సిబ్బంది జీవితాలను మెరుగుపరడానికి ఒక సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం జరుగుతుంది . ఉన్నతాధికారి అయిన ఇ.ఓ . కు ఇప్పుడులాగే ఎండోమెంట్స్ ఫండ్ నుంచి జీతాలు వస్తాయి, వారికి సంబంధించినంతవరకు మార్పు ఏమీ లేదు. ఆలయ అర్చకులకు, సిబ్బందికి జీతాలు ఇచ్చేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తున్నాం . సక్రమంగా నియమించబడిన వారందరికీ బ్యాంకుల ద్వారా నెలానెలా జీతాలు వచ్చేటట్లు వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం . అర్చకులకు పరిషత్‌లో గౌరవప్రదమైన స్థానం కల్పిస్తున్నాం . అర్హులైన అర్చక కుటుంబ సభ్యులకు అర్చకత్వం చేసుకునే అవకాశం కల్పిస్తున్నాం . రెండు లక్షల రూపాయల ఆదాయం పైబడి వున్న ఆలయాలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్‌ను నియమిస్తాం . ఆలయాలలో పని చేస్తున్న సిబ్బందికి ప్రమోషన్ అవకాశాలు చాలా పెంచాం . ప్రస్తుతం 20 శాతం వుంటే దాన్ని 40 శాతానికి పెంచుతున్నాం .

ఆలయ భూముల పరిరక్షణకు, భూములకు సంబంధించిన ఇతర సమస్యలు సత్వరమే పరిష్కరించడానికి ట్రిబ్యునల్ ఏర్పాటు : లీజు విషయంలో , ఎన్‌క్రోచ్‌మెంటు విషయంలో త్వరగా నిర్ణయాలు తీసుకోవడానికి ప్రత్యేకమైన ట్రిబ్యునల్ పెట్టాలని సెలెక్ట్ కమిటీ సిఫారసు చేసింది. దీంట్లో ఒక జుడీషియల్ ఆఫీసర్ అంటే జడ్జి మరియు దేవాదాయ శాఖలో పనిచేసే ఉన్నతాధికారి , ఇద్దరు సభ్యులుంటారు. కేసులను బట్టి దేవాలయాలకు సక్రమంగా ఆదాయం రావడానికి, అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకోవడానికి, తగాదాలు పరిష్కరించడానికి ఇది మంచి వేదికగా ఉంటుంది.

చిన్న కౌలుదారులకు వెసులుబాటు : భూమిలేని నిరుపేదలకు కౌలు పద్ధతిన దేవాలయ భూములు ఇవ్వవచ్చు . కుష్కీలో అర ఎకరం, తరిలో ఎకరం అదనంగా వున్నా దేవాలయ భూములు వారికి కౌలుకు ఇవ్వవచ్చు. భూమిలేని నిరుపేదలను గుర్తించి ఆ రైతుల అభ్యర్థన మేరకు ఈ వెసులుబాటు కల్పిస్తున్నాం . ఐదెకరాల కుష్కీవున్నా, దానికి మరొక అర ఎకరం అదనంగా వుంటే కూడా ఈ అవకాశం కల్పిస్తున్నాం . తరిలో కూడా ఎక్కువగా వున్నా ఈ వెసులుబాటుంది.

అర్చకులకు, సిబ్బంది సంక్షేమ పథకాలకు సుప్రీంకోర్టు ఆదేశానుసారం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడం : అర్చకులు, సిబ్బంది ఎవరైతే వున్నారో వారికి లోన్స్ కావాలన్నా, ఇళ్లు కట్టుకోవాలన్నా, మ్యారేజ్ లోన్ కావాలన్నా, ఎవరైనా యాక్సిడెంటు జరిగి చనిపోయినా వారికి ఈ నిధి నుంచి ఇవ్వడం జరుగుతుంది. ఇది అన్ని వర్గాలకు అనుకూలంగా వుండే చట్ట సవరణ .

సా.5.30

అన్ని వర్గాలకు అనుకూలంగా చట్ట సవరణ చేయడం జరిగింది. ఉద్యోగులకు భద్రత, అర్చకులకు ఏ ఉద్యోగం పోదు. అర్చకులకు ఆలయ సిబ్బందికి జీతాలు . ఫౌండర్ ట్రస్టీకి అధికారాలుంటే అప్పుడప్పుడు ట్రస్ట్ బోర్డు నెల , రెండు నెలలు ఫౌండర్ ట్రస్ట్ వారికి ఉండే అధికారాలు ఛైర్మన్‌గా అవకాశం కల్పిస్తారు. చిన్న చిన్న ఆలయాలకు నిధులు చక్కటి వ్యవస్థ పునాది ఇది. సవరణలో పెద్ద కౌలుదారుకు లీజు విషయంలో వెసులుబాటు ఉంది. ఇది మున్సిపాలిటీలకు వర్తించదు. మిగిలిన ప్రాంతాలలో భూములకు లీజు విషయంలో ఇప్పుడున్న నిబంధనలు వర్తిస్తాయి. అర్బన్ ఏరియాలలో, మున్సిపాలిటీలలో లీజు వ్యవసాయం లేదు. కాబట్టి అక్కడ ఇటువంటి నిబంధనలు లేవు. చిన్న చిన్న గ్రామాలు, మండల హెడ్ క్వార్టర్సులో అటువంటి అవకాశం ఏర్పాటు చేశాము. ట్రస్ట్ బోర్డులో ఒకరైనా ధార్మిక దాత ఉండాలని చూస్తున్నాము. అందుకోసం ఈ మార్పు తీసుకురావడం జరిగింది. దేవాలయానికి భూములు ఇచ్చేవారున్నారు. కొంతమంది రు.1 కోటి లేదా రు.2 కోట్లు ఇచ్చే వారికి ట్రస్టు బోర్డులో సభ్యునిగా ఆయన ఉన్నంత కాలం అవకాశం కల్పించాము. ఎన్నో సంవత్సరాలుగా ధార్మిక కార్యక్రమాలకు, సమాజ శ్రేయస్సుకు దేవాలయాలు దోహదపడుతున్నాయి. వీటి పరిరక్షణ మన అందరి బాధ్యతగా భావించి సమిష్టిగా కృషి చేయాలని మనవి చేస్తున్నాను.

ఓం సహనానవతు సహనౌభునక్తు సహ వీర్యం కరవావహై, తేజస్వినావదీతమస్తు, మా విద్విషావహై, ఓం శాంతిః శాంతిః శాంతిః

భగవంతుడు మనలను రక్షించుగాక, జ్ఞానాన్ని, శక్తిని ఇచ్చుగాక, చదువు తేజస్సు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలి. ఒకరినొకరు ద్వేషించుకోకుండా సుఖ శాంతులతో సమృద్ధి చెందాలి. దీనిని అసెంబ్లీలో చర్చించిన తరువాత అపోజిషన్ లీడర్సు చేసిన సూచన మేరకు దీనిని సెలెక్ట్ కమిటీకి పంపించాము. కమిటీలోని సభ్యులందరం తొమ్మిది సమావేశాలు ఏర్పాటు చేసి, వివిధ కోణాల నుండి పరిశీలించి తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర అన్ని ప్రాంతాలకు సంబంధించిన వారిని పిలిచి మాట్లాడడం జరిగింది. సెలెక్ట్ కమిటీ ఒక నిర్ణయానికి వచ్చి ఈ ప్రతిపాదన చేశారు. నిన్న అసెంబ్లీలో ఈ బిల్లు పాస్ చేయడం జరిగింది. దైవ భక్తులుగా భావించి దీనికి ఎలాంటి అభ్యంతరం లేకుండా దీనిని పాస్ చేయాలి. నేను చెప్పినది విన్న తరువాత అందరికీ దైవ భక్తి కలుగుతుంది. దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

నేను బిల్లు మొత్తం తెలుగులో చదివాను. తెలుగులో కూడా ఉంది.

MR.CHAIRMAN: Is the House Committee constituted before the formation of the Council?

శ్రీ జె. రత్నాకర్ రావుః అవును.

శ్రీ కె. దిలీప్ కుమార్ః అధ్యక్షా, మంత్రిగారు భక్తులందరినీ ఆమోదించవలసిందిగా అడిగారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అయితే అడ్మినిస్ట్రేటివ్ ఫండ్సు ఉంటాయి. దీని ద్వారా పే స్కేల్స్ ఏర్పాటు చేసే అవకాశం ఉందా? అది క్లారిఫై చేయాలి. ఈ ఆలయాలకు సంబంధించిన ఆస్తుల ప్రొటెక్షన్ గురించి లేదు. ఎండోమెంట్సు నుండి ట్రస్టు బోర్డు ఆలయాలకు ట్రాన్స్‌ఫర్ చేసేటప్పుడు ఆస్తులు కూడా ట్రాన్స్‌ఫర్ చేస్తారా? రాష్ట్రంలో ఇంకా ఏ మాత్రం మిగిలాయి? క్లారిఫై చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామిః భారతదేశంలో మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ చట్టం తేవాలని ఆలోచన చేసి చారిత్రాత్మకమైన చట్టం తెచ్చినందుకు హర్షిస్తూ సమర్థిస్తున్నాను. అందులో భాగంగా 2004లో అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేశారు. అన్ని పార్టీల నాయకుల సలహాలు సూచనలు తీసుకొని అసెంబ్లీలో చట్టం వచ్చిన తరువాత సెలెక్ట్ కమిటీకి నివేదించాలంటే సెలెక్ట్ కమిటీకి పంపడం జరిగింది. దీని ఉద్దేశ్యము జస్టిస్ చల్లా కొండయ్య కమీషన్ ప్రకారం 30/87 చట్టం ద్వారా చాలా దేవాలయాలు మూతపడి దూపదీప నైవేద్యాలు లేని పరిస్థితులుంటే, దీనిని రాజశేఖర్ రెడ్డిగారు ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన హామీకి అనుగుణంగా చట్ట సవరణ చేయడం జరిగింది. రాష్ట్రంలో 34వేల దేవస్థానాలున్నాయి. ఎ క్యాటగిరీలో రు.25 లక్షల పైన ఆదాయం ఉన్న దేవాలయాలు 118, రు.2 లక్షల పైబడి రు.25 లక్షల లోపు ఉన్న దేవాలయాలు 1341, రు.2లక్షల లోపు ఆదాయం ఉన్న దేవాలయాలు 31,377 ఉన్నాయి. 32వేల దేవాలయాలు ఏ విధమైన పూజకు నోచుకోక అక్కడున్న అర్చకుల జీవనం గగనమైన పరిస్థితి ఉంది.
సా. 5.40

పెద్దలు గుడి, గుడిలింగాలను తింటున్నారు. తమ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమంటే, ఎన్ని భూములు ఈ భూస్వాముల చేతుల్లో పెద్ద వారి చేతుల్లోనూ ఉన్నాయి? వాటిని ఎప్పటి వరకూ బయటకు తీసి నిజంగా దేవాలయాలకు ఆదాయాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటే మంచిది. ఆ విధమైన యాక్ట్‌లో పొందుపరిస్తే మంచిది. దాని గురించి ఆలోచిస్తారా? అదే విధంగా దేవాలయాలకు సంబంధించి పూజారులకు, కొన్ని దేవాలయాలలో ఏ విధమైన ఆదాయాలు లేక అభివృద్ధి పేరుతో వస్తున్న నిధులను దుర్వినియోగం చేస్తున్న పరిస్థితి ఉంది. అటువంటి అర్చకులకు తగిన వేతనం ఇచ్చి వచ్చే ఆదాయాలు సక్రమంగా ఉండే జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రజల నుండి వచ్చే కానుకలు దుర్వినియెగం అవుతాయి. అసలే దేవుడి గుళ్లు మూతపడి కొత్త దేవాలయాలు వెలుస్తున్నాయి. పాత వాటిని జ్ఞాపకం చేసుకునే వారు లేరు. కొత్త గుళ్లు మాత్రం వెలుస్తున్నాయి. దీనికి కారణం దానికి సంబంధించి రక్షణ చర్యలు ప్రభుత్వం నుండి అజమాయిషీ లేకపోవడం కారణం. ఎండోమెంట్ అధికారులకు ఎన్ని అప్లికేషన్స్ ఇచ్చినా, ఎన్ని ఆరోపణలు వ్రాతపూర్వకంగా ఇచ్చినా ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. ధరఖాస్తులు ఇచ్చామంటే, వారికి పావలానో, పరకో ఆదాయం వచ్చే పద్ధతిలో ఉన్నాయి. ఎవరూ ఎక్కడా చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. దీని వల్ల దేవాలయాలకు, పూజారులకు నష్టం జరుగుతుంది. కాబట్టి పెద్ద వారి భూముల విషయంలో తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందనీ, ఆ విధంగా చర్యలు తీసుకోవలసి ఉందని కోరుతున్నాను.

శ్రీ డి. రామిరెడ్డిః పెద్దగా చెప్పవలసిన అవసరం లేదు. ఇందాకే భక్తులంతా చెప్పారు.

శ్రీ చుక్కా రామయ్యః ఈ సవరణ తీసుకువచ్చినందుకుగాను మొదలు మంత్రిగారిని అభినందిస్తున్నాను. దీనిలో 206 దేవాలయాలు మాత్రమే రు.5 లక్షలకన్నా ఎక్కువ ఆదాయం కలిగి ఉన్నాయన్నారు. ఎక్కువ ఆదాయం కలిగిన దేవాలయాలు టూరిస్ట్ సెంటర్‌గా మారాయి. ఎక్కడ వెళ్లినా హోటల్స్, మొదలగుచోట్ల రకరకాల క్రైమ్స్ జరుగుతున్నాయి. దేవాలయాల ఆదాయం పెరుగుతుందని అనుకుంటున్నారుకానీ పవిత్రత తగ్గుతోంది. టూరిస్ట్ సెంటర్‌గా మారకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. ఇక రెండవ విషయం, తిరుపతి దేవస్థానం వారు ఒక ఆదర్శ నిర్ణయం తీసుకున్నారు. బాలికలకు ఉచితంగా

పుస్తకాలు సప్లై చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇంటర్మీడియట్‌లో చదువుతున్న బాలికలకు ఉచితంగా పుస్తకాలు ఇవ్వాలని నిర్ణయాలు తీసుకున్నారు. అదే విధంగా ఈ దేవాలయాలు బాలికలకు, పేదవారికి మానవతా దృష్టితో సహాయం చేయడానికి ఎక్కువ ఆదాయం కలిగిన దేవాలయాలు అలా చేస్తాయని ఆశిస్తున్నాను.

శ్రీ బి. మోహనరెడ్డిః దేవుడు మనందరిని రక్షిస్తాడు. కానీ దేవుని రక్షణ కొరకు దేవాలయాల శాఖామంత్రిగారు చూస్తారు. సాధారణంగా ఈ శాఖను వయస్సు దాటిన వారికి ముఖ్యమంత్రిగారు ఇస్తున్నారు. పెద్దలు, మంత్రిగారు రత్నాకరరావుగారు మా నియోజకవర్గమే. వారు ఒక మంచి బిల్లు ప్రవేశ పెట్టారు కాబట్టి వారు ఖచ్చితంగా ఆ తరువాత స్వర్గానికే వెళతారు. స్వర్గానికి వెళ్లే పుణ్యం అందరికి దొరకదు. ఏది ఏమైనా 32,000 దేవాలయాల్లో ఇన్‌కమ్‌తో సంబంధం లేకుండా అర్చకులకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ ద్వారా వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటే నాలుగు కాలాలపాటు దేవాలయాలకు మంచిగా పూజాపునస్కారాలు జరిగే అవకాశం ఉంటుంది. ఎక్కడయితే, అసలు అర్చకులు సరిగ్గా ఉండరో, జీతాలు ఉండవో, అక్కడ మెయిన్‌టెనెన్స్ సరిగ్గా ఉండదు. వర్షాలు పడవు. ప్రజలు సుఖంగా ఉండరనే విషయాన్ని తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి మనకు కనిపించే దేవుడు, దేవాలయాల్లో అర్చకులకు మాత్రం మంచి స్కేల్ మన గ్రాంట్-ఇన్-ఎయిడ్ ద్వారా కమీషనరేట్ ద్వారా ఇచ్చే అరేంజ్‌మెంట్ చేయాలనీ, ఆ వెసులుబాటు కల్పించాలని కోరుతున్నాను.

శ్రీమతి మజ్జి శారదః మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఈ యాక్ట్ తీసుకురావడం చాలా అభినందనీయం, హర్షణీయం. 1980 యాక్ట్ ద్వారా అర్చకులు వారి తాలుకా హెరిడిటరీ ద్వారా వచ్చే అర్చకత్వం పోవడం జరిగింది. దాని వల్ల అర్చకుల జీవనం చాలా కష్టంగా తయారయింది. అర్చకులు వారి జీవనాదాయాన్ని కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ యాక్ట్ ద్వారా అటువంటి వారికి రెగ్యులర్ జీతాలు ఇవ్వడమే కాకుండా ట్రస్ట్ బోర్డ్‌లో ఎక్స్ అఫీషియో మెంబర్‌గా హోదా కల్పించి వారి గౌరవాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవడంవల్ల గౌరవాన్ని పెంచినట్లయింది. అలాగే దేవాలయ సిబ్బందికి, దేవాలయాల్లో ఉండే వెసులుబాటు కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేశారు. పెద్ద దేవాలయాల నుండి కార్పస్ ఫండ్‌గా కొంత సేకరించి కొంత ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ ప్రత్యేక నిధులు ఎన్.ఎస్.ఎఫ్ ఫండ్‌కి కొంత వస్తుంది. ఈ రాష్ట్రంలో దాదాపు 34,000 దేవాలయాలున్నాయి. వాటికి చాలా ల్యాండ్స్ కూడా ఉన్నాయి. గత కొద్ది కాలంగా ఈ ల్యాండ్స్ ఎంక్రోచ్‌మెంట్‌కి గురవుతూఉంటే అందరూ ఆందోళన చెందుతున్నారు. ల్యాండ్ ప్రాబ్లమ్‌ని స్ట్రీమ్‌లైన్ చేయడానికి ప్రత్యేకంగా ట్రిబ్యునల్‌ని ఏర్పాటు చేశారు. దాని వల్ల ల్యాండ్స్ స్ట్రీమ్‌లైన్ కావడానికి అవకాశం ఉంది. దాదాపు 3,000 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ట్రిబ్యునల్ ద్వారా ఇటువంటి కేసులు పరిష్కారం జరిగి దేవాలయాల ఉద్ధరణ జరిగే అవకాశం కల్పించినట్లవుతుంది. ఈ భూములన్నీ ల్యాండ్‌లెస్ పూర్‌కి ఇవ్వడానికి అవకాశం ఉండింది. దానిని ఇప్పుడు, 2.75కి వెట్ ల్యాండ్‌కి, 5.5 డ్రై ల్యాండ్‌కి ఇవ్వడానికి వెసులుబాటు కల్పించడం జరిగింది. ఫౌండర్ ట్రస్ట్ సేవలు గుర్తించి వారికి కొంత అధికారాలు ఇవ్వడానికి ఈ యాక్ట్ ద్వారా కొంత వీలు కల్పించడం జరిగింది. ఈ 30,000 చిన్న దేవాలయ అర్చకులకు జీతాలు ఇవ్వడం, వీటి వల్ల చిన్న దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలకు అవకాశం కల్పించడం కోసం ఆ ప్రాంతాలలో ఉండే ప్రజలు వ్యక్తులను తీసుకొని కమిటి ఏర్పాటు చేసి వాటి ద్వారా కామన్ ఫండ్ ఏర్పాటు చేసి దాని ద్వారా 25 శాతం ఈ దేవాలయాలకు ఇచ్చి, చిన్న చిన్న దేవాలయాలకు చేయించి ఈ చట్టం ద్వారా వెసులుబాటు కల్పించడం జరిగింది. అంతేకాకుండా, ఈ ధార్మిక పరిషత్తు ద్వారా హిందూ వేదాలు, సాంప్రదాయంగా అందరి ప్రజలలో

వ్యాప్తి చెందించి, ప్రజలలో ఒక రకమైన ధార్మిక పద్ధతులు కల్పించేందుకు పెంపొందింప చేసేదిగా పెరుగుతుంది. ప్రజలలో మత సాంప్రదాయాలు, విలువలు పెంచడానికి ఇది దోహదపడే విధంగా తీసుకుంటుంది. మొత్తం మీద దేవాలయాల వ్యవస్థ పటిష్టం చేయడానికి ఉద్దేశించిన ఏ.పి. చారిటబుల్ అండ్ హిందూ రిలిజియస్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్ యాక్ట్‌కు హృదయపూర్వకంగా మద్ధతు తెలుపుతున్నాను. దీనిని వెంటనే అమలుచేయాలని కోరుతున్నాను.

శ్రీ సింగం బసవపున్నయ్య (అసెంబ్లి): సాక్షాత్తూ దేవుడి దీవెనలు భక్తులకు అందచేస్తున్న పూజారులకు, న్యాయం చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినందుకు ఎంతో సంతోషంగా ఉంది. నేను ఒక చిన్న విషయం చెప్పదలచాను. ఈ మధ్యన దేవాలయ ప్రాంగణంలో అన్యమత ప్రచారాలు జరగరాదని అంటున్నాము. ఈ ఫ్లెక్సీలు వచ్చిన తరువాత ప్రతీ గుడికి ట్రస్టీ బొమ్మనో, రాజకీయ నాయకుడి బొమ్మనో పెడుతున్నారు.

సా. 5.50

దేవాలయానికి వెళ్లినప్పుడు బొమ్మకి దండం పెట్టాలో, దేవుడికి దండం పెట్టాలో అర్థం కావడం లేదు. అందుకని ఈ ఫ్లెక్సీలు గుడికి ఇన్ని గజాల దూరం వరకూ పెట్టకూడదనే జీవోను ఈ గవర్నమెంట్ వారు ఏర్పాటు చేసినా, యాక్ట్‌ను అమెండ్‌చేసినా సముచితంగా ఉంటుందని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నాను.

శ్రీ జె. రత్నాకర్‌రావు: అధ్యక్షా, శ్రీ కె. దిలీప్‌కుమార్ గారు, శ్రీ సిహెచ్. సీతారాములు గారు, శ్రీ తిప్పేస్వామి గారు, శ్రీ చుక్కా రామయ్య గారు, శ్రీ బి. మోహన్‌రెడ్డి గారు, శ్రీమతి మజ్జి శారద గారు, శ్రీ ఎస్. బసవపున్నయ్య గారు చాలా మంది మంచి సూచనలు చేశారు.

మిస్టర్ ఛైర్మన్: ఈ బిల్లు కాపీలు కేవలం ఇంగ్లీషులో వచ్చాయి, తెలుగులో రాలేదని సభ్యులు అంటున్నారు.

శ్రీ జె. రత్నాకరరావు: అధ్యక్షా, అందరికీ కాపీలు పంపిస్తాను. చాలా మంది సభ్యులు మాట్లాడారు. ముఖ్యంగా, సీతారాములు గారు మాట్లాడినప్పుడు చాలా దేవస్థాన భూములు పెద్ద పెద్ద భూస్వాముల చేతుల్లో ఉన్నాయి, వాళ్ల కంట్రోల్ ఉంటే దేవస్థానానికి ఆదాయం రాకుండా పోతుందని వారు చెప్పడం జరిగింది. దేవస్థానం భూములకు సంబంధించిన ఇతర సమస్యల మీద కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లినప్పుడు వారు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. దానికి ఈ మధ్యన ఒక నిర్ణయం తీసుకున్నాము. గుడిబాట అనే కార్యక్రమం చేస్తున్నాము. అసిస్టెంట్ కమీషనర్ గారు కూడా ఉంటారు. జిల్లాలలో ఈ వ్యవస్థను ఏర్పాటు చేసి అక్కడున్న దేవాలయాలకు సంబంధించి, ఉద్యోగులకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే అక్కడిక్కడ పరిష్కారం చేసే విధంగా ఏర్పాటు చేస్తున్నాము. అదే విధంగా దేవాలయాలకు సంబంధించి దిలీప్ కుమార్ గారు కొన్ని విషయాలు మాట్లాడారు. వారు కొన్ని సూచనలు చేశారు. వాటన్నిటినీ తప్పకుండా పరిష్కరిస్తాము. ఇతరుల స్వాధీనంలో భూములు చాలా ఉన్నాయి, లేవని కాదు. దాదాపు 22 వేల ఎకరాల ఇతరుల స్వాధీనంలో ఉన్నాయి. వాటిని తీసుకోడానికి హైకోర్టులో కూడా కేసులు వేసాము. ఈ మధ్య విశాఖపట్నంలో కూడా ......

శ్రీ సిహెచ్. సీతారాములు: పే స్కేల్స్ విషయం గురించి చెప్పండి.

శ్రీ జె. రత్నాకర్‌రావు: అధ్యక్షా, పూజారులకు పేస్కేల్స్ ఉన్నాయి. ఎండోమెంట్ ఆఫీసర్స్ ఇదివరకూ జీతాలు ఇచ్చేవారు. ఇప్పుడు వారికి మేము బ్యాంకుల ద్వారా జీతాలు ఇప్పించే ఏర్పాటు చేస్తున్నాము. ఇది చాలా పెద్ద విషయం. జీతాలు వస్తాయా రావా అనే అనుమానం ఇక ఉండదు. మిగతా ప్రభుత్వోద్యోగులకు ఏ విధంగా జీతాలు వస్తున్నాయో అదే విధంగా వీరికి జీతభత్యాలు ఇప్పించే ఏర్పాటు చేస్తున్నాము.

అధ్యక్షా, రాంరెడ్డి గారు చాలా విషయాలు మాట్లాడారు. అలాగే చుక్కా రామయ్య గారు కుడా మట్లాడారు. వారు ఒక మాట చెప్పారు. దేవస్థానాలన్నీ టూరిస్ట్ స్పాట్స్‌గా తయారయ్యాయని అన్నారు. దేవాలయానికి వచ్చే వారు తొందరగా దర్శనం చేసుకోవాలని, తొందరగా వెళ్లాలని ఆలోచిస్తుంటారు. ఏది, ఏమైనప్పటికీ రామయ్య గారు చెప్పిన దాంట్లో కొంత వాస్తవం ఉంది. దేవాలయాలను భక్తి కేంద్రాలుగా మార్చాలని ప్రభుత్వ ధ్యేయం. భక్త సమాజాలు కూడా ఏర్పాటు చేస్తున్నాము. దేవాలయాల గురించి, దేవాలయాలకు వచ్చే యాత్రికులకు దేవస్థానం గురించి చెప్పడానికి ఈ కార్యక్రమం చేస్తున్నాము. తెలంగాణాలో చాలా తక్కువ ఉన్నాయి. నేను ఈ మధ్య ఆంధ్రాప్రాంతానికి వెళ్లాను. అక్కడ దేవాలయాలలోని భక్తులు వయస్సుతో నిమిత్తం లేకుండా, ఆడవారు, మగవారు అందరూ కోలాటం ఆడుతున్నారు. ఈ విధంగా అన్ని దేవాలయాలలో ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము. మోహన్ రెడ్డి గారు మాట్లాడారు, వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు. అదే విధంగా శారద గారు కూడా వివరంగా మాట్లాడారు. బసవపున్నయ్య గారు ఫ్లెక్సీలు ఎక్కడపడితే అక్కడ పెడుతున్నారని మాట్లాడారు. ఈ విధంగా ఉన్నమాట నిజమే, ఫోటోలలో ఉన్నదాని కంటే అందంగా వస్తున్నాయి . పెద్ద పెద్ద ఫ్లెక్సీలు తీసుకొచ్చి పెడుతున్నారు. వారిచ్చిన సలహాను పాటించి, దేవాలయాల లోపల ఇవి పెట్టకుండా ఇమ్మీడియేట్‌గా చర్య తీసుకుంటాము. దేవాలయాలలోకి దళితుల ప్రవేశం ఉంది. ఈ విషయంపై ఎక్కడైనా వారిని అనుమతించకపోతే, మా దృష్టికి తీసుకురండి. ఇమ్మీడియేట్‌గా యాక్షన్ తీసుకుంటాము. వారిని జైల్‌లో పెడతాము.

డా. కె. నాగేశ్వర్: అధ్యక్షా, హైదరాబాద్‌లో వినాయక ఉత్సవ కేంద్రాలను చోటామోట నాయకులు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు వాడుతున్నారు. అంత కంటే దుర్మార్గం లేదు. అక్కడ రికార్డింగ్ డ్యాన్సులు వంటి కార్యక్రమాలతో అతి దుర్మార్గమైన వాతావరణం కనబడుతోంది. ఆరాధనా స్థలాలు ఎక్కడున్నా అటువంటి కార్యక్రమాలు చేస్తే అపవిత్ర కార్యంగా దానిని భావించాలి. ఒక రాజకీయ సమీకరణకు వాడుకునే ప్రయత్నాన్ని వ్యతిరేకించాలి. హైదరాబాద్‌లో పార్టీకి ఒక వినాయక నిమజ్జన ఉత్సవం జరిగే దశకు వచ్చింది. దీనిని అరికట్టే ప్రయత్నం చెయ్యాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. రత్నాకర్‌రావు: అధ్యక్షా, ఈ విషయం మా పరిధిలోకి రాదు. ఎక్కడ పడితే అక్కడ రోడ్ల మీద వినాయక విగ్రహాలు పెడుతున్నారు. పార్టీలకు అతీతంగా కులాల పేరు మీద పెడుతున్న పరిస్థితులు కూడా కనబడుతున్నాయి. వాళ్లకున్నటువంటి ఆలోచనను ప్రభుత్వం నిర్బంధించడంలో ఉండే ఇబ్బందులు మీ అందరికీ తెలుసు. గణేష్ ఉత్సవాలప్పుడు యాభై మంది విగ్రహాలు పెడతారు, వాళ్లు మన దగ్గరకు వచ్చి డబ్బు కలెక్ట్ చేసి విగ్రహాలు పెడతారు. గణేష్ నిమజ్జనం అప్పుడు చాలా మంది ఉత్సాహంగా డ్యాన్సులు చేస్తారు, అది మీకు తెలుసు మాకు తెలుసు. మనందరం సహకరిస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ఇటువంటి సంఘటనలు జరగకుండా చూస్తాము. నాగేశ్వర్ గారు చెప్పిన విషయాలపై తప్పకుండా

ఆలోచిస్తాము. అయితే గౌరవసభ్యులు అడిగిన దానికి సవివరంగా నేను సమాధానం చెప్పాను కాబట్టి గౌరవసభ్యులందరూ ఏకగ్రీవంగా ఈ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను. సభ్యుల సలహాలను కూడా తీసుకుంటాము. సరస్వతీ దేవాలయం నుండే ఆ కార్యక్రమ ప్రారంభిద్దాము. రామయ్య గారు ఎప్పుడైనా సమయం ఇస్తే, మేము, మా అధికారులు అందరూ వచ్చి ఈ కార్యక్రమానికి పూనుకుంటాము. వారు ఈరోజు ఉదయం చెప్పారు. నేను "చదువు తోవ" అనే పుస్తకాన్ని కొంత చదివాను. చాలా బాగుంది. పల్లెటూళ్లలో విద్యాబోధన ఏ విధంగా ఉంటుందో మనకు తెలుసు. దానిని కొంత మెరుగుపరచవలసిన అవసరం ఉంది. కాబట్టి మా పరంగా కూడా ప్రయత్నం చేస్తామని తెలియజేస్తూ సభ్యులందరినీ ఈ బిల్లును ఆమోదించమని కోరుతున్నాను.

MR. CHAIRMAN: The question is :

" That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2007 (L.A. Bill No. 7 of 2007) (as passed by Legislative Assembly) be taken into consideration. "

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 AND 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE :**

MR. CHAIRMAN : The question is :

" That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Billl.

SRI J. RATNAKAR RAO : Sir, I beg to move:

" That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2007 ( L.A. Bill No. 7 of 2007 ) (as passed by legislative Assembly) be passed. "

MR. CHAIRMAN: Motion moved. The question is :

" That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2007 ( L.A. Bill No. 7 of 2007 ) (as passed by legislative Assembly), be passed."

(PAUSE)

The motion was. adopted and the Bill was passed.

సా. 6-00

## 2007, ఆంధ్రప్రదేశ్ జీతాలు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (మూడవ సవరణ) బిల్లు (2007/ఎల్.ఎ.బిల్లు నెం.31) (శాసనసభ ఆమోదించిన విధముగా)

(ఆమోదించబడినది )

SRI D.SRINIVAS: On behalf of the Hon'ble Chief Minister I beg to move:

" That the Andhra Pradesh payment of salaries and pension and removal of disqualifications (Third amendment) Bill, 2007 (L.A. Bill No. 31 of 2007) (as passed by the Legislative Assembly) be taken into consideration" :

MR.CHAIRMAN: Motion moved. Now discussion on the consideration of the Bill.

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, గౌరవ సభ్యులందరికీ మనవిచేస్తున్నాను. ఇప్పటిదాకా సభ్యులయొక్క శాలరీస్, ఇతర సౌకర్యాలను సుమారు ఆరు, ఏడు పద్దుల కింద వివిధ రూపంలో వస్తున్నాయి. దీనివలన కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురవుతున్నది. దానికి బదులు శాలరీస్ మరియు అలవెన్స్‌లు కలిపి సుమారు నలభై వేల రూపాయలను కలిపి కేవలం మూడు పద్దులకింద, పార్లమెంటు సభ్యులకు ఏ విధంగా ఇస్తున్నారో ఆ విధంగా ఇవ్వడానికి ప్రవేశపెట్టాం. ఇచ్చే మొత్తంలో ఎటువంటి మార్పు లేదు. ఇంతకు ముందు ఎంత మొత్తం వస్తుందో, ఇప్పుడు కూడా అంతే వస్తుంది. ఈ సవరణ కేవలం సభ్యుల సౌకర్యంకోసం తీసుకరావడం జరిగింది. కావున ఈ బిల్లును ఎక్కువ చర్చ లేకుండా దయచేసి ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: The question is :

" That the Andhra Pradesh payment of salaries and pension and removal of disqualifications (Third amendment) Bill, 2007 (L.A. Bill No. 31 of 2007) (as passed by the Legislative Assembly), be taken into consideration :

(PAUSE)

MR. CHAIRMAN: The Motion was adoptbed and the Bill was considered.

**<u>CLAUSES 2 AND 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE :</u>**

MR. CHAIRMAN : The question is :

" That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI D.SRINIVAS: Sir, I beg to move:

" That the Andhra Pradesh payment of salaries and pension and removal of disqualifications (Third amendment) Bill, 2007 (L.A. Bill No. 31 of 2007) (as passed by the Legislative Assembly), be passed. ":

MR. CHAIRMAN: Motion moved. The question is :

" That the Andhra Pradesh payment of salaries and pension and removal of disqualifications (Third amendment) Bill, 2007 (L.A. Bill No. 31 of 2007) (as passed by the Legislative Assembly), be passed. ":

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## 2007, ఆంధ్రప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయ బిల్లు (2007/ఎల్.ఎ.బిల్లు నెం.23 )
## (శాసనసభ ఆమోదించిన విధముగా)

(ఆమోదించబడినది)

SRI N.RAGHUVEERA REDDY: Sir, I beg to move :

" That the Andhra Pradesh Horticultural University Bill, 2007 (L.A. Bill No. 23 of 2007) (as passed by the Legislative Assembly ), be taken into consideration "

MR. CHAIRMAN: Motion moved. Now salient features of the Bill :

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, మన రాష్ట్రంలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గత నాలుగైదు దశాబ్దాలుగా ఉంది. మన రాష్ట్రంలో డా.రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులు పూర్తిగా నిలదొక్కుకోవాలంటే కేవలం ఒక్క వ్యవసాయమే కాకుండా వ్యవసాయాధారితమైనటువంటి హార్టికల్చర్ గానీ, పశు పోషణలో గానీ రైతుకు బాసటగా నిలవాలని ఒక సమగ్రమైన విధానంతో ముందుకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో హార్టికల్చర్‌ను బాగా ప్రోత్సహించాలి, వెటర్నరీని కూడా బాగా ప్రోత్సహించాలి. ఏది ఏమైనప్పటికీ ఉత్పాదకత పెరగాలి. రైతులకు టెక్నికల్ నాలెడ్జి లభ్యం కావాలంటే దానికి ప్రత్యేకమైన పరిశోధన జరగాల్సిన అవసరముంది. దానిని దృష్టిలో పెట్టుకొని రెండు సంవత్సరాల క్రితం తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం జరిగింది.

మొన్ననే పశ్చిమ గోదావరి జిల్లాలోని వెంకట రామన్నగూడెంలో హార్టికల్చర్ యూనివర్సిటీని స్థాపించడం జరిగింది. భారతదేశంలో అగ్రికల్చర్, వెటర్నరీ, హార్టికల్చర్ – మూడు యూనివర్సిటీలు కలిగిన ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్. వేరే ఏ రాష్ట్రంలో కూడా లేవు. అందులో హార్టికల్చర్ విశ్వవిద్యాలయం ఒక్క హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే ఉంది. అక్కడ కేవలం హార్టికల్చర్ యూనివర్సిటీ మాత్రం ఉంది కానీ, వ్యవసాయ వ్యవసాయ విశ్వవిద్యాలయం కూడా లేదు. హార్టికల్చర్‌ను మనం ప్రోత్సహించాలని మనం విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం జరిగింది. మన రాష్ట్రంలొ నలభై రెండు లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగవుతోంది. గతంలో అనగా ఇరవై సంవత్సరాల క్రితం చూస్తే కేవలం తొమ్మిది లక్షల ఎకరాల్లో కూడా సాగు లేదు. అందుకోసం హార్టికల్చర్‌ను ప్రోత్సహిస్తున్నాం. అంతే గాకుండా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల్లో 116 కోట్ల రూపాయాలు హార్టికల్చర్ అభివృద్ధి కోసం ఖర్చుచేయడం జరిగింది. అందుకోసం మైక్రో ఇరిగేషన్‌కు మూడు, మూడున్నర సంవత్సరాల్లో 397 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. దాదాపు ఆరు లక్షల ఎకరాల్లో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌కు రైతులు పెద్దఎత్తున నిధులు ఖర్చుచేయడం జరిగింది. దీనితోబాటు కొన్ని లోపాలు కూడా ఉన్నాయి.

భారతదేశంలోనే మనం అత్యధికంగా హార్టికల్చర్‌ను మనం ప్రోత్సహిస్తున్నా ప్రపంచంలో మన దేశంలో ఎక్కువగా ఉత్పత్తి అవుతోంది. ఉదాహరణకు మామిడి, ఉసిరి, బొప్పాయి, మిరప, పసుపులాంటి పంటలు మనదేశంలో చాలా ఎక్కువగా ఉత్పత్తి అవుతున్నాయి. తరువాత టమాట, కొత్తిమీర, దానిమ్మ ఉత్పత్తిలో మనం ద్వితీయ స్థానంలో ఉన్నాం. ఈ విధంగా అన్ని ఉత్పత్తుల్లో మనం ముందున్నా కూడా ఎగుమతుల

విషయానికొస్తే మొత్తం ఎగుమతుల్లో మన వాటా 1.5 శాతం మాత్రమే ఉంది. అంటే ప్యాకింగ్, గ్రేడింగ్ టెక్నాలజీలలో ప్రావీణ్యం సంపాదించాలి. కోల్డ్ స్టోరేజ్ ఇంతకు ముందు కూడా ఉంది కానీ ప్రస్తుతం ఉన్న కోల్డ్ స్టోరేజెస్ కేవలం చింతపండు, మిరపకాయలు మాత్రమే నిల్వ చేసుకోవడం కోసమే పనికివస్తున్నాయి. అలా కాకుండా పండ్ల పంటలు కూడా అనగా చీనీ కాయలు అంటాము కూడా స్టోరేజ్ చేసే కంట్రోల్డ్ అట్మాస్ఫియర్ కోల్డ్ స్టోరేజెస్ లేవు. కమర్షియల్ ఆపరేషన్ రాలేదు. కావున వీటన్నింటి మీద పరిశోధన జరగాలి. నాణ్యతపరంగా మనం పరిశోధనలు చేయాలి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని హార్టికల్చర్ విశ్వవిద్యాలయాన్ని తీసుకరావడం జరిగింది.

ప్రాసెసింగ్ మీద కూడా అసలు పరిశోధనలు జరగలేదు. ఉత్పత్తి అయిన పంటలకు ప్రాసెసింగ్ కనీసం రెండు, మూడు శాతం కూడా లేదు. ఈరోజు ముప్పై నుంచి ముప్పై ఐదు శాతం హార్టికల్చర్ ఉత్పత్తి పాడవుతోంది. పోస్ట్ హార్వెస్ట్ సమయంలో గానీ, ప్రాసెసింగ్ సమయంలో గానీ మనకు టెక్నికల్ సపోర్టు కావాలి కాబట్టి హార్టికల్చర్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం జరిగిందని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. ఈ విశ్వవిద్యాలయం రైతులకు బాగా ఉపయోగకరం కావున ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో మూడు కళాశాలలు పనిచేస్తున్నాయి. రాజేంద్రనగర్ క్యాంపస్‌లో ఉన్న కాలేజీనే కాకుండా ప్రస్తుతం విశ్వవిద్యాలయం స్థాపించిన వెంకట రామన్నగూడెంలో ఒక కాలేజి, కడప జిల్లా అనంతరాజుపేటలో మరొక కాలేజి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో మోజెర్లలో మరో కాలేజీ మొత్తం నాలుగు కాలేజీలు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పనిచేస్తాయి. ఈ విశ్వవిద్యాలయం ద్వారా రాబోయే రోజుల్లో రైతాంగానికి ఎక్కువగా ఉపయోగం ఉంటుంది కావున ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ విటాపు బాలసుబ్రహ్మణ్యంః అధ్యక్షా, ఈ బిల్లులోని క్లాజులో ఉన్న ప్రకారం వైస్ ఛాన్సలర్‌గా నియమించే సందర్భంలో ఉద్యానవన లేదా వ్యవసాయ శాస్త్రవేత్తల ప్యానెల్‌నుంచి నియమించాల్సి ఉన్నది.

సా.6.10

అధ్యక్షా, ఒక చిన్న అమెండ్‌మెంటును మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తాను. ఇందులో 26 క్లాజు 1 లో వైస్ ఛాన్స్‌లర్లను నియమించే సందర్భంలో, వైస్ ఛాన్స్‌లర్ గా ఉద్యాన లేదా వ్యవసాయ శాస్త్రవేత్తల ప్యానల్ నుండి నియమించవలెను అని ఉంది. వ్యవసాయ శాస్త్రవేత్తలను కూడా వైస్ ఛాన్సలర్‌గా ఈ విశ్వవిద్యాలయానికి కూడా నియమించే పక్షంలో మళ్లీ అదే ఒరవడి సాగుతుంది. దయ ఉంచి ఉద్యానవన శాస్త్రవేత్తనే ఉద్యానవన విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా నియమించేటట్లుగా పరిశీలించమని కోరుతున్నాను. ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి : అధ్యక్షా, హార్టీ కల్చర్ యూనివర్సిటీ ప్రవేశ పెట్టినందుకు మంత్రిగారికి, మరియు ప్రభుత్వానికి నా హర్షం వ్యక్తం చేస్తున్నాను. కానీ హార్టీ కల్చర్ యూనివర్సిటీకి దాదాపు రు.167 కోట్లు మంజూరు చేసినట్లు ఈ బిల్లులో ఉంది. కాలేజీ ప్రస్తుతం ఒకటి ఉంది, కొత్తగా మూడు కాలేజీలు వస్తున్నాయి. ఒక యూనివర్సిటీ నాలుగు కళాశాలలతో ఉండడం కంటే ఈ ఫీల్డు పెరుగుతుంది కాబట్టి వాటిని మొత్తం 10 కళాశాలలకు పెంచితే ఈ రు.167 కోట్లు పెట్టి స్థాపిస్తున్న యూనివర్సిటీకి సార్థకత కలుగుతుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు హార్టీ కల్చర్ యూనివర్సిటీకి హార్టీ కల్చర్ సబ్జెక్టులో ప్రవేశం ఉన్న ప్రొఫెసరును నియమిస్తే వైస్

ఛాన్సలరుగా నియమిస్తే బాగుంటుంది. ఈ బిల్లులో సూచించలేదు కానీ బయట వ్యక్తుల్లో కొంత అపోహ ఉంది, వేరే ఎవరో ఈ ప్రొఫెసరు పోస్టుకు ప్రయత్నం చేసుకుంటున్నారని. నేను మంత్రిగారికి ఇచ్చే సూచన ఏమిటంటే ఈ హార్టీ కల్చర్ సబ్జెక్టులో గొప్ప ప్రవేశం ఉన్న వ్యక్తినే వైస్ ఛాన్సలర్‌గా నియమించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఈ బిల్లుకు నేను నా మద్దతు తెలుపుతున్నాను. నేను మీ ద్వారా మంత్రిగారిని ఒక క్లారిఫికేషను అడుగుతున్నాను. రాజేంద్రనగర్ లో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 1983-84 నుంచి UG & PG ప్రోగ్రాములు నడుపుతున్న హార్టీ కల్చర్ కాలేజీ ఉంది. కానీ మీరు జీఓ 134 మరియు జీఓ 213 ఈ సంవత్సరం జూలైలో ఇచ్చిన దాంట్లో కాన్స్టిట్యుయంట్ కాలేజీగా మీరు సూచించలేదు. రాజేంద్రనగర్ లోని కాలేజీలో కేవలం హార్టీ కల్చర్ క్యాంపసు అని సూచించారు. దీనికి కాలేజీ స్టేటసు ఉందా? లేదా? దీన్ని క్లారిఫై చేయాలి. ఎందుకంటే మిగిలిన అన్ని చోట్ల కంట్రోలర్ అండ్ రిజిస్ట్రార్లను బడ్జెటు, బిల్డింగుల అవసరం ఏమిటని అడిగారు, కానీ వీరిని మాత్రం అడగలేదు. అందువల్ల దీనికి కాలేజీ స్టేటసు ఉందా, లేదా అని సందేహం కలుగుతున్నది. ఇంకొక చిన్న విషయం ఏమిటంటే, మొత్తం హార్టీ కల్చర్ డిపార్టుమెంటులో ఉన్న సిబ్బంది నాకు తెలిసి 80 మంది మాత్రమే ఉన్నారు. కానీ 4 కాలేజీలు, 30 రీసెర్చ్ స్టేషన్లను ఉన్న కాస్త సిబ్బందితో మీరు ఏ రకంగా నిర్వహించగలరు? ఈ సిబ్బందిని పెంచే ప్రతిపాదన మీకు ఏమన్నా ఉందా? అని మీ ద్వారా నేను మంత్రిగారికి అడుగుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, బిల్లును మా గ్రూపు తరపున మేము బలపరుస్తూ కొన్ని విషయాలను మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ రోజు కాలేజీ విద్యార్థుల్లో ఎక్కువ మంది కంప్యూటరు కోర్సులు లేదా యంబిబియస్ కోర్సుల్లోకి చేరుతున్నారు తప్ప అగ్రికల్చరు కోర్సుకు గానీ, హార్టీ కల్చరు కోర్సుకు గానీ రావడానికి ఉత్సాహం చూపడం లేదు. ఆ కోర్సుల సీట్లు కూడా చాలా మిగిలి పోతున్నాయి. మీరు విద్యార్థులను ఎక్కువగా ఆకర్షించి, వారిలో నిరుద్యోగం లేకుండా ఉండేదానికి ప్రతి గ్రామంలో నుంచి ఒకరైనా కాలేజీలో చేరేందుకు ఆకర్షించేందుకు కాలేజీ సిలబస్‌లో గానీ లేకపోతే మరో రూపంలో గానీ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. రెండవది వాతావరణాన్ని బట్టి ఏ ప్రాంతంలో ఏ పండ్ల తోటలు ఉంటున్నాయో అక్కడ అంతా రీసెర్చు సెంటర్లు ఎక్కువ పెట్టాలి. మన మిత్రులు చెప్పినట్లు 10 కాలేజీలు కాదు ప్రతి జిల్లాకు ఒకటైనా సరే కాలేజీ ఉంటే తప్ప దీని పర్పస్ సెర్వ్ కాదు కాబట్టి అది కూడా ఆలోచించాలని కోరుతూ బిల్లును బలపరుస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఆర్.వెంకట్రామరెడ్డి : అధ్యక్షా, నేను బిల్లును సమర్థిస్తున్నాను. ఇక్కడ చాప్టరు 2 కాలమ్ 5 లో the University shall be competent to acquire and whole property both movable and immovable to lease, sell or other wise transfer any movable or immovable property which may have become vested or have been acquired by for the purpose of the University. ఇక్కడ నేను మనవి చేసేదేమిటంటే బిల్లు ఎలాగూ పాసు అవుతున్నది అయినప్పటికీ నా అభిప్రాయం చెబుతాను. ఈ యూనివర్సిటీకి movable property అమ్మడంలో పొరపాటు లేదు. immovable property ని అమ్మడానికి యూనివర్సిటీకి మాత్రం అధికారం ఇవ్వడం సమంజసం కాదు. ఎందుకంటే ఇంత వరకు మనం ఎన్నో సంస్థలను చేసాం. దీన్ని స్టేట్‌గవర్నమెంటు అప్రూవ్ చేస్తుంది అని ఒక మాట ఉంటే బాగుంటుంది. ఏమైనప్పటికీ అధికారం యూనివర్సిటీ మేనేజిమెంటుకు మాత్రమే ఉండడం సబబు కాదని మాత్రం చెబుతాను. రెండవ విషయం ఈ హార్టీ కల్చరు యూనివర్సిటీని వర్షపాతం తక్కువ ఉన్న చోట ఏర్పాటు చేయాలి. సారవంతమైన భూములున్నప్పటికీ ఎక్కడైతే చెరకు, వరి ఎక్కువ పండదో

అటువంటి ప్రాంతంలో దీన్ని ఎక్కువ ప్రోత్సహిస్తాం. అదే నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లో ఇవి చాలా ఉన్నాయి కాబట్టి ఎక్కువ ఇంట్రెస్టు తీసుకుని ఇక్కడ కూడా కాలేజీ ప్రారంభిస్తే ఈ మూడు జిల్లాల్లో వెనుకబాటుతనం పోవడానికి ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను.

డాక్టర్ కె.నాగేశ్వర్ : అధ్యక్షా, కొత్తగా ప్రభుత్వం యూనివర్సిటీ పెడుతున్నందుకు మేము ప్రశంసిస్తున్నాము. ఇదే కాకుండా ఇంకా చాలా యూనివర్సిటీలు పెడుతున్నారు. కానీ నా అనుభవం ఏమిటంటే ఈ యూనివర్సిటీల్లో కనీస సౌకర్యాలు ఉండటం లేదు. నల్గొండలో, తెలంగాణా యూనివర్సిటీ పెట్టారు అక్కడ ఫ్యాకల్టీ లేదు, మినిమం ఇన్‌ఫ్రాస్ట్రక్టరు లేదు. MCA కోర్సులు పెట్టారు కానీ కంప్యూటర్లు లేవు. అందువల్ల కోర్సులు పెట్టడం కాదు వీటికి సరియైన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కావాలి. హార్టీ కల్చర్ యూనివర్సిటీకి విస్తారంగా ల్యాండు కావలసి ఉంటుంది. ఈ ల్యాండు లేకుండా హార్టీకల్చరు యూనివర్సిటీ పెట్టలేము. మంత్రిగారు దీనికి ఎంత ల్యాండు కేటాయించారో చెప్పాలి. ఎందుకంటే టీచింగు, రీసెర్చు, ఎక్స్‌టెన్షను మూడు ఉన్నప్పుడే యూనివర్సిటీ సిస్టమ్‌కి అర్థం ఉంటుంది. కేవలం టీచింగు ఉండి రీసెర్చు లేక ఎక్స్‌టెన్షను లేకపోతే ఆ యూనివర్సిటీకి విలువ ఉండదు. ముఖ్యంగా ప్రొఫెషనల్ యూనివర్సిటీకి అసలే విలువ ఉండదు. అందువల్ల రీసెర్చి మరియు ఎక్స్‌టెన్షను కి ప్రభుత్వం ఎన్ని ఎకరాల ల్యాండు ప్రభుత్వం కేటాయించింది? చివరగా, ఇంటర్ డిసిప్లనరీ రీసెర్చి పెరుగుతున్నది. ఒక వైపు స్పెషలైజ్‌డు యూనివర్సిటీని మేము ఆహ్వానిస్తున్నాము. అదే సమయంలో ఇంటర్ డిసిప్లనరీ కూడా ఉండాలి. హార్టీకల్చరు అనేది ఒక ఇంటర్ నేషనల్ కామర్స్‌తో సంబంధమైనది. అందువల్ల హార్టికల్చరుకి, మేనేజిమెంటు ఎడ్యుకేషనుకు లింకు చేయడం. అలా ఇంటర్ యూనివర్సిటీలతో ఇంటర్ డిసిప్లినరీ లింకేజెస్ ఏమన్నా ఏర్పాటు చేసేందుకు యూనివర్సిటీ యాక్టులో ఏవైనా ప్రొవిజన్సు ఉన్నాయా?

శ్రీ యం.వి.యస్.శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, ఈ బిల్లును ఆహ్వానిస్తున్నాం. ఈ ఆబ్‌జెక్ట్సు, రీజన్సు చూసినపుడు దానికి అదనంగా మన ఏజెన్సీ ప్రాంతంలో ఉండే ఫలాలు, చెట్లు, పంటలు సంరక్షించే భాగం ఇందులో లేదు. నిజానికి గిరిజన ప్రాంతంలో ప్రజల జీవితాన్ని వాళ్ల స్వావలంబన కలిగించే అవకాశం ఈ యాక్టివిటీలో చాలా ఎక్కువగా ఉంది. పాడేరు ప్రాంతంలో పనస, ఉసిరి, సీతాఫలాలు ఇలా అనేకమైన ఫలాలు చాలా విస్తారంగా ఉన్నాయి. వీటికి ఎక్స్‌పోర్టు మార్కెటు కూడా చాలా క్రియేట్ చేయవచ్చు. గిరిజనులు బయటి ప్రపంచంలో బ్రతకలేని వాళ్లు ఆ ప్రాంతంలోని వాళ్లు అభివృద్ధి చెందడానికి మంచి అవకాశం వస్తుంది. కాబట్టి ఈ యూనివర్సిటీ పరిధిలో పాడేరులో ఒక కాలేజీని ప్రారంభించే విషయాన్ని మంత్రిగారు వెంటనే పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి.వి.రమణారెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లును రైతుల సంక్షేమాన్ని, భావితరాల వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పెట్టారు. దీన్ని అభినందిస్తున్నాను. వరంగల్ జిల్లా మహబూబాబాద్ మండలం, మల్యాల్ గ్రామంలోఒక దాత వారికి ఉండే భూమి మొత్తం హార్టీకల్చరుకు ఇవ్వడం జరిగింది. అక్కడ ఒక కళాశాలను ఏర్పాటు చేయడానికి ఆ భూమి, అక్కడ ఉండే సౌకర్యాలు చాలా ఉపయోగపడతాయి కాబట్టి గౌరవ మంత్రిగారు అక్కడ ఒక కళాశాల ఏర్పాటుకు ఆలోచన చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, హార్టీకల్చరుకి సంబంధించి ఒక యూనివర్సిటీని పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లి గూడెంకు సమీపంలో ఉన్న వెంకట్రామన్నగూడెంలో పెట్టడం ఎంతైనా అభినందనీయం. దీన్ని

నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రాజశేఖరరెడ్డిగారికి నా ధన్యవాదాలను తెలియచేస్తున్నాను. వ్యవసాయ శాఖా మంత్రిగారు తీసుకున్న ఈ నిర్ణయం ఎంతైనా సముచితమని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. హార్టీకల్చరు అనేది చాలా కాలంగా నిర్లక్ష్యం చేయబడిన విభాగమని మనవి చేస్తున్నాను. వెంకట్రామన్న గూడెంలో హార్టీకల్చరు పెట్టడమనేది గొప్ప విషయం.

సా.6.20

ఈ వెంకటరామన్న గూడెం ఒక ప్రక్క ఫ్లోరీ కల్చర్‌కు కేంద్రబిందువుగా వున్న తూర్పు గోదావరికి, ఇటు కృష్ణా జిల్లాలో నూజివీడు ప్రాంతం మామిడి పంటను విపరీతంగా పండిస్తూ కేంద్రబిందువుగా వుండి ఎగుమతులకు ప్రధాన స్థానంగా వున్న ఈ ప్రాంతం, ఈ రెండు ప్రాంతాలకూ మధ్య నిర్ణయించడంలో వ్యవసాయ శాఖా మంత్రిగారిని ఎంతైనా అభినందించి తీరాలి. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో హార్టీకల్చర్ ఉత్పత్తి అనేది విపరీతంగా పెరుగుతోంది. ఈనాడు చూసినట్లైతే మనదేశం ప్రపంచంలోనే పండ్ల పెంపకంలో ద్వితీయ స్థానంలో వుంది. అదేవిధంగా ఈనాడు 45 బిలియన్ మెట్రిక్ టన్నుల పండ్లను మనదేశం ఉత్పత్తి చేస్తోంది. దానిలో మన రాష్ట్ర వాటా కూడా అదే స్థాయిలో వుంది అని మనవి చేస్తున్నాను. కూరగాయలు చూసినట్లైతే 92 బిలియన్ మెట్రిక్ టన్నులు ఈనాడు మనదేశం ఉత్పత్తి చేయడం ద్వారా ప్రపంచంలోనే ప్రముఖ దేశాల స్థానంలో వుంది. నేను డీటేల్డ్‌గా వెళ్లటం లేదు. ఈ యూనివర్సిటీని పశ్చిమ గోదావరి జిల్లాలోనే పెట్టడానికి కూడా మరొక కారణం వుంది. అక్కడ రీసెర్చ్ సెంటర్స్ కూడా ఉండటం యాదృచ్ఛికం అని మనవి చేస్తున్నాను. కొవ్వూరులో చూస్తే అరటి గాని, వెంకటరామన్నగూడెంలో సపోటా గాని, మామిడి గాని, ఆయిల్ సీడ్స్ మరియు స్పైసెస్‌కు సంబంధించి గాని రీసెర్చ్ స్టేషన్లు వుండటం వల్ల, అదేవిధంగా విజయవాడలో ఆయిల్‌సీడ్స్ కు సంబంధించి, పెదవేగిలో ఆయిల్‌పామ్‌కు సంబంధించి రీసెర్చ్ స్టేషన్స్ వుండటం ఈ విధమైన మౌళిక సదుపాయాలన్నీ కూడా దగ్గరగా వుండటం వల్ల రాబోయే రోజుల్లో ఈ విశ్వవిద్యాలయం ప్రపంచంలోనే వన్నె తెచ్చే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, తద్వారా రీసెర్చ్ గాని, ఇతర విభాగాలు గాని మరింత ద్విగుణీకృతమైన ఉత్సాహంతో ముందుకు వెళతాయనే భావనతో నేను ఈ బిల్లును మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ కనుమూరి బాపిరాజు (అసెంబ్లి): అధ్యక్షా, హార్టికల్చర్ యూనివర్సిటీని ప్రతిపాదించినందుకు అగ్రికల్చర్ మినిష్టరు గారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. స్థానికంగా వున్నటువంటి ఎం.ఎల్.ఏ. శ్రీ కొట్టు సత్యనారాయణ గారు, ఎం.పి. కావూరి సాంబశివ రావు గారు ఇచ్చిన ప్రోత్సాహంతో మన మినిష్టరు గారు ఎంతో చొరవ తీసుకుని, ముఖ్యమంత్రిగారి కన్‌సిడరేషన్‌తో ఈ గొప్ప యూనివర్సిటీని ఈవిధంగా మా ప్రాంతంలో స్థాపించడం చాలా సంతోషం. అయితే మన అగ్రికల్చర్ యూనివర్సిటీ గతంలో చాలా పేరెన్నికగన్నది. ఈ వెటరినరి గాని, ఫ్లోరీ కల్చర్ గాని, హార్టికల్చర్ గాని అన్నీ కూడా గతంలో ఇందులోనే వుండేవి. ఈ రాష్ట్రంలో చాలా గౌరవంగా పెట్టిన యూనివర్సిటీ ఇది. అయినప్పటికీ ప్రత్యేకంగా వెటరినరీ యూనివర్సిటీని అక్కడ పెట్టి, దానితోబాటు హార్టీ కల్చర్ యూనివర్సిటీని కూడా అక్కడ పెట్టారంటే ఎంతో సంతోషకరమైన విషయం. నాగేశ్వర్ గారు చెప్పినట్లుగా రీసెర్చ్ సదుపాయాలు పెంచుకోవాల్సి వుంది. గతంలో తాలుకా ఆఫీసులను మండల ఆఫీసుల కింద చేసి, అదే తాలుకా ఆఫీసులను మూడు మండలాల్లో డిస్ట్రిబ్యూట్ చేసినట్లుగా ఈ యూనివర్సిటీ నుంచి ఆ యూనివర్సిటీకి, ఆ యూనివర్సిటీ నుంచి ఈ యూనివర్సిటీకి ఇందులోని సిబ్బందినే డిస్ట్రిబ్యూట్ చేసే విధంగా కాకుండా మాకు ఈ యూనివర్సిటీ ఇచ్చినటువంటి ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకుని, ఇచ్చినటువంటి బడ్జెట్టుకు తగ్గట్టుగా రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లు చాలా పెంచాలి.

ఎందుకంటే గతంలో అగ్రికల్చర్ యూనివర్సిటీకి సంబంధించి పద్మరాజు గారు చెప్పినట్లుగా వెస్ట్ గోదావరి జిల్లాలోనే అనేక రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లు ఇంతకుముందే వున్నాయి. అదే సమయంలో అవి సరిపోవు. ఇవాళ మంత్రిగారు చెప్పారు, సుమారుగా 40 నుంచి 50 లక్షల ఎకరాల్లో ఈ హార్టికల్చర్ అభివృద్ధి చెందిందని చెప్పారు. అది కోటి ఎకరాలకు కూడా పెరిగే అవకాశం వుంది. కాబట్టి రీసెర్చ్ విషయంలో, సైంటిస్ట్‌ల విషయంలో, ఈ కాలేజ్ విషయంలో ఎక్కువ బడ్జెట్టును కేటాయించి దానికి తగిన సౌకర్యాలు కల్పించినపుడే యూనివర్సిటీ మనుగడ సాగుతుందని తెలియజేస్తూ, నేను ప్రత్యేకంగా ఆయనను అభినందిస్తూ ఈ కార్యక్రమాన్ని, ఈ సంవత్సరంలోనే ఆర్థిక మంత్రిగారి గొప్ప సహకారంతో అగ్రికల్చర్ మినిష్టరు గారు చేస్తారని ఆశిస్తూ ఈ బిల్లును బలపరుస్తున్నాను.

శ్రీ బి. చెంగల్రాయుడు(అసెంబ్లి) : అధ్యక్షా, హార్టికల్చర్ యూనివర్సిటీని తీసుకువచ్చినందుకు మంత్రివర్యులకు, ముఖ్యమంత్రి వర్యులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ కడప జిల్లాలోని అనంతరాజంపేటలో కూడా ఒక హార్టీ కల్చర్ డిగ్రీ కళాశాలను తీసుకువచ్చినందుకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలుపుతూ, దానికి సంబందించి రెండు సూచనలను మీ ముందు వుంచే ప్రయత్నం చేస్తాను. కోప్పడవద్దు. మా మినిష్టరు గారు, మా వూళ్లో కాలేజి పెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, Mango is the king of fruits. Everybody should admit it. But there is no kingdom to rule it. Papaya is the prince, Banana is the base for all nutritious food. కానీ ఎక్కడా కూడా ఇలాంటి ఎంకరేజ్‌మెంట్ జరుగలేదు. మన పద్మరాజు గారు, బాపిరాజు గారు చెప్పినట్లు అక్కడ కోకోనట్, కాషునట్ అక్కడ బాగా డెవలప్ అవుతున్నాయి, కాని డెవలప్‌మెంట్ లేకుండా పోయింది. ఇప్పుడు రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వంలో రఘువీరా రెడ్డి గారు ఒక హార్టికల్చర్ యూనివర్సిటీని తీసుకువచ్చారు. దీని వల్ల లాభాలను గురించి మంత్రి గారు చెప్పారు. ఇంకా రెండు మాటలను మీ ముందు వుంచే ప్రయత్నం చేస్తాను. దీంట్లో 11 వ పేజీలో Horticulture / Agriculture 4 persons nominated from amongst the progressive farmers of Horticulture / Agriculture అని అన్నారు. ఇందులో అగ్రికల్చర్ తీసివేస్తే బాగుంటుందని నేను కోరుతున్నాను. ఇంతకు ముందు మిత్రులు యాదవరెడ్డి గారు చెప్పారు Vice Chancellor must be from Agriculture or Horticulture. ఆ వైస్ చాన్సలర్ అనే అతను తప్పనిసరిగా హార్టికల్చర్‌లో ఎక్స్‌పర్ట్ అయివుండాలి.

(తెలుగుదేశం పార్టీ మరియు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులచే అంతరాయం )

అవును, మీ అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను, దిలీప్ కుమార్ అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. He must be eminent from the Horticulture field. అధ్యక్షా, మేము చదువుకునేటప్పుడు భోజనానికి, చదువుకు, ఆరోగ్యానికి, కొంచెం తక్కువగా ఖర్చు అయ్యేది, అప్పుడు చదువుకునేటప్పుడు బువ్వకి, కూరగాయలకి, పండ్లకు అయ్యే ఖర్చు కూడా తక్కువగా వుండేది. ఇప్పుడు పండ్లకు, కూరగాయలకు, బువ్వకు అయ్యే ఖర్చులో ఆహారానికి అయ్యే ఖర్చు తగ్గిపోయింది గాని, కూరగాయలకు, పండ్లకు అయ్యే ఖర్చు బాగా పెరిగింది. అదేవిధంగా ఈ హార్టీకల్చర్‌కు సంబందించి కూరగాయలను ఎక్కువగా పెంచుతున్నారు. ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ఆర్ఇజిపి కింద గుంటలు తవ్వేందుకు , మొక్కలు పెంచేందుకు , సెరికల్చర్ వీటన్నింటికి సంబందించి డ్రిప్ ఇరిగేషన్‌కు 100 శాతం సబ్సిడీ ఇవ్వడం వల్ల ఎక్కువ సంఖ్యలో పెరిగేదానికి అవకాశం వుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని మంత్రిగారికి ఒక సలహా ఇస్తున్నాను. ఫ్రూట్ ప్రాసెసింగ్ యూనిట్ల విషయంలో మనం చాలా విఫలం అయివున్నాము. మంత్రిగారు కూడా ఈ విషయాన్ని ఒప్పుకున్నారు. ఎందుకంటే ఫ్రూట్ నుంచి పల్స్ రావాలి,

పల్ప్ నుంచి కంటెంట్ రావాలి, కంటెంట్ నుంచి పౌడర్ రావాలి. ఈ నాలుగు ప్రాసెస్‌లు చేసేదానికి పెద్ద ఎక్విప్‌మెంట్ కావాల్సివున్నందున దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. ఈ ప్యాకింగ్ యూనిట్స్‌లో టిన్నులు గాని, మనం పంపించేందుకు వాడే డబ్బాలు కూడా 10 కిలోల పండు పంపించడానికి రు. 30 ఖర్చు అయితే, 5 కిలోల పండు పంపించడానికి రు. 40 అవుతుంది. ఆ ప్యాకేజి ఇండస్ట్రీలను కూడా దీనిలో కలిపేదానికి ట్రైనింగ్ ఇవ్వడానికి కూడా ఒక క్లాజు పెట్టాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను. ప్రతి పంటకు సంబంధించి ఈ నర్సరీ అనేది వుంది. బత్తాయి పండ్ల గురించి మంత్రిగారు చెప్పారు. బత్తాయి నర్సరీలకు సంబంధించి కోడూరు సెంటరు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, భారతదేశంలో ఎక్కడ బత్తాయి నాటినా కూడా కోడూరు నర్సరీ నుంచే మొక్కలను తీసుకువస్తారు. దాంట్లో కంట్రోలు లేకుండా పోతున్నది. దాని వల్ల మంచి మంచి మొక్కలను ముందే ఇచ్చేస్తున్నారు, ఈ మిగిలినవాటన్నింటిని, పనికిరానివాటన్నింటిని కూడా గవర్నమెంటు స్కీములకు సప్లై చేస్తున్నారు. ఈ విషయం మీద ఒక అధికారి ద్వారా సమగ్రంగా దర్యాప్తు జరిపించి ఇంత పొడవు, ఈ విధంగా వుండాలని అలాంటి మొక్కలనే రైతులకు సప్లై చేయాలని దాని మీద నియంత్రణ వుండాలని కోరుతున్నాను. ఆఖరిసారిగా రెండు ముక్కల్ని చెప్పనీయండి. అది నాకు సంబంధించిన విషయం.

(ఆఖరిసారి అంటే వేరే అర్థం వస్తుంది, అఖరి మాట అని చెప్పండి అంటూ సభలో నవ్వులు )

అవును, అఖరిమాట. అధ్యక్షా, ఇక్కడ జరుగుతున్నదేమంటే పండ్లు కటింగ్ సీజన్‌లో చాలా డ్యామేజ్ అవుతున్నాయి. 35 శాతం వివిధ ప్రాంతాల్లో పండ్లు దెబ్బతింటున్నాయని మంత్రిగారు చెప్పారు. దానికి కారణమేమిటి? అక్కడ రైతుకు సమగ్రమైనటువంటి ఆలోచన వారికి కల్పించలేకపోయాము, సమగ్రమైనటువంటి సమాచారం వారికి ఇవ్వలేనందువల్లే ఇలాంటివి జరుగుతున్నాయి అని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. తరువాత ఈ కూరగాయలు గాని, పండ్లు గాని, ఇంకా పూల విషయంలో మీకు తెలియంది ఏమీ లేదు, ఏ మాత్రం అజాగ్రత్తతో వున్నా కూడా కోసిన 12 గంటల్లోపే ఈ పూలన్నీ చెడిపోతున్నాయి. దీనికి కూడా సమగ్రమైనటువంటి సమాచారాన్ని రైతాంగానికి ఇప్పించే బాధ్యత కూడా ఈ యూనివర్సిటీ తీసుకోవాలని కోరుకుంటూ, చిట్టచివరిసారిగా ఒక్క విషయం చెబుతాను. రు. 13.5 కోట్లు ముందు రిలీజ్ చేశారు. అందులో నేను సేకరించిన సమాచారం ప్రకారం రు. 7 కోట్లు జీతభత్యాలకు సరిపోతుంది, రు. 5 కోట్లు ఇన్‌పుట్స్‌కు సరిపోతుంది, బిల్డింగ్ కట్టుకోవడానికి ఒక్క రూపాయి కూడా లేదు. కాబట్టి రు. 100 కోట్లు వెనువెంటనే రిలీజ్ చేసి రు. 40 కోట్లు వెంకటరామనాథపురానికి ఎందుకంటే అది జిల్లా హెడ్‌క్వార్టర్సు కాదు, మండల హెడ్ క్వార్టర్సు కాదు, చిన్న గ్రామంలో పెట్టారు కాబట్టి రు. 40 కోట్లు ఇచ్చి, మిగిలిన 3 కాలేజీలకు ఒక్కొక్కదానికి రు. 20 కోట్ల చొప్పున కేటాయించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌చేసే ప్రయత్నం చేయాలని మీ ద్వారా నేను కోరుతున్నాను.

సా. 6.30

శ్రీ కే.ఆర్. అమోస్(అసెంబ్లి): బిల్లును సమర్థిస్తూ రెండు, మూడు పాయింట్స్ ఉన్నాయి అధ్యక్షా. తెలంగాణా జిల్లాలలో మహబూబ్‌నగర్‌ను కవర్ చేస్తూ కాలేజీ పెడతామని అన్నారు. నార్త్ తెలంగాణా జిల్లాలలో అన్ని ప్రాంతాలలో హార్టీకల్చర్ ఉన్నది కాబట్టి కాలేజీలు పెట్టడమే కాకుండా ప్రతి జిల్లాకు ఒక్కొక్క రీసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తే భావ్యంగా వుంటుంది. దీనిలో మెడిసిన్ ప్లాంటేషన్‌ను కవర్ చేయడం కూడా ఈ హార్టీకల్చర్ యూనివర్సిటి క్రిందకు వస్తుంది. ఈ మెడిసిన్ ప్లాంటేషన్‌కు సంబంధించినవి చాలా మటుకు ఆయుర్వేద మెడిసిన్స్‌లో చాలా అవసరం పడుతుంది కాబట్టి, మెడిసిన్ ప్లాంటేషన్ రీసెర్చ్ సెంటర్ ను

particular గా ట్రైబల్ ఏరియాలో ఎక్కడెక్కడ పర్వత ప్రాంతాలు వున్నాయో అక్కడ ఏర్పాటు చేస్తే అక్కడి ప్రజలకు సరియైన విధంగా పనికి వస్తుందని నా అభిప్రాయం.

శ్రీ కె. లక్ష్మీదుర్గేష్ ప్రసాద్: అధ్యక్షా, వ్యవసాయానికి సహాయం అందించడంలో గాని, రైతన్నల సమస్యలను పరిష్కరించడంలో గాని అనితర సాధ్యమైనటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి కీర్తి కిరీటంలో మరో మణిపూస ఈ హార్టీకల్చర్ యూనివర్సిటీ అని నేను మనస్ఫూర్తిగా నమ్ముతూ, ఈ యూనివర్సిటి రావడానికి మంత్రివర్యులు రఘువీరారెడ్డి గారి కృషి కి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, ఈ బిల్లుకు ఆమోదం తెలుపుతూ, రెండు విషయాలు మనవి చేయదలచుకున్నాను. ఈ హార్టీకల్చర్ యూనివర్సిటీకి ఆ ప్లేస్‌ను ఎందుకు ఎంచుకున్నారనే విషయంలో వివిధ రకాలైన కారణాలను అందరూ చెప్పడం జరిగింది. మంత్రివర్యులు చెప్పినట్లుగా ఎక్స్‌పోర్టు విషయంలో 1.5 శాతానికన్నా ఎక్కువ లేదనే వాస్తవం మనకు తెలుస్తుంది. 1982 లో కేవలం 3.72 లక్షల ఎకరాలలో హార్టీకల్చర్‌కు సంబంధించిన పంటలు పండిస్తే ఈ రోజు అంటే 2006-06 సంవత్సరం వచ్చేటప్పటికి దాదాపు 16.5 లక్షల ఎకరాలలో పండిస్తున్నారు. కాబట్టి ఎక్స్‌పోర్టు విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. రెండవది ఈ హార్టీకల్చర్ యూనివర్సిటీలో చదువుకుంటున్న విద్యార్థులకు సరైన ఎంప్లాయిమెంట్ జనరేషన్ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆ దిశలో కూడా ప్రయాణం చేయాలని నేను మనవి చేసుకొంటూ, ముఖ్యంగా బడ్జెట్ కేటాయింపులు వచ్చేటప్పటికి ప్రస్తుతం యన్.జి. రంగా విశ్వవిద్యాలయం బడ్జెట్ నుండే కేటాయింపులు చేస్తున్నారని తెలిసింది. వచ్చే బడ్జెట్‌కైనా సరే ఇది పూర్తి స్థాయిలో ఫరిడవిల్లేలాగా ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయింపులు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. సీతారాములు : హార్టీకల్చర్ యూనివర్సిటీకి సంబంధించిన బిల్లు చాలా అభినందనీయం. ఈ బిల్లును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా దానికి కావలసిన వసతులు, వనరులు అన్నీ సమకూర్చి పండ్ల తోటల పెంపకందార్లుకు తగిన న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. దీని ఉద్దేశాలు, కారణాల గురించి చాలా వివరంగా చెప్పారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో సుమారు రెండున్నర లక్షల ఎకరాలలో బత్తాయి తోటలు ఉన్నాయి. ఈ బత్తాయికి ఏ విధమైన మార్కెటింగ్ సౌకర్యం లేదు. కోల్డు స్టోరేజ్ ప్లాంట్ పెడతామన్నారు, కాని ఇంతవరకు దానిని ఏర్పాటు చేయలేదు. అదే విధంగా నార్కెట్‌పల్లి పరిసర ప్రాంతాలలో పండ్ల రసాలకు సంబంధించిన ఫ్యాక్టరీ పెడతామన్నారు, కాని అది కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. ప్రతి సంవత్సరం పంట వచ్చినప్పుడు రైతులు రోడ్ల మీద పోసే పరిస్థితి వస్తోంది. నాలుగు వేల రూపాయలకు టన్ను అమ్మే పరిస్థితి ఉంది. ఏదైనా ఎక్స్‌పోర్ట్ చేసే పద్ధతి అనుసరిస్తే మంచిది. విశ్వవిద్యాలయం పెట్టి పండ్ల తోటల పెంపకాన్ని ఎంకరేజ్ చేయడం బాగుంది కాని ఇప్పుడు జరుగుతున్నవంటి తాత్కాలికంగా జరుగుతున్న ఏర్పాట్లు వల్ల బత్తాయి ఇతరత్రా పండ్ల తోటల వారికి తగిన న్యాయం జరగడం లేదు. అదే విధంగా హార్టీకల్చర్‌కు సంబంధించిన ఉద్యోగులు రైతులకు కావలసిన సలహాలు, సూచనలు ఏ విధంగా ఇస్తున్నారనే దానిని పరిశీలించవ లసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. పండ్ల రైతులు ప్రైవేట్ సలహాదారులను పెట్టుకొని వారికి సంవత్సరానికి ఇంత ఎమౌంట్ అని ఇచ్చి వారి సలహాలను పాటిస్తున్నారు. హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్ తగిన చర్యలు తీసుకొన్నట్లైతే రైతాంగానికి ఈ రోజు ఇబ్బందులు వచ్చేవి కావు. క్రొత్త పద్ధతులను అన్వేషించడం ఒక భాగం, ఉన్న వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవడానికి తగిన చర్యలు తీసుకోవడం రెండవ భాగం. ఈ చర్యలు తీసుకోకుండా, క్రొత్త పద్ధతుల గురించి ఆలోచించడం సరికాదు. క్రొత్త పద్ధతులను గురించి కూడా ఆలోచించవలసిందే. ఉన్న

యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలి. అదే విధంగా బత్తాయి, నిమ్మ మొదలైన పండ్ల తోటల పెంపకం విషయంలో తగిన సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. నల్గొండ జిల్లా చలకుర్తి నియోజకవర్గంలో విత్తనాభివృద్ధి సంస్థనైతే ఏర్పాటు చేశారు కాని, అది పని ప్రారంభించడానికి కావలసిన చర్యలు ఇంతవరకు తీసుకోలేదు. ఇది నల్గొండ జిల్లాలో చాలా ముఖ్యమైంది. ఈ విషయంలో మంత్రి గారు తగిన చొరవ చూపించి తగిన న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి.మోహన్‌రెడ్డి : అధ్యక్షా, బిల్లును సమర్ధిస్తూ, బిల్లును ప్రవేశపెట్టిన మంత్రివర్యులు రఘువీరా రెడ్డి గారిని అభినందిస్తున్నాను. ముఖ్యంగా తెలంగాణా జిల్లాలన్నిటిని కవర్ చేస్తూ ఈ యూనివర్సిటీ పరిధిని పెంచాలని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. మరియు బోర్డు ఆఫ్ డైరక్టర్స్‌లో ఫార్మర్స్‌ను కూడా తీసుకుంటామని అన్నారు. డబ్బున్న వారిని పెడితే అది **misuse** అవుతుంది, కాబట్టి మొదటి సారైనా నిజమైన రైతులను డైరక్టర్స్‌గా తీసుకొంటే మంచి ఫలితాలు వస్తాయనీ, ఆ విధంగా చేయాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : రాష్ట్రంలో ఉద్యానవన శాస్త్రాన్ని అభివృద్ధి పరచాలనే తలంపుతో రాష్ట్రంలో ఉద్యానవన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సమయోచితమైన నిర్ణయం. ఈ బిల్లును మా పక్షాన ఆమోదిస్తూ, రెండు అంశాలను కోరుతున్నాను. శ్రీ రఘువీరా రెడ్డి గారు మూడు కళాశాలలను ఏర్పాటు చేయడానికి అనుమతి మంజూరు చేశారు. దానిలో ఒకటి నా నియోజక వర్గం మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేయడం, ఎంతో సమయోచితమైన నిర్ణయం. రెండవది హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో అన్నాను. ఈ రెండు జిల్లాలలో రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలలో పూల తోటలు ఎక్కువగా వున్నాయి, మరియు కూరగాయలు ఎక్కువగా పండిస్తారు. అదే విధంగా మెట్టప్రాంతమైన పరిగి ప్రాంతంలో బత్తాయి తోటలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి బత్తాయి తోటలు పెంచుతున్న వారికి ఎటువంటి రాయితీలు ఇస్తున్నారో ఈ పూల తోటలు, కూరగాయలు పండించే వారికి కూడా ఇవ్వాలని కోరుతూ, కూరగాయలు పండిచే వారికి సరైన గిడ్డంగుల ఏర్పాటు చేయడానికి, ఆ విధమైన సహకారం అందించాలని కోరుతున్నాను. మరొక అంశం తెలంగాణా ప్రాంతంలో ఉండే వారందరికి ఒక అనుమానం వస్తుంది. రాజేంద్రనగర్, హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఉన్నది కాబట్టి రాజేంద్రనగర్‌లో వున్న కళాశాలను తీసుకువెళ్ళి మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు ఒక అపప్రద వస్తుంది. కాబట్టి పాలమూరు ప్రాంతానికి ప్రత్యేకంగా ఒక కళాశాల ఉండాలని, మరియు తెలంగాణా ప్రాంతానికి మరొక కళాశాలను ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది తప్ప ఆ విధమైన ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉండకూడదని కోరుతూ, హార్టీకల్చర్ విశ్వవిద్యాలయం మంచి ప్రతిపాదన అని, దీనిని మా పక్షాన ఆమోదిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుబ్బారెడ్డి : అధ్యక్షా, అందరు దీనిని అభినందిస్తున్నారు కాబట్టి, ఆమోదించాలని రెడీగా పెట్టారు. దీనిని ఆమోదించడానికి అభ్యంతరం లేదు కాని నాకు ఒక అనుమానం ఉంది. దాని గురించి మీరేమి కోప్పడవద్దు. ఈ బిల్లు తర్వాత నాలుగు లఘు చర్చలుంటాయని అన్నారు. అందులో ముఖ్యంగా ఎడ్యుకేషన్ కు సంబంధించినది ఉంది. పార్లమెంటరీ సాంప్రదాయాల ప్రకారం బిల్లులను ఆమోదించుకోవడానికి సాయంత్రం పూట సెషన్స్ పెట్టుకుంటారు. అవి ఉంటాయా? ఉండవా? బిల్లును ఆమోదిస్తున్నాం సార్.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులందరికి నేను ధన్యవాదాలు తెలుపుకొంటూ, బిల్లును అందరూ ముక్త కంఠంతో ఆమోదం తెలుపుతూ, బలపరిచినందులకు వారందరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. వారు కొన్ని సూచనలు, సలహాలు కూడా ఇచ్చారు. అందులో ఒకటి, వైస్ ఛాన్సలర్‌గా హార్టీకల్చర్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వారినే తీసుకోవాలన్నారు. వీలైనంత వరకు చేస్తాం. మొదటిసారిగా వెటర్నరీ యూనివర్సిటీ పెట్టినప్పుడు కూడా ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను పెట్టి ప్రారంభం చేశాం.
సా. 6.40

ఎందుకంటే ఒక క్రొత్త యూనివర్సిటీ క్రొత్త మంచి సిస్టమ్ ఎస్టాబ్లిష్ చేయడానికి, కొంచెం మంచి అడ్మినిస్ట్రేటివ్ కెపాసిటీ వుండాలి కాబట్టి, వీలున్నంతవరకు I assure the Hon'ble members హార్టికల్చర్ వాళ్లను పెట్టడానికి ప్రయత్నం చేస్తాం. అదేవిధంగా, బోర్డు మెంబర్స్ కూడా గౌరవ సభ్యులు సజెస్ట్ చేస్తున్నారు, ఈ హార్టికల్చర్ బ్యాగ్రౌండ్ ఉన్న వాళ్లనే వేయాలంటున్నారు. తప్పకుండా అలాంటి వాళ్లను వేస్తాం. నూటికి నూరుపాళ్లు ప్రాక్టీసింగ్ ఫార్మర్స్‌ని హార్టికల్చర్ ఫార్మర్స్‌ని దానిలో బోర్డు మెంబర్సుగా వేయడం జరుగుతుంది. తరువాత ఈ కాలేజిల సంఖ్యను పెంచాలని అంటున్నారు, ఇప్పుడు ప్రారంభిస్తున్నాం. Yes we have started క్రొత్తగా 3 కాలేజీస్ చేస్తున్నాం, అదేవిధంగా రాజేందర్‌నగర్‌లో ఉన్నటువంటిది ఏదో మహబూబ్ నగర్ తీసుకు వెళతాము అని, రాజేందర్ నగర్‌లో ఉన్న దానిని కూడా కాలేజి స్థాయికి తీసుకు వెళ్లవలసిన అవసరం తప్పకుండా దానిని కూడా రాబోయే రోజుల్లో కాలేజిగా చేసి, నాలుగు కాలేజస్ కంటిన్యూ అవుతాయని, అవసరాన్ని బట్టి ఫ్యూచర్‌లో ఇంకా చాలా రిప్రజంటేషన్స్ వచ్చాయి, క్రొత్త కాలేజస్ కావాలని, తప్పకుండా ఇస్తాం we will do that అదే విధంగా గౌరవ సభ్యులు చెప్పినారు. ఇది యూనివర్సిటీ అనేటువంటిది 3 ప్రధానమైన అంశాలు ఒకటి Education, Research, Extension ఈ 3 సమానమైన పాళ్లతో మేము ఇక్కడ కార్యక్రమాలు చేపడతాము. స్టాఫ్ గురించి చెప్పినారు నిజమే మీరు చెప్పినట్లు 82 మంది ఉన్నారు, యాక్చువల్‌గా రాబోయే నాలుగు, 5 సంవత్సరాలలో 500 మంది వరకు అవసరం వున్నారు. దానికి ఎప్పుడెప్పుడు అవసరమే for your information. పోయిన 10 సంవత్సరాలలో గత ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వంలో అగ్రికల్చర్ యూనివ ర్సిటీలో ఒక్క వేకెన్సీ కూడా ఫిలప్ చేయలేదు. డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత నాలుగు వందల ఖాళీ పోస్టులను ఫిలప్ చేయడం జరిగింది. Agriculture atmost important. ఇదివరకే 13 వందల మంది Agriculture Officer, Extension Officer, Agriculture Officer కాని ఫిలప్ చేసాము. నాలుగు రోజుల క్రితం గౌరవ ముఖ్యమంత్రిగారు మరో ఫైల్ క్లియర్ చేశారు. 1071 మంది క్రొత్త Agriculture Extension Officers ను మళ్లీ ఇప్పుడు నియమించబోతున్నాం. Extension అనేటి వంటివి, Research అనేటి వంటివి చాలా ముఖ్యమైతే సీట్ల గురించి గౌరవ సభ్యులు చెప్పారు. చాలా డిమాండు వుంది. రెండు వేల ర్యాంకు వరకు మెడిసిన్‌కు పోతే,2 వేల నుంచి 3 వేల వరకు వెటర్నరీ, 3 వేల నుంచి 4 వేల వరకు ర్యాంకు ఉన్నవారు హార్టికల్చర్ చూస్ చేసుకుంటున్నారు. చాలా డిమాండ్ వుంది. ఇక్కడ మన రికమండేషన్స్ ఏమి జరగవు అధ్యక్షా, ఎందుకంటే ఎం.సెట్ నుండి వస్తారు గనుక tremondous demands for the seats, ఈ రోజు దాదాపు హార్టీకల్చర్‌లో 268 సీట్లు చేశాం. ఈ రోజు హార్టికల్చర్‌లో ఖాళీ వుండి, హార్టికల్చర్‌లో ఉద్యోగాలు ఇస్తామంటే ఉండడంలేదు, నెల రెండు నెలలలో వెళ్లిపోతున్నారు. బయట వచ్చేసి, నెలకు 20 నుండి 30 వేలు జీతాలు వస్తున్నాయి. నిరుద్యోగ సమస్య అనేది లేదు. చాలా అవకాశాలు ఉన్నాయి. దీనిలో ఎంతమంది చదివినా ఉద్యోగావకాశాల గురించి ఇబ్బంది లేదు. రిసర్చ్ సెంటర్స్ కూడా దీనికి అనుబంధంగా వుండాలని అన్నారు. ఇప్పుడు ప్రస్తుతం ఉన్నటువంటి రిసర్చ్ స్టేషన్‌లో ఈ హార్టికల్చర్ యాక్టివిటీస్‌కి అనుబంధంగా

ఉన్నటువంటివి అన్నీ ప్రాంతాలలో కలిపి 20 రిసర్చ్ స్టేషన్స్‌లు ఈ హార్టీకల్చర్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకొని దాన్ని వ్యాప్తి చేశాము. గౌరవ సభ్యులు చెప్పినట్లు రిమోట్ ఏరియాలలో, ట్రైబర్ ఏరియాస్‌లో, అక్కడి పరిస్థితులను బట్టి, మెట్ట ప్రాంతాలలో వీలైనన్ని అన్ని ప్రాంతాలలో చేయడం జరుగుతుంది. పాల్‌టెక్నిక్స్ కూడా ఇది ఒక పెద్ద కాన్‌సెప్ట్. భారత దేశంలో పాల్‌టెక్నిక్ కళాశాలలు ఎక్కడా లేవు, మన రాష్ట్రంలోనే ఉన్నాయి. ప్రతి జిల్లాలోను ఒక పాల్‌టెక్నిక్ కళాశాల అగ్రికల్చర్ గాని, హార్టికల్చ ర్ గాని వెటర్నరీ గాని ప్రతి జిల్లాలో ఒక పాల్‌టెక్నిక్ తీసుకొని రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికీ దాదాపు 18 జిల్లాలలో ఈ 2, 3 సంవత్సరాలలో ఏర్పాటు చేస్తాము. మిగిలిన జిల్లాలలో కూడా మేము పాల్‌టెక్నిక్ కళాశాలలు అన్నీ జిల్లాలలో పెట్టడానికి ప్రధాన్యం ఇస్తున్నాం. దానికి కూడా, విపరీతమైన డిమాండ్ వుంది. పాల్‌టెక్నిక్ 10వ తరగతి పాసైన వాడు 2 సంవత్సరాలు పాల్‌టెక్నిక్ పూర్తి అయితే, 10, 15 వేల రూపాయల జీతాలు ఇస్తున్నారు. భారత దేశంలో ఎక్కడా లేదు కాబట్టి చాలా డిమాండ్ వుంది గను అన్నీ చోట్లకు వెళుతున్నారు. ఈ పాల్‌టెక్నిక్ కళాశాలలు మన యూనివర్సిటీలోనే కాకుండా ప్రైవేటు రంగంలో కూడా ఎవరైనా ప్రారంభించడానికి తయారుగా వుంటే ముందుకు వస్తే expression of interest కూడా యూనివర్సిటీ ద్వారా పెంచినాము. దానిని స్క్రీన్ చేసి వాళ్లను ప్రోత్సహించడం జరుగుతుంది. ఫెసిలిటీస్ గురించి గౌరవ సభ్యులు అడినారు. దానికి ల్యాండు, దానికి సంబంధించి. వెంకటరమణ గూడెంలో 264 ఎకరాలు ల్యాండ్ వుంది యూనివర్సిటీలో, మోజర్లలో 172 ఎకరాలు, అనంతరాజ్ పేటలో 110 ఎకరాలు వుంది. ఇంతే కాకుండా దీని ప్రక్కనే ఫారెస్ట్ ల్యాండ్స్ ఉన్నాయి. మేము కరస్పోడెంన్స్ చేస్తున్నాం, దానిని కూడా ఈ రిసర్చ్ దీనికి ఎక్కువగా ఉపయోగించడానికి మేము ప్రయత్నం చేస్తున్నాం. గౌరవ సభ్యులు మరో మంచి సూచన చేసారు, లింగేజి స్పెషలైజేషన్ చేస్తూనే ఈ మెనేజ్‌మెంట్‌తో మిగిలిన వారితో లింకేజి చేయాలనేటువంటిది. నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు, పోయిన రెండు సంవత్సరాలలోనే, ఇప్పుడైతే, అమెరికా అధ్యక్షులు జార్జి డబ్లు బుష్ గారు మన యూనివర్సిటీని సందర్శించిన తరువాత అనేకమైనటువంటి దేశాలు మనతో టై-అప్ చేసుకుంటున్నారు. ఇప్పటికే, 10 విదేశాలలో ఉన్నటువంటి ప్రముఖమైన యూనివర్సిటీలు మనతో టై-అప్ చేసుకున్నారు. అంతేకాకుండా, మన అగ్రికల్చర్ యూనివర్సిటీలో మెనేజ్‌మెంట్ కోర్సు కూడా, దేశం అంతటిలో కిలిసి ఒకటి రెండు యూనివర్సిటీలలో కూడా లేదు. అగ్రికల్చర్ యూనివర్సిటీలో మెనేజ్‌మెంట్ కోర్సు కూడా ఇంట్రడ్యూస్ చేశాం చాలా పెద్ద డిమాండ్ వుంది. అదే కోర్సుని ఈ మెనేజ్‌మెంట్ కోర్సునే కాకుండా ఇంకా ఏవైతే మనకు ఉపయోగపడతాయో, వాటన్నింటిని కూడా హార్టికల్చర్ యూనివర్సిటిలో తప్పకుండా తీసుకు వస్తామనే విషయాన్ని పెద్దలకు మనవిచేస్తున్నాను. ఫ్లోర్‌కల్చర్‌ని కూడా ఇక్కడ ప్రోత్సహించాలని ప్రత్యేకించి రంగారెడ్డి అంటున్నారు. చాలా అవసరం వుందని మేము కూడా భావిస్తున్నాము. ఈ ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్టు వచ్చిన తరువాత ఎక్సపోర్ట్సు విపరీతంగా పెరుగుతాయని మేము కూడా భావిస్తున్నాం. ఇక్కడ గ్రీన్ హౌస్ కాని వీటన్నింటిని కూడా ప్రోత్సహిస్తున్నాం. ఇంకా ఎక్కువ స్ట్రెంతెన్ చేస్తున్నాం. మెడిసిన్ ప్లాంటేషన్ కూడా తప్పకుండా ప్రోత్సహిస్తాం. తరువాత ఈ సంవత్సరమే ఇవి స్టార్ట్ కావాలని గౌరవ సభ్యులు చెప్పినారు. ఇప్పటికే కాలేజస్ ప్రారంభం అయినాయి. నాలుగు కళాశాలలో కూడా 268 సీట్స్ ఇచ్చినాము, ఇప్పటికే ప్రారంభం అయినాయి. అదేవిధంగా, యూనివర్సిటీలో కూడా రిసర్చ్ కూడా ప్రారంభం అయ్యింది. ఇంకా ఫుల్ ప్లెడ్జ్‌గా మరో నెల రోజులలోపు గా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, బోర్డు ఇది అంతా కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. దానికి కావలసిన నిధులు ఏ ఇబ్బంది లేకుండా ఇప్పటికే అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి వీళ్లకు రావలసిన షేర్ ఇప్పిస్తునే, మన ప్రభుత్వం నుంచి కూడా దానికి కావలసిన డబ్బులు ఇవ్వడం ఇరుగుతుంది. తోటల పెంపకం గురించి చెప్పినారు. నేను మీకు చెప్పవలసిన అవసరంలేదు, ఒక్క లక్ష ఎకరాలు ఈ యొక్క సంవత్సరంలోనే hundred percent subsidy తో సన్నకారు, చిన్నకారు రైతులు లక్ష ఎకరాలు ఇప్పుడు

తోటలు పెంచుతు ఉన్నారు. ఇంకా చాలా పెద్దఎత్తున తీసుకువెళ్లతాము, 70 శాతం సబ్సిడీతో స్ప్రింక్లర్ ఇరిగేషన్ ఇస్తున్న విషయం మీకు తెలుసు. గౌరవ సభ్యులు చెప్పినారు, ఈ నర్సరీలలో చాలా మోసాలు జరుగుతున్నాయని అది వాస్తం. సీడ్ క్రింద ఏదైనా నియంత్రణ చేసేటువంటి రకరకాలైన చట్టాలు, వాటిలో కొన్ని లొసుగులు ఉన్నా, కనీసం కొన్ని చట్టాలైనా ఉన్నాయి. ఈ నర్సరీలలో ఏదైతే మిగిలినటువంటి ఫీల్డ్ క్రాప్స్‌లో 3 నెలలు, 4 నెలలకు తెలిసిపోతుంది. మోసమా, కరెక్టా అని, కాని పండ్లతోటలలో 4 నుండి 5 సంవత్సరాల తరువాతగాని రైతులకు తెలిసే పరిస్థితి లేదు. నిజమే, అందువల్ల, నేను అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినాను, వాళ్లు కూడా స్టడీ చేస్తున్నారు. నర్సరీలకు సంబంధించి ఒక ప్రత్యేకమైన చ ట్టాన్ని కూడా తీసుకువచ్చి, రైతాంగాన్ని రక్షించాల్సిన అవసరం వుందని ప్రభుత్వం భావిస్తుంది. అది వీలైనంత త్వరలోనే మళ్లీ మీ ముందుకు వస్తాం. రైతాంగాన్ని రక్షించడానికి ఒక ప్రత్యేకమైన చట్టం మీ ముందుకు తెస్తామని మనవిచేస్తున్నాను. అదేవిధంగా, ఈ ఆగ్రో ప్రొసెసింగ్ కాని లేకపోతే ఈ ప్యాకేజింగ్ దీనికి సంబంధించి 25 శాతం సబ్సిడీతో మేముఇస్తాం మీరు పెట్టండంటే అంటే కూడా ఎవరూ ముందుకు రావండం లేదు. నిజంగా ఇది ఏవిదంగా చెప్పాలి, కాని గత సంవత్సరం మేము ఖర్చు పెట్టాల్సిన డబ్బు నేషనల్ హార్టికల్చర్ మిషన్ క్రింద భారత ప్రభుత్వం కోట్లరూపాయలు ఇస్తే, ఈ రోజు ఈ ప్రొసెసింగ్‌కి ఎవరూ ముందుకు రావడం లేదు. 25 శాతం సబ్సిడీ ఇస్తామన్నా కూడా అంతా వింతగా వుంది, దీనిని ఇంకా స్ట్రెంతెన్ చేయాలి కాబట్టి ఈ ఇండస్ట్రీ, ఈ ఫుడ్ ప్రొసెసింగ్ ఇండస్ట్రీ ఆగ్రో ప్రొడక్షన్‌కి ఒక ఫోకస్ ఇవ్వాలి. ఇది కేవలం మన భారత ప్రభుత్వంలోని ఒక సపరేట్ మినిస్ట్రీ కూడా వుంది. ఇప్పుడు మనకు ఇండస్ట్రీ డిపార్టుమెంట్ ఉన్నది. ఈ ఆగ్రో ప్రొసెసింగ్ అనేటువంటి ఇండస్ట్రీ అనేది ఒక మర్రిచెట్టు క్రింద ఇది చాలా చిన్నగా ఎదిగేదాని అవకాశం లేదు కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రిగారు క్యాబినేట్ మీటింగ్‌లో కూడా సుధీర్ఘరగా చర్చ జరిగింది. దీనికి ప్రత్యేకంగా ఒక ఫుడ్ ప్రొసెసింగ్, ఆగ్రో ప్రొసెసింగ్ మినిస్ట్రీని ప్రత్యేకంగా తీసుకొని రావాలి. ఒక డిపార్టుమెంట్‌ని ప్రత్యేకంగా తీసుకొని రావాలని తద్వారానే న్యాయం జరుగుతుందని భావిస్తున్నాము. ఏ రాష్ట్రంలో కూడా ఆ విధంగా ఆగ్రో ప్రొసెసింగ్ డిపార్టుమెంట్ అనేది ప్రత్యేకంగా లేదు. ఆ మినిస్ట్రీని త్వరలో తీసుకొని రావాలని నాకు తెలిసినంత వరకు to the best of my knowledge may be ఒక నెల రోజులు లోపల ఒక ప్రత్యేకమైన మినిస్ట్రీని ఈ రాష్ట్రంలో రాబోతుందన్న సంతోషకరమైన విషయాన్ని గౌరవ సభ్యులకు మనవిచేస్తు మీరు ఇచ్చిన అన్ని సూచనలను కూడా చాలా మంచి సూచనలు ఇచ్చినారు, వాటినన్నిటిని కూడా తప్పకుండా అమలు చేయడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తాం, దీనిని మీరందరు కూడా ఆమోదించాలని మరోసారి కోరుతున్నాను.

సా.6.50

మీరు చాలా మంచి సూచనలు ఇచ్చారు, వాటి అన్నీటిని కూడా తప్పకుండా మేము అమలుపర్చడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తామని ఈ బిల్లును మీరందరు కూడా ఆమోదించాలని మనవిచేస్తున్నాను.

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Horticultural University Bill, 2007 (as passed by the A.P. Legislative Assembly)be taken into consideration.:

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2,3,1 ENACTING FORMULA AND LONG TITLE

That Clauses 2,3,1 Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and Clauses 2,3,1 Enacting Formula and Long Title were added to the Bill.

SRI N. RAGHUVEERA REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Horticultural University Bill, 2007 (as passed by the Legislative Assembly) be passed"

MR. CHAIRMAN: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Horticultural University Bill, 2007 (as passed by the Legislative Assembly) be passed"

(Pause)

The motion was adopted and the bill was passed.

## లఘుచర్చ ( కొనసాగింపు)

### జలయజ్ఞం – ఆయకట్టు అభివృద్ధి గురించి

శ్రీ జి.హరిబాబునాయుడు(శ్రీకాకుళం): అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టినటువంటి జలయజ్ఞం కార్యక్రమం బంగాళాఖాతంలోకి వృధాగాపోతున్నటువంటి వరద నీటిని 65 భారీ మధ్యతరహా ప్రాజెక్టుల ద్వారా లక్ష కోట్ల రూపాయలతో కోటి ఎకరాలకు సాగునీరు అందించడం డా.వై. ఎస్.రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం అత్యంత సాహసవంతంగా తలపెట్టిన ఈ కార్యక్రమం చారిత్రాత్మకమైన కార్యక్రమంగా ఈ రాష్ట్ర చరిత్రలో నిల్చిపోతుంది. ఈ కార్యక్రమం వలన కరువు పీడిత ప్రాంతాలైన మా ఉత్తరాంధ్ర జిల్లాలలో శ్రీకాకుళం, విజయనగరం, బీడుబారిన భూముల్లో సస్యశ్యామలం కావించడానికి వివిధ ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించడం జరిగింది. ఇందులో ప్రధానమైన వంశధార రెండవ దశ నిర్మాణం వెయ్యి కోట్ల రూపాయలతో లక్షా 25 వేల ఎకరాలకు కొత్తగా సాగు నీటిని అందించడానికి తలపెట్టిన కార్యక్రమం . ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఇప్పటికే ప్రారంభించడం ఇందులో కుడి కాలువ ద్వారా ఇటీవలనే ముఖ్యమంత్రిగారు, భారీ నీటిపారుదల శాఖ మంత్రిగారు విచ్చేసి వయోడెక్కిని ప్రారంభించి కుడి కాలువ ద్వారా జిల్లా ప్రజలకు సాగునీటిని విడుదల చేయడం తొలిదశలో జరిగింది. ఈ కార్యక్రమంవలన సుమారుగా మా జిల్లాలోనే ఇటు వంశధార, అటు తోటపల్లి బ్యారేజిల నిర్మాణం అలాగే జంధ్యావతి రబ్బరు డ్యామ్ నిర్మాణం పూర్తి చేసుకొని సాగునీటిని విడుదల చేసే కార్యక్రమం మహేంద్రతనయ నది మీద రాబోయే రోజుల్లో అక్షా రిజర్వాయర్ నిర్మాణం కూడా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇస్తే నిధులు విడుదల చేయకపోవడం ఇవి అన్ని కూడా నిర్లక్ష్యానికి కారణం గత ప్రభుత్వాలే, మా జిల్లా సస్యశ్యామలం గావించడానికి ఇది ఒక బగీరథ ప్రయత్నంగా హృదయపూర్వకంగా నేను స్వాగతిస్తున్నాను. ఈ కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఇందులో కొన్ని సూచనలు చేయదల్చుకున్నాను. ముఖ్యంగా వంశధార రెండవ దశ అనుకున్నంత చురుకుగా ముందుకు సాగడంలేదనే విషయాన్ని నేను మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తున్నాను. గత రెండు సంవత్సరాలలో విపరీతమైన వర్షాలు పడటంవలన పనిచేసేకాలం ఎక్కువ వుండడంవలన నిర్మాణ పనులకు కొంత జాప్యం జరుగుతున్నది.

హీరమండలం రిజర్వాయర్ నిర్మాణంలో ఎగువ భాగాన ఉన్న 12 గిరిజన గ్రామాలకు వెళ్లాలంటే దారిలేని పరిస్థితి వున్నది.

( శ్రీ బి.కమలాకరరావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

రిజర్వాయర్ పైభాగాన కొండల్లో ఉన్నటువంటి ఈగ్రామాలకు రహదారి సౌకర్యంలేదు. ఆ గ్రామాలు సబ్‌మెర్జి కావడం లేదు. ఈ గ్రామాల ప్రజలకు నష్టపరిహారం ఇచ్చి నిర్వాసితులుగా పరిగణించి ఎక్కడికైనా పంపిస్తే వెళ్లిపోవడానికి సంసిద్దంగా వున్నప్పటికి కూడా వాళ్లను నిర్వాసితుల జాబితాలో లేకుండా ఉంచినారు. రిజర్వాయర్ నిర్మాణం పూర్తి అయి రిజర్వాయర్లో నీరు నిలువచేసుకొని పరిస్థితి వస్తే గిరిజనుల దుస్థితి చాలా అగమ్యగోచరంగా ఉన్న విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. హీరమండలంలో 10 గ్రామాలు ఉన్నాయి . 1) పుట్టిగామ్ 2) బంగారుగుడా, 3) దాచుమానుగుడా, 4)బొండుగుడా, 5) మర్రిగుడా 6) కిడుముపలస 7) ఎగువ కిడుముపలస 8) నడుమోడుగుడా 9) యాంపిలి 10) జిలకర్రగుడా.

ఆదే విధంగా రిజర్వాయర్ పరిధిలో ఉన్న పాడర్ పంచాయితీలో తోలిపిర్చి, చీపురుపల్లి గ్రామాలుకూడా ఈ విధమైన దుస్థితిలో దిక్కుతోచని స్థితిలో గిరిజనులు అందరు కూడా తమ భవిష్యత్తు అంధకార బంధురం అయిపోతుందని ఎట్లా జీవించాలి ఈ ప్రాంతంలో ఎలా నివాసం వుండాలి అని ఆంధోళనకు గురౌతున్నారు. కాబట్టి గౌరవ మంత్రిగారు ప్రభుత్వ పరంగా పరిశీలించి వీళ్లకి లక్ష్మీనరసంపేట ద్వారా షార్టు కట్ వేరే మార్గం ద్వారా రహదారి సౌకర్యం ఏర్పాటు చేయడమా లేకపోతే వీళ్లకి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇచ్చివేసి రిహ్యాబిలిటేషన్ ఏర్పాటు చేయించి ఈ గ్రామాలను కూడా ఖాళీ చేయించి రిజర్వాయర్ క్రింద నష్టపరిహారం ఆలోచించి మానవతా దృక్పదంతో కూడినటువంటి విషయాన్ని చూడాలని నేను మనవిచేస్తున్నాను. అదే విధంగా ప్రభుత్వం భూములకు ఒక చక్కటి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ద్వారా నష్టపరిహారం ఇస్తున్నారు. నిర్వాసితులకు పునరావాసం కల్పించే దానికి వాళ్లు కోరుకున్న దగ్గర ఎంతడబ్బు అయినా వెచ్చించి స్థలాలు సేకరించి నిర్వాసితులకు ఒక మంచి సదుపాయలతో కూడిన కాలనీలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడం జరిగింది.చాలా గ్రామాలకు మా వంశధార నిర్వాసితులకు మంచి పునరావాస కేంద్రాలు కూడా నిర్మాణం త్వరితగతిన సాగుతున్నాయి. అదే విధంగా పంట నష్టపరిహారంతోబాటు ఇక్కడ ఉన్నటువంటి వృక్ష సంపదకు హార్టీ కల్చర్ వాళ్లకు నష్టపరిహారం ఇవ్వడం లేదు.
రా.7.00

అదే విధంగా టేకు, మామిడి, కొబ్బరి,జీడి, *చింత, బూరుగు వంటి విలువైన వృక్ష సంపదను పెంచుకున్న రైతులకు నష్టపరిహారం రాకపోయేసరికి అందోళన చెందుతున్నారు. జిల్లా మంత్రి ఆధ్వర్యంలో కలెక్టరుతో జరిగిన ఒక మీటింగ్‌లో* మేము ప్రస్తావించి, ఈ విషయాలన్నింటిని జిల్లా కమిటీ ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయించుకోవడం జరిగింది. కాబట్టి దీనికి కూడా సానుకూలంగా ఆలోచన చేసి, పరిశీలన చేసి, నష్టపోయిన వృక్ష సంపదకు కూడా నష్టపరిహారం ఇప్పించే దానికి ఏర్పాటు చేయాలని నేను ఈ సభ ద్వారా అభ్యర్థిస్తున్నాను. అదే విధంగా మంత్రిగారు ఇంకొక న్న *క్లారిఫికేషన్ ఈ రిజర్వాయర్ నిర్మాణ విషయంలో ఇవ్వాలి. ఈ ప్రాజక్టు నిర్మాణ కంట్రాకును సోమ మరియు పటేల్ కంపెనీలు తీసుకన్నాయి. సోమా కంపెనీ కంటే పటేల్ కంపెనీ ఎంతో సమర్థవంతంగా, సక్రమంగా అనుకున్న సమయంలో పనులు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న సందర్భంలో ఇటీవల కాలంలో ఆ కంపెనీ వారు ఈ కంట్రాక్టును విడిచిపెట్టేసి* వెళ్లిపోతున్నట్లు వదంతులు హీర మండలంలో వ్యాపించాయి. ఇది ఎంతవరకు వాస్తవం? ఆ పనుల్ని కూడా

సోమా కంపెనీ వాళ్లే టేకప్ చేస్తారని కూడా అక్కడ చెప్పుకుంటున్నారు. అది వాస్తవమా కాదా అని మంత్రిగారు క్లారిఫై చేయాలి. సోమ కంపెనికీ ఇదివరకే అప్పజెప్పిన పార్ట్‌లో పనుల్ని చాలా నెమ్మదిగా చేస్తున్న విషయాన్ని ఇక్కడ మంత్రిగారు గమనించాలి. అదే విధంగా ఈ కంపెనీ వాళ్లు తమ పనులకు కావలసిన ఇసుక, మెటల్ వంటి మెటీరియల్ సేకరణ కొరకు వారు ఏమైనా ప్రభుత్వానికి డబ్బు చెల్లించి ఆ పరిసర ప్రాంతాల్లో వినియోగించుకుంటున్నారా? లేకపోతే ఇ.పి.సి. టెండరు అగ్రిమెంట్‌లో ఉచితంగా ఆ మెటీరియల్ తీసుకునే అవకాశం కల్పించారా అనే విషయాన్ని కూడా మంత్రిగారు క్లారిఫై చేయాలి. ఎందుకంటే గోస్తని నదిలో ఉన్న ఇసుకనే తీసుకుని వాళ్లు నిర్మాణ పనుల్లో ఉపయోగిస్తున్నారు. దాని వల్ల గొట్టా బ్యారేజ్ దిగువన ఉన్న ప్రాంతమంతా బాగా పల్లపు ప్రాంతంగా మారిపోయి, మొన్న వచ్చిన భారీ వర్షాలు, వరదలకు దిగువున ఉన్న గ్రామాల గుండా నీరు ప్రవహించి, చాలా నష్టం కల్గింది. దీని వల్ల ఒక ప్రక్కన పల్లం, మరో ప్రక్క మెరకగా తయారుకావడం వల్ల చాలా పంట భూములు నదిలో కలిసిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనికి కూడా మంత్రిగారు సమాధానం చెప్పాలి. పక్కనే ఉన్న గుట్టల నుండి ఈ మెటల్, మెటీరియల్ వాళ్లు తీసుకుని వెళ్లేందుకు గాను వాళ్లు ప్రభుత్వానికి ఏమైనా డబ్బు చెల్లించి, లీజుకు తీసుకున్నారా? లేకపోతే ఉచితంగా తీసుకుని వెళ్లేందుకు మీరేమైనా అవకాశం కల్పించారా?

అధ్యక్ష, ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, నిర్వాసితులకు ప్రకటించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ రెండు రిజర్వాయర్ల నిర్మాణ పరిధిలో ఉన్న చాలా గ్రామాల ప్రజలకు సక్రమంగానే అందుతోంది. అయితే మరల రీ-సర్వే పేరుతో అధికారులు ఎంక్వయిరీ చేస్తుండటంతో, ఇప్పటికే నష్టపరిహారం పొందుతున్న గ్రామాలకు చెందిన నిర్వాసితులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నిర్వాసితుల విషయమై రీ-సర్వే చేయవలసిన అవసరం ఇప్పుడు లేదు. ఒకవేళ నష్టపరిహారం ప్రకటించడంలో కాని, చెల్లింపులో కాని ఏదైనా తప్పులు జరిగి ఉంటే, సంబంధిత అధికారుల మీద చర్య తీసుకోవాలి తప్ప, రీ-సర్వే పేరుతో అనవసర కాలయాపన చేయడం మంచిది కాదు. ఈ విషయం మీద మంత్రిగారు స్పష్టమైన వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా మరీ ముఖ్యంగా ఒరిస్సా రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులతో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మా జిల్లాలో ఉన్న నీటి వినియోగానికి వారు ఎప్పటికప్పుడు చాలా అడ్డంకులు కల్పిస్తున్నారు. అంతరాష్ట్ర జల ఒప్పందాలను వారు ఉల్లంఘిస్తున్నారు. ఒరిస్సా రాష్ట్రంలో పుట్టే వంశధార, నాగావళి, సువర్ణముఖి, మహేంద్రతనయ, బహుదా, జంజావతి వంటి నదులన్నీ దిగువన ఉన్న మా శ్రీకాకుళం జిల్లా నుండి ప్రవహించి, దిగువన బంగాళాఖాతంలో కలుస్తాయి. బహుదా నది ద్వారా ఇచ్ఛాపురం నియోజకవర్గానికి రావలసిన 1.5 టిఎంసిల నీటిని ఒరిస్సా రాష్ట్రం రానీయకుండా అడ్డుకుంటోంది. 1978వ సం.లో అప్పటి మన రాష్ట్ర ముఖ్యమంత్రి చెన్నారెడ్డి, అప్పటి ఒరిస్సా ముఖ్యమంత్రి నీల్మన్ రౌత్రాయ్‌గారు ఒప్పందం చేసుకున్నారు. దాని ప్రకారం 1.5 టిఎంసిల నీటిని ఆంధ్ర రాష్ట్రం వినియోగించుకోవడానికి అంగీకారం కుదిరింది. కాని ఆ ఒప్పందం ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదు. మూడు సంవత్సరాల క్రితం బగినటప్‌పల్లి గ్రామం దగ్గర ఉన్న రిజర్వాయర్ ఎత్తును ఒకేసారి తొమ్మిది మీటర్లకు పెంచేసి, బహుదా నది నుండి కిందకు ఒక్క చుక్క నీరు కూడా రాకుండా ఒరిస్సా రాష్ట్రం వాళ్లు దౌర్జన్యంగా అడ్డుకట్ట వేశారు. తద్వారా ఇచ్ఛాపురం మున్సిపాల్టీకి తాగునీటి ఎద్దడి ఏర్పడే కార్యక్రమాలకు వాళ్లు పూనుకున్నారు. అంతేకాకుండా, ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని 15 వేల ఎకరాల పంట పొలాలకు సాగునీరు కూడా నిలిచిపోయింది. దయచేసి మంత్రిగారు ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాలి. ఒక ఇంటర్ స్టేట్

మీటింగ్‌ను ఒక దానిని  ఏర్పాటు చేసి, మన రాష్ట్రం వాడుకోవలసిన 1.5 టిఎంసిల నీరు మనకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఇంకొక విషయం  ఏమిటంటే అధ్యక్షా, మద్రాస్ ప్రెసిడెన్సీ హయాంలో అప్పటి గజపతి జిల్లాలో 120 సంవత్సరాల కిందట కట్టిన  నీలగడ్డ మరియు డేగలరాయుడు తూము ద్వారా మన రాష్ట్రానికి 800 ఎకరాలు, ఒరిస్సా రాష్ట్రానికి 1600 ఎకరాలకు సాగునీరు అందించే ఒక మట్టి ప్లాను ఉంది.  అదొక డామ్. 14-6-1960వ తేదీన మాచ్‌ఖండ్ జిల్లాలో ఒక ఇంటర్ స్టేట్ అగ్రిమెంట్ కుదిరింది.  మన రాష్ట్రంలో  మూడు గ్రామాలకు దాని ద్వారా సాగునీరు వస్తుంది.  రైతులే కాల్వల నిర్మాణం చేసుకుని  నీటిని  వాడుకుంటూ వ్యవసాయం చేసుకుంటున్నారు.  దాని మీద జీరో డ్యామ్ అని చెప్పి నాబార్డు నిధులతో నిర్మాణం చేయడానికి ఒరిస్సా రాష్ట్రం ప్రయత్నిస్తోంది.  దానివల్ల మనకు లభిస్తున్నటువంటి  సాగునీటిని మనం కోల్పోయే పరిస్థితి వస్తోంది.  ఈ విషయమై కూడా మంత్రిగారు దృష్టిసారించాలి.  డేగలరాయుడు మీద  జీరో డ్యామ్  నిర్మాణం జరిగినా సరే, ఆ నిర్మాణ వ్యయాన్ని లేకపోతే మనకు ఇచ్చిన షేరు తాలూకు అమౌంట్‌ను కాని ప్రభుత్వం కట్టి, మన రైతాంగానికి రావలసిన సాగునీరు దక్కేటట్లు చేయాలి.  ఇదంతా కరవు ప్రాంతం.   ఒక ప్రక్క వరదలు వచ్చి వంశధార నది పొంగితే, కుడివైపున ఉన్న పంట పొలాలు నష్టపోతున్నాయి.  ఎడమ వైపున ఉన్న పొలాలు దీని ద్వారా సాగవుతున్నాయి.  మానవతా దృక్పథంతో  దీన్ని కూడా జలయజ్ఞం కార్యక్రమంలో చేర్చాలి.  ఆల్‌రెడీ ఒప్పందం కుదిరింది.  రికార్డ్సు ఉన్నాయి.  కావాలంటే మీకు సబ్మిట్ చేస్తాను.  కాబట్టి ఈ ఒప్పందం తప్పనిసరిగా అమలు జరిగేటట్లు చేయాలని సభ ద్వారా మిమ్మల్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ  సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, ఇది చాలా పెద్ద సబ్జక్టు కాని చాల తక్కువ సమయం ఇస్తున్నారు.

అధ్యక్షా, ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలతో  ఒక కోటి ఎకరాలకు సాగునీరు అందించాలని ఒక బృహత్తర పథకాన్ని తీసుకున్నది.  ఉద్దేశ్యం   మంచిదే.  ప్రాజక్టులు కట్టడం అనేది అవసరమే.  ప్రాజక్టులు కట్టి మన రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలనే  ఉద్దేశ్యం  మాకూ  ఉంది.  అయితే ప్రభుత్వం ఎంత పెద్ద లక్ష్యాన్ని పెట్టుకున్నదో,  అన్ని విమర్శలకు గురవుతున్న పరిస్థితి  ఏర్పడింది.
రా. 7.10

దీనికి కారణాలు ఏమిటని ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. ఉద్దేశ్యాలకు  తగిన విధంగా పనులు జరగక పోవడం, విధానాలు రూపొందించక  పోవడం వల్ల  ఇటువంటి విమర్శలు రావడానికి అవకాశం కలిగిందని నా అభిప్రాయం .   2 సంవత్సరాలలో 8 ప్రాజెక్టులు, 5 సంవత్సరాలలో 18 ప్రాజెక్టులు కట్టాలని, ఇంకా అనేక వివరాలు అందించారు.      కాని ఇప్పటి వరకూ 11,09,444 ఎకరాలకు నీరు అందిస్తామని చెబుతున్నారు.  కాని ప్రభుత్వం చెప్పే లెక్కలకు, ఆచరణకు చాలా వ్యత్యాసం ఉంది.    అసలు నమ్మాలా నమ్మకూడదా అనే  విధంగా అంకెలు ఉన్నాయి.  నా విజ్ఞప్తి ఏమిటంటే, ఇంత పెద్ద కార్యక్రమం చేపట్టినప్పుడు మనం  హౌస్ కమిటీ ఒకటి వేసి అసలు ఎన్ని ప్రాజెక్టులు పూర్తి అయినాయి, ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇస్తున్నారు అనేది పరిశీలించాలి.

మాకున్న సమాచారం ఏమిటంటే, మెయిన్ కెనాల్ పూర్తి కాగానే ఆ ప్రాజెక్టు పని పూర్తి అయినట్లు లెక్కలు ఇస్తున్నారు.  దీని విషయంలో మినిస్టరు గారిని  వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.  అదే విధంగా,

మేమేదో సజెషన్ చేస్తే అసలు ప్రాజెక్టులకే మేము వ్యతిరేకమని మాట్లాడే సందర్భాలున్నాయి. పోలవరం ప్రాజెక్టుకు గాని, పులిచింతల ప్రాజెక్టుకు గాని మేము వ్యతిరేకం కాదు. మా పార్టీ వ్యతిరేకం కాదు. కాకపోతే ఆ ప్రాజెక్టులలో జరుగుతున్న లోపాలు, ముంపుకు గురి అవుతున్న బాధితుల విషయంలో సూచనలు , సలహాలు ఇచ్చాము. దురదృష్టవశాత్తూ సలహాలు తీసుకోకుండా ఎదురు దాడి చేసే పరిస్థితి వచ్చింది. ఇప్పటికైనా తగిన సలహాలు, సూచనలు తీసుకుంటే మంచిదని మా అభిప్రాయం.

సమగ్ర జల విధానం పెట్టాలని మొదటి నుంచి చెబుతున్నాను. అది అమలు జరగడం లేదు. అదే విధంగా రాజకీయ కారణాలతో ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. దీని వల్ల ప్రాంతీయ తత్వాలకు అవకాశం, ప్రాంతీయ వాదాలకు, విభేదాలకు రకరకాల చర్చలకు అవకాశం ఉంది. ఇటువంటి విషయాలను లోతుగా ఆలోచించి, తగు విధంగా నిర్ణయం తీసుకుంటే ఉపయోగంగా ఉంటుంది. ప్రాధాన్యతా క్రమం కూడా లేదు అధ్యక్షా. ఎప్పుడు ఏ ప్రాజెక్టుకు నీళ్లు ఇవ్వాలనే ప్రాధాన్యతా క్రమం ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదు. ఉదాహరణకు, ఇప్పుడున్న ప్రాజెక్టుల విషయంలో, మా నల్గొండ జిల్లాలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఉంది. దాని రైట్ కెనాల్ కింద ప్రకాశం జిల్లాలో ఇప్పటికే సుమారు 70 వేల ఎకరాల గ్యాప్ ఏరియా ఉంది. ఈ గ్యాప్ ఏరియాకు ఇన్ని సంవత్సరాల తర్వాత అయినా నీళ్లు ఇవ్వగలుగుతున్నామా? దానికి ప్రభుత్వం యొక్క బాధ్యత ఏమిటి? ఇప్పుడు నడుస్తున్న ప్రాజెక్టుల కింద ఉన్న గ్యాప్ ఏరియాలకు కూడా నీళ్లు ఇవ్వలేని పరిస్థితులు వస్తున్నాయి. దీనిని గురించి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? అదే విధంగా నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ కింద 41 లిఫ్టులు పెట్టారు. 70 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని విధానపరమైన నిర్ణయం తీసుకున్నాము. కాని నీళ్లు ఇవ్వగలుగుతున్నామా? నా అభిప్రాయం ఏమంటే, కొత్త ప్రాజెక్టులు కట్టాలి, కాని పాత ప్రాజెక్టుల కింద చేయాల్సిన పనులు చేయాలా వద్దా? ప్రభుత్వం ఆ బాధ్యత తీసుకోవాలా వద్దా? మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

అలాగే, మా జిల్లాలో ఎస్ఎల్‌బిసి 1983 లో ప్రారంభమైంది. ఇప్పటికీ ఇంకా కడుతూనే ఉన్నారు. అది పూర్తి కాదు. మరి ఇప్పుడు ప్రారంభించి 2 ఏళ్లలో, 5 ఏళ్లలో పూర్తి చేస్తామని అంటున్నారు. 1983 లో ప్రారంభం చేసిన ఎస్ఎల్‌బిసిని పూర్తి చేయాలా వద్దా? రైతాంగానికి నీరు ఇవ్వాలా వద్దా మంత్రి గారు చెప్పాలి.

ఇదిలా ఉండగా శ్రీశైలం సొరంగ మార్గం రూ. 2811 కోట్లతో ప్రాజెక్టు పనికి శంకుస్థాపన చేశారు. 5 ఏళ్లలో పూర్తి చేస్తామన్నారు. 2 సంవత్సరాలు అయింది. ఇంకా ప్రాథమిక స్థాయిలోనే ఉంది. ఎట్లా నమ్మాలి? 2 ఏళ్లలో, 5 ఏళ్లలో పూర్తి చేస్తామని అంటున్నారు. మరి ఈ పద్ధతిలో చేస్తే శ్రీశైలం సొరంగ మార్గం 10 ఏళ్లు అయినా పూర్తి అవుతుందని నమ్మకం కలగడం లేదు. దీనిని గురించి కూడా మంత్రి గారు చెప్పాలి. అట్లాగే వ్యత్యాసం కూడా ఉంది. శ్రీశైలం సొరంగం కింద 30 రోజులలో 30 టిఎంసి తీసుకోమని డిజైన్ చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కింద 30 రోజుల్లో 120 టిఎంసిల నీరు తీసుకోమని డిజైన్ చేస్తున్నారు. ఒక ప్రాంతానికి ఒక న్యాయం, ఇంకొక ప్రాంతానికి ఇంకొక న్యాయం . కొన్ని ప్రాంతాలలో 1 టిఎంసి 10 వేల ఎకరాలకు, నల్గొండ జిల్లాలో 1 టిఎంసి 15 వేల ఎకరాలకు. సూక్ష్మ సేద్యం కింద 34 నెంబర్ జీవో తెచ్చారు. దానిని రద్దు చేసుకోమని కోరాము. ఇప్పటికీ రద్దు చేయలేదు. ఇప్పటికైనా రద్దు చేస్తున్నారా లేదా మంత్రి గారు సమాధానం చెప్పాలి.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 1993లో ప్రారంభమైంది. 14 సంవత్సరాలు అయింది. ఇప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. దీని తర్వాత ప్రారంభించిన తాడిపూడి ప్రాజెక్టు ప్రారంభం చేశారు, పూర్తి చేశారు. నీళ్లు కూడా ఇచ్చారు. ఇది వివక్షత కాదా? 1993 లో ప్రారంభించినవి అక్కడే ఉంటాయి. 3 ఏళ్ల కిందట చేసిన వాటికి నీళ్లు ఇచ్చారు. నీళ్లు ఇచ్చినందుకు మాకు అభ్యంతరం లేదు. ఎందుకీ వివక్షత? ఎందుకు ఈ వెనుకబడిన ప్రాంతాలకు అన్యాయం జరుగుతోందో ప్రభుత్వం జవాబు చెప్పాలి.

దేవాదుల ప్రాజెక్టు ఉంది. గత ప్రభుత్వం 50 టిఎమ్‌సిలతో అక్కడ నీళ్లు ఇస్తామని చెప్పారు. ఇప్పుడు ఒకసారి 17 టిఎమ్‌సి, ఒకసారి 8 టిఎమ్‌సి అంటున్నారు. అసలు నీళ్లు ఇస్తారా ఇవ్వరా? ఈ ప్రాజెక్టు కడతారా కట్టరా? దీని మీద కూడా అనుమానం తీవ్రంగా ఉంది. ఇది 3 జిల్లాలకు, 5 లక్షల ఎకరాలకు సంబంధించిన అంశం. దీనికి సంబంధించి కూడా మినిష్టరు గారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా ప్రాణహిత, చేవెళ్ల, ఎల్లంపల్లి ప్రాజెక్టులు తెలంగాణాలో 8 జిల్లాలో 50 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేవని ప్రభుత్వం చెబుతోంది. ఇలాంటి ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పెట్టుకోకుండా నిర్లక్ష్యం చేసే పరిస్థితి కనిపిస్తోంది. దీనిలో కూడా ప్రభుత్వం ఏ విధంగా చర్య తీసుకుంటుందో చెప్పాలి. అలాగే దుమ్ము గూడెం శంకుస్థాపన చేశారు. అది ఎప్పటికి పూర్తి చేస్తారు? ఇది నామినల్ బడ్జెట్. మరి ఈ రకమైన వివక్షత కొనసాగుతున్నది. కనుక ఈ విషయంలో కూడా తగిన విధంగా చర్యలు తీసుకోవాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. పోలవరం, పులిచింతల ప్రాజెక్టులు వంటి విషయాల మీద మాత్రం ఆఘమేఘాల మీద పని జరుగుతున్నది. మాకేమీ అభ్యంతరం లేదు. కాని ఉదయం చాలా మంది పెద్దలు మాట్లాడారు. పోలవరం వల్ల ఖమ్మంలో ఒక ఎకరం పారేది లేదు. అలాగే పులిచింతల వల్ల నల్గొండ జిల్లాలో ఒక ఎకరం పారేది లేదు. మిగతా జిల్లాలలో పారితే మాకు ఏమీ అభ్యంతరం లేదు. సంతోషం. కాని మా వెనుకబడ్డ తెలంగాణా ప్రాంతం నల్గొండ జిల్లాలో ప్రాజెక్టుల విషయంలో మాత్రం తప్పకుండా నిర్లక్ష్యంగా ఉంది. వివక్షత కొనసాగుతోంది. దీనివల్లనే ప్రాంతీయ తత్త్వం, ప్రాంతీయ భేదాభిప్రాయం రావడానికి ప్రభుత్వం ఉన్నదని నాకున్న అభిప్రాయం .

ఇంకొక విషయం ఏమంటే, ప్రాజెక్టులు కడతాము అంటున్నారు. నల్గొండ జిల్లా కలెక్టరుతో నేను మాట్లాడాను. సర్వేయర్ల కొరత బాగా ఉంది. మా జిల్లాలో 70 మంది కావలసి ఉండగా 25 మంది సర్వేయర్లు మాత్రమే ఉన్నారు. ఆ 25 మంది సర్వేయర్లను పెట్టుకుని ల్యాండు ఎక్విజిషను ఎప్పటికి చేస్తారు? 2 ఏళ్లలో, 3 ఏళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అంటున్నారు. ఎస్ఎల్‌బిసి కింద 25 వేల ఎకరాలకు గాను ఇప్పటికి సేకరించింది 11 వేల ఎకరాలు మాత్రమే. మిగతా 14 వేల ఎకరాల భూమి ఈ 25 మంది సర్వేయర్లతో ఎప్పుడు సేకరిస్తారు? సమాధానం చెప్పాలి.

అలాగే, ఉదయ సముద్రం 5 వేల ఎకరాలు. ఎస్ఆర్ఎస్‌పి 4 వేల ఎకరాలకు 1700 ఎకరాలు మాత్రమే సేకరించడం జరిగింది ఇప్పటివరకు. నక్కలగండి లిఫ్టు పథకానికి సర్వే చేయిస్తాం అన్నారు. ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. నల్గొండ జిల్లాకు ఇది చాలా ముఖ్యమైన ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టుకు సర్వే చేస్తాం అంటున్నారు. దానికి 120 కి.మీ సర్వే చేయించాలి. దానికి సర్వేయర్లు లేరు. సర్వేయర్లు లేకుండా ఈ ప్రాజెక్టులు ఎలా పూర్తి చేస్తారో సమాధానం చెప్పాలి.

మా కలెక్టరు గారు చెబుతున్నారు. ఇప్పటికే రెండు మూడు సార్లు లెటర్సు రాసినా సమాధానం లేదు. పులిచింతల భూసేకరణ కార్యక్రమం అయిపోయింది. 2 డివిజన్లు నల్గొండ జిల్లాకు కేటాయిస్తే, ఆ సర్వేయర్లు వచ్చి మొత్తం భూ సేకరణ కార్యక్రమం స్పీడప్ చేయడం ద్వారా ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అవకాశం ఉంది. వారిని గుంటూరు తీసుకుపోతామని చెబుతున్నారు. నల్గొండ జిల్లాలో సబ్‌కలెక్టరు కార్యాలయం ఉంది. నల్గొండ జిల్లాలో వేల ఎకరాల భూమి ఇంకా ఎక్విజిషన్ చేయాల్సిన అవసరం ఉంది. దీనికి కావలసిన అధికార యంత్రాంగం లేకపోవడం వల్ల సకాలంలో పనులు జరగడం లేదు. నిధులు ఉన్నప్పటికీ వాడుకోలేక పోతున్నాము. 50 శాతం కూడా ఖర్చు చేయలేదు. ప్రభుత్వం ఇచ్చిన లెక్కలలో 60 శాతం కంటే ఎక్కువ ఖర్చు కాలేదు. కారణం ఏమిటి? పైసలు ఉండి కూడా పనులు జరగడం లేదు. రెండు, మూడు సంవత్సరాలు అంటూ వట్టి ముచ్చట్లు చెప్పడం వల్ల ఎన్నికల ఉపన్యాసాలకు ఉపయోగపడుతుంది. నిజంగా రైతాంగానికి, ప్రజానీకానికి ఉపయోగపడే విధంగా లక్ష్యాన్ని ప్రజల వద్దకు తీసుకుపోయే విధంగా పరిస్థితి మాత్రం లేదు.

సా.7.20

అదే విధంగా ఈ కాంట్రాక్టర్లకు సంబంధించిన విషయాలను కూడా ప్రస్తావిస్తాను. ఈ రోజు పత్రికలలో వస్తున్న విషయాలను గురించి నేను చెప్పవలసిన అవసరం లేదు, సమయం కూడా మనకు లేదు. నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన విషయాలను చెప్పవలసి వస్తే, నల్గొండ జిల్లా గుండ్లకమ్మ వాగు ప్రారంభం చేయక ముందరే కొట్టుకుపోయింది. అందరూ వెళ్లి చూసి వచ్చారు. ఆ విధమైన నాణ్యతా ప్రమాణాలు వుంటే అదేమి న్యాయమని నేను అడుగుతున్నాను.

అట్లాగే నిర్వాసితులకు సంబంధించిన చాలా విషయాలను ఇప్పుడు మాట్లాడిన పెద్దలు చెప్పారు. దానికి సంబంధించిన విషయంలో కూడా మంత్రి గారు సమాధానం చెప్పాలి. ఇంకొక విషయం ఏమిటంటే, భారీ ప్రాజక్టులను మనం నిర్మించుకోవలసిందే, కాని చిన్న నీటి వనరుల గురించి మరచిపోతున్నారు. మాకు తెలిసిన సమాచారం ప్రకారం మొత్తం 8000 చెరువులకు గండ్లు పడ్డాయి. వాటికి మరమ్మతులు చేసే పరిస్థితి లేదు. వాటి పరిస్థితి ఏమిటి ? చిన్న నీటి వనరులపై ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధ ఏమిటి ? వాటి గురించి కూడా చెప్పవలసిన అవసరం వుంది. ఏమైనా, ప్రాజక్టులను కట్టవలసిన అవసరం వుంది కాని ప్రయారిటీని మెయిన్టెయిన్ చేయాలి, నాణ్యతా ప్రమాణాలను కాపాడాలి. తగిన సమయంలో ఈ ప్రాజక్టులను పూర్తి చేయాలని, మంత్రి గారు దీనికి సమాధానం చెప్పాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.వెంకట రమణారెడ్డి : అధ్యక్షా, ఎవరూ కలలో కూడా ఊహించని కార్యక్రమం, ఎన్నో రోజుల నుంచి పెండింగ్‌లో వున్న అనేక ప్రాజక్టులను మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకేసారి పూర్తి చేస్తూ, ప్రాంతీయ వివక్షత లేకుండా అన్ని ప్రాంతాలనూ సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమాన్ని మొదలు పెట్టినపుడు తాము అధికారంలో వున్నపుడు ప్రాజక్టుల నిర్మాణం పూర్తి చేయాలనే సంకల్పం లేని వారు, ఈనాడు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జలయజ్ఞం కార్యక్రమాన్ని అడ్డుకోవడం కోసం, అప్రతిష్ట పాలు చేయడం కోసం పని గట్టుకుని ప్రయత్నం చేస్తున్నప్పటికీ కూడా ఈనాడు రాష్ట్రంలో వున్న అనేక పెండింగ్ ప్రాజక్టులతోపాటు మా వరంగల్ జిల్లాకు సంబంధించి వున్న దేవాదుల ఎత్తిపోతల పథకం, ఆనాడు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో వున్నపుడు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న ఇచ్చంపల్లి ప్రాజక్ట్ నిర్మాణం చేయడం ద్వారా బీడు పడిన తెలంగాణా భూములకు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఆనాడు ప్రాజక్టుల యొక్క

నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ శాసన సభా పక్షం చూసిన సందర్భంలో దేవాదుల ఎత్తిపోతల పథకానికి ఆనాడు ప్రభుత్వం శంకుస్థాపన చేసి కాలం గడుస్తున్నప్పటికీ కూడా నిద్రపోతున్న పరిస్థితులలో వున్నపుడు ఆనాడు మేము ప్రతిపక్షంలో వున్నపుడు, ఈ ప్రాజక్టుల నిర్మాణం కోసం ఒక వినూత్న పద్ధతిలో నిరసనను వ్యక్తం చేసినపుడు ఆనాడు ముఖ్యమంత్రి గారు కాకతీయ కాలువ రిపేర్లను సందర్శించారు కాని, ఆ ప్రాజక్టు నిర్మించడం ద్వారా వరంగల్లు జిల్లా ప్రజలు పెట్టుకున్న ఆశలను నిజం చేయడం పట్ల ఏమాత్రమూ ఆసక్తి, చిత్తశుద్ధి చూపించలేదు.

ఏది ఏమైనప్పటికీ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజక్ట్ కాని, శ్రీపాదరావు ఎత్తిపోతల పథకం కాని, ఎన్నో ఉద్యమాలు చేసిన వరద కాలువను చేపట్టడం, కరువుతో వున్న తెలంగాణా జిల్లాలకు సాగునీరు, త్రాగునీరు అందించే కార్యక్రమాలు చేసి ముందుకు పోతున్న సందర్భంలో ఈనాడు కొన్ని పార్టీలు కాని, కొందరు వ్యక్తులు కాని పోలవరం ప్రాజక్టు గురించి, ఇచ్చంపల్లి ప్రాజక్ట్ గురించి ఎప్పుడూ మాట్లాడే పరిస్థితులలో, ఈ రెండు ప్రాజక్టులూ కూడా సాధ్యం కావు అని ఆనాడు అనేకసార్లు చర్చించడం, ఫైల్ ప్రక్కన పడెయ్యడం జరిగింది. కాని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చంపల్లి ప్రాజక్టు నిర్మాణం చేపట్టిన పరిస్థితులలో ఒక వైపున ప్రాణహిత, ఇచ్చంపల్లి ప్రాజక్టు కట్టినా, దేవాదుల ఎత్తిపోతల పథకం కట్టినా, శ్రీపాదరావు ఎత్తిపోతల పథకం కట్టినా, ఇచ్చంపల్లి ప్రాజక్ట్ అంతర్ జిల్లా వివాదాలలో వున్నప్పటికీ కూడా దీనిపైన కూడా ఆలోచించవలసిన అవసరం వున్నది.

అంతే కాకుండా ఈనాడు ఈ కార్యక్రమాలు అన్నీ చేపడుతున్న పరిస్థితులలో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఆనాడు మా జిల్లాకు సంబంధించిన మంత్రి గారే ఇరిగేషన్ శాఖా మంత్రిగా వున్నారు. ఈ రోజు కూడా మా జిల్లాకు చెందిన మంత్రి లక్ష్మయ్య గారే ఇరిగేషన్ శాఖకు మంత్రిగా వున్నారు. ఆనాడు వారు మంత్రిగా వున్నపుడు దేవాదుల ప్రాజక్టు గురించి మాట్లాడితే ఎప్పుడూ కూడా రేపు, మాపు అని కాలాన్ని వెళ్లదీసినా కాని ఈనాడు ఈ దేవాదుల ప్రాజక్టు మొదటి విడత, రెండవ విడత పూర్తవుతున్న పరిస్థితులలో చెర్యాల నియోజకవర్గం, టపాసుపల్లి వరకూ నీరు తీసుకొచ్చే కార్యక్రమం చేపడుతున్న పరిస్థితులలో నీరు కావాలని పాదయాత్ర చేస్తారు. వారు చేసేది రాజకీయ దురుద్దేశ్యంతో కూడినది తప్ప, వారికి చిత్తశుద్ధి లేదు.

ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రాజక్టులు కడుతున్న పరిస్థితులలో మీరు వచ్చి 3 సంవత్సరాలైనా ప్రాజక్టులు కట్టడం లేదని అంటున్నారు. ఇప్పటికి ఈ రాష్ట్ర ప్రభుత్వం 11.5 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్న పరిస్థితులలో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధిని, వారికి వుండే ఆలోచనను అభినందించాలి. కాని ఈ రోజు ప్రతిపక్షాలు ఈ ప్రభుత్వంచేపడుతున్న కార్యక్రమాల వల్ల వచ్చే మంచి పేరును జీర్ణించుకోలేకనే అనునిత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం చేస్తునారు. అన్ని ప్రాజక్టులపైనా బహిరంగ చర్చకు రమ్మని ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించినా కూడా అప్పుడు చర్చకు రాకుండా, వారు చేసిన ఆరోపణలను నిరూపించుకోలేకుండా ఆ నాయకులు ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు. ఈ సభ దానిని ప్రత్యేకమైన దృష్టితో చూడాలి.

ఈ జలయజ్ఞం కార్యక్రమం ద్వారా రాబోయే రోజులలో మన రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ గా మార్చే దిశలో మన ప్రియతమ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారు చరిత్రలో శాశ్వతంగా మిగిలిపోతారు.

కాటన్ కట్టిన బ్రిడ్జిల వల్ల ఆయన పేరు చరిత్రలో ఏ విధంగా నిలిచిపోయిందో, రాజశేఖర రెడ్డి గారి పేరు కూడా చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుంది. ఎవరూ జలయజ్ఞానికి విఘాతం కలిగించకుండా మనం అప్రమత్తంగా వుండాలి. మన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అందరూ అభినందించాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.దిలీప్ కుమార్ : సర్, లక్ష కోట్ల రూపాయలతో కోటి ఎకరాల భూమిని జలయజ్ఞం పేరుతో సాగులోనికి నిజంగా తీసుకు రాగలిగితే మనమందరం సంతోషించదగ్గదే. మొదటి నుంచీ మేము చెబుతున్నది, తెలంగాణా ప్రాంతంలో వుండే ప్రాజక్టులను విస్మరించి, ఆంధ్ర ప్రాంతంలో ప్రాజక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. రాయలసీమ ప్రాంతం దుర్భిక్ష ప్రాంతం . అయితే మేము కూడా కరువు ప్రాంతం వారమే కాబట్టి వారికి నీరు తీసుకెళ్లినా పరవాలేదు. కాని వీరు చేస్తున్నది నికర జలాలను తీసుకెళుతున్నారు కాని, మిగులు జలాలను కాదు.

ఒక సంక్రాంతి నాడు మన మంత్రి గారు ఒక టి.వి. ఛానెల్‌లో మాట్లాడుతూ అన్నారు, 1000 టిఎంసిల నీరు సముద్రంలో వృధాగా కలిసిపోతోందని చెప్పారు. కాని మాకు తరువాత తెలిసింది, అది 1000 టిఎంసిలు కాదట, 4000 టిఎంసిలట. నల్గొండ జిల్లాలో ప్రజలు ఫ్లోరైడ్‌తో బాధ పడతున్నారు, జనాలకు త్రాగునీరు లేదు. నిన్న కాక మొన్న ఇందిరా పార్కు దగ్గర శిబిరానికి పోయి చూసి వచ్చాము. అక్కడ కాళ్లు, చేతులు, వంకరగా వున్న ప్రజలు వచ్చారు, వారి పరిస్థితి హృదయవిదారకంగా వుండడం మనం చూస్తున్నాము. నిరుపయోగం కాబోతున్న 4000 టిఎంసిల నీటిలో కేవలం 200 టిఎంసిల నీటిని అదనంగా ఫ్లోరైడ్ పీడిత ప్రాంతానికి ఇవ్వండని అడిగాము. అక్కడ నీటి ద్వారానే కాక ఆహారం ద్వారా కూడా ఫ్లోరైడ్ వస్తుంది కాబట్టి అదనపు జలాలను అడిగాము.

ఇంకొకటి, దుమ్ముగూడెం ప్రాజక్టు గురించి ఖమ్మం జిల్లా వారు గత 3 సంవత్సరాల నుంచి గగ్గోలు పెడితే కూడా ఆ ప్రాజక్టును ముట్టుకోని వారు ఈ రోజు ఆఘమేఘాల మీద గ్లోబల్ టెండర్లు లింక్ కెనాల్‌కు ఎందుకు పిలుస్తునారు ? ఎందుకు పిలుస్తున్నారంటే, కృష్ణా మీద ఆల్‌రెడీ కమిటెడ్ ప్రాజక్టులు వున్నాయి కాబట్టి, అక్కడ వాటర్ మీరు తీసుకుపోలేరు కాబట్టి, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 170 టిఎంసిల నీటిని తీసుకుపోయే దురుద్దేశ్యంతో ఈ రోజు గోదావరి వాటర్ తీసుకెళ్లి కృష్ణాలో కలపడానికి లింక్ కెనాల్‌ను చేపట్టారు.

రా.7.30

ఆ సదుద్దేశ్యంతో రైతాంగానికి పెద్ద పీఠ వేయాలనే ఎన్నికల ప్రణాళికలో పెట్టడం జరిగింది. ఇంతకుముందు సీతారాములుగారు చెప్పినట్లు ఏ ప్రాంతమయినా నీరు అవసరమె. ఏ ప్రాంతానికయినా సమాన హక్కు ఉంది. ఏ ప్రాంతానికి ఎక్కడ దుర్భిక్షమున్నా, అవసరమున్నా తీసుకువెళ్లండి . ఏ ప్రియారిటితో వేరే ప్రాజెక్టులలో దుమ్ముగూడెం లింక్ కెనాల్ టేకప్ చేస్తున్నారో అదే ప్రియారిటితో ఎస్ఆర్ఎస్పి ఎందుకు చేయడం లేదు? అలా చేయవచ్చుకదా. ఏఎంఆర్., ప్రాజెక్ట్ లోపల 70,000 ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారు. ఎందుకు ఇవ్వలేదు. ఈ రోజు అక్కడ నీరు ఇప్పిస్తారా? ప్రజలంతా వారు చెప్పేది ఆయకట్టా, కనికట్టాఅని అడుగుతున్నారు. మంత్రిగారంటే గౌరవం ఉంది. అందరూ పొన్నాల లక్ష్మయ్యగారిని మంత్రిగారా, మాంత్రికుడాఅని అడుగుతున్నారు. ఇన్ని లక్షల ఎకరాలు ఎక్కడ నుండి తీసుకువస్తారని అడుగుతున్నారు.

ఇది జలయజ్ఞం కాదు, ధన యజ్ఞమని అంటున్నారు. తమ ద్వారా నేను ఒక్కటే అడగదలచాను. ఏఎంఆర్., ప్రాజెక్ట్ కాకుండా, టన్నల్ ప్రాజెక్ట్ కూడా ఎంతో ఉత్సాహంతో అనౌన్స్ చేశారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎస్ఎల్‌బిసి టన్నల్ ప్రాజెక్ట్ కూడా ప్రారంభిస్తామన్నారు. దానిలో వేగం ఎక్కడుంది. దానిలో మీరిచ్చే కేటాయింపులు ఎన్ని ? ఎందుకు ప్రారంభం చేయలేదు. అదే వేగంతో ఇక్కడ మా వద్ద గోదావరి మీద ఉన్న స్కీమ్స్ ఎందుకు పూర్తి చేయడం లేదు. దేవాదుల ప్రాజెక్ట్‌లో స్పీడ్ ఏది? ఆ ఇంజన్స్ కాన్సిక్యూటివ్‌గా రెండు సంవత్సరాల్లో మునిగిపోయాయి. మళ్లీ వాటిని జర్మనీకి రిపేరుకు పంపించి తెప్పించారు. రెండవ సంవత్సరం కూడా సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోకపోతే ఇంజన్స్ మునిగిపోయాయి. ఎందుకు ఇలా చేస్తున్నారు? ఇచ్చంపల్లి ఎందుకు మొదలు పెట్టలేదు. ఎస్ఆర్ఎస్‌పికి సంబంధించి, నల్గొండ, వరంగల్‌లో ఎక్కడికి పోయినా రెండు సంవత్సరాల నుండి వారు త్రవ్విన కాలువలను ఫిజికల్‌గా చూస్తున్నాము. అక్కడంతా పిచ్చిమొక్కలు మొలుస్తున్నాయి, ఒక్క చుక్క నీరు కూడా రాలేదు. దానిని స్టెబిలైజ్ చేయడానికి ప్రాణహిత నుండి నీరు తరలిస్తామన్నారు. దాని పనులు ఎందుకు ప్రారంభం చేయలేదు. ఆ యాక్టివిటిలో స్పీడ్ ఎందుకు కనబడడం లేదు. వారు పెద్ద పీఠ తెలంగాణా ప్రాజెక్టులకు వేశామన్నారు. అది పేపర్లో చూశాము. ఆ ప్రాజెక్టులు పూర్తి చేస్తారా? అన్ని కూడా అసంపూర్ణంగా ఉన్నాయి. దాని మీద వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఇ.పి.సి., ద్వారా కాంట్రాక్టర్లను పిలిచారు. దాదాపు కాంట్రాక్టర్స్‌కి 45 పనులు ఇచ్చినట్లు వివరాల ద్వారా, పేపర్ల ద్వారా తెలుసుకున్నాము. ఈ 45 పనుల లోపల ఇప్పటివరకూ డీటైల్డ్ రిపోర్ట్ ఇచ్చారా, ఎంత మంది ఇచ్చారు. సి.డి.ఓ., ద్వారా అప్రూవల్స్ వస్తున్నాÆÿ¬? మాకు తెలిసిన సమాచారం మేరకు పీస్‌మిల్ అప్రూవల్స్ వస్తున్నాయి. ఫుల్ ఫ్లెజ్డ్ అప్రూవల్స్ ఈ ప్రాజెక్ట్‌కి ఇప్పటి వరకూ ఎన్ని వచ్చాయి. దయచేసి తెలియచేస్తే మేము సంతోషిస్తాము. మాకు తెలిసిన వివరాల ప్రకారంగా, ఇ.పి.సి. సిస్టం ద్వారా మిస్‌యూజ్ జరుగుతోంది. రు.100 కోట్లలో అవుతున్న పనులకు రివైజ్డ్ ఎస్టిమేట్ ద్వారా రు.200 కోట్లు , రు.300 కోట్లకు టెండర్ వేస్తున్నారు. అంటే రు.100 కోట్లకు అయ్యే పని రు.300 కోట్లకు టెండర్ వేసే పరిస్థితి వచ్చింది. ఈ విధంగా ఆరోపణలు వస్తున్నాయి. అందుకే వారు పెట్టిన జలయజ్ఞం, ధన యజ్ఞం అయింది. అలా ప్రజలు అంటున్నారు. ఈ విషయాలను దయచేసి క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. ఎస్ఆర్ఎస్‌పికి సంబంధించి ఒక లక్ష ఎకరాలకు ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేశామన్నారు. మేమంతా రిప్రజెంటేషన్ ఇస్తే దానికి సంబంధించి ఉదయం జానారెడ్డిగారు మాట్లాడుతూ మమ్ములనందరిని జైలుకి తీసుకువెళ్లి చూపిస్తామన్నారు. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఒక సభా కమిటిని వేయమనండి. మమ్ములను తీసుకువెళ్లి చూపించమనండి. ఎక్కడ ఒక లక్ష ఎకరాలకు నీరు ఇచ్చారో చూపించమనండి. మాధవరెడ్డి ప్రాజెక్ట్‌కి 70,000 ఎకరాలకి సాగునీరు ఇచ్చామన్నారు. ఉదయం జానారెడ్డిగారు తీసుకువెళతామన్నట్లుగా, మమ్ములను కూడా పొన్నాల లక్ష్మయ్యగారిని తీసుకువెళ్లమనండి. అది కరెక్టయితే, తప్పకుండా వారినీ, ప్రభుత్వాన్ని అభినందిస్తాము. కానీ మాకు వారు ఇవ్వనట్లుగా అనుమానాలున్నాయి. ఈ మూడున్నర సంవత్సరాలలో వారు చెబుతున్నదంతా వాస్తవదూరాలని అంటున్నాము. వారి లెక్కల ప్రకారంగా పదకొండున్నర లక్షల ఎకరాలకు ఇచ్చామన్నారు. వచ్చే ఒకటిన్నర సంవత్సరాల్లో కోటి ఎకరాలకు నీరు ఇవ్వగలుగుతారా? ఇది సంభవమా? ఏది ఏమయినా, సభా కమిటి వేసి మమ్ములను తీసుకువెళ్లి చూపించమనండి. మేము తెలంగాణా ప్రాంతమయినా, ఇతర ప్రాంతాలయినా రావడానికి సిద్ధంగా ఉన్నాము. ఆ పొటెన్షియల్ ఎక్కడ క్రియేట్ చేశారో చెబితే మేము తప్పకుండా వారిచ్చిన స్టాటిస్టిక్స్‌ని అప్రిషియేట్ చేస్తాము. వారిచ్చిన దానిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాజెక్టులకు కేంద్ర జలసంఘం నుండి పర్యావరణ నుండి అటవీ గిరిజన సంక్షేమ శాఖల నుండి ఇంకా ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మాకు స్టాటిస్టిక్ రిపోర్ట్ దయచేసి ఇస్తారా? ఆ ప్రాజెక్టులకు సంబంధించి ఎక్కడెక్కడి నుండి క్లియరెన్స్ రావాలో వాటిని ఇవ్వమనండి. మేము

వద్దు అన్నా పోలవరం కడుతున్నారు. మా పార్టీ విధానం ద్వారా పోలవరం వద్దు అన్నాము. అక్కడ గిరిజన ప్రాంతాలు మునిగిపోతాయి. తెలంగాణా ప్రాంతంలో ఒక్క ఎకరం కూడా, ఖమ్మం జిల్లాలో సాగు కాదు, వద్దు అన్నాము. ఉదయం పువ్వాడ నాగేశ్వరరావుగారు కూడా చెప్పారు. గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చే కాంపెన్సేషన్ సరిపోవడం లేదు, అన్ని హక్కులు తెలిసినా రైతులు సరైన క్లెయిమ్ పొందడం లేదు. అమాయకులైన గిరిజనులను ఎలా ప్రొటెక్ట్ చేస్తారో చెప్పాలి. ఇదే గిరిజనులు పోలవరం వద్దుఅని దాదాపు 30,000 మంది భద్రాచలంలో ఒక దగ్గర గుమిగూడిన విషయం తమకు తెలుసు. ఈ విషయంలో కాంపెన్సేషన్‌కి సంబంధించి సమాధానాన్ని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. పులిచింతల కూడా వద్దుఅన్నాము. నల్గొండ జిల్లాలో వేలాది ఎకరాల ఖనిజ నిక్షేపాలు పోయాయి. ఒకసారి డిస్‌ప్లేస్ అయిన రైతులే మరొకసారి డిస్‌ప్లేస్ అవుతున్నారు. ఆ రిహ్యాబిలిటేషన్ విషయం ఏమి చేస్తారు. ఆ ప్రాజెక్ట్ వల్ల నల్గొండ జిల్లాలో ఏమయినా లాభం ఉందా? ఇందాక సీతారాములుగారు చెప్పినట్లు రకరకాల ప్రాజెక్టులలో, ఒక దానికి ప్రియారిటి ఇచ్చి మరొక దానికి ప్రియారిటి ఇవ్వనందువల్ల ప్రాంతీయ అసమానతలు, అపోహలు కలుగుతున్నాయి. దయచేసి ఈ వాటా, ఈ రెండు నదీ జలాల్లో తెలంగాణా ప్రాంతానికి ఉన్న నికర జలాల వాటా, మిగులు జలాల వాటా ఏ విధంగా వాడబోతున్నారో చెబితే అప్రిషియేట్ చేస్తామని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, నీరు సహజసిద్ధమైన, అమూల్యమైన వనర్. అది మనందరికీ తెలుసు. మానవ అమూల్యమైన జీవనానికి నీరు మూలాధారం. ఏ దేశమైన అభివృద్ధి చెందాలంటే, ఆ దేశంలో ఉన్నటువంటి ఈ జలవనరులను ఏవిధంగా ఎంత మోతాదులో ఉపయోగించుకుంటారో దానిపై ఆ దేశ అభివృద్ధి గాని, ఆ రాష్ట్ర అభివృద్ధి గాని ముడిపడి వుంటుందని నేను మనవి చేస్తున్నాను. మీకు తెలుసు అధ్యక్షా, ఈనాడు మన రాష్ట్రంలో వున్న నదులను చూసినట్లైతే 40 నదులు వున్నాయి. వాటిలో ముఖ్యంగా గోదావరి, పెన్నా, కృష్ణా, వంశధార, నాగావళి నదులు. ఈ 5 జీవ నదులు. వీటి ద్వారా ఈ నాడు మనకు సుమారుగా 2764 టి.ఎం.సి. జలాలు లభ్యం అవుతున్నాయి. దీంట్లో ఒక్కసారి చూసినట్లైతే గోదావరి నది నుంచి 1480 టి.ఎం.సి.లు, కృష్ణా నది నుంచి 840 టి.ఎం.సి.లు, పెన్నా నది నుంచి 98 టి.ఎం.సి.లు మిగిలినవి మిగతా నదుల నుంచి లభిస్తున్నాయి. మీకు తెలుసు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు 2003వ సంవత్సరంలో మా నాయకుడు అయినటువంటి శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు పాదయాత్ర సంకల్పించారు. అది కూడా ఏప్రిల్ మాసము 2003 వ సంవత్సరంలో చేశారు. ఆయన ఈ రాష్ట్రంలో పాదయాత్ర ద్వారా ముందుకు వెళుతున్న సమయంలో విభిన్న ప్రాంతాలను చూశారు, విభిన్న వర్గాలను చూశారు, అనేకమంది వ్యథలను చూశారు. ముఖ్యంగా రైతాంగం యొక్క సమస్యలనుచూడటం జరిగింది. ఆనాడే నిర్ణయం జరిగింది, 1500 కి.మి. లు పాదయాత్ర పరంపర కొనిసాగించిన తరువాత, ఆ పాదయాత్ర ముగింపు తరువాత ఎన్నికల సమయంలో, ఎన్నికల ప్రణాళికలో దీన్ని పొందుపరచడం జరిగింది. ఈ ఎన్నికల ప్రణాళికలో పెండింగ్‌లో వున్నటువంటి ప్రాజెక్టులను అన్నింటిని కూడా మేము అధికారంలోకి వచ్చినట్లైతే ప్రాధాన్యతా క్రమంలో మేము పూర్తి చేస్తాము అనే ఒక సదుద్దేశంతో రైతాంగానికి పెద్ద పీట వెయ్యాలనే సహృదయంతో ఆనాడే ఎన్నికల ప్రణాళికలో పెట్టడం జరిగింది.

రా.7.40

మీకు తెలుసు అధ్యక్షా, 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తూ, మే 14వ తేదీన లాల్‌బహదూర్ స్టేడియంలో రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రోజునే రైతాంగానికి ఉచిత విద్యుత్‌ను ఇచ్చే ఫైలుపై

సంతకం పెట్టడం జరిగింది. అదే విధంగా రూ. 1200 కోట్ల మేరకు విద్యుత్ బకాయిలను మాఫీ చేసిన ఘనత కూడా మా పార్టీకే, మా నాయకుడికే దక్కిందని ఈ సందర్భంగా చెప్పకతప్పదు.

అధ్యక్షా, ఈనాడు నాలుగు వేల టిఎంసిల నీరు వృథాగా సముద్రంలోకి పోతున్న సందర్భంలో, ఈ రాష్ట్రంలో అవకాశం ఉన్న ప్రతి ప్రాంతంలో ముఖ్యంగా వెనుకబడిన తెలంగాణ ప్రాంతంలో గాని, ఉత్తరాంధ్ర ప్రాంతంలో గాని నీటి వనరులను సక్రమంగా ఉపయోగించుకోవడం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని, ప్రాంతాలకు అతీతంగా రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధిపరచాలనే ఉద్దేశ్యంతో నీటిపారుదల ప్రాజక్టుల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగింది. 2004, జూన్ మాసంలో జలయజ్ఞం అనే పేరుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం క్రింద 65 భారీ, మధ్యతరహా ప్రాజక్టులు చేపట్టడం ద్వారా అవకాశం ఉన్న ప్రతి ఒక్క ఇంచి నేలకు నీటిపారుదల సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఈ జలయజ్ఞం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ 65 భారీ, మధ్య తరహా ప్రాజక్టుల నిర్మాణం పూర్తయితే, మనకు అదనంగా మరో కోటి ఎకరాలకు సాగునీరు లభిస్తుందని మనవి చేస్తున్నాను. అందుకుగాను వేల కోట్ల రూపాయలను గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్‌లో ప్రభుత్వం కేటాయిస్తూ వస్తోంది. 2004వ సం.లో రూ. 3245 కోట్లు, 2005-06 లో రూ. 6340 కోట్లు, 2005-06 లో సుమారు రూ. 10 వేల కోట్లు, 2006-07 లో రూ. 13 వేల కోట్లు, ఈ విధంగా సుమారు 33 వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. మరి తొమ్మిదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన తెలుగుదేశం ప్రభుత్వం నీటిపారుదల ప్రాజక్టులను నిర్మించడానికి ముందుకు వచ్చిందా అని నేను అడుగుతున్నాను. ఈనాడు సభలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు లేకపోయినప్పటికీ, పత్రికా ముఖంగా గాని, మరొక విధంగా గాని వారు తెలుసుకుంటారని మనవి చేస్తున్నాను. వారు పరిపాలించిన 1995 నుండి 2004 సంవత్సరం వరకు ఈ రాష్ట్రంలో కరవు విలయతాండవం చేసింది. వారు ముఖ్యంగా నీటిపారుదల రంగాన్ని, వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన మాట మనందరికీ తెలుసు. అయితే రైతులకు కనీస మద్ధతు ధర లేదని ఈనాడు వారు మొసలి కన్నీరు కారుస్తున్నారు. కనీస మద్ధతు ధర లేదనే విషయమై నేను చెపుతున్నాను. దయచేసి అర్థం చేసుకోండి. కరవు విలయతాండవం చేస్తున్న తరుణంలో మేమంతా అనుకున్నాం , మా నాయకుడు అనుకున్నాడు--పెండింగు ప్రాజక్టులన్నింటిని నిర్మించడం ద్వారానే రాష్ట్రం వ్యవసాయ రంగంలో ముందుకు వెళుతుంది, అప్పుడే రైతులకు గాని, రైతు కూలీలకు గాని గిట్టుబాటు ధర లభించడంతోపాటు, వారి జీవన విధానం బాగుపడుతుందని. అందులో భాగంగానే చేపట్టిన కార్యక్రమం జలయజ్ఞం. లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి ఒక కోటి ఎకరాలకు అదనంగా సాగునీరు కల్పించాలనే లక్ష్యం రాష్ట్రంలోనే కాకుండా, దేశంలోనే సంచలనాన్ని కల్గించింది. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రతిష్ఠాత్మక, విప్లవాత్మక నిర్ణయం తీసుకోవడం జరిగింది. మన ప్రధాని గాని, దేశంలోని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు గాని ఈ రాష్ట్రంలో జరుగుతున్న జలయజ్ఞం కార్యక్రమం ఏ విధంగా జరుగుతున్నదో పరిశీలించడానికి ఈ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసుకుని సందర్శించిన విషయం మనందరికీ తెలిసిందే. నేను ఇంతకు ముందే తెలుగుదేశం హయాంలో జరిగిన సంఘటనల గురించి చెప్పాను. అయితే తెలుగుదేశం పార్టీ నాయకులు జలయజ్ఞం కార్యక్రమం అమలుపట్ల చేస్తున్న ఆరోపణలను ఈ సందర్భంగా ఖండిస్తున్నాను. వారి ఆరోపణలు ఖండిస్తూ మన మంత్రిగారు గాని రాష్ట్ర ముఖ్యమంత్రి గాని అనేక పర్యాయలు చెప్పడం జరిగింది. ఈ విషయంలో వారికి ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా వారి అనుమానాలు నివృత్తి చేయడానికి గాను ప్రతి ప్రాజక్టు నిర్మాణ స్థలం వద్ద నిపుణులతోనూ, అదే విధంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల సమక్షంలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సందర్భంగా కనీసం ఒక్క లోపం కూడా చూపించలేకపోయిన ప్రతిపక్షం వారు రాజకీయ లబ్ది కోసం, ఈ ప్రాజెక్టులు పూర్తి

చేసినట్లయితే, వారికి రాజకీయ మనుగడ ఉండదనే ఆలోచనతో ఈ విధంగా అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నిస్తున్నారని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, దేవాదుల ప్రాజక్టు గురించి ఒకసారి మీ ముందు చెప్పవలసిన అవసరం ఉంది. తెలుగుదేశం పార్టీ హయాంలో 2003వ సం.లో నాటి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడుగారు దేవాదుల ప్రాజక్టుకు ఫౌండేషన్ వేయాలని చెప్పి, పెద్ద పెద్ద ఫోటోలు తీసుకుని ఎన్నికల ముందు పత్రికల్లో ప్రకటనలు చేశారు. ఈ సందర్భంగా నేను వారిని ప్రశ్నిస్తున్నాను --మరి మీరు దేవాదుల ప్రాజక్టు నిర్మాణాన్ని ఎందుకు ముందుకు తీసుకుని వెళ్లలేకపోయారు? ఆస్ట్రియా ప్రభుత్వం అప్పుగా రూ. 3300 కోట్లు ఇస్తామని చెప్పగా, వీళ్లు అందులో దండుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఆ ప్రాజక్టును ప్రారంభించాలనే ఆలోచన చేశారు. అయితే ఒక సంవత్సరం అయిన తరువాత, ఆస్ట్రియా ప్రభుత్వం వారు చెప్పారు--మేము ఇచ్చేది వస్తు రూపేణా, పైపుల రూపేణా ఇస్తాం, క్యాష్ రూపంలో ఇవ్వమని. దాంతో ప్రాజక్టు నిర్మాణం చేపట్టలేదు. ఆ విధంగా స్వార్థపూరిత రాజకీయాలు నడిపి, రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటున్న తెలుగుదేశం పార్టీకి ప్రజలు తప్పనిసరిగా మరోసారి గట్టిగా బుద్ధి చెపుతారని మనవి చేస్తున్నాను. మనం చేపట్టిన ప్రాజక్టులన్నీ కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉన్నాయని మనవి చేస్తున్నాను. ఇక్కడ మన మంత్రిగారు కూడా ఉన్నారు. క్వాలిటీ విషయంలో కూడా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. క్వాలిటీ కంట్రోలు పై ప్రత్యేక దృష్టిసారించి, ఒక Third Party Agency ను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా కొన్ని సూచనల్ని కూడా మంత్రి దృష్టికి తీసుకుని వస్తున్నాను. ప్రాజక్టుల నిర్మాణంలో ఏదైనా, ఎక్కడైనా అవినీతి జరిగితే, సంబంధిత అధికారులపై తక్షణమే చర్య తీసుకుని, వారికి సరైన శిక్ష విధించాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా కంట్రాక్టుల్లో గాని, నాణ్యతలో గాని ఎక్కడైనా లోపం ఉన్నట్లయితే, నిబంధనల మేరకు సంబంధిత ఇంజనీర్లను శిక్షించాలి. నేను ముఖ్యంగా ప్రతిపక్ష నాయకుల్ని అభ్యర్థిస్తున్నాను. దయచేసి ప్రాజక్టుల నిర్మాణంలో రాజకీయాలకతీతంగా వ్యవహరించండి. నీటిపారుదల ప్రాజక్టులు పూర్తయితే రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది, తద్వారా రాబోయే జనరేషన్స్ మనల్ని తలచుకుంటారు. కాబట్టి అందరూ సమన్వయంతో వ్యవహరించవలసిందిగా మనవి చేస్తున్నాను. అక్కడక్కడ చిన్న చిన్న తప్పులు దొర్లవచ్చు. జరగకూడదను అని, జరగదని నేను చెప్పడం లేదు. మనమంతా మానవ మాత్రులం. కాబట్టి తప్పులు జరిగినప్పటికీ మనమంతా పెద్ద మనస్సుతో జరిగిన తప్పుల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి, ఆ లోటుపాటుల్ని సవరించుకునే విధంగా సూచనలు చేయండి. రాష్ట్రాభివృద్ధి విషయంలో అన్ని పార్టీలు పార్టీలకు అతీతంగా పనిచేసినపుడే రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది.

అదే విధంగా మీకు తెలుసు అధ్యక్షా, ఇ.పి.సి. విధానం చాలా చక్కని విధానం. ఇందులో ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్దిష్ట కాలపరిమితిని కూడా సూచిస్తూ అనేకమైన చర్యలు తీసుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా భూసేకరణ విషయంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లను నియమించి, బాధితులందరికీ ఆమోదయోగ్యమైనటువంటి పరిహారం ఇప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్య ఎంతో అభినందనీయం, హర్షణీయమని మరొక్కసారి మనవి చేస్తూ, ప్రాంతాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధి కోసం శ్రమిస్తున్న రాజశేఖర్‌రెడ్డిగార్ని మరొక్కసారి అభినందిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క : అధ్యక్షా, జలయజ్ఞం అని పేరులోనే ఉంది ఇది మహా యజ్ఞమని. ఇది సామాన్యంగా చేయదగిన పని కానే కాదు. ఒక మహా గొప్ప కార్యం. అందుకే దీనికి యజ్ఞం అని పేరు పెట్టుకున్నాము. మనందరికీ తెలిసిందే. ఆంధ్ర రాష్ట్ర ఎకానమి మొత్తం agro-based economy. వ్యవసాయ భూముల మీదనే రాష్ట్ర ప్రజానీకం యొక్క జీవన విధానం ఆధారపడి ఉంది. ఎప్పుడైతే మన source of income భూముల మీద ఆధారపడి ఉందో, అటువంటి భూముల్ని నిర్లక్ష్యం చేయడం వల ప్రజల జీవన విధానం, ఆర్థిక విధానం అన్నీ కూడా ప్రభావితం అవుతాయి.

రా. 7.50

ఈ విషయం మన అందరికీ తెలిసిందే. గత ప్రభుత్వం ఈ నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వ్యవసాయ రంగాన్ని పక్కన పెట్టిన విషయం కూడా మనకు తెలిసిందే. ప్రస్తుతం మన అదృష్టం కొద్దీ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుంది. అలాగే రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో వ్యవసాయ రంగం గురించి, దానిపై ఆధారపడిన వారికోసం, భూములను బాగు చేయడం, ఆ భూములలో పంటలలు బాగా పండటం కోసం కావలసిన చర్యలు తీసుకుని, జలయజ్ఞం తీసుకుని ముందుకు పోతున్నారు.

మనకు తెలియంది కాదు, ఎప్పుడైనా, ఎక్కడైనా మహా యజ్ఞాలు జరిగినప్పుడు కొన్ని విఘ్నాలూ, అడ్డంకులు, ఆటంకాలూ కలుగుతూనే ఉంటాయి. కొన్ని దుష్టశక్తులు ఆ యజ్ఞాన్ని ఆపడానికి ప్రయత్నిస్తూనే ఉంటాయి. అయినా శక్తి మంతులు ఆ దుష్ట శక్తులను ఎదుర్కొని ఆ యజ్ఞాలను పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తూనే ఉంటారు. ఇందులోని భాగంగానే రాష్ట్రంలో రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం తప్పనిసరిగా కోటి ఎకరాలకు సాగు నీరు అందించాలనే కార్యక్రమాలు తీసుకుని ముందుకు పోతున్నది.

పొద్దున సభలో కొంతమంది గౌరవ సభ్యులు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తూ, ముఖ్యంగా మా ఖమ్మం జిల్లాలో సాగునీటికి సంబంధించినటువంటి ప్రాజెక్టులు, మరీ ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు వల్ల అక్కడ ఉన్నటువంటి భూములు ముంపుకు గురవుతన్న మాట వాస్తవం. అయినప్పటికీ కూడా , పోలవరం ప్రాజెక్టు చేపట్టకపోతే, ఖమ్మం జిల్లాకు కూడా పెద్దగా మేలు ఏమీ జరగదు అధ్యక్షా. ఆ ప్రాజెక్టును మొదలు పెడితే దానితో వచ్చే నీటి ద్వారా సాగు భూములు మిగతా జిల్లాలకు ఉపయోగపడతాయి తప్ప ఖమ్మం జిల్లాకు పెద్దగా ఉపయోగం ఉండదని చెబుతున్నారు.

నిజమే, అయితే, ఇక్కడ దానిని టేకప్ చేయకపోతే అక్కడ బ్యాక్ వాటరు స్టోరేజ్ అన్నది ఉండదు. ఆ స్టోరేజ్ ఉండక పోతే మా ఖమ్మం జిల్లాలో 4 లక్షల ఎకరాలకు ఉద్దేశించినటువంటి '' దుమ్మగూడెం ప్రాజెక్టుకు, రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ లకు '' నీరు సమృద్ధిగా దొరికే పరిస్థితి ఉండదు. కాబట్టి, ఖమ్మం జిల్లాలో సాగు నీరు కావాలంటే, ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ , దుమ్ముగూడెం ప్రాజెక్టులకు నీరు సమృద్ధిగా కావాలంటే తప్పనిసరిగా ఈ పోలవరం ప్రాజెక్టు కూడా టేకప్ చేయాలి.

అయితే, ఈ ప్రాజెక్టులను చేస్తున్నప్పటికీ కూడా రిహాబిలిటేషన్‌కు సంబంధించి కూడా చర్చ వచ్చింది అధ్యక్షా. దేశంలో ఎక్కడా లేనటువంటి మంచి రీహెబిలిటేషన్ స్కీమ్‌ని కూడా ఆంధ్ర దేశంలో ప్రవేశపెట్టారు అధ్యక్షా. దీనిని కేంద్ర ప్రభుత్వం, సెంట్రల్ వాటర్ కమీషన్ వారు కూడా అప్రిషియేట్ చేసిన విషయం తమకు

తెలుసు. కొన్ని చోట్ల ఈ ప్యాకేజ్ చాలా బాగున్నప్పటికీ కూడా మా జిల్లాకు సంబంధించినంత వరకూ ఖమ్మం జిల్లాలో పోలవరం వల్ల ఎవరు ముంపుకు గురి అవుతున్నారో , వాళ్ల గురించి , వాళ్లకు సంబంధించిన ప్యాకేజ్‌లో కొద్దిగా వ్యత్యాసం ఉందని నేను గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకు రాదలచుకున్నాను.

ముఖ్యంగా మా జిల్లా మోర్‌దేన్ హాఫ్ ఆఫ్ ది మండల్స్, 50 పర్సెంట్ మండల్స్ ట్రైబల్ మండల్స్ ఉన్నాయి. ఇవి ఉండటం మూలంగా అక్కడ వన్ ఆఫ్ 70 యాక్టు ఉంది ఇది ఉండటం వల్ల అక్కడ వున్నటువంటి భూములకు రిజిస్ట్రేషన్సు లేవు. ఎక్కడైతే రిజిస్ట్రేషన్సు లేవో అక్కడ భూముల ధరలను నియంత్రించడానికి కాంపిటీషన్ కూడా తక్కువగా ఉంటుంది. కాబట్టి , దానిని బేస్ చేసుకుని ఇస్తున్న ప్యాకేజ్ విధానాన్ని కొంచెం సడలించి , ఖమ్మం జిల్లా పోలవరం ముంపు బాధితులకు, ప్రత్యేకంగా ఒక ప్యాకేజ్ ఇచ్చే విధంగా ఆలోచన ఏదైనా చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకొని వస్తున్నాను.

ఎక్కువ శాతం ట్రైబల్సు, ఎస్సీలు ఉన్నారు కాబట్టి, వాళ్లకు ఇచ్చిన డబ్బులు అక్కడ తక్కువ రేట్లు ఉన్నప్పటికి కూడా , బయటకు వచ్చి వాళ్లు కొనుక్కోవలసిన పరిస్థితి ఉంది కాబట్టి, బయట వారు కొనుక్కునేందుకు బాగా కాంపిటీషను ఉంటోంది. అయితే, వన్ ఆఫ్ 70 యాక్టులో వున్న వారు బయటకు వచ్చి ఆ పరిసర ప్రాంతాలలోభూములు కొనుక్కునే పరిస్థితి లేదు. ఎందుకంటే బయట భూములు ఎక్కువ ధరతో ఉన్నాయి. కాబట్టి ఈ వన్ ఆఫ్ 70 యాక్టులోని వారు ఆ బయట భూములను కొనుక్కోలేని పరిస్థితి ఉంది. కాబట్టి వారికి ఆ ఖరీదుకు తగిన విధంగా ప్యాకేజ్‌ని ఇచ్చే ఆలోచన చేసినట్లైతే వారికి తప్పనిసరిగా మేలు జరుగుతుందని తమకు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

ఈ రోజు జల యజ్ఞం అనే మంచి కార్యక్రమాలు తీసుకుంటున్నారు కాబట్టి ఆ ఫలాలు మా జిల్లా రైతులకు, ముంపుగు గురి అవుతున్న రైతులకు కూడా అందాలని మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తూ, తప్పని సరిగా దీనిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాజలింగం : అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషం . రూ. లక్ష కోట్ల ఖర్చుతో కోటి ఎకరాల భూమిని సేద్యానికి తెచ్చే ఈ కార్యక్రమం ఇది. దీనిని మన అభినవ భగీరథుడు రైతు బిడ్డ, రాజశేఖర రెడ్డి గారు తలపెట్టడం ఎంతో ముదావహం . కాని ఒకనాటి మా దుర్గ, ఆవేదన మీకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడు గాని ఈ సభకు దాని మూలంగా ఈ జల యజ్ఞం యొక్క ప్రాముఖ్యత ఏమిటో అర్థం కాదు.

గౌ. పి. వి. నర్సింహా రావు గారు , హనుమ కొండ నియోజక వర్గం నుంచి కేంద్రంలో ఎంపీగా ఉన్నారు. ఎన్నో పదవులు నిర్వహించారు. ఆయన మా చేర్యాల నుంచి బయలు దేరారు. అప్పుడు నేను చేర్యాల సమితి ప్రెసిడెంట్‌గా ఉండే వాడిని. 1981 నుంచి 1986 వరకు. లక్ష్మయ్య గారు అప్పుడు రాజకీయాలలోకి రాలేదు. 1983 లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు, కాంగ్రెసు వారు గడప దాటి అవతలికి పోయే పరిస్థితి లేని సమయంలో 1984 లో ఎన్నికలు వచ్చాయి. అప్పుడు పి.వి. నర్సింహా రావు గారు కేంద్రంలో హోం శాఖా మంత్రిగా ఉన్నారు. వారు నా వద్దకు వచ్చి ఎన్నికలు సమీపిస్తున్నాయి, ఎలా చేద్దామని అడిగినప్పుడు, నేను , '' అయ్యా మనం అవతలకు పోయి మాట్లాడే పరిస్థితి లేదు, ఈ సందర్భంలో మీరు ఏదైనా పని చేయకపోతిరి . ఖాజీపేట వ్యాగన్సు ఫ్యాక్టరీ, అటు పోయె, ఇటుపోయె, ఇప్పుడు మేము మొఖం ఎత్తుకుని

తిరిగే పరిస్థితి కూడా లేదు. కాబట్టి, మీరు ఏదైనా కార్యక్రమం చేయండి '' అని చెప్పడం జరిగింది. వారు ఏం కార్యక్రమం అని అడిగితే, నేను గోదావరి నీరు శతకోటి ఘనపుటడుగులు వృధా పోతున్నది. ఆ ప్రాంతంలో 100 లేక 150 కిలో మీటర్సులో మేము ఉంటున్నాము. మరి మీరు ఇప్పుడు ఈ నీరు వృధా పోకుండా ఏదైనా కార్యక్రమం చేయండి అని అడగడం జరిగింది. అప్పుడు వారు, '' ఏమయ్యా, రాజలింగం, నీవు చెప్పింది చంద్రుని తెచ్చి చేతికి అందించినట్లుంది, ఇదేమిటని ? '' వారు విచిత్రంగా వాపోయారు.

మిస్టర్ ఛైర్మన్ : ప్రక్క ప్రక్క నియోజక వర్గాల వారు మీరిద్దరూ కలసి కూర్చుని మాట్లాడుకుంటే బాగుంటుంది. ఇక్కడ చర్చ వేరే వారికి ఛాన్స్ ఇవ్వండి.

శ్రీ ఎన్. రాజలింగం : అవునండీ, ఈ జల యజ్ఞం యొక్క ప్రాముఖ్యం, ప్రాశస్త్యం గురించి వారు అర్థం చేసుకోవడం లేదు. ఏమేమో వివిధ రకాలుగా మాట్లాడుతున్నారు. మిత్రులు ఎన్నికలప్పుడు మాతో కలసి ఉన్నారు. సభ్యులు సీతారాములు గారు, దిలీప్ కుమారు గారు మాతో అప్పుడు కలసి ఉన్నారు. ఇప్పుడు , ఇక్కడ ఏదో మీకు మాకు పనికి రాని వారితో సయ్యాటలాడుతున్నారు.

(అంతరాయం )

మీరూ మేమూ అప్పుడు కాదు, ఇప్పుడు కూడా కలిసే ఉన్నాం . వారు ఆ విధంగా ఏరోటి కాడ ఆ రోటి పాట పాడటం కాదు. సార్. ఒక్కటి సార్, జలయజ్ఞం యొక్క ప్రాముఖ్యం, ప్రాశస్త్యం గురించి తెలుసుకోవాలి.

(అంతరాయం )

**రా.8.00**

నేను వారిని నిందించడం లేదు. వాళ్లూ, మేము అందరం కలిసి పోరాటాలు చేశాము. కాబట్టి కలిసి పనిచేద్దామంటున్నాను. దానిని దృష్టిలో పెట్టుకొని జల ఘాతకులకులతో కలవద్దని చెబుతున్నాను తప్ప వాళ్లను హర్ట్ చేయడం లేదు. స్వర్గీయ పివి నరసింహా రావు గారు ఇక్కడ ముఖ్యమంత్రిగా పని చేయడంతో పాటు కేంద్రంలో అనేక పదవులు నిర్వహించారు. వారితో మాకున్న అనుబంధం మేరకు వారు మాకు చంద్రుణ్ణి తీసుకురమ్మంటారా అని అడిగిన పరిస్థితుల్లో మేం 1984 అక్టోబర్‌లో అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి గారిని జనగాం తీసుకొచ్చిన సందర్భం అది. అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న రామారావు గారు కూడా వచ్చారు. అప్పుడు మేం చేర్యాల పరిస్థితిని ఆమె దృష్టికి తీసుకొస్తే దాని ప్రాముఖ్యం, ప్రాశస్తంను గుర్తించి పోచంపాడు ప్రాజెక్టుకు స్పాట్‌లోవాగ్దానం చేశారు. దాని కోసం అప్పుడు రూపకల్పన జరిగింది. అప్పటి నుండి మేం ఎన్నోసార్లు ప్రయత్నం చేయడం జరిగింది. చివరికి పది సంవత్సరాల తరువాత అది వక్రరూపం దాల్చి వరద కాలువగా రూపాంతరం చెందింది. అప్పుడు కేంద్రంలో కమాలుద్దీన్ అహ్మద్ గారు మంత్రిగా వున్నారు. గోదావరి నది మీద పోచంపాడు వద్ద రు. 960 కోట్లతో వరద కాలువకు అప్పుడు ప్రధానిగా శ్రీ పి.వి. నరసింహారావు గారు ముఖ్యమంత్రిగా విజయభాస్కర రెడ్డి గారు ఉన్నప్పుడు దానికి శంఖుస్థాపన చేయడం జరిగింది. 1993 వ సంవత్సరం నుండి మరి పది సంవత్సరాలు అయినా కూడా తెలుగుదేశం ప్రభుత్వంలో దాని కోసం అయిదు పైసలు కూడా ఖర్చు పెట్టలేదు. తెలుగుదేశం ప్రభుత్వం వివక్షతతో ఆపి వేసింది. ఆ విధంగా 1993వ సంవత్సరంలో శంఖుస్థాపన్ని ఆపివేసిన ఘనత తెలుగుదేశం వారిది. నేను శాసనసభ్యుడిని

అయిన తరువాత మళ్లీ పోరాటాలు చేసి ఉద్యమాలు చేసి చంద్రబాబునాయుడిని అదిరించి, బెదిరించి ఆ ప్రాజెక్టు కోసం కృషి చేయడం జరిగింది. అప్పుడు లక్ష్మయ్య గారు, వీరయ్య గారు ఇలా మేమంతా 20 మందిమి దాని కోసం కాకులు దూరని కారడవులలో ఇచ్చంపల్లి ప్రాజెక్టు కోసం ఉద్యమాలు, ఆందోళనలు చేస్తున్న సమయంలో వీరయ్య గారిని నక్సలైట్లు కిడ్నాప్ చెయ్యడం జరిగింది. ఆ పరిస్థితులలో అకస్మాత్తుగా చంద్రబాబు నాయుడు గారు దేవాదుల ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమాన్ని లక్ష్మయ్య గారి భుజం మీద పెట్టారు. ఆయన మంచిగానే చేస్తున్నారు, సంతోషం. ఎందుకంటే, గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో మేము 20 మంది ఎం.ఎల్.ఏలం పోచంపాడు, ఇచ్చంపల్లి ప్రాజెక్టుల కోసం ఉద్యమాలు చేస్తున్న తరుణంలో వాళ్లు వేసిన పునాది రాళ్లు సమాధిరాళ్లు అయ్యాయని, మేము వాటిని పాలతో కడిగి ఎక్స్‌పోజ్ చెయ్యడం జరిగింది. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు దేవాదుల ప్రాజెక్టును మూడు వేల కోట్లతో ప్రారంభించారు. ఆ తరువాత అది వివిధ మలుపులు తిరిగింది.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నలభై ఆరు వేల కోట్లతో ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందులో 20 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు తెలంగాణా ప్రాంతానికే కేటాయించబడినవి. అందులో చొక్కారావు స్కీమ్ ఒకటి, శ్రీపాదరావు ప్రాజెక్టు ఒకటి, దేవాదుల ప్రాజెక్టు, చేవెళ్ల నుండి ప్రాణహిత వరకు చేపట్టిన చేవేళ్ల ప్రాణహిత ప్రాజెక్టు మొదలైనవన్నీ ఉన్నాయి. ఇప్పుడు నా నియాజకవర్గం చేర్యాలకు సంబందించి వెయ్యి నుండి పన్నెండు వందల కోట్లతో ప్రాజెక్టు పనులు నడుస్తున్నాయి. అయిదారు రోజుల క్రిందట నా నియోజకవర్గంలోని గండిరామారం దగ్గర జరుగుతున్న మల్లన్నగండి బ్యాలన్సింగ్ రిజర్వాయర్ పనులకు సంబంధించి ఆ ప్రాంతంలోని ట్రైబల్స్ దాదాపు 500 మంది నిర్వాసితులమవుతామనే ఉద్దేశ్యంతో వాటికి ఆటంకం కలిగిస్తున్నారు. ఆ ప్రాంతం పూర్తిగా గిరిజన ప్రాంతం. మూడు కిలోమీటర్ల డౌన్‌కి పోతే మొత్తం అరకులోయ లాగ ఉంటుంది. ఆ ప్రాంతం అంతా గుట్టలుగుట్టలుగా ఉంటుంది. ఉదయం పది గంటలకైనా సూర్యుడు కనిపించని పరిస్థితి. అక్కడ ఎక్కువ రేట్లు ఉన్నాయి. నిర్వాసితులైన ఆ గిరిజనులు తమకు పరిహారం ఎక్కువ కావాలని కోరుతున్నారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి గారితో మాట్లాడి పరిష్కరిస్తానంటే వారు శాంతించారు. తరతరాలుగా నివసిస్తున్న ఆ ట్రైబల్స్ దాదాపు 500 ఎకరాలు కోల్పోతున్నారు కాబట్టి వారికి సరైన పునరావాసం కల్పించడంలోనూ తగిన పరిహారం ఇప్పించడంలోనూ మానవతాదృక్పధంతో వ్యవహరించి అతి తొందరంగా తగిన చర్యలు తీసుకోవాలని నేను మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మంత్రి గారు ఈ జలయజ్ఞం కార్యక్రమంలో కలిగే విఘాతాలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ అత్యుత్సాహంతో వ్యవహరించకుండా మీడియా తబ్బిబ్బు చేసినా పట్టించుకోకుండా ఈ జలయజ్ఞం కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించాలని ఒక మిత్రునిగా సలహా ఇస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదనే అజిటేషన్స్ వచ్చాయి. అందుకే ముఖ్యమంత్రి గారు తలపెట్టిన ఈ జలయజ్ఞం కార్యక్రమం యొక్క ప్రాముఖ్యాన్ని, ప్రాశస్త్యాన్ని గుర్తించి ఎవరు ఎన్ని ఎగ్గులు చేసినా పట్టించుకోకుండా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసి ఆచంద్రార్కం నిలిచిపోయేలా జలయజ్ఞం కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, 2004 జూన్ నెలలో మన ప్రియతమ నాయకులు డా. రాజశేఖర రెడ్డి గారు కోటి ఎకరాలకు సాగునీరు కల్పించాలన్న ఉద్దేశ్యంతో లక్ష కోట్ల రూపాయలతో జలయజ్ఞం కార్యక్రమాన్ని తీసుకురావాలని సంకల్పిస్తే ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నవారు నీరు ఎక్కడ ఉందని, నీరున్నా డబ్బులు ఎక్కడ

ఉన్నాయనే ధోరణిలో మాట్లాడడం జరిగింది. తద్విరుద్ధంగా రాష్ట్రంలో దాదాపు నాలుగు వేల టి.యం.సిల నికర జలాలు మరియు మిగులు జలాలు వృధాగా సముద్రంలో కలిసిపోతున్న అంశాన్ని గుర్తించి రాష్ట్రంలో భారీ మధ్యతరహా మరియు చిన్నతరహా ప్రాజెక్టులు మన ముఖ్యమంత్రి గారు తీసుకురావడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గత మూడు సంవత్సరాలలో దాదాపు 12 లక్షల ఎకరాలకు సాగునీరు కల్పించిన విషయం అందరికీ తెలిసిందే. బడ్జెట్ పరంగా చూసినట్లయితే తెలుగుదేశం ప్రభుత్వం తన 9 సంవత్సరాల కాలంలో ఈ సాగునీటి ప్రాజెక్టుల కోసం కేవలం పది వేల కోట్ల రూపాయలు మాత్రమేఖర్చు చేసింది. ఈ మూడు సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనా కాలంలో ఆంధ్ర ప్రాంతానికి రు. 10.361 కోట్లు బడ్జెట్ పెట్టి దాదాపు రు. 5,600 కోట్లు వ్యయం చేశారు. రాయలసీమ ప్రాంతానికి ఈ మూడు సంవత్సరాలలో రు. 8,375 కోట్లు బడ్జెట్ ప్రతిపాదిస్తే దాదాపు రు. 5,678 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అదే విధంగా తెలంగాణా ప్రాంతానికి మూడు సంవత్సరాలలో రు. 14,937 కోట్లు బడ్జెట్ ప్రతిపాదిస్తే దాదాపు రు. 11,791 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అంటే, మెత్తం ఈ మూడు, నాలుగు సంవత్సరాలలో దాదాపు రు.33,675 కోట్ల బడ్జెట్ ప్రతిపాదించి ఇంతవరకూ రు. 23, 787 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

**రా.** 8.10

ప్రాజెక్టుల కోసం దాదాపు 341870 ఎకరాల భూమి అవసరమని తెలిపితే ఇంత వరకు దాదాపుగా 168500 ఎకరాలు సేకరించడం జరిగింది. అందులో 8900 హెక్టార్ల ఫారెస్ట్ భూమి సేకరిస్తే, దానికి పరిహారంగా అడవుల పెంపకం కోసం 10 వేల హెక్టార్లతోఒక ల్యాండు బ్యాంకును ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్రంలో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో వున్న ప్రభుత్వం ఈ జలయజ్ఞానికి మద్దతు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఎఐబిపి ద్వారా నిధులు సమకూర్చిన విషయం మీకందరికీ తెలుసు . ఈ మూడు సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టులకు 80 అనుమతులు సెంట్రల్ గవర్నమెంటు నుంచి తీసుకొచ్చారు. టిడిపి పాలనలో తొమ్మిదేళ్ల కాలంలో కేవలం 17 ప్రాజెక్టులకు మాత్రమే అనుమతులు తీసుకొచ్చారు. ప్రాజెక్టులకు సంబంధించి సిబ్బంది తక్కువగా వుందనే ఉద్దేశ్యంతో కొత్తగా 547 ఎ.ఇ. పోస్టులను భర్తీ చేయడం జరిగింది. త్వరలోనే మరో ఆరు వందల పోస్టులను భర్తీ చేయడం కోసం నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగింది. దాదాపు 680 మందిలో 116 మంది ఎఇ,ఇఇ,సిఇలకు ప్రమోషన్ ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, రాయలసీమకు సంబంధించి అనంతపురం జిల్లాలో హంద్రీ నీవా ప్రాజెక్టు జరుగుతోంది. గతంలో పాలించిన యన్.టి. రామారావుగారు గానీ, చంద్రబాబు నాయుడు గారు గానీ ఈ హంద్రీ నీవా ప్రాజెక్టుకు మూడు సార్లు పునాది రాళ్లు వేయడం జరిగింది. యన్.టి. రామారావుగారి కాలంలో గానీ, తొమ్మిదేళ్లు పాలించిన చంద్రబాబు పాలనలో గానీ ఈ హంద్రీనీవా ప్రాజెక్టుకు కేవలం రూ. 13 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. అయితే రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే హంద్రీనీవా మొదటి దశకు రూ. 13 కోట్లు, రెండవ దశకు రూ. 4076 కోట్లు కేటాయిస్తే ఈరోజు యుద్ధ ప్రాతిపదిక మీద హంద్రీనీవా కార్యక్రమాలు జరుగుతున్న విషయం మీకందరికీ తెలుసు . ఈరోజు తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ఆధునీకరణకు రూ. 500 కోట్లు, పెన్నా డెల్టా ఆధునీకరణకు రూ. 500 కోట్ల ప్రపోజల్స్ తయారుచేసి, టెండర్స్ పిలిచే స్టేజీకి రావడం జరిగింది. ఈరోజు ప్రతిపక్షాల వారు అంటున్నారు, మీరు కట్టినటువంటి ప్రాజెక్టుల కొట్టుకపోతున్నాయి, ప్రాజెక్టులు లేవు, నీళ్లు లేవు, జలయజ్ఞం లేదని అంటున్నారు. 1994-2004 సంవత్సరాల మధ్య కాలంలో తెలుగుదేశం హయాంలో నిర్మించినటువంటి చిత్రావతి, మద్దిలేరు, ఔకు, కండలేరు, వెలుగోడు ప్రాజె

క్టులలో నాశిరకం పనులు చేశారు, ఈనాటి వరకు కూడా ఆ పనులు ప్రాజెక్టులకు అనుకూలంగా లేవు. ఆనాడు నాశిరకం పనులు జరిగితే, ఈనాడున్న ప్రభుత్వం వాటి మరమ్మత్తుల కోసం ఖర్చు చేస్తోంది.

జలయజ్ఞం ద్వారా లక్ష కోటి రూపాయలు ఖర్చు చేసి కోటి ఎకరాలకు నీరందించడమంటే కేవలం మాయ మంత్రాలతో, ఒక సంవత్సరం, రెండు, మూడు సంవత్సరాలలో అయ్యే పని కాదు. ఇది నిరంతరమూ జరిగే పని . ప్రతిపక్ష నాయకులు సదుద్దేశ్యంతో ఆలోచించాలి . భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా దాదాపు 65 మీడియం, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కడుతున్న సందర్భంలో కొద్దోగొప్పో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్న విషయంపై వారు కూడా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇచ్చి , ఈ ప్రాజెక్టులు సక్రమమైన రీతిలో జరగడానికి నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వాలని కోరుతూ, మరొకసారి ముఖ్యమంత్రి రాజ శేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం, మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య గారు చేపట్టిన జలయజ్ఞానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలియజేస్తూ, సమర్థవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, దేశంలోనే ఈ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో వుంచి పేరు తీసుకరావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో వున్నారు. )

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు టైము రాత్రి 8.15 గంటలవుతోంది, అందువల్ల ఎక్కువ టైము తీసుకోదలుచుకోలేదు. కేవలం మా నియోజకవర్గానికి సంబంధించి ఒకటి, రెండు అంశాలను ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రస్తావించవలసిన అవసరం వుంది. ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞం మంచి కార్యక్రమం, దాన్ని ఎవ్వరూ కూడా వ్యతిరేకించడం లేదు, దానిలోని అక్రమాలను మాత్రమే వ్యతిరేకిస్తున్నారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తు పెట్టుకుని, సభ్యులందరూ చెప్పారు కాబట్టి ఆ అక్రమాలను రెక్టిఫై చేసుకుంటే మంచి కార్యక్రమం అవుతుంది, ప్రతిష్ట పెరుగుతుంది.

జలయజ్ఞం ద్వారా కొత్త ప్రాజెక్టులు కడుతున్నారు, మంచిదే. కాని అంతకు ముందున్న ప్రాజెక్టులు నిర్లక్ష్యం చేస్తున్నారు . కొత్తవి ఎప్పుడు వస్తాయో తెలియదు గానీ ఉన్నవి పోతున్నాయి కాబట్టి ప్రధానంగా ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. ప్రకాశం జిల్లాలోని రాళ్లపాడు ప్రాజెక్టును ఎప్పుడో 50 సంవత్సరాల నాడు క ట్టారు. పది సంవత్సరాల నుంచి చేపల పెంచే వారి కుట్రలకు అది బలైపోయింది. ఐదు సంవత్సరాలకు పూర్వం ఒకసారి చేపలు పెంచేవారు సకాలంలో నీళ్లు తీయనందువల్ల ఒకసారి కొట్టుకు పోతే, దాన్ని నాలుగేళ్లు తంటాలు పడి మళ్లీ కట్టారు. ఈ సంవత్సరం రూ. 38 లక్షలు రిపేర్లకు డబ్బులిస్తే, ఆ డబ్బు సకాలంలో ఖర్చు చేయడానికి వీలు లేకుండా, నీళ్లు ఖాళీ చేయనందువల్ల ఈ సంవత్సరం మళ్లీ వర్షాలకు కొట్టుకుని పోయింది. 16 మంది లస్కర్లు ఉండవలసిన చోట, ఆ ప్రాజెక్టుకు సంబంధించి కేవలం ఆరుగురు లస్కర్లు మాత్రమే వున్నారు. ఇద్దరు ఇంజినీర్లు ఉండవలసిన చోట ఒక్క ఇంజినీరు కూడా లేరు. ఈ రాళ్లపాడు ప్రాజెక్టుకు మోకాలి లోతు గుంతలు పడితే తట్టెడు మట్టి పోసేవాడు కూడా లేడు. ఆ ప్రాజెక్టు మీద ఒక్క కరెంటు బల్బు కూడా వెలగడం లేదు. ఒక్క లస్కర్ కూడా అక్కడ పడుకోవడం లేదు. గేట్లు తెర వడానికి రెండు మోటార్లుంటే అవి రెండూ కూడా చెడిపోయాయి. మొన్న ప్రాజెక్టుకు ప్రాబ్లం వచ్చిన తర్వాత ఇప్పుడు దాన్ని హడావుడిగా బాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం అది చెడిపోయినపుడు ఇంజినీర్లు హైదారా బాదు నుంచి, పలు చోట్ల నుంచి వచ్చి, ఇది మావల్ల కాదు, ప్రాజెక్టులోని నీళ్లన్నీ తీసేసిన తర్వాత చేయగలమని చెబితే, నర్సారావుపేట నుంచి ఒక చిన్న ప్రైవేటు మెకానిక్ తన బృందంతో వచ్చి, నీళ్లన్నీ నిలబెట్టి దాన్ని రిపేరు చేశాడంటే మన ఇంజినీరింగ్ డిపార్టుమెంటుకు ఎంత సిగ్గుచేటో మీరు గమనించాలి. వాళ్లు ఎందుకు ధైర్యం

చేయలేదంటే, పొరపాటు జరిగితే ఎవరైనా తిడతారేమోనని, ఉద్యోగం పోతుందేమోననే భయంతో వాళ్లు సాహసం చేయలేదు. కాని అతను మాత్రమే సాహసం చేశాడు, మంచి పని చేశాడు. కాబట్టి ఆయనకు మీరు ఏదైనా అవార్డు ఇచ్చి అభినందిస్తే అతనికి తృప్తి ఉంటుంది. ఇప్పటికైనా ఆ ప్రాజెక్టుకు సంబంధించి అన్ని రకాలైన చర్యలు తీసుకుని మొత్తం రైతులను ఆదుకోవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను.

శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి అయిపోయి చాలా సంవత్సరాలైంది. ఇటీవల కూడా ఆ ప్రాజెక్టుకు సంబంధించిన నిర్వాసితుల సమస్య చర్చకు వచ్చింది. సోమశిల ప్రాజెక్టు కట్టి చాలా రోజులైంది, మొన్న వర్షాలు కురిసినపుడు, ఒక గ్రామానికి చెందిన ప్రజలు ఎటూ పోలేక అక్కడే నిలబడిపోయిన విషయం పత్రికలలో మీరు చూశారు. నిర్వాసితులను మీరు నిర్లక్ష్యం చేస్తే చాలా ప్రాబ్లం అవుతుంది. ఇతర దేశాలలో ఎక్కడైనా ముందు నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేసి తర్వాత ప్రాజెక్టులు కడతారు. ఇప్పటికీ గుండ్లకమ్మ నిర్వాసితుల సమస్య అలాగే వుంది. వెలుగోడు ప్రాజెక్టు నిర్వాసితుల సమస్య వుంది . ఈ మధ్య కాలంలో ఇపిసి పద్ధతి పెట్టి ఆ కొత్త స్కీములో డబ్బులు ఇచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ పెరిగిపోయింది. ఎకరం రూ. 10 వేలకు సేక రించగలిగే భూములు ఎకరం రూ. 10 లక్షలకు పెరిగిపోయింది. దీని వల్ల మీకు కూడా భూమి దొరకనటు వంటి ఇబ్బంది వుంది. నిర్వాసితుల విషయంలో మాత్రం సమస్యలు పరిష్కారం చేయడం కోసం అన్ని చర్యలు తీసుకోండి, తర్వాతే ప్రాజెక్టులు కట్టండి. పాత ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయకండి. మాప్రాంతంలో రైలు గట్ల దగ్గర చెరువులున్నాయి . గతంలో తుఫానులు వచ్చి ఈ చెరువులు తెగిపోయాయి. ఈ చెరువుల వల్ల రైలు గట్లు తెగిపోయి చాలా కెలామిటీ జరిగిన విషయం మీకు తెలుసు . రెండు సంవత్సరాల నుంచి పన్నెండు చెరు వులకు క్లియరెన్స్ ఇచ్చినా ఆరు చెరువులకు సంబంధించిన పనులు ఇప్పటికీ ప్రారంభించడం లేదు. చెన్నై–విజయవాడ మధ్యలో వుండే రైలు గట్ల దగ్గర వుండే చెరువుల మరమ్మత్తులను జాప్యం చేయకండి, వెంటనే వాటిని చేపట్టండి. మళ్లీ తుఫానులు వచ్చేది సెప్టెంబరులో కాబట్టి చాలా టైముంది , ఈ లోపల ఆ పనులు పూర్తి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, మాకు మాట్లాడడానికి అవకాశం రావడం చాలా కష్టంగా వుంది, ఏదో మీరు ఇచ్చారు చాలా సంతోషం . ఎందుకంటే ముందు బెంచీలలో వున్న వారికి ఇచ్చిన తర్వాతే మాకు అవ కాశం ఇస్తున్నారు. ఏదో రకంగా ఇప్పుడు అవకాశం వచ్చింది, సంతోషం . రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం వండర్ ఫుల్‌గా చేస్తోంది, నిజానికి ఏ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా జలయజ్ఞం చేపట్టింది. మంత్రి పొన్నాల లక్ష్మయ్యను అభినందిస్తున్నాను, చాలా మంచి నాలెడ్జ్ సంపాదించారు. ఆయన సివిల్ ఇంజినీర్, అయితే వున్న నాలెడ్జ్‌ను ఎక్సర్‌సైజ్ చేయడం వేరు. వారికున్న నాలెడ్జ్‌తో ప్రాజెక్టుల నిర్వహణను చాలా బ్రహ్మాండంగా చేస్తు న్నారు. ముఖ్యమంత్రిగారు సరైన వ్యక్తికి సరైన శాఖ ఇచ్చారని నేను అభినందిస్తున్నాను.

రా.8.20

ఈ జలయజ్ఞంలో భాగంగా రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం వండర్స్ చేస్తుంది. ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ ప్రభుత్వం జలయజ్ఞాన్ని చేపట్టింది. పొన్నాల లక్ష్మయ్యగారు చాలా మంచి నాలెడ్జ్ ఉన్నవారు. మీరు బెల్ కొడితే కూడా ఎవరూ ఆగడం లేదు. బెల్ కొడితే కూర్చోవాలి కాని ఎవరూ కూర్చోవడం లేదు. పొన్నాల లక్ష్మయ్యగారికి ఉన్న నాలెడ్జ్‌తో బ్రహ్మాండమైన ప్రాజెక్ట్సు నిర్మాణం జరుగుతుంది. సరైన వ్యక్తికి సరైన శాఖను ముఖ్యమంత్రిగారు ఇచ్చినట్లుగా భావిస్తాను. కళ్ల అద్దాలు ఏ రంగులో ఉంటే వారికి లోకమంతా అలా కనిపిస్తుంది. మేము కరెక్ట్ లెన్సుతో చూస్తున్నాము. భగవంతుడు ఇచ్చిన ఒరిజినల్ లెన్సుతో చూస్తున్నాము.

మొన్ననే ముఖ్యమంత్రిగారు విడుదల చేశారు. 53 వేల ఎకరాలకు వాటర్ నడుస్తుంది. పని జరుగుతుంది. నిజామాబాద్ జిల్లాలో నిజాం సాగర్ ఉంది. ఆ జలాశయాలు అన్నీ అలాగే కనపడతాయి. నిజాం జమానాలో నిర్మించబడింది. అది ఒక నిజామాబాద్‌కు సరిపడా నీరు ఇచ్చే ప్రాజెక్టు. దానిని రిపెయిర్ చేయాలి. జిల్లాలో మూడు వంతుల భాగానికి ఈ మధ్య సాగునీరు అందడం లేదు. లక్ష్మయ్యగారికి తెలుసు. ఆ కండిషన్నును ఫుల్‌ఫిల్ చేసి సాగునీరు వచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను. గుప్త ఎత్తిపోతల పథకం , హన్మకొండ ఎత్తిపోతల పథకం దానిని వాడుకున్నా రైతులకు చాలా న్యాయం జరుగుతుంది. కరీంనగర్ శ్రీపాద ఎత్తిపోతల పథకం కూడా ఉంది. వాటర్ లేని చోటికి వాటర్ పంపడం చాలా కష్టమైన పని. అటువంటి దానిని సులభతరం చేస్తున్నారు. ఢిల్లీ నుండి అనుమతులు తీసుకువచ్చి నిర్మాణం జరిగేట్టు చర్యలు తీసుకుంటున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిండు హృదయంతో అభినందిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు మీకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు): అధ్యక్షా, అనేకమంది చెప్పిన విధంగా జలయజ్ఞానికి మేము వ్యతిరేకము కాదు. కాని పునరావాస సమస్యలు కాంట్రాక్టర్ల అవినీతిని ఈ ప్రభుత్వం అడ్డుకోలేకపోతుందని భావిస్తున్నాను. దానికి ఉదాహరణగా భారత సిఎజి రిపోర్టులో 57, 58 పేజీలలో గోదావరి జిల్లాల వినియోగం అథారిటీ గురించి వ్రాశారు. అక్కడ ఐదు, ఆరు పాయింట్లు వ్రాశారు. అంచనాలు తప్పుగా తయారు చేయడం, ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడే అవసరాలకు నిబంధనలను వసతులు లేకపోవడం కారణంగా కాంట్రాక్టర్లుకు రు.359 కోట్ల మేర లబ్ధి చేకూరింది. పనులలో జాప్యానికి కాంట్రాక్టర్లపై విధించిన రు.36.36 కోట్లు లిక్విడేటర్ డ్యామేజి వసూలు చేయలేదు. భూసేకరణ, పునరావాస–పునఃపరిష్కార ప్యాకేజిలను అమలు చేయడంలో జరిగిన జాప్యం పనుల పురోగతికి అవరోధంగా మారింది. అవసరమైనంతగా విద్యుత్ సరఫరా ఉంటుందన్న హామీ లేకపోవడం చేత ఈ పథకాలను విజయవంతంగా అమలు చేయడమనేది సందేహాస్పదమే అని చాలా స్పష్టంగా వ్రాశారు. కేవలం గోదావరి జిల్లాల వినియోగం గురించి వ్రాశారు. రాజ్యాంగపరమైన సంస్థ సిఎజి వ్రాసింది. జలయజ్ఞాన్ని వ్యతిరేకించడం లేదు, ప్రాజెక్టులను వ్యతిరేకించడం లేదు, పునరావాసం అవినీతికి సంబంధించిన అంశాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. మా గుంటూరు జిల్లాకు సంబంధించి పులిచింతల ప్రాజెక్టు ఒక కల. దాని సాకారం చేయడానికి 2004 అక్టోబర్ 15న శంకుస్థాపన చేశారు చాలా సంతోషం . జూన్ 15న గుంటూరులో జరిగిన అభివృద్ధి సమావేశంలో ఆ ప్రాజెక్టును డిసెంబర్ 31, 2008 నాటికి పూర్తి చేస్తామని అన్నారు. కాని ఇప్పటికీ కేవలం 15 శాతం పనులు మాత్రమే పూర్తి అయ్యాయని ప్రభుత్వం అంగీకరిస్తుంది. అసలు ఈ ప్రాజెక్టును పూర్తి చేసే ఉద్దేశ్యం ఉందా అని అడుగుతున్నాను.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో పారుతున్న జలాలను సద్వినియోగం చేసుకోవాలని పెద్ద పెద్ద భారీ ప్రాజెక్టులు జలయజ్ఞం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మాట వాస్తవము. దానిని మేము సమర్థిస్తూ మద్దతు తెలియచేస్తున్నాము. జలయజ్ఞం పేరు మీద అవినీతి భారీయెత్తున పారుతుందనేది ఎంతవరకు సమంజసం? తెలంగాణా ప్రాంతంలో దేవాదుల ప్రాజెక్టు అమలు అవుతుందనే విషయం చెబుతున్నారు. కేవలం కాలువలు త్రవ్వడం వరకే వచ్చింది. ప్రాజెక్టు నిర్మాణం మాత్రం పూర్తి కాలేదు. అదేమాదిరిగా ప్రాణహిత, చేవెళ్ల తెలంగాణా ప్రాంతంలో ఉండే మెట్ట ప్రాంతం అది కూడా సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశ్యముతో ఆ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరిగింది. దానికి కూడా పురోగతి లేదనే విషయం మనందరికీ తెలుసు. తెలంగాణా ప్రాంతానికి చెందిన మంత్రివర్యులు బాగా అనుభవజ్ఞులు . బాగా రాటు

తేలిన వారు , విదేశాలలో చదువుకున్నవారు. వారి హయాంలో ఈ పనులు నిర్వహిస్తారని ఈ ప్రాజెక్ట్సు పూర్తి అయి మనందరం గర్విస్తామని ఆశిస్తున్నాను. పాలమూరులో జరిగిన జిల్లా సర్వ సభ్య సమావేశానికి, డిఆర్‌సి సమావేశానికి వెళ్లినపుడు , కల్వకుర్తి ఎత్తి పోతల పథకాన్ని మూడు దశలలో పూర్తి చేస్తామన్నారు. బిహెచ్‌ఇఎల్ మోటార్సు ఉపయోగించాలని ఒప్పందం ఉన్న మాట వాస్తవము. కాని వాటికి బదులు విదేశీ కంపెనీల నుండి వేరే మోటార్సు ఉపయోగిస్తున్నట్లుగా మనం ఒప్పందం చేసుకున్నట్టుగా తెలుస్తుంది. బిహెచ్‌ఇఎల్ మోటార్సుకు బదులు విదేశీ కంపెనీ మోటార్సు ఎందుకు తీసుకువస్తున్నారు? కాబట్టి ఏ సమావేశం సాఫీగా జరగడం లేదు. దాని మీద మొత్తం సమావేశం అంతా రసాబాసాగా జరుగుతుంది. ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలి. ఆ విధంగా చేసి సమావేశం నిర్వహణ సరిగా జరిగేట్టు జలయజ్ఞం ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేట్టుగా ప్రభుత్వం పూనుకుంటుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. వెంకట రామ రెడ్డిః అధ్యక్షా, డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత జలయజ్ఞం కార్యక్రమం చేపట్టి రైతాంగానికి మేలు చేస్తున్నారు అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. నిజామాబాదు జిల్లాకు ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతంలో కల్వకుర్తి, భీమా, దేవాదుల ఇంకా రకరకాల ప్రాజెక్టులు కట్టడం జరుగుతుంది . చాలా సంతోషము. ప్రాజెక్ట్సు కట్టండంలో చాలా లేటు అవుతుందని చాలా మంది పెద్దలు మాట్లాడుతూ చెప్పడం జరిగింది. అది టెక్నికల్‌గా ఎకనామికల్‌గా ఏ గవర్నమెంట్ కూడా అనుకున్న పరిస్థితులలో అన్నీ టైమ్‌లో సాధించడం జరగ లేదు. ప్రాజెక్ట్సు కట్టాలని మోటివేషన్ ప్రభుత్వానికి ఉందని అభినందిస్తున్నాను. రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం కొత్త ప్రాజెక్ట్సు చేపట్టి రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యముతో నీరు అందించడం జరుగుతుంది. ఎప్పుడో ప్రభుత్వం చేసిన తప్పులను ఈ ప్రభుత్వానికి సవరించే అవకాశం వచ్చింది. ఎప్పుడో కట్టిన నిజాం సాగర్ వల్ల రైతులకు చాలా ప్రయోజనం ఉంది. టేల్యాండ్ ఆయకట్టుకు 53 వేల ఎకరాలకు ఇంకా 37 వేల ఖర్చు చేస్తున్నారు అయినప్పటికీ ఏమి లేదు. ప్రభుత్వానికి మీ ద్వారా చిన్న సూచన చేస్తున్నాను. వాటర్ ఈజ్ మోర్ ప్రీషియస్ దేన్ మనీ. డబ్బు కంటే విలువైనది నీరు. ఇండస్ట్రీస్ , మినరల్ వెల్త్ ద్వారా కాని ఫారెన్ ఎక్స్‌చేంజ్, ట్యాక్స్ ద్వారా కాని ఏప్రభుత్వమైనా డబ్బు ఎంతైనా సంపాదించవచ్చు. ఏ ప్రభుత్వమైనా నీళ్లు ఎంతో పిరంగా ఇస్తుంది. ఎన్ని ఎకరాలకు సాగునీరు ఇస్తుందనేది ముఖ్య ఉద్దేశ్యము. సింగూరు డామ్ వల్ల ఈ మహా పట్టణానికి 100 టిఎమ్‌సిల నీరు అందిస్తున్నారు. కాని మూసి నది, మంజీరా నుండి టాప్ చేయకుండా గోదావరి కృష్ణా నుండి 100 టిఎమ్‌సి నీరు తెచ్చుకోండి. డబ్బులు ఎన్ని ఖర్చు అయినా ఫర్వాలేదు. మూసీ ప్రాంతాలకు, మంజీరా ప్రాంతాలకు అన్యాయం జరగకుండా ఉండాలి. సింగూరు ఈజ్ ఎక్స్‌క్లూజివ్లీ ఫర్ నిజామ్‌సాగర్. వెంగళరావుగారి ప్రభుత్వం రైతుల కోసం కడుతున్నామని చెప్పారు. ఆ మాట నిలుపుకోవాలి.ఈప్రభుత్వం రైతాంగంమేలు కోరుతుంది.
రా. 830

మూసీ ప్రాంతీయులకు గానీ, మంజీరా ప్రాంతీయులకు గానీ అన్యాయం జరుగకుండా చూడాలి. కాబట్టి నేను కోరేది ఏమిటంటే సింగూరు డ్యాము should be exclusively for Nizam Sagar కాబట్టి ఏ పర్పస్ మీద కట్టారో ఆ పర్పస్ నెరవేర్చాలి. వెంగళరావు గారి ప్రభుత్వం రైతాంగానికి ఆశ జూపి మీ కొరకు నిజాం సాగరు ప్రాజెక్టు కడుతున్నాం అని చెప్పారు. రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రభుత్వం రైతాంగం యొక్క మేలు కోరుతుంది కాబట్టి ఆ మాట నిలబెట్టుకోవాలని కోరుతున్నాను. డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారు అని చెప్పటానికి నేను ఎకనమిస్టును కాను. As a layman and as a farmer, I am requesting the Government that water should exclusively be released for izam Sagar. హైదరాబాదు

ప్రాంతానికి నీరు తెస్తారని తెలంగాణా ప్రాంత ప్రజలు ఆశిస్తున్నారు. నేను మీ ద్వారా మళ్లీ ఒకసారి ప్రభుత్వాన్ని, గౌరవనీయులైన మంత్రి లక్ష్మయ్య గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, స్వల్ప వ్యవధి చర్చ, జల యజ్ఞం, ఆయకట్టు ఇదీ విషయం. విషయం చాలా పెద్ద విషయం. ప్రయత్నం చాలా పెద్ద ప్రయత్నం. పనులు పెద్దయెత్తున జరుగుతున్నాయి. అందుకే కాబోలు అందరి ఆతృత దాదాపు 16 మంది మాట్లాడారు. ముఖ్యంగా ఆ పేర్లు రేవంత్ రెడ్డి గారు, క్రిష్ణారెడ్డి గారు, పువ్వాడ నాగేశ్వరరావు గారు, హరిబాబు గారు, సీతారాములు గారు, రమణారెడ్డి గారు, దిలీప్ కుమార్ గారు, పద్మరాజు గారు, భట్టి విక్రమార్క మల్లు గారు, రాజలింగం గారు, తిప్పేస్వామి గారు, వెంకట రమణా రెడ్డి గారు, మోహన్ రెడ్డి గారు, లక్ష్మణరావు గారు, సుధాకర రెడ్డి గారు, వెంకట్రామ రెడ్డి గారు వంటి 16 మంది సభ్యులు మాట్లాడారు. చాలా విషయాలు ఇందులో నేను రాసుకోవడం జరిగింది. ముఖ్యగా ఇంత ప్రాధాన్యత సంతరించుకోవడానికి, ఇంత ఆతృత కనబరచడానికి ఈ విషయం మీద తెలుసుకోవడానికి, తెలియజేయడానికి, సవరించడానికి, సరిచేసుకోవడానికి ఇచ్చిన సూచనలు, అభిప్రాయాలు హృదయపూర్తిగా నేను స్వాగతిస్తున్నాను. లక్ష కోట్ల రూపాయల తోటి కోటి ఎకరాలకు ప్రయత్నం జరుగుతూ ఉంటే, అదే పద్ధతిలో సూచనలు, సలహాలతో బాటు ఆరోపణలు కూడా వస్తున్నాయి. వీటన్నిటికి సమాధానం చెప్పుకోవలసిన అవసరం ఉంది. పరిష్కరించవలసిన అవసరం ఉంది. నేను ఒక చిన్న విషయాన్ని మీ ముందుకు తీసుకు వస్తాను. ఈ సభ ఆరవ తేదీ ఉదయం ప్రారంభమైంది. I am not making any adverse comments. It is only a point which I would like to bring to the notice of this august House. మనం 90 మందిమి ఉన్న సభ్యుల్లో ప్రాధాన్యతను గుర్తించడానికి ప్రాధాన్యతకు అనుగుణంగా చర్చించడానికి మనం అందరం కలిసి ఒప్పుకొన్న విధానం మీద ఎంత త్వరగా ఈ సమస్య చర్చిద్దామనే విషయంలో ఇవాళ చివరి రోజు రాత్రి 8.30 అయింది. అంటే శాసన మండలి సభ్యులుగా మీ సమక్షంలో ఒప్పందం మేరకు చర్చలు కొనసాగించబడి పరిష్కరించాల్సిన పరిస్థితుల్లో ఆరవ తేదీ నుండి ఇరవై వ తేదీ వరకు మనకు అవకాశం రానటువంటి పరిస్థితుల్లో అవకాశాలు వచ్చినా ఇతర విషయాలు ప్రాధాన్యతగా గుర్తించమని కోరిన నేపథ్యంలో ఈ విధంగా జరిగింది. ఒక్క విషయం ఆలోచించండి. రాష్ట్రంలో ఇంత పెద్ద కార్యక్రమానికి ఎన్ని సూచనలు ఎన్ని సలహాలు ఎన్ని అవరోధాలు, ఎన్ని ఆరోపణలు వచ్చాయో వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని కూడా భగవంతుడు, ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రజలకు అంకితం చేయాలని, ప్రజలకు సాకారం చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన మహత్తర యజ్ఞ కార్యక్రమం గురించి మనం మాట్లాడుకోవలసిన అవసరం ఉంది, ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇది దయచేసి గమనించమని కోరుతున్నాను. ఈ కార్యక్రమాలు రావడానికి ముందు మన రాష్ట్రం ఏమిటి? మన రాష్ట్రంలో ఉన్న నదీ జలాలు ఎంత?దీన్ని ఎంత వరకు ఉపయోగించుకున్నాం, ఏ మేరకు ఉపయోగించ గలిగే అవకాశం ఉంది. ఏ మేరకు మనకు కేటాయింపులు ఉన్నాయి అనే అంశం ఒకటి అయితే అభివృద్ధి అంటే ఏమిటి, అభివృద్ధికి అర్థం ఏమిటి, నిర్వచనం ఏమిటి అనేది ఒక్కసారి పరిగణనలోకి తీసుకుంటే ఈ కార్యక్రమానికి నాంది పలకడానికి వెనుక ఏ విషయం దాగి ఉందో దాన్ని స్పష్టం చేయవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. ఈ రాష్ట్రంలో, దేశంలోకూడా దాదాపు డెబ్బై శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. మిగతా 30 శాతం ఇతర రంగాల మీద ఆధారపడి ఉన్నారు. ఇవాళ పత్రికల్లోను, ఇతర మీడియాల ద్వారా మనం చూస్తున్నాం దేశ ఆర్థికాభివృద్ధి ఎలా ఉంది అనే విషయం మీద. దేశంలో, రాష్ట్రంలో మనం గత సంవత్సరాల నుంచి చూస్తూ ఉంటే వ్యవసాయాభివృద్ధి రేటు సగటున రెండు శాతం కూడా లేకుండా ఉండి పోయింది. ఆర్థికాభివృద్ధి ఇండస్ట్రియల్ గ్రోత్ రేటు అయిదు నుంచి పది, పదకొండు శాతం కూడా పెరిగింది. ఈసారి 9 శాతం మేరకు ఉంది. గత నాలుగు సంవత్సరాల

నుంచి 9 శాతం ఉంటే అందరూ ఆర్థికాభివృద్ధి జరుగుతున్నది అని అనుకొంటున్నారు. జనాభాలో 30 శాతం వున్న వారు తమ జీవన ప్రమాణాలు, జీవన స్థితిగతులు మెరుగు పరచుకుంటూ దేశ సంపదలో గానీ, ఈ రాష్ట్ర సంపదలో గానీ సుమారు 76 శాతం సంపాదించుకోగలిగి ఖర్చు పెట్టుకోగలుగుతుంటే 70 శాతంగా ఉన్న రైతాంగం గానీ, రైతు కూలీలు గానీ కేవలం దేశ సంపదలో గానీ, రాష్ట్ర సంపదలో గానీ, 26 శాతం మాత్రమే ఉపయోగించ గలిగే పరిస్థితి లో ఉన్నారు. 70 శాతం మంది దేశ సంపదలో 26 శాతం, 30 శాతం మంది దేశ సంపదలో 70 శాతం ఉపయోగించగలిగిన పరిస్థితులు ఈ దేశంలో ఉంటే ఈ తారతమ్యాలు పెరిగే పరిస్థితులు ఉంటే వ్యవసాయం మీద ఆధారపడి జీవించే కోట్లాది మంది జీవన స్థితిగతులు నిర్వీర్యమై బజారున పడే అవకాశాలు ఉంటే ఆర్థికాభివృద్ధితో రైతాంగం, ఇతర రంగాలతో సమానంగా ముందుకు వెళ్లలేని పరిస్థితుల్లో ఉంటే అభివృద్ధికి కొలమానం నిర్వచనం దేశ ప్రజల్లో మెజారిటీ జీవన ప్రమాణాలు మెరుగు పడితే తప్ప అది అభివృద్ధి కాదు అని దానికి నిర్వచనం అది కాదు అని మొట్టమొదటగా ఈ రాష్ట్రంలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారు దీన్ని గుర్తించారు. కాబట్టి ఆ గుర్తింపుకు అనుగుణంగా ఆషామాషీగా కాదు, రాజకీయ లక్ష్యం కోసం కాదు, అధికారం లోకి రావడం కోసం కాదు. శాశ్వత ప్రాతిపదికన డెబ్బై శాతం మెజారిటీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి కావలసిన వ్యవస్థను రూపుదిద్దుకోవడానికి చేసే ఒక మహత్తర విజనరీ లాగా ఈ కార్యక్రమాన్ని రూపొందించుకొనే విషయాన్ని ఇక్కడ అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఇది పెద్దల సభ, ఇంకొక విషయాన్ని కూడా ఈ సభ దృష్టికి తీసుకు వస్తాను. నాకు చాలా సంతోషంగా ఉంది. వేరే సభల్లో అంతగా మాట్లాడి వివరించ గలిగే అవకాశాలు నాకు రాలేదు కాబట్టి ఇక్కడ కొంతైనా వివరించ గలిగితే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఇన్ని సమస్యలతోటి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు పోతున్నాం. ఇప్పటికైనా ఇంకా ముందుకు తీసుకు పోవటానికి అందరం కలిసి ప్రయత్నం చేద్దాం. 1986 లో అప్పుడు రాజశేఖర్ రెడ్డి గారు, ఇంకా కొంత మంది మిత్రులు వున్నప్పుడు, అదృష్టవశాత్తు ఆ గ్రూపులో నేను కూడా ఉన్నాను, ఎందుకో కాకతాళీయంగా కలిశాను. శ్రీశైలం గుడికి వెళ్లి అక్కడ పూజలు చేసి బయటకు వచ్చాం. బయటకు వచ్చిన తరువాత ఒక పంచె కట్టు మహానుభావుడు అప్పటికే పిసిసి అధ్యక్షులుగా పనిచేస్తూ , రాష్ట్ర మంత్రిగా పనిచేసి, అక్కడి ప్రాంత సమస్యల మీద పోరాటం చేస్తున్న రాజశేఖర్ రెడ్డి గారిని గుర్తించి నమస్కారం చేసి ''అయ్యా మీరు ఈ రాష్ట్రానికి ఏనాడైనా ముఖ్యమంత్రి కావాలి'' అనే మాట అ మహానుభావుడు, ఆ రైతు అన్నాడు. ఇది 1986 లో జరిగింది. ఏమంటారు ఎవరైనా? ఒకసారి నవ్వుతారు అంత కంటే మాట్లాడేది లేదు. సరే ఆ రైతు పక్కకు వెళ్లాడు, మేము పది అడుగులు ముందుకు వేసాం. అప్పుడు రాజశేఖర్ రెడ్డి గారు ఆయనతో ఉన్న మంత్రులతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసే అవకాశం నాకు వస్తే ఈ రాష్ట్రంలో ఒక యాభై ఎకరాలకు నీరు ఇవ్వగలిగే పరిస్థితి మనం తేగలుగుతామా అని అధికారంలోకి రాక ముందు, ముఖ్యమంత్రి కాక ముందు 1986 లో అనగా 18 సంవత్సరాల ముందు ఈ మాట రాజశేఖర్ రెడ్డి గారి మనస్సులో ఉంది అంటే ఈ రాష్ట్ర స్థితిగతుల గురించి, ఈ రాష్ట్ర అభివృద్ధి గురించి శాశ్వత ప్రాతిపదిక అభివృద్ధికి ఆలోచన ఆనాడే ఆయన మనస్సులో అంకురార్పణ జరిగింది కాబట్టే ఈ రోజు ఇంత పెద్ద ఎత్తున జల యజ్ఞం కార్యక్రమం తీసుకు రావడానికి అధికారం వచ్చిన మొదటి రోజునే ఈ కార్యక్రమానికి నాందీ, ప్రస్తావన మొదలు పెట్టే కార్యక్రమం జరిగింది.

రా. 8.40

అధ్యక్షా, చాలా చాలా విషయాలున్నాయి. ప్రపంచంలో ఎక్కడైనా పెద్ద తరహా ప్రాజెక్టులు కట్టాలంటే సాధారణంగా అయిదు సంవత్సరాల నుండి పది సంవత్సరాలలోపు పూర్తి చెయ్యాలి. ఇది నానుడి. ఇది ఆచారం. మధ్యతరహా ప్రాజెక్టులైతే మూడు సంవత్సరాల నుండి అయిదు సంవత్సరాల లోపు పూర్తి చెయ్యాలి.

ఇది మన చరిత్ర, మన్ ఎక్స్‌పీరియన్స్, మన అనుభవం. ప్రపంచంలో ఎక్కడైనా సరే, పది సంవత్సరాలలో పెద్ద తరహా ప్రాజెక్టులు పూర్తి చేయవలసిన నేపథ్యంలో, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ, త్వరితగతిన పూర్తి చేసే అవకాశాలున్నప్పటికీ నలభై అయిదు శాతమే పూర్తి అవుతున్నాయి. దేశంలో 8వ పంచవర్ష ప్రణాళిక కాలం నాటికి 279 ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయాలనుకుంటే, ఈరోజు 11వ పంచవర్ష ప్రణాళికలో ఉన్నప్పటికీ ఆ 279 ప్రాజెక్టులు ఇంకా అసంపూర్ణంగా ఉన్నాయి. కనీసం 79 వేల కోట్ల రూపాయలు దేశంలోని ఈ ప్రాజెక్టులను పూర్తి చెయ్యడానికి అవసరం ఉందనే విషయం చారిత్రక సత్యం. ఇది మన కళ్ల ముందు కనబడుతున్నాయి. రాష్ట్రంలోని ప్రజలకు, వృధాగా పోతున్న నదీజలాలను త్వరితగతిన తీసుకొచ్చి, కరవు ప్రాంతాలను, దుర్భిక్ష ప్రాంతాలకు, మెట్ట ప్రాంతాలకు, వెనుకబడిన ప్రాంతాలకు, ఫ్లోరైడ్ పీడత జనాభాకు తాగు నీటి అవసరాలను తీర్చడానికి ఒక యజ్ఞంగా మనం వీటిని పూర్తి చెయ్యాలని ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చాము. దీనికి చాలా అపార్థాలు వస్తున్నాయి.

నేను, 2004 జూన్, 3వ తేదీన మొదటి శాసనసభలో ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు జలయజ్ఞం మీద ఒక ప్రకటన సభలో చేసాను. దాంట్లో భాగంగా, ఇప్పటికే అసంపూర్ణంగా మిగిలిన ప్రాజెక్టులు 26 అందులో 8 రెండు సంవత్సలలో పూర్తిచెయ్యడానికి మిగతా 18 అయిదు సంవత్సరాలలో పూర్తి చెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రెండు సంవత్సరాల కాలం తరువాత పది లక్షల 94 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు, ఆయకట్టు స్టెబిలైజెషన్‌కు 72 వేల ఎకరాలకు నీళిచ్చే కార్యక్రమం చెయ్యాలి. అదే విధంగా అయిదు సంవత్సరాల లోపు పూర్తి చేసే ప్రాజెక్టులకు సంబంధించి ముప్పై లక్షల అరవై వేల ఎకరాలకు, ఆయకట్టు స్టెబిలైజేషన్‌కు 16 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రకటన చేసాము. ఈ అయిదు సంవత్సరాల ఈ ప్రభుత్వంలో మొదటి రోజున అంటే మే, 14,2004 న ఈ ప్రభుత్వం ఏర్పడింది. జూన్, 3వ తేదీన అంటే 19 రోజుల తరువాతే, దాదాపు 5 సంవత్సరాలలో నలభై ఒకటిన్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని ఈ ప్రభుత్వం నిర్ణయం చేసిందనే మాట గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, ప్రజాప్రతినిధులు, ప్రజలు, జలయజ్ఞం కార్యక్రమం పై రాజశేఖరరెడ్డి గారిని పట్టుదలను అభినందిస్తున్నారు. దీంట్లో చాలా డిమాండ్స్ వచ్చాయి. ఇవి ప్రజల అవసరాలు, ఏ అవసరాన్ని కాదంటాము, ఏ ప్రాధాన్యతను కాదంటాము అనే విషయాలను గుర్తుంచుకోవాలి. ఈ ప్రాసెస్‌లో లక్షల కోట్ల రూపాయల వ్యయంతో కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చే ఒక బృహత్తర కార్యక్రమంగా నిర్ణయించుకొని ఇవి చేస్తున్నాము. ఇందులో వెనుకబడిన ప్రాంతాలకు పెద్ద పీట వెయ్యాలని నిర్ణయించాము. అందుకని ఈరోజు గర్వంగా చెబుతున్నాము. రాజకీయ కోణంలో చూసే వారికి ఇది తప్పుగా కనిపించవచ్చు, ఉనికి ప్రమాదం అనే దిశలో మరేమైనా మాట్లాడితే మాట్లాడొచ్చు. ఇక్కడ సభ్యులు మాట్లాడిన ప్రతి అంశం పై సమాధానం చెబుతాను. ఇది ఎంత పెద్ద ప్రయత్నమో అర్థం చేసుకోవాలి. రాజకీయ కోణంతో చూసి మాట్లాడితే ఏమి ఒరగదు. 11 ప్రాజెక్టులు పూర్తి చెయ్యడం జరిగింది. అందులో వంశధార స్టేజ్.2, ఫేజ్.1, , మద్దువలస, పెద్దగడ్డ, పెద్దేరు, సూరంపాలెం, కొవ్వాడ కాలువ, ఎర్రకాలువ, వెలిగల్లు, సుద్దవాగు, అలీసాగర్. ఈ పదకొండు ప్రాజెక్టులు పూర్తి చెయ్యడం జరిగింది.

అధ్యక్షా, ఇది కేవలం ఈ ప్రభుత్వం ప్రారంభించి చేసిందని చెప్పడానికి నేను సిద్ధంగా లేను. గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలాయి. రిజర్వాయర్స్ పూర్తి కాబడి, కాలువ నిర్మాణాలు లేక ఒక ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేని పరిస్థితులలో ఉన్న ప్రాజెక్టులు కూడా ఇందులో ఇమిడి ఉన్నాయి. వీటిలో ఎక్కడెక్కడైతే

అసంపూర్తిగా ఉన్నాయో అసంపూర్ణంగా ఉన్నవాటిని పూర్తి చేసి 11 లక్షల 9 వేల ఎకరాల ఆయకట్టుకు 2006, మార్చి 31వ తేదీకి ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేస్తే, పది లక్షల ముప్పై ఒక్క వేల ఎకరాలకు ఖచ్చితంగా నీళ్లు ఇచ్చాము. ఇందులో ఎక్కడా పొరపాట్లు జరగలేదు. అదే కాకుండా, ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇప్పటివరకూ మరో ఆరు ప్రాజెక్టులలో ఈ సంవత్సరం వంశధార స్టేజ్.2, ఫేజ్.1, వంశధార స్టేజ్.2, ఫేజ్.2, పుష్కరం లిఫ్ట్ ఇరిగేషన్, తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్, పెద్దేరు, పెద్దగడ్డ వీటన్నిటికి కలిపి లక్షా ఒక వెయ్యి తొమ్మిది వందల నలభై మూడు ఎకరాలకు నీళ్లిచ్చాము. ఇది కాకుండా ఇప్పుడు గుండ్లకమ్మ ప్రాజెక్ట్ పూర్తి అయ్యింది. కాని, కోర్టు కేసుల వల్ల, పూర్తిగా నీరు ఇచ్చే అవకాశాలు తగ్గాయి. అయినప్పటికీ ఇరవై వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే కార్యంకమం వచ్చే మాసానికి పూర్తి చేస్తాము. నీళ్లు కూడా విడుదల చేస్తున్నాము. అదే విధంగా గుత్పా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ - which is part of the two year programme దాంట్లో భాగంగా వచ్చే నెలలో నీటిని విడుదల చేస్తాము. నెల్లూరు జిల్లాలో స్వర్ణ ముఖి బ్యేరేజ్. ఎప్పుడో 1991-92లో పునాది రాయి వేస్తే అప్పటి నుండి పూర్తి కాలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పూర్తి చేసి దాదాపు 9 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని మరో పది, పదిహేను రోజులల చేస్తాము. అదే విధంగా గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ పై చర్చ జరిగింది. గోదావరి నీళ్లను తెలంగాణాలోని మెట్ట ప్రాంతాలకు తీసుకొచ్చే కార్యక్రమం అది. అన్ని బాలారిష్టలు, అన్ని అరిష్టాలను అధిగమించి దాదాపు అయిదు వారాలలో మెదటి దశలో నీళ్లు ఇచ్చే అవకాశం కూడా ఉందని ఈ సందర్భంగా చెబుతున్నాను.

అధ్యక్షా, ఇప్పటికి పది ప్రాజెక్టులలో పాక్షికంగా నీటిని విడుదల చేసాము. ఉదాహరణకు వంశధార స్టేజ్.2, ఫేజ్.1, జంఘావతి, పుష్కరం లిఫ్ట్ ఇరిగేషన్, తాడిపూడి, సోమశిల, తెలుగుగంగ. తెలుగుగంగ ప్రాజెక్ట్ 1982-83లో ప్రారంభించినప్పటికీ, ఎంత డబ్బు ఖర్చుపెట్టినప్పటికీ ఇరవై సంవత్సరాల కాలయాపన జరిగినప్పటికీ ఒక ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ఉంటే రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి లక్షా అరవై అయిదు వేల ఎకరాల ఆయకట్టును ఏర్పాటుచేసుకోవడం, గత సంవత్సరం, అంతకు ముందుకు సంవత్సరం నీళ్లు విడుదల చెయ్యడం జరిగింది. అదే విధంగా గురురాఘవేంద్ర , ఎస్.ఆర్.బి.సి, ఏ.ఎం.ఆర్.పి డీటెయిల్స్ నల్గొండ వీటిపై గౌరసభ్యులు మాట్లాడారు. తప్పకుండా చెబుతాను. అట్లాగే, స్టేజ్.2లో ఈ రకమైన కార్యక్రమాలు చేస్తూ, మిగతా వాటిలో మొత్తం ఇప్పటికి 78 ప్రాజెక్టులలో పనులు నడుస్తూ సుమారు 330 ప్యాకేజిల ద్వారా కార్యక్రమాలు జరుగుతుంటే, ఈరోజు పది వేల కిలోమీటర్ల కాలువల పనులు జరుగుతున్నాయి. సుమారు వెయ్యి కిలోమీటర్లు పైప్‌లైన్ వర్క్స్, వంద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్స్ నిర్మాణం జరుగుతుంది. కనీవినీ ఎరుగని రీతిలో మూడు వేల ప్రొక్లెయినర్స్ ఈ రోజు రాష్ట్రంలో పనిచేస్తున్నాము. అవి కాకుండా ఇప్పటివరకూ మూడు లక్షల టన్నుల సిమెంట్, మూడు లక్షల టన్నుల స్టీల్ వాడడం జరిగింది.

రా. 8-50

ఇది ఆషామాషీగా, కాకతాళీయంగా ఊరికే జరిగే కార్యక్రమం కాదని చెప్పడానికి బాధ్యతగా, బరువుతో చెప్పడానికి ఈ గణాంకాలు చెబుతున్నాను. ఇప్పటికి కూడా గోదావరి జలాలు సుమారు నాలుగు వేల టీయంసీల నీరు సముద్రంలో కలిసిపోతుంది. సుమారు వెయ్యి టీయంసీల కృష్ణా నీరు కూడా సద్వినియోగం చేసుకొనేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున జలయజ్ఞం కార్యక్రమం తీసుకోవడంతోబాటు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం తీసుకొంటున్నది. ప్లాన్ బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం గణనీయంగా నిధులు పెంచిన విషయాన్ని కూడా స్పష్టంగా తెలుసుకోవాల్సిన అవసరముంది.

ముప్పై వేల కోట్ల రూపాయాల్లో పదమూడు వేల కోట్ల రూపాయల ఇరిగేషన్ బడ్జెట్. గతంలో ప్లాన్ బడ్జెట్ ఇరవై వేల కోట్ల రూపాయలుంటే పదివేల కోట్ల రూపాయలు ఇరిగేషన్ బడ్జెట్. అంతకు ముందు ప్లాన్ బడ్జెట్ ఆరు వేల కోట్ల రూపాయలుంటే ఇరిగేషన్ బడ్జెట్ నాలుగువేల రెండు వందల కోట్ల రూపాయలు. గత తొమ్మిది సంవత్సరాల్లో సగటున సంవత్సరానికి వెయ్యి కోట్ల రూపాయలు కూడా ఖర్చు పెట్టలేని స్థితినుంచి, వ్యవస్థ నుంచి, ఇప్పటికీ దాదాపు శాఖలో నలభై శాతం ఖాళీలున్న ఇరిగేషన్ ఇంజనీరింగ్ విభాగం నుంచి ఇప్పుడు పనులు చేస్తున్నాం. శాఖలో సర్వేయర్ల పోస్టుల గురించి గౌరవసభ్యులు మాట్లాడారు. ఇటువంటి నేపథ్యంలో కూడా అదే వ్యవస్థద్వారా అనగా గతంలో సంవత్సరానికి వెయ్యి రూపాయలు కూడా ఖర్చు పెట్టలేని నిస్సహాయ స్థితి నుంచి ఇప్పుడు పదమూడు వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టగిలిగే స్థాయికి గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకవచ్చారని తెలుసుకోండి. ఇంత అభివృద్ధి జరుగుతుంటే ప్రభుత్వాన్ని అభినందించాల్సిన అవసరం లేదు.

ప్రజలకోసం బాధ్యతయుతంగా పనిచేస్తున్నామనే మా బాధను అర్థం చేసుకోమని కోరుతున్నాను. వారు చేసిన ఆరోపణలకు కూడా నేను సమాధానం చెబుతాను. కానీ మీరిచ్చిన సలహాలు, సూచనలు తప్పనిసరిగా స్వీకరిస్తాం. We are transparent. అందుకే ఆయకట్టు వివరాలు వెబ్సైట్లో పెట్టాం. ఏమైనా అనుమానాలుంటే తెలియజేయమని మండల ఆఫీసుల్లో ఇరిగేషన్ ఆఫీసుల్లో బాక్సులు పెట్టడం జరిగింది. మా ఇంజనీరింగ్ అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చి ఉంటే డిసెంబర్ మొదటి తేదీన తెలియజేయమని, సరిదిద్దుతామని, మేం పారదర్శకంగా ఉండేందుకు కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రాజెక్టు ప్రాంతంలో చర్చలు గానీ, అసెంబ్లీలో చర్చలో గానీ, వివిధ పథకాల్లో చర్చల్లో గానీ పారదర్శకంగా ఉండడానికి, వ్యవస్థను మెరుగుపరచడానికి, ఇతరుల సలహాలు తీసుకుంటూ, సమీక్షించి, సేకరించి సవరించే పనులు చేస్తున్నాం. కావున ఈ పనులలో మీరు సహకరించాల్సిందిగా కోరుతున్నాను. ఈ ప్రాజెక్టుల విషయంలో చాలా విషయాలు వివరంగా చర్చించవలసినవి ఉన్నాయి.

ఈపీసీ విధానంలో చాలా మందికి అనుమానాలున్నాయి. కాగ్ రిపోర్టు గురించి గౌరవసభ్యులు లక్ష్మణరావుగారు ప్రస్తావించారు. ఆ సందర్భం వచ్చినపుడు అన్ని వివరిస్తాను. మన వ్యవస్థలో మార్పుకు, కొత్తదనానికి సర్వ సాధారణంగా ఎవ్వరూ తయారుగా ఉండరు. మార్పుద్వారా మరింత ప్రయోజనం కలిగే విధంగా చేసే ప్రయత్నాలు చరిత్రలో ఎప్పుడూ ఉంటాయి. కొత్త విధానం తీసుకొచ్చి త్వరితగతిన ప్రాజెక్టులను పూర్తి చేయాలని, ఆ విధంగా చేసే ప్రయత్నంలో ఉన్నాం. పాత కోణంలో ఉన్న మంచి పద్దతులను కొత్త పద్ధతులకు అనుసంధించి చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. It takes time. గెలీలియో అనే శాస్త్రవేత్త భూమి గుండ్రంగా ఉందని చెబితే ఆనాటి మత పెద్దలు వారించారు, హెచ్చరించారు. భూమి పల్లంగా ఉందని వాదించారు. కానీ నిజం నిలకడమీద తెలుస్తుంది. దయచేసి ఈ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు బురదలో రాయి వేసే ప్రయత్నం చేయడంలేదు. చాలా దూరం ఆలోచించి ప్రస్తుత విధానాన్ని సంస్కరించి, సవరించి పాత పద్ధతులన్వారా మెరుగైన సేవలు తీసుకరావడానికి చేసే ప్రయత్నాలను అభినందించకపోయినా, సహకరించకపోయినా అర్థం చేసుకోమని కోరుతున్నాను.

లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కోటి ఎకరాల ఆయకట్టుకు నీరు తీసుకరావడానికి చేస్తున్న తరుణంలో కోటి అభిప్రాయాలు, కోటి సలహాలు, ఆరోపణలు ఉంటాయని మీరు అనుకోవచ్చు. తప్పుడు సమాచాం అందించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎందుకుంటుంది? రేపు ఎన్నికలు వస్తున్నాయి. ఎన్నికలకోసం

చేసింది కాబట్టి పునాది రాయి వేసి ప్రజలను మభ్యపెట్టడానికి చేసే ప్రయత్నం కాదు. అభివృద్ధి నిదర్శనకు కొలమానమని అందుకే చెబుతున్నాను. మహానుభావులు గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని అర్థం చేసుకున్నారు కాబట్టే ఈ కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన మాత్రమే ఉన్నది. మీరు పొరపాటుగా అర్థం చేసుకుంటే దయచేసి తెలుసుకోండి. మీ సూచనలు తప్పనిసరిగా స్వీకరిస్తాం, పరిశీలిస్తాం, ఆచరణాత్మకంగా ఉంటే తప్పకుండా పాటిస్తామని కూడా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అందుకే పట్టుదలతో ఈ కార్యక్రమాలను అందించడానికి ప్రయత్నం చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో అనేక అంశాలు పొందుపరచబడి ఉన్నాయి. వాటిలో నదుల అనుసంధానం, ఈపీసీ విధానం, భూసేకరణ, పునరావాసం, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఏఐబిపి నిధులు గానీ ఉన్నాయి. ప్రాజెక్టుల నాణ్యత విషయాలను మీరు కూలంకషంగా తెలుసుకోవాలి. ఈ అన్ని అంశాలలో పూర్తి స్థాయి ప్రయోజనం పొందాలని ప్రభుత్వం కార్యక్రమం రూపొందించింది. ముఖ్యంగా ఈపీసీ విధానం గురించి తెలుసుకోవాలి. ఈ విధానంలో ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం ఎస్కలేషన్ లేకుండా, ధర పెంచకుండా నిర్ణీత సమయంలో ప్రాజెక్టు పూర్తిచేసే కార్యక్రమాలు ఉన్నాయి. ఈ విధానాన్ని రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రెండు ప్రాజెక్టులలో చేపట్టడం జరిగింది. ఒకటి పులిచింతల ప్రాజెక్టు, రెండవది దేవాదుల మొదటి దశ. ఈ విధానంలో కాంట్రాక్టర్లు రేటు ఎక్కువ చేయడం, అడగాల్సిన అవసరం లేకుండా ఒప్పుకొన్న రేటుకు పూర్తి చేసే అవకాశముంది. కానీ రేటు పెంచడానికి వీలు లేదు. అవకతవకలకు, అవినీతికి ఆస్కారం లేదు. ప్రాజెక్టు పూర్తి కావడమే లక్ష్యంగా ఈపీసీ విధానంలో ప్రధానాంశమని తెలియజేస్తున్నాను.

భూసేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గత యాభై సంవత్సరాలలో కేవలం లక్షా పదమూడు వేల ఎకరాలు మాత్రమే ప్రాజెక్టుల కోసం సేకరించగలిగితే ఈ మూడు సంవత్సరాల కాలంలో ఇప్పటికీ మూడు లక్షల నలభై ఒక్క వేల ఎకరాలు సేకరించగలిగాం. ఈ ప్రాజెక్టుల పనులు ఆగకుండా ఏ ఏ ప్రాంతంలో పనులు ఆగే పరిస్థితులన్నాయో అక్కడ వేగంగా భూసేకరణ జరుగుతుంది. నిర్బంధ భూసేకరణ చట్టం ఉన్నప్పటికీ ఏ ఒక్క రైతు నుంచి కూడా నిర్బంధంగా భూమి తీసుకొన్న దాఖలాలు లేవు. కేవలం రైతుల సమ్మతితో, మూడంచెల విధానంతో, వారు న్యాయస్థానాలను ఆశ్రయించకుండా చేశాం. రాజకీయ శక్తులు ఈ విషయంలో నష్టం చేసే అవకాశాలుంటాయి. కావున అన్ని రాజకీయ పక్షాలను నేను కోరేదేమంటే అంతిమ లక్ష్యంకోసం మానవతా దృకృథంతో ప్రాజెక్టుల విధానంలో త్వరగా పూర్తిచేయాలని తప్ప వేరే ఆలోచన లేదు. సలహాలు తీసుకోవడానికి, సందేహాలు తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

డిపార్టుమెంట్‌లో సర్వేయర్ల కొరత ఉన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ వారిని ప్రోత్సహించి వారి ద్వారా 450 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందుకోసం పది సెంటర్లను ప్రారంభించడం జరిగింది. దానితోబాటు ఔట్‌సోర్సింగ్ విధానంలో బయటినుంచి ఈ ప్రాజెక్టులకు సర్వేయర్ల సేవలను వినియోగించడానికి ప్రయత్నం చేస్తున్నాం. రెండు వేల మందికి నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నాం.

పునరావాసం విషయంలో చాలా మంది సభ్యులు స్పందించడం జరిగింది. ఈ విషయంలో నేను ఉదయమే సమాధానం చెప్పాను. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో పునరావాసం గురించి ఇద్దరు సభ్యులు అడిగారు కావున ఉదయం చెప్పిన సమాధానాన్ని నా సమాధానంగా భావించాలి. ఇక అనుమతుల విషయానికొస్తే ఒక

విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. గత పది సంవత్సరాల కాలంలో దాదాపు 27 ప్రాజెక్టులకు అనుమతులు మాత్రమే ఉండగా మేం అధికారంలోకి వచ్చిన తరువాత తొంభై తొమ్మిది అనుమతులు వచ్చాయి. వందకు ఒకటి తక్కువ. ఆ ఒక్కటి కూడా తీసుకొస్తాం. వంద పూర్తిచేస్తాం.

దురదృష్టమైన విషయం ఏమంటే we are pro-active. We are very Active. ఎక్కడ పనులు జరుగుతున్నా, న్యాయస్థానాలకు ఆశ్రయించే కార్యక్రమం ఈ రాష్ట్రంలోనే జరుగుతుంది. ఇతర రాష్ట్రాలకు కూడా వెళ్లి వారిచేత న్యాయస్థానాలలో గానీ, కేంద్ర జల సంఘంలో గానీ, కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖలో గానీ అభ్యంతరాలు చెప్పి పనులు ఆపించే కార్యక్రమం కొంత మంది పెద్దలు చేస్తున్నారు.

(కాంగ్రెస్ సభ్యులు షేమ్, షేమ్ అన్ని అన్నారు)

కొన్ని పక్షాలు, కొంత మంది సభ్యులు ఈ విషయాలను రాజ్యసభలో ప్రస్తావించి, రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు రాకుండా ఆపడానికి ప్రయత్నాలు చేయడం, ప్రశ్నించే దౌర్భాగ్య స్థితి ఈ రాష్ట్రంలో ఉండడం ఎంత హీనస్థితో ఒకసారి గౌరవసభ్యులు ఆలోచించి అర్థం చేసుకోండి. రాష్ట్ర ప్రయోజనాలే ప్రధానమనుకునే పరిస్థితులు అన్ని రాజకీయ పక్షాలకు, వ్యక్తులకు ఉండాల్సిన అవసరముందని అందరం భావించాలి. ఇది చాలా అవసరం. అటువంటివి చేయడంతో పులిచింతల నిర్మాణ పనులు, పోలవరం నిర్మాణ పనులు, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నిర్మాణ పనుల విషయమై సుప్రీంకోర్టులో ఉన్నాయి. మిగతా ప్రాజెక్టుల్లో దేవాదుల ప్రాజెక్టు చాలా ఆలస్యం కావడానికి ఇది మరో అడ్డంకి అయినది.

రా.9.00

ఈ అడ్డంకులను తొలగించుకుంటున్నాం. ఈ అడ్డంకులను అసెంబ్లీ సమావేశాలు ఉన్న రోజుల్లో కూడా మీ పర్మిషన్ తీసుకుని ఫారెస్టు క్లియరెన్సు కోసం కేంద్రమంత్రి అపాయింట్‌మెంటు ఇవ్వడంతో వెళ్లవలసి వచ్చింది. ఈ రకంగా మేము ప్రయత్నం చేస్తున్నాం. అదే విధంగా AIBP విషయంలో కూడా కేంద్ర నిధులు చాలా పెద్ద ఎత్తున తీసుకు వచ్చాము. అంతకు ముందు 10 సంవత్సరాల కాలంలో రు.800 కోట్లు మాత్రమే తీసుకు రాగలిగితే, గత ఒక్క సంవత్సరమే దాదాపు రు.1100 కోట్ల పైచిలుకు కేంద్ర నిధులు తీసుకు వచ్చినటువంటి పరిస్థితులు ఈ రాష్ట్రంలో, ఈ వ్యవస్థ ద్వారానే కల్పించామని కూడా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. మా మిత్రుడు ఇంకొక పాయింటు కూడా చెప్పమంటున్నాడు. మొత్తం దేశంలో ఇచ్చిన నిధులలో మన రాష్ట్రానికి ఎంత నిధులు తీసుకు వచ్చారు అని అడిగారు. మొత్తం భారత దేశంలో గత సంవత్సరం రు.4500 కోట్లు మంజూరు అయితే 25 శాతం నిధులు ఒక్క మన రాష్ట్రానికే వచ్చాయి.

ఇదే కాకుండా ప్రధాన మంత్రి ప్యాకేజీ క్రింద మొత్తం దేశంలో 31 జిల్లాలు గుర్తించబడితే రైతుల ఆత్మహత్యలు చేసుకున్న జిల్లాలు, వ్యవసాయ యోగ్యంగా లేక ఆర్థిక పరిస్థితులు నానాటికీ క్షీణించి పోతూ ఉంటే ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మన్మోహన్ సింగు గారి ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్యాకేజీని పెడితే ఆ ప్యాకేజీ ద్వారా ఎక్కువ లబ్ధి ఈ రాష్ట్రానికే, ఈ జల యజ్ఞానికే వస్తున్న విషయం గుర్తించాలని నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భారత నిర్మాణ్ కార్యక్రమంలో భాగంగా రెండున్నర కోట్ల ఎకరాలకు నీరు అందించే బృహత్తర కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తే ఈ ఒక్క రాష్ట్రంలోనే కోటి ఎకరాలకు నీరు ఇచ్చే కార్యక్రమానికి మనం పనులు ప్రారంభించాం అని

గర్వంగా, ధైర్యంగా ఈ సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇది ఆషామాషీ విషయం కాదని, గుర్తించమని చెబుతున్నాను.

క్వాలిటీ విషయమై చాలా విషయాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ ప్రభుత్వం నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. ప్రాజెక్టులు, ఈ జలాశయాలు తరగని బంగారు గనులుగా ఈ ప్రభుత్వం గుర్తిస్తూ ఉంది. బంగారాన్ని గనిలోనుంచి తీసివేసిన తరువాత ఒకటి, రెండు సంవత్సరాల్లో ఊరికే బొందలాగా ఉంటుంది. కానీ ఈ ప్రాజెక్టులకు శాశ్వత ప్రాతిపదికన ప్రతి సంవత్సరం నీరు వస్తే అదొక బంగారు గనిలాగా ఉండి పోతుంది. బంగారు పంటలు పండుతాయనే విషయాన్ని మేము గుర్తించాం. ఇలాంటి అవగాహన కలిగి ఉన్నాం కాబట్టే నాణ్యత విషయంలో రాజీ వద్దనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు అనేక చర్యలు తీసుకున్నారు.

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, గత విషయాలను బేరీజు వేసుకుంటూ దానికి భిన్నంగా, మెరుగైన విధంగా చేసే ప్రయత్నాలు ఈ ప్రభుత్వమే చేసింది. భారత దేశంలో మరే ప్రభుత్వమూ చేయలేదని నేను ఖచ్చితంగా, ఘంటాపథంగా చెప్పగలను. గత ప్రభుత్వ కాలంలో 20 ప్రాజెక్టులలో నాణ్యతా లోపాలు ఉన్నాయి. కానీ ఈ ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు (నా దగ్గర వివరాలు, పేర్లు అన్ని ఉన్నాయి కావాలంటే చూపిస్తాను) అదనంగా ఖర్చు చేస్తూ నాణ్యత విషయంలో రాజీ పడకుండా చేసే ప్రయత్నాల్లో నాలుగు అంచెల విధానాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఇదివరకు డిపార్టుమెంట్ తరపున ఫీల్డు మీద ఉన్న ఇంజనీర్లు క్వాలిటీ పరీక్షించేవారు. తరువాత, డిపార్టుమెంటు వ్యవస్థలో క్వాలిటీ కంట్రోల్ విభాగం మరొకటి ఉండేది. ఈ రెండంచెల విధానమే క్వాలిటీ కంట్రోలు లో ఉండేది. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్త వ్యవస్థలో మరో రెండు అంశాలు దీనికి చేర్చడం జరిగింది. ముఖ్యంగా థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోలుకోసం దేశంలో పేరెన్నిక గన్న, ప్రఖ్యాతి గాంచిన అనేక సంస్థల్ని మేము ఆహ్వానించాం. సుమారు 18 కంపెనీలను బేరీజు వేసి థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్‌కోసం ప్రతి పని దగ్గర టెస్టు చేయడానికి ఎంపిక చేయడం జరిగింది. నా దగ్గర ఒక్కొక్క ప్యాకేజీలో, ఒక్క నెలలో ఎన్నో రిపోర్టులు ఉన్నాయో నేను ఆ దస్తావేజులు తీసుకుని వస్తే అర్థమవుతుంది. మామూలుగా థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోలు గురించి ఒక సభ్యుడు మాట్లాడుతూ ఇప్పటికే 58 కోట్లు ఇచ్చేసారు, ఇంకా డెబ్బై కోట్లు ఇవ్వాల్సి ఉంది, కానీ ప్రాజెక్టులు అన్నీ కొట్టుకు పోతున్నాయి అని మాట్లాడారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మెరుగు చేయడానికి ఒక వ్యవస్థ తీసుకుని వస్తే దాన్ని కూడా తప్పు పడితే నన్ను ఏమి చేయమంటారు? అదీ కాకుండా నిర్మాణ సంస్థలు, నిర్మాణ స్థలంలో వాళ్ల లాబొరేటరీస్‌ను ఉంచాలి. వాళ్ల క్వాలిటీ కంట్రోలు ఉండాలి మరియు వాళ్లు ఇచ్చిన రిపోర్టులను మన ఇంజనీరింగ్ అధికారులు, క్వాలిటీ కంట్రోలు అధికారులు, థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోలు ఆమోదం పొందిన తరువాతనే పనులు ప్రారంభించే విధంగా మెటీరియల్స్‌ను పరీక్షించే విధానాన్ని ప్రవేశ పెట్టాం. ఇక్కడ ఒక విషయాన్ని నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. కొన్ని విషయాలను వ్రాసుకొన్నాను వాటిని ప్రస్తావిస్తే చాలా మంచిదని భావిస్తున్నాను. We do not claim perfection, W e never claimed perfection but we aim for perfection. Perfection in our works.

(సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నేను ఒక్క నిముషం చెబుతాను. ఎవరు విన్నా, వినకున్నా వినవలసిన అవసరం లేదని కొందరికి అనిపించినా మేం చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయడానికి ప్రయత్నిస్తున్నాం . వినడానికి మీకు ఓపిక అవసరం. ఆషామాషీగా అయ్యే పనులు అయితే చాలా ఉన్నాయి,

ఇంతకు ముందే చేసే వాళ్లము. అందుకే perfection in our works is our goal, pursuance is our policy.

మిస్టర్ ఛైర్మన్ : మీరు లక్ష్మం పెట్టుకోండి, దాన్ని సాధించండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : తప్పకుండా సాధిస్తాం. అందుకే చెబుతున్నాను 11 ప్రాజెక్టులు పూర్తి చేసి, సుమారు 12 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. 2009 సంవత్సరం నాటికి 41 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే కార్యక్రమానికి మేము సంకల్పించాం అని నేను మరొక్కసారి మీ ముందు ఉంచుతున్నాను.

శ్రీ కొణతల రామకృష్ణ : కోటి ఎకరాల సంగతి కూడా చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అది మా లక్ష్యం, ఆ దిశగా పనులు జరుగుతున్నాయి.

శ్రీ కొణతల రామకృష్ణ : ఒకటిన్నర సంవత్సరాల్లోనే అంటున్నారు కదా, దాని మీద క్లారిఫికేషన్ ఇవ్వండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : కోటి ఎకరాల విషయం ఏమిటని అడుగుతున్నారు. నేను అందుకే దయ చేసి చెబుతున్నాను, 2004 జూన్ 3వ తేదీన శాసన సభలో ప్రభుత్వ పరంగా ఏమి చెప్పామో ఇక్కడ కూడా అదే మాట మీకు, ప్రజలకు తెలియ జేస్తున్నాను. మధ్య మధ్యన అనే వాళ్లు ఎన్నో అంటున్నారు. నేను చెప్పేది సభ గుర్తుంచుకోవాలి, ప్రజలు గుర్తుంచుకోవాలి. ఆ పాయింటు మరొకసారి చెబుతున్నాను తప్ప మరొకటి కాదు. నేను చెప్పింది ఇది మాత్రమే. కోటి ఎకరాలు ఏవి, ఎక్కడ అనే మాట ఏదో ఆషామాషీగా ఊరికే అంటున్నారు. I don't want to go into that. ఇక జలయజ్ఞంలో ఉండే సమస్యల పరిష్కారంకోసం దాదాపు 20, 25 డిపార్టుమెంట్లనుంచి మేము కోఆర్డినేట్ చేయవలసి ఉంది. కాలవలకు సంబంధించి Roads and Buildings, National High ways, Railways, Forest lands, Endowment lands, Encroached lands, Assigned lands, patta lands but no pahani lands, Horticulture, Wild life, Revenue Department, Central Empowered Committee, Supreme Court, Inter-State Disputes, Central Water Commission, Ministry of Water Resources, Transco and Genco for Power Plant, Planning Commission, Ministry of Tribal Welfare, Ministry of Forest Department in the Government of India.

ఈ వ్యవస్థ ఈ ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుంచి మాత్రమే పుట్టుకు రాలేదు. ఈ వ్యవస్థ ఎప్పటి నుంచో ఉంది. ఆ వ్యవస్థలో ఇన్ని విభాగాల నుంచి అనుమతులు, శాంక్షన్లు తీసుకోవడం ఒక్క ప్రాజెక్టుకు, ఒక్క కాలువకు, ఒక్క బ్రిడ్జ్‌కి, ఒక్క చెరువుకు, కాలువ పూడిక తీతకు లేకుంటే ఒక చెరువు మరమత్తుకు మన ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఎంతో ఇబ్బంది పడి సాధించుకోవలసిన పరిస్థితులు ఉన్నాయి. నేషనల్ హైవేస్‌ను దాటి కాలువ వెళ్లడానికి ప్రయత్నం చేస్తే ఒక్క సంవత్సరం వరకు అనుమతి లభించడం లేదు. ప్రస్తుత హైవే నాలుగు లేన్ల హైవే ఉంటే వచ్చే 10 సంవత్సరాల్లో 10 లేన్ల హైవే చేయబోతున్నాం కాబట్టి ఇప్పుడే 10 లేన్ల హైవేకు బ్రిడ్జి కట్టండి అని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చెబుతూ ఉంటే నిర్మాణ సంస్థలు తమ యంత్ర పరికరాలను పనిస్థలంలోనే ఊరికే ఉంచే పరిస్థితులు ఉండడంతో పనులు ఆలస్యమైతే గౌరవసభ్యులు ఆలస్యం అయిందని అంటున్నారు. ఆలస్యం జరిగింది వాస్తవం, జరుగుతున్నది వాస్తవం, జరిగేది కూడా వాస్తవం. కానీ వీటన్నిటిలో కూడా సమస్య పరిష్కారం కావాలి. ఎండోమెంటు ల్యాండ్ విషయంలో ఇవాళే

అధికారులు వచ్చారు. గత ఒకటిన్నర సంవత్సరాల నుంచి, అంతకు ముందు నుంచి ఉన్న ఎండోమెంటు ల్యాండు వివాదం న్యాయ స్థానంలో ఉంటే ఈ రోజే ఒక కొలిక్కి వచ్చింది. చట్టం, నియమనిబంధనలు ఎల్లప్పుడూ ఉంటాయి. మరలా వాటిని అతిక్రమిస్తే చట్టాన్ని అతిక్రమించారని మన వాళ్లే అంటారు. చట్ట పరిధిలో కూడా చేయగలిగే సమస్యలు ఎన్నో ఉన్నాయి.

అదే విధంగా అసైన్డు భూములు, పట్టా ల్యాండ్సు, హార్టీకల్చరు వీటన్నిటి విషయంలో కూడా ప్రస్తావించారు. ఒక్క విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తాను. ఒక నియోజక వర్గంలోని ప్రాజెక్టు ప్రాంతంలో ముంపు జరిగితే, నేను ఆ ప్రాజెక్టు ప్రాంతాన్ని ఈ మధ్యనే సందర్శించాను. పదమూడు గంటల సమయం ఒక ప్రాజెక్టు పరిధిలో నాలుగు గ్రామాల సమస్యను పరిష్కారం చేయడానికి కూర్చునే పరిస్థితి ఉంటే అన్ని ప్రాజెక్టులకు ఎంత సమయం పడుతుందో అర్థం చేసుకోమని కోరుతున్నాను. కాబట్టి మా చిత్తశుద్ధికి అది నిదర్శనం కూడా. ఇది ఒక్క నెల ప్రోగ్రెసు రిపోర్టు. ఇందులో ఎన్ని పేజీలు ఎన్ని ప్రాజెక్టులు ఉన్నాయే ఒక్క సారి చూడండి. ఎన్నో డిపార్టుమెంట్లకు వెళ్లాము. సుప్రీం కోర్టుకు వెళ్లాం. ప్రభుత్వ ఇబ్బందులను మీ ముందు ఉంచి నేను మిమ్మల్ని ఇబ్బంది పెట్టాలను కోవడం లేదు.

రా.9.10

ఆశ కోల్పోతారేమో అని నేనైతే భావించడం లేదు. కాని మీరు మరింత ఆరోపణలు చేస్తే మా పద్ధతులు మరింత ఎక్కువ అవుతాయి గాని మరొకటి కాదు. ఈ ఆరోపణల్లో సత్యం లేనే లేదు. అసత్యాలు చెప్పడానికి అసలే లేదు. ఎన్నికలు చాలా రోజులు వున్నాయి. ఎన్నికలు వచ్చిన నాడు ప్రజలే నిర్ణయిస్తారు తప్ప, రోజూ రాజకీయం చేయవలసిన అవసరం లేదు. ఈ విషయంలో ఇంకా కొన్ని ప్రస్తావనలు వచ్చాయి. కొత్త ప్రాజెక్టులైతే కడుతున్నారు గాని, పాత ప్రాజెక్టుల విషయం ఏమిటి? అన్నారు. పాత ప్రాజెక్టుల ఆధునీకరణ చాలా పెద్ద ఎత్తున తీసుకున్నాము. ఇందులో నాగార్జున సాగర్ మోడ్రనైజేషన్ గాని, కృష్ణా డెల్టా, గోదావరి డెల్టా, పెన్నార్ డెల్టా, నాగార్జున సాగర్‌ల మోడ్రనైజేషన్ గాని, తుంగభద్ర హై లెవల్ కెనాల్ మోడ్రనైజేషన్ గాని దాదాపు వేల కోట్ల రూపాయలతో ఈ కార్యక్రమాలు మొదలయ్యాయి. నాగార్జున సాగర్ మోడ్రనైజేషన్ కూడా ప్రారంభం అవుతుంది. నిజాంసాగర్‌కు ఈ మధ్యనే అనుమతి కూడా ఇవ్వడం జరిగింది. ఇవి ఆధునీకరించడం తోబాటు, ఒక గౌరవ సభ్యుడు నాగార్జున సాగర్ పరిధిలో ప్రకాశం జిల్లాలో ఇంకా టేల్ ఎండ్‌కు నీరు రావడం లేదు అనే విషయాన్ని గుర్తుకు తెచ్చారు. అది వాస్తవం. నాగార్జున సాగర్ అధికారికంగా ఇంకా పూర్తి చెయ్యబడలేదు. 50 సంవత్సరాల తరువాత కూడా టేల్ ఎండ్‌కు నీళ్లు రావడం లేదు. నల్గొండ ఆయక ట్టుకే నీళ్లు ఇచ్చే పరిస్థితులు లేనపుడు, ఖమ్మం ఆయకట్టుకు రావడం లేదు అనే సమస్య వస్తోంది. ఖమ్మం ఆయకట్టుకు వచ్చినా రాకపోయినా కృష్ణాకు ఎప్పుడు వస్తుంది? అని అభ్యంతరాలు కూడా వస్తూ వుంటాయి. ఇవి సర్వసాధారణం. తూము దగ్గర వున్నవాళ్లు మొదట కొద్దిగా ఎక్కువ తీసుకుంటున్నారు, మిగతా వాళ్లు కొద్దిగా లేటుగా తీసుకుంటున్నారు. వీటన్నింటినీ చేసుకోవడానికి కొద్దిగా వ్యవస్థ కావాలి. అందుకే ఆధునీకరిస్తే నీటిని ఆదా చేసుకోవడంతోబాటు చివరి ఆయకట్టుకు కూడా నీళ్లు ఇచ్చే భాగంలో పెద్ద ఎత్తున ఈ పెద్ద ప్రాజెక్టులనే కాకుండా మధ్య తరహా ప్రాజెక్టులలో ఇప్పటికే రామప్ప, లక్కవరం మిగతా ప్రాంతాల్లో రాజోలిబండ (ఆర్.డి.ఎస్) స్కీములో ఇంకా జూరాల ప్రాజెక్టులోగాని....

శ్రీ ఎన్. రాజలింగం ః ఈ ఆధునీకరణ అనేది జలయజ్ఞంలో ఒక భాగమేనా ?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అవును, జలయజ్ఞంలో భాగమే గాని, ఇవి కాకుండా డ్రైయిన్‌లు, గోదావరికి వరదలు వచ్చినపుడు ఫ్లడ్ బ్యాంక్స్ కొట్టుకుపోయి అక్కడ జనానికి ఆస్థి నష్టం, ప్రాణ నష్టం గాని జరిగినపుడు దానికి సంబంధించి మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున వరద నివారణ చేసే కార్యక్రమం చేపట్టాము. ఇక్కడ 3 అంశాలు వున్నాయి. ఒకటి న్యాయస్థానాలలో లిటిగేషన్స్ గురించి చెప్పినట్లైతే గుండ్లకమ్మ, పోలవరం, పులిచింతల విషయం చెప్పాను. ఇవి కాకుండా ప్రాంతాల మధ్య భేధాభిప్రాయాలు లేకుండా ప్రాంతాల అభివృద్ధి సమకోణంలో చేసే విధంగా ఈ ముఖ్యమంత్రి గారే, ఈ రాష్ట్ర ప్రభుత్వమే చేసింది తప్ప గతంలో ఎప్పుడూ జరగలేదు. ఇది ఆషామాషీగా చెప్పాను అనుకుంటే అది పొరపాటే. అధికారికంగా ఈ ప్రభుత్వం వచ్చిన త రువాత ఇప్పటి వరకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ it is a commitment of the Government to take up the project. దీంట్లో ఇప్పటివరకు రు. 83,000 కోట్లకు ప్రాధాన్యతా క్రమంలో సాంక్షన్ చేశాము. Any administrative sanction is the commitment of the State Government to go ahead with the project. ఇది ఎందుకు చెబుతున్నానంటే గతంలో అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్స్ కూడా ఇవ్వడానికి రాజకీయ కోణంలో చేశారే తప్ప వేరే కాదు. నేను స్వయంగా చూశాను. రాజలింగం గారికి కూడా బాగా తెలుసు. ఇంతకుముందే ప్రస్తావించారు కూడా. వరద కాలువ నిర్మాణము చేపట్టమని మేమంతా ధర్నా చేస్తూ, నోటీసు ఇస్తే కలెక్టరు ఆఫీసు ముందు, సాయంకాలానికి సాయంకాలమే ఉదయం 9 గంటలకు మేమంటే ఈ రోజు రాత్రి 10 గంటల వరకు కలెక్టరు ఆఫీసుకు ఫ్యాక్స్‌లో రు. 890 కోట్లకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇచ్చే పరిస్థితి నుంచి ఈ రోజు రు. 83,000 కోట్లకు ఈ ప్రభుత్వం చిత్త శుద్ధితో సాంక్షన్స్ ఇచ్చింది అనే మాట చెబుతున్నాను. ఇందులో ప్రాంతాల వారీగా చూసినట్లైతే అక్కడ కూడా నిర్లక్ష్యం గాని, భేధాభిప్రాయాలు గాని లేకపోతే ఇంకొక ప్రాంతానికి తక్కువ చేయాలని గాని లేదు. సమాగ్రాభివృద్ధి కోసం చేసే కృషిలో భాగంగా తెలంగాణ ప్రాంతంలోని ప్రాజెక్టులకు రు. 83,000 కోట్లలో రు. 49,874 కోట్లకు సాంక్షన్స్ ఇవ్వడం జరిగింది. This is 60% of the total administrative sanction. మీకు మొత్తము డీటేల్స్ ఇస్తాము.

శ్రీ కె. దిలీప్ కుమార్ : సార్, రీజియన్ వైజ్ అలొకేషన్ చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అలొకేషన్ కూడా చెబుతాను. నో ప్రాబ్లెమ్. ఇందులో రాయలసీమకు రు. 19,000 కోట్లు, ఆంధ్ర ప్రాంతంలోని ప్రాజెక్టులకు రు. 14,000 కోట్లు, ఆ విధంగా this is the commitment of the State Government. Regionwise what has been given is furnished in this note. ఇందులో రీజియన్ వైజ్ ఎక్స్‌పెండిచర్ కూడా చూసినట్లైతే ఆ వివరాలు కూడా వున్నాయి. ఇప్పటివరకు సుమారు రు. 23,000 కోట్ల పైచిలుకు ఖర్చు అయితే, వాటిలో తెలంగాణ ప్రాజెక్టుల మీద రు. 11,000 కోట్లు పైచిలుకు ఖర్చు పెట్టబడితే అంటే 52 శాతం ఖర్చు పెట్టబడితే, మిగతా ప్రాంతాలు రెండింటికీ కూడా కలిపి 48 శాతం మాత్రమే. ఇది ఏదో తెలంగాణ ప్రాంతానికే కాదు. గోదావరి మీద 12 ప్రాజెక్టులకు, దత్తత తీసుకున్న జిల్లాల్లో 4 ప్రాజెక్టులకు, ఎ.ఎమ్.ఆర్.పి. ప్రాజెక్టులో గత 10 సంవత్సరాల నుంచి ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ఈ మోటారు పెట్టాము, ఈ లిఫ్టు పెట్టాము, ఈ స్విచ్ పెట్టాము ఈ తీగ తీసుకువచ్చాము అని చెప్పుకునే పరిస్థితి వుంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కాలువలు తవ్వి 1,16,000 ఎకరాలకు గత సంవత్సరంలో నీళ్లు ఇచ్చే పరిస్థితి ఈ ప్రభుత్వం కల్పించింది. సొరంగ మార్గానికి ప్రభుత్వం నిధులు కేటాయించడంతోబాటు పనులు కూడా మొదలయ్యాయి. సొరంగ మార్గం తవ్వడానికి 1400ల టన్నుల బరువు కలిగిన ఒక యంత్రాన్ని ఇప్పటికే తీసుకువచ్చి పెట్టారు. అది నల్గొండ జిల్లాలో వుంది. ఉదయ సముద్రం ప్రాజెక్టుకు టెండర్లు పూర్తి అయ్యాయి. అదేవిధంగా నక్కలగొండి ప్రాజెక్టు సర్వేకు టెండర్లు పిలిచాము. అది కూడా సర్వే పని అవుతోంది. అదే విధంగా ఖమ్మం జిల్లాలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్

ఎత్తిపోతల పథకంతోబాటు దుమ్ముగూడెం ప్రాజెక్టుకు కూడా టెండర్లు పిలిచిన సంగతి, ఆ రెండు ప్రాజెక్టులకు కూడా పనులు ప్రారంభించిన సంగతి నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే విధంగా దేవాదుల, వరంగల్ జిల్లాలో ఎస్.ఆర్.ఎస్.పి. 1 మరియు 2, కరీంనగర్ జిల్లాలో ఎల్లంపల్లి ప్రాజెక్టు, ఎన్.టి.పి.సి.కు నీళ్లు ఇవ్వడం, అదే విధంగా మంతెన ప్రాంతానికి నీళ్లు ఇచ్చే కార్యక్రమానికి పనులు జరిగే కార్యక్రమము, దానిలో భాగంగా ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. తెలంగాణ ప్రాంతానికి సంబంధించి మీ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు అనే వాళ్లకు ఒక్కటే ఉదాహరణ చెబుతాను. 2004 జూన్‌లో నేను ఎప్పుడైతే స్టేట్‌మెంట్ ఇచ్చానో, అప్పుడు సభ జరిగే రోజుల్లో నేనూ, మా అధికారులు ఎల్లంపల్లి విషయం గురించి అప్పటివరకు ఈ 8 ప్రాజెక్టుల్లో గాని, 18 ప్రాజెక్టులలో గాని అలోచన లేదు, సభ జరుగుతూ వుంటే ముఖ్యమంత్రిగారి చాంబర్లో 35 నిమిషాలు ఈ ప్రాజెక్టు ఏమిటి? నీళ్లు ఎంత? ఎక్కడ వస్తుంది అనే విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చి మాట్లాడితే వెంటనే ఒక క్షణం రెప్పవాల్చకుండా ఈ ప్రాజెక్టుకు డేట్ ఏర్పాటు చేయండి నేను వస్తున్నాను అనే మాట గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నారు .

(కాంగ్రెస్ సభ్యుల నుంచి హర్షధ్వానాలు )

నేను వారిని పొగడడానికనో లేదా వారి సానుభూతి పొందడానికనో ఈ మాటలు చెప్పడం లేదు. సత్యాలు చెప్పక పోతే చరిత్ర క్షమించదు. అసత్యాలు చెబితే రాజకీయ లబ్ది పొందుతారేమో గాని, సత్యాన్ని విస్మరిస్తే మంచిది కాదు అనే భావనతో ఈ మాట చెబుతున్నాను. ఇది అన్ని ప్రాంతాల అభివృద్ధికి ఆయన చేసే విధానానికి నిదర్శనం. అది కాకుండా ఫౌండేషన్ దగ్గర, శంఖుస్థాపన చేసే విషయంలో అక్కడ అధికారులు గాని, మన ప్రజాప్రతినిధులు గాని, ఎం.పి.లు గాని ఒక మాట అన్నారు. ఈ డిజైన్ ఈ లెవల్ చాలా తక్కువ వుంది, దీనితో నీళ్లు చాలా తక్కువ వస్తాయి, ఎక్కువ డిజైన్ చేయాలి, ఫౌండేషన్ ఎక్కువ కావాలి అంటే అక్కడిక్కడే ఎక్కువ నీటిసామర్థ్యం వుండే విధంగా అధికారులను ఆదేశించిన సంగతి ఆ రోజు అక్కడ శంఖుస్థాపనకు వచ్చిన వారందరికీ తెలుసు. ఇదీ ఈ ప్రభుత్వం యొక్క, ముఖ్యమంత్రి గారి నిజమైన ఉద్దేశమనే, నిజమైన కార్యక్రమమనే మాట మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా రీజియన్ వైజ్ ఎక్స్‌పెండిచర్ గురించి కూడా మాట్లాడాము. రీజియన్ వైజ్ వాటర్ గురించి కూడా అడిగారు. ఇందులో కొన్ని సాధకబాధకాలు వున్నాయి. ఇందులో దాచాల్సిన అవసరం లేదు. ఒకవైపు అంతరాష్ట్ర జల వివాదాలు, మరొక వైపు ట్రిబ్యునల్స్ మధ్య వివాదాలు నెలకొన్న నేపథ్యంలో ఈ అలోకేటెడ్ వాటర్, సర్ప్లస్ వాటర్, ఫ్లడ్ వాటర్ ఇవన్నీ ఈ సందర్భంలో ఈ ప్రాంతాల మధ్య అసమానత్వం వుండకుండా చేసే పద్దతిలో ఇప్పుడు చేపడుతున్న కార్యక్రమాలు మా అధికారులు ఈ సభ ద్వారా తెలపడం మంచిది కాదని అన్నారు.

రా. 9.20

కాని మీకు ఈ విషయంలో ప్రత్యేకంగా అంద చేస్తాను. ఇందులో ఎక్కడా ప్రాంతాల మధ్య వివక్షత చూపడం లేదు. ఈ కార్యక్రమం ద్వారా ఎక్కడైతే వెనుకబాటుతనం ఉందో ఆ ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశం. దీని గురించి మీకు ఎప్పుడు ఎటువంటి అనుమానం మీ మనస్సులో ఉండకూడదని నేను కోరుకుంటున్నాను. ఎందుకంటే నాకు గాని, మా ముఖ్యమంత్రి గారికి గాని ఆ ఉద్దేశం లేదు. ఆయన అందరికి ముఖ్యమంత్రి, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఈ విషయాన్ని ప్రతిపక్షాలు దృష్టిలో ఉంచుకొంటే మంచిది . ఇప్పుడు చాలా విషయాలు చెప్పాను.

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఇంతకు ముందు దత్తత తీసుకొన్న జిల్లాలన్నారు. అవి ఏమిటి?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : తెలంగాణా ప్రాంతంలోని మహబూబ్‌నగర్ జిల్లాను గత ప్రభుత్వ నేత దత్తత తీసుకొని పునాది రాయి వేసి ఎలక్షన్స్‌కు ముందు పనులు ప్రారంభించారు. ఇంకా ఎన్ని జిల్లాలను దత్తత తీసుకొన్నారో మాకు తెలియదు. ఈ రోజు ఈ ప్రభుత్వం ద్వారా 6 వేల కోట్ల రూపాయల పెట్టుబడి తో 8 లక్షల ఎకరాలకు 4 ప్రాజెక్టుల ద్వారా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రణాళిక సంఘ అధ్యక్షులు, ఇతర వాటర్ రిసోర్స్ మినిస్ట్రీ అధికారులు క్వాలిటీ విషయంలో గాని, అక్కడ జరుగుతున్న పనుల విషయంలో గాని నభూతో న భవిష్యత్ అని అనడం జరిగింది. అంత మాత్రం చేత మేమేదో బాగా చేస్తున్నామని పొంగిపోయి, వీటి మీద శ్రద్ధ చూపించడం లేదనేది వాస్తవం కాదు. Our dedication is multiplied. Our commitment has been multiplied. అందుకే ఎన్ని ఆరోపణలు చేసినా, పొగిడినా మేము పరిగణనలోకి తీసుకోవడం లేదు. లక్ష్య సాధన కోసం మా ప్రయత్నం మేము చేస్తున్నాం. ఇక్కడ మిత్రులు చాలా మంది మాట్లాడినారు. CE,CDO డిజైన్సు విషయంలో ప్రాజెక్టు రిపోర్టులు, డిపిఆర్‌లు అన్నారు. క్రొత్త విధానంలో డిజైన్సు మాత్రమే అందచేయాలి. ప్రాజెక్టు రిపోర్టులు ఉండవు. ఇప్పటి వరకు ఈ కార్యక్రమం ద్వారా సుమారు 2500 డిజైన్లు ఈ రెండన్నర, మూడు సంవత్సరాలలో సిఈ, సిడివో స్థాయిలో అనుమతులు ఇస్తే ,యస్ఈ ద్వారా సిఈ ద్వారా మరో 5000 డిజైన్లకు ఇవ్వడానికి నిర్ణయం జరిగింది . అంటే మొత్తం 7500 డిజైన్లకు అనుమతులు ఇవ్వడానికి నాంది పలుకుతున్నాం. ఈపిసి విధానం గురించి ఇంతకు ముందే చెప్పాను. ఐబియమ్ గురించి మాట్లాడినారు. ఇక ఎంపానల్‌మెంట్ గురించి మంచి ప్రశ్న అడిగారు. ఇప్పుడున్న పరిస్థితులలో కాని , గతంలో కాని టెండర్లు పిలిస్తే చాలా మంది దరఖాస్తులు పెట్టుకుంటారు. వాళ్ల సాంకేతిక అర్హతలు పూర్తి స్థాయిలో విచారణ చేయడానికి ఒక్కొక్క దానికి కనీసం 15 రోజులైనా పడుతుంది. ఒక్కొక్క టెండరుకు 10, 15 రోజులు సాంకేతిక అభ్యంతరాలను, అర్హతలను చూడడానికి పట్టే పరిస్థితి వుంటే, 330 పాకేజీలకు ఇలాంటి ప్రతిపాదనలకు సాంకేతిక అర్హతలు, విషయాలు చూడాలంటే ఎన్ని రోజులు పడుతుంది అధ్యక్షా? దాదాపు 4745 working days అంటే కనీసం 13 సంవత్సరాలు పడుతుంది. ఇంత కాలయాపన ఉన్నదనే, క్రొత్త విధానంలో కాంట్రాక్టర్సును empanel చేసే విధానం ప్రవేశపెట్టాం. మొదటి కేటగిరి లో 19 మందిని, రెండవ కేటగిరిలో 65 మందిని ఉంచడం జరిగింది. ఏది చేసినా ఏదో ఒకటి అంటారు. ఏమన్నా ఫరవాలేదు కాని న్యాయస్థానాలకు పోయారు. హైకోర్టు కు పోయి స్టే తెచ్చారు. సుప్రీం కోర్టుకు పోతే వారు ఇది ప్రజా వాజ్యం కాదు ఆంతరంగిక వాజ్యంగా 'it is not public litigation, it is private litigation' లా ఉన్నదని కొట్టి పారేశారు. దీని వలన 2004 మే లో ప్రారంభం కావలసిన పనులు 2005 మార్చి 31 వరకు మొదలు కాకుండా అడ్డుకొన్న పరిస్థితులు ఇక్కడ ప్రస్తావించాల్సిన అవసరం వున్నది. 11 మాసాలు ఆలస్యం అయితే ఈ మూడున్నర సంవసత్సరాలలో ఎంత వరకు పనులు అయినాయి? నీళ్ళు ఎక్కడ అని బయట చాలా మంది అడిగినారు? ఈ మూడున్నర సంవత్సరాలలో 11 మాసాలు కోర్టు కేసుల వలన పనులు మొదలు కాకపోతే మిగిలిన రెండున్నర సంవత్సరాల గణాంకాలు వున్నాయి. Subject to verification of authority, I am telling.

శ్రీ సి.హెచ్. సీతారాములు : ఇన్ని ఇబ్బందులు ఉన్నాయని మీకు తెలుసుకదా? తెలిసే చేస్తున్నారు కదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఇబ్బందులు ఉన్నాయని తెలిసే చేస్తున్నాం. Unless you put your target high, it is not possible to do it. At least you can monitor it and you can push it. ఈ రెండు సంవత్సరాలలో కాదు. చేయాలని ఉంది. చేయగలిగితే ఎందుకు చెయ్యం? లక్ష్యం పెట్టుకోవడంలో తప్పు

ఏముంది? అందుకే వారు విజన్ 2020 అని లక్ష్యం పెట్టుకున్నారు. ఆ కార్యక్రమాన్ని చూస్తే అధికారంలో ఉండి చేయగలిగిన సామర్ధ్యం ఉండి 2020 లో చేస్తామనే దానికి, ఇప్పుడు మేము చేస్తున్న దానికి బేరీజు వేయండి.

//అంతరాయం//

వారు మధ్యలో ఏదో అన్నారు ఫ్లో పోయింది.

మిస్టర్ చైర్మన్ : ఫ్లో ఎక్కడో లేదు, జల యజ్ఞంలో ఉన్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ విషయంలో empanel చేసి సమయాన్ని తగ్గించే ప్రయత్నం చేశాం తప్ప వేరే ఉద్ధేశం కాదు. మీరు అర్ధం చేసుకోవాలి. ఒక మాట అన్నారు. మీకు తెలిసే ఈ విధంగా చేశారా అని. మాకు తెలిసే కార్యక్రమం చేపట్టాం. మరి మీరు తెలియకుండా ఇన్ని అభాండాలు, ఇన్ని ఆరోపణలు ఆపాదిస్తున్నారు కొంతమంది.

శ్రీ కె. దిలీప్ కుమార్ : మీ ఆధ్వర్యంలో మీ అభివృద్ధిని చూడాలని ఉంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఇప్పటివరకు ఎవ్వరికి నిర్భంధాలు పెట్టలేదు. చాలా మంది చాలా రకాలుగా ప్రజలలోకి వెళ్లారు. మహానుభావుడు ప్రతిపక్షనాయకుడు తొడకొట్టి ప్రాజెక్టుల దగ్గరకు రమ్మన్నారు. నాలుగు ప్రాజెక్టులు చూచి ప్రాజెక్టు బాట మరిచినారు. ఎవ్వరితోనో ముగ్గురు నిపుణులతో కమిటీ వేస్తే వారు కూడా ఒక ప్రాజెక్టును మాత్రం దర్శించి తరువాత వాటి గురించి పట్టించుకోలేదు.

MR.CHAIRMAN: You have taken full sixty minutes please.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నేను చెప్పిన దానిలో సభ్యులు లేవనెత్తిన అంశాలన్నీ ఇమిడి ఉన్నాయి. ఇక కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో క్రొత్త మోటార్లు తీసుకువచ్చి పెడుతున్నారనే అంశం అక్కడా, ఇక్కడా ప్రస్తావించడం జరిగింది. ఒప్పందాల మేరకు ఎక్కడా బ్రాండ్ అనేది specify చేయరని నేను స్పష్టంగా అధికారికంగా చెబుతున్నాను. World Bank టెండర్లలో గాని, మన టెండర్లలో గాని ఎక్కడా స్పెసిఫై చేయరు. AMRP లో BHEL మోటార్లు పెట్టారు. అది ఏదో కావాలన్నారు. నిర్మాణ సంస్థలు పోటీపడి వచ్చినప్పుడు పద్దతుల ప్రకారం వాటికి సాంకేతిక అర్హతలు ఉన్నాయో, లేవో అని చూస్తారు తప్ప ఏ బ్రాండ్ వాడాలని ప్రభుత్వం గాని, మరెవ్వరు గాని నిర్ణయించరు. అసత్య ప్రచారాలు బాగా చేస్తున్నారు. ఇది చాలా పొరపాటైన విషయం. దీనిలో సాంకేతిక పరమైన అంశాలు కూడుకొన్నవి కాబట్టి దానిలో రాజకీయంగా జోక్యం చేసుకుంటే సాంకేతిక వేదికల మీద చర్చించు కోవాల్సిన అవసరం ఉంది. చట్ట సభలలో 5, 10 నిమిషాలలో ఇది తేలేది కాదు. కాని ఒకటిన్నర సంవత్సరాల నుండి సుదీర్ఘమైన చర్చ జరిగిన మేరకు తరువాత ఒప్పందాల మేరకు చట్టం ప్రకారం న్యాయపరమైన అంశాలను చేర్చి ఇందులో ఏదైతే కోట్ చేశారో దాని ప్రకారం అంతకంటే మెరుగైన ఎఫిషియన్సీ ఇచ్చే విధంగా తీసుకొన్న నిర్ణయం ఇది. వారు కోట్ చేసిన ధరల లోపల ఇమిడి వున్నాయి కనుక ఇది తప్పు అని కూడా అంటున్నారు. అదే విధంగా పోతిరెడ్డి పాడు ప్రాజెక్టు విషయంలో కూడా, తరువాత AMRP గురించి మాట్లాడినారు. దీనిమీద సుమారు ఐదున్నర గంటల సేపు

సుదీర్ఘమైన చర్చ జరిగింది. అవసరమైతే మరల పిలిచి మాట్లాడుతాను. అఖిల పక్ష సమావేశంలోను, అసెంబ్లీలోను, ప్రాజెక్టు చర్చా వేదికల మీద టి.వి. ఛానల్స్‌లోను చర్చించడం జరిగింది. అందుకని మరింత అనుమానాలను, అసహనాన్ని రేకెత్తించవద్దని , ఇప్పటికే అన్ని ధృవీకరించామని తెలియజేస్తున్నాను. అదే విధంగా APIDC గురించి మాట్లాడినారు. దాని గురించి చాలా వివరాలు నా దగ్గర ఉన్నాయి. గత ప్రభుత్వంలో ఏమి జరిగింది, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏమి జరిగింది. APIDC ద్వారా లిఫ్టు ఇరిగేషన్ ద్వారా ఎంత నీరు ఇచ్చినది , 16 గంటలు నిరంతర కరెంటు సరఫరా కోసం , నిరుపయోగంగా ఉన్న ఎన్ని లిఫ్టు ఇరిగేషన్లను ఉపయోగంలోకి తీసుకువచ్చాం, వాటికైన ఖర్చు ఎంత అనే వివరాలు అన్నీ దీనిలో ఉన్నాయి. దీనిలో దాచుకోవలసిన అవసరం ఏమీ లేదు.

రా. 9.30

అధ్యక్షా, ఇవి కాకుండా, కాకులను కొట్టి గద్దలకు పెట్టారని చిన్నోడు రేవన్ ఏదో అన్నాడు. ఇది సాంకేతిక దోరణి లో చూసినట్లయితే బాగా వుంటుంది గాని, ఊరికే మాట్లాడిన వాటి మీద నేను స్పందిస్తే అంత బాగా వుండదు. అదేవిధంగా గౌరవ సభ్యులు క్రిష్ణారెడ్డి గారు, గుంటూరు జిల్లాలో ఉన్న విషయం గురించి ఆయన మాట్లాడారు, తరువాత పువ్వాడ నాగేశ్వరరావు గారు చాలా విషయాల మీద మాట్లాడారు. క్వాలిటీ విషయంలో, అడ్వాన్సుల విషయాల గురించి ప్రస్తావన వచ్చింది, ఇక్కడ ఒకటి అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. అడ్వాన్స్ ఫర్ మెషినరీ అండ్ మొబిలైజేషన్. ఇది ఇవాళ మేము వచ్చిన తరువాత మొదలుపెట్టింది కాదు. ఇది నిర్మాణ సంస్థలకు, నిర్మాణ రంగంలో మొదటి నుంచి వస్తున్న విషయం. అందులో 8 శాతం వడ్డీ రేటుకి బ్యాంకు గ్యారంటీ తీసుకొని ఇచ్చే మొబిలైజేషన్ అడ్వాన్సులు. అంటే ఊరికే ఇచ్చిన డబ్బు కానేకాదు, దీనిమీద 8 శాతం వడ్డీ కూడా ప్రభుత్వం వసూలు చేస్తుంది. ఇది కూడా ప్రభుత్వం మారిన ఆర్థిక పరిస్థితులలో ప్రభుత్వేతర సంస్థలు, బ్యాంకుల ద్వారా వచ్చే అప్పులేవైతే వున్నాయో వాటి పై 8 శాతం కంటే తక్కువకు సుమారుగా 7.25 శాతానికి ప్రభుత్వం అప్పు తీసుకుంటూ, 8 శాతానికి మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇచ్చిన విషయాన్ని సభ్యులు గుర్తుంచుకోవాలి. ఇది కూడా అన్ని నిర్మాణ సంస్థలు తీసుకోలేదనే విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలి. కొన్ని సంస్థలే తీసుకున్నాయి. మిగతా పెద్ద సంస్థలు కొన్ని వాళ్ల వ్యాపార లావాదేవీల వల్ల అంతకంటే తక్కువ ఇంట్రెస్ట్‌కు బ్యాంకుల నుంచి తీసుకుంటున్నాయి. కాబట్టి ప్రభుత్వం నుండి తీసుకోవడం లేదని, గుర్తుంచుకోవాలని చెపుతున్నాను. అయితే మొదటిలో ఇచ్చిన రు.2200 కోట్ల పై చిలుకు మొబిలైజేషన్ అడ్వాన్స్‌లలో ఇప్పటికే సుమారు రు.1100 కోట్లు subject to correction some figures here and there. 50 శాతం మేరకు పనులు జరగడం వల్ల రికవరీ జరిగిందనే విషయాన్ని కూడా చూడాలి. బ్యాంకు గ్యారంటీ అంటే ఏమిటి, అదేదో ఉరికే ఇచ్చినట్లు బయట మాట్లాడుతుంటారు. ఏదో ఊరికే ఈనాముగా ఇచ్చినట్లు, వాళ్లు ఏదో చేస్తున్నట్లు చెపుతారు. మనము 8 శాతం వడ్డీకి ఇస్తూ, 7.25 శాతం మనము బ్యాంకులకు పే చేస్తే, దీనికి బ్యాంకు గ్యారంటీ వుంటే, ఏనాడైనా ఎప్పుడైనా నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నట్లయితే అది మొత్తము బ్యాంకుల ద్వారా తీసుకునే పరిస్థితి ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంటే. దీనిని ఆషామాషీగా ఇస్తున్నారని ఏదో జరిగిపోయిందనే విధంగా ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చే విధంగా చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. డిస్‌ప్లేస్‌మెంట్ విషయంలో అన్ని ప్రాంతాలకు న్యాయం చేయాలని, తరువాత భూ-సేకరణ, పునరావాసంలో తప్పనిసరిగా సానుభుతితో వ్యవహరించాలని పువ్వాడ నాగేశ్వరరావు గారు చెప్పినారు. ఆ విషయం ఉదయం కూడా చెప్పినాను. ఏది ఏమైనా, వున్న వ్యవస్థ ద్వారా మెరుగైన ఈ పథకం ప్రవేశ పెట్టే విధంగా ప్రభుత్వం తప్పనిసరిగా చేస్తుంది. Be liberal అన్నారు, We are much more liberal and we will live upto the expectations of the people of this State. We

don't want to hurt anybody and we don't want to feel bad. ఇన్నీ వేల కోట్ల రూపాయలు ప్రాజెక్టుల నిర్మాణానికి ఖర్చు పెడుతున్నప్పుడు నిర్వాసితులకు ముఖ్యంగా ప్రాధాన్యత ఇవ్వాలనే కోరికతో, దశాబ్దాలు నుంచి శ్రీశైలం ప్రాజెక్టులో సోమశిల ప్రాజెక్టుల ముంపు ప్రాంతాలకు ఇప్పటికీ న్యాయం జరగక పోయినా, ఇప్పుడు ప్రాజెక్టులు చేపట్టడంతోటే, ఈ కార్యక్రమాలు చేస్తున్న విషయం గుర్తుంచుకోవాలి. పూర్తి స్థాయి నీరు ప్రాజెక్టులలో నిలువక మందే, నింపకముందే, పునరావాస కార్యక్రమాలు పూర్తి చేయాలనే పట్టుదలతో ప్రభుత్వం వుందనే విషయం ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అదేవిధంగా రైతు సంఘాలకు ప్రాజెక్టు మెయింటెనెన్స్ విషయంలో కూడా కొన్ని ప్రస్తావనలు వచ్చాయి. వీటి విషయంలో తప్పనిసరిగా గుర్తుంచుకుంటాము. అట్లాగే హరిబాబు గారు వారి ప్రాంతానికి సంబంధించింది మాట్లాడారు. పండ్లతోటలకు నష్టపరిహారం విషయం, ఇప్పటికే మన చట్టంలో వుంది. ఏమైనా మీ దృష్టిలో ప్రత్యేకంగా వున్నట్లయితే దానిని సవరించడానికి ప్రయత్నం చేస్తాం. జిల్లా కలెక్టర్లు దీనికి బాధ్యత వహిస్తారు. జిల్లా కలెక్టర్లను ఆదేశిస్తాం.

హీర మండలం రిజర్వాయర్ వల్ల రోడ్డు లేనటువంటి పరిస్థితులు వస్తున్నాయి. కాబట్టి ఈ రిజర్వాయర్ విషయంలో దానిని ప్రత్యేకంగా తప్పనిసరిగా పరిశీలిస్తాం. దాని ఎస్టిమేట్స్ తెప్పించుకుంటాం. పునరావాసం చేయలేని పరిస్థితులలో, ఒక వేళ అవసరం అనుకుంటే, రోడ్డు గాని పునరావాసం గాని ఆ సమస్య చూస్తాం, తప్పనిసరిగా పరిశీలిస్తాం. పటేల్ బెత్రా, సోనా బెత్రా ప్రస్తావనకు వచ్చింది. దానికి సంబంధించి రివైజ్డ్ మైల్ స్టోన్స్ కూడా ఇచ్చారు. ఎవరూ విత్‌డ్రా అయ్యే పరిస్థితి ఏమి లేదు. తప్పనిసరిగా పనులు జరుగుతాయి. అట్లాగే, శాండ్ విషయంలో, మెటీరియల్ విషయంలో కూడా భూగర్భ గనుల శాఖకు సంబంధించిన నియమ నిబంధనల మేరకు పనులు జరుగుతూ ఉన్నాయి.

అంతర్ రాష్ట్ర జల వివాదాలలో ఒరిస్సా విషయం మీరు ప్రస్తావించారు. ఇది చాలా జటిలమైన సమస్య. మేము ఇప్పటికే రెండు మూడు సార్లు మాట్లాడాము. కాని, ఈ అంతర్ రాష్ట్ర జల వివాదాలలో మిగతా రాష్ట్రాలు ఎక్కడ కూడా సహకరించడం లేదు. అందుకే నేరేడ్ బ్యారేజ్ విషయంలో గత 40 సంవత్సరాలనుంచి కొద్దిపాటి ఎకరాలు ముంపుకు గురవుతూవుంటే, ఇప్పటికి కూడా వారి నుంచి పూర్తి సహకారం అందించడం లేదు. చివరికి విషయం సుప్రీంకోర్టులో వుంది. అయినా తప్పనిసరిగా ప్రయత్నం చేస్తామనే విషయం కూడా చెపుతున్నాను. అదేవిధంగా గౌరవ సభ్యులు సీతారాములు గారు చాలా విషయాలు ప్రస్తావించారు. మెయిన్ కెనాల్, సమగ్రజల విధానం అన్నారు. సమగ్ర జల విధానం అంటే ఇప్పుడు తీసుకున్న ప్రాజెక్టులు, క్రొత్తగా చేపట్టనున్న ప్రాణహిత చేవెళ్ల, దుమ్ముగూడెం టేల్ పాండ్, ఈ రెండు తప్పా, మిగతా అన్నీ గతములో అనుకున్నవే. మిగతా వాటికి కేటాయింపులు ఉన్న మాట వస్తవం. దీనిని పరిగణనలోనికి తీసుకొని రీజియన్ వైజ్‌చేస్తున్నాం. సమగ్ర జల విధానం ప్రభుత్వానికి వుంది. ఈ ప్రాజెక్టులన్నింటికి కూడా నిధుల కేటాయింపులున్నాయి. ఆ కేటాయింపుల వివరాలు కూడా సభ్యులందరికి అందజేస్తాను.

అదేవిధంగా, లెఫ్ట్ కెనాల్ మీద ఉన్న 41లిఫ్ట్స్ గురించి కూడా ప్రస్తావన చేసారు. దీంట్లో ఆధునికీకరణ కార్యక్రమాలు పూర్తి స్తాయిలో రిపేర్లు చేయడం, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే వాటిని పూర్తి ఉపయోగకరంగా చేసిన వాస్తవాలు మీకు కూడా బాగా తెలుసు. అదేవిధంగా ఎ.ఎం.ఆర్.పి, మరియు యస్.ఎల్.బి.సి గురించి ఇంతకుముందు నేను చెప్పాను దాని విషయంలో కూడా అనుమానం అవసరం లేదు. జి.ఒ నెం.34 గురించి సమగ్రంగా చర్చ జరిగింది. దాంట్లో, లిఫ్ట్ ఇరిగేషన్‌లలో 15 వేల ఎకరాలకు ఒక టి.యం.సి నీటిని వాడడానికి మనము అంచనా తయారు చేశాం. మైక్రో ఇరిగేషన్ రైతుల ఒప్పందం మేరకే,

కన్‌సెంట్ మేరకే అమలు చేస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయాన్ని రైతుల మీద రుద్దే ప్రసక్తే లేదని మేము చాలా కచ్చితంగా ఈ సభలోపల, బయట కూడా చెప్పాము. ఎందుకంటే కన్‌సెంట్ కాబట్టి దాని గురించి అనుమానం అవసరం లేదు. దానిని క్యాన్సిల్ చేయాల్సిన అవసరం లేదని మనవి చేస్తావున్నాను. కేంద్ర ప్రభుత్వం గాని రాష్ట్ర ప్రభుత్వం గాని డ్రిప్ ఇరిగేషన్ క్రింద 90 శాతం మేరకు సబ్సిడీ ఇస్తున్న విషయాలు దృష్టిలో పెట్టుకోవాలి. శ్రీరాం సాగర్ ప్రాజెక్టులో అన్నీ కూడా ఇరిగేటేడ్ డ్రై క్రాప్స్ అయినప్పటికీ కూడా, అక్కడ వరి నాట్లు వేసే పరిస్థితులలో ఇరిగేటెడ్ క్రాప్స్ వేసే పరిస్థితులలో, ఇరిగేషన్‌కు రెండవ దశ కాని, దిగువ ప్రాంతాలకు గాని నీరు లభ్యత లేనటువంటి పరిస్థితులలో ప్రాజెక్టులు కట్టి, కాల్వలు త్రవ్వి, అన్ని లక్షల ఎకరాలకు న్యాయం చేయలేకపోతున్నామనే భావన కూడా దృష్టిలో ఉంచుకున్నట్లయితే, ఈ మైక్రో ఇరిగేషన్ మీద వ్యతిరేకత ఉండదని నేను మనవిచేస్తున్నాను. అదికూడా తెలంగాణ ప్రాంతంలోనే వుంది. అందుకే ఈ విషయాలు దూరదృష్టితో చూడాలి తప్ప, స్వల్ప కోణంలో చూస్తే బాగుండదు. దయచేసి ఆ విధంగా చూడాలని నేను కోరుతున్నాను.

అదేవిధంగా పులిచింతల విషయంలో నల్గొండ స్పెషల్ డెప్యూటి కలెక్టర్ యూనిట్‌ని గుంటూరుకి మారుస్తున్నాననేది వాస్తవం కాదు. గుంటూరుకి మరో క్రొత్త యూనిట్‌ని మేము శాంక్షన్ చే శాము. భూ–సేకరణ త్వరితగతిన చేయడానికి ఇక్కడ ఉన్న యూనిట్‌ని ఇక్కడే వుంచుతాం. క్వాలిటీ విషయంలో ప్రస్తావన వచ్చి, గుండ్లవాగు కొట్టుకొని పోయిందన్నారు. ఈ విషయం పత్రికాముఖంగా గత అసెంబ్లీలో కూడా మాట్లాడాము. గుండ్ల వాగు ఒక మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు. ఇక్కడ కొన్ని విషయాలు మనము తెలుసుకోవలసిన అవసరం వుంది. చిన్ననీటి ప్రాజెక్టులు ఏవైతే వున్నాయో వాటిని 12 సంవత్సరాల వర్షపాతం మీద, 12 సంవత్సరాల నీటి ప్రవాహన్ని దృష్టిలో పెట్టుకొని డిజైన్ చేస్తారు. ఎందుకంటే కొద్ది ఎకరాల ఆయకట్టు అవుతాయి కాబట్టి, cost benefit ratio దానికి సమానంగా వుండాలి. ఈ ఒక్క ప్రాజెక్టు కాదు, చిన్న తరహా ప్రాజెక్టులన్ని కూడా 12 సంవత్సరాల నీటి ప్రవాహాన్ని ప్రమాణంగా తీసుకొని, నీటి ప్రవాహాన్ని గుర్తించి డిజైన్ చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్ట కూడా 21 వేల క్యూసెక్కులకు డిజైన్ చేయడం జరిగింది. దురదృష్టంమేమిటంటే ఈ ప్రాజెక్టు కట్టిన తరువాత, సంవత్సరానికి వచ్చే వర్షపాతంలో సుమారు 50 శాతం, ఒక్కటే రోజులో పడి, 31 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చేసరికి కొట్టుకొని పోయింది. ఇది క్వాలిటీ లోపం కాదు డిజైన్ లోపం. క్వాలిటీ లోపమని చెప్పడానికి ఆస్కారం లేదు. అందుకే మళ్లీ సి.డి.ఒ దీనిని మట్టి కట్ట కాకుండా, ఆ ప్రవాహం ఆ పరిమాణానికి కాంక్రీట్ డ్యామ్ అవసరమవుతుంది అనిచెప్పి, క్రొత్తగా మళ్లీ మొదలు పెట్టాం. ఇ.పి.సి విధానంలో కాంట్రాక్టర్ పనులు పూర్తి చేసిన రెండు సంవత్సరాల వరకు కూడా, నిర్వహణ బాధ్యత కాంట్రాక్టర్ మీదనే వుంటుంది, నిర్వహణా సమస్యలు ఏమి వచ్చినా కూడా కాంట్రాక్టరే బాధ్యులవుతారు. అందుకే ఈ నిర్మాణ కార్యక్రమాలలో ఇన్సూరెన్సుతోబాటు రెండు సంవత్సరాల మెయింటెనెన్స్ కూడా కాంట్రాక్టర్ల బాధ్యత కాబట్టి ప్రభుత్వం తిరిగి ఖర్చు పెట్టవలసిన అవసరం లేదనే విషయం గుర్తుపెట్టుకోవలసిన అవసరం వుంది.

రా.9.40

దీనిని భూతఅద్దంలో చూపించడం నిర్మాణాలు కొట్టుకుపోతున్నాయి, జలయజ్ఞం పూర్తి అయినది. ఎక్కడో ఫ్లయిఓవర్ కూలిపోతే వెంటనే ఆఘమేఘాల మీద జలయజ్ఞం కార్యక్రమాలు నిలుపదల చేయాలనే మాట మాట్లాడితే ఇది బాధ్యతారాహిత్యమా బాధ్యతో మాట్లాడుతున్నారా ఆత్మకు చెప్పుకోవలసిన అవసరం వున్నది. ఇల్లు కట్టుకున్నప్పుడు జరగవా, ఎన్ని సవరిస్తే ఇల్లు పూర్తి అవుతుంది. ఇది ఒక ఇల్లు .78 ప్రాజెక్టులు

43 వేల కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయి. ఇది ఏదో ఆషామాషీగా అపారపరిపాలన అనుభవం కల్గిన వ్యక్తులు చెబితే ఎట్లా నమ్మాలి, భావ్యమా ఇది. దీనిని ఏమి అనుకోవాలి ఈ ప్రాజెక్టులకు అడ్డంకులే అమకోవాలి కదా, ఈ యజ్ఞానికి విఘ్నాలు సృష్టిస్తున్నారని అనుకోవాలి కదా? ఈ మాట మేము అంటే తప్పుపడితే ఏమి చేయాలి? అందుకే ఈ విషయంలో దూరదృష్టితోటి చూడాలని మనవిచేస్తున్నాను. ఈ మైనర్ ఇరిగేషన్‌లో ఇప్పటికే ప్రపంచ బ్యాంకు1014 కోట్ల రూపాయలతోటి మూడు వేల చెరువులు పునర్నిర్మాణం జెబిఐసి క్రింద మధ్యతరహా ప్రాజెక్టులతోబాటు ఇవి కూడా పెద్ద ఎత్తున పునర్నిర్మాణ కార్యక్రమం . ఎంప్లాయిమెంటు గ్యారెంటీ స్కీమ్ చిన్న నీటిపారుదల రంగంలో చెరువులు, కుంటలు మరమత్తులకు పూడికతీసే కార్యక్రమం ఈ ప్రభుత్వంలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. రైల్వే ఎఫెక్టెడు ట్యాంక్సు గౌరవ సభ్యులు ఎవరో ప్రస్తావించారు. వాటికి ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నాము. రమణారెడ్డిగారు అనుభవంతో దేవాదుల విషయం ప్రస్తావించారు. దిలీపుకుమార్ నల్గొండ విషయంలో 200 టిఎంసిల నీరు కావాలని ప్రస్తావించారు. చాలా మంచిది, మంచి సూచన, మంచి డిమాండ్, ఎప్పుడో వస్తుందని అనుకున్నాము. ఈ డిమాండ్ ఎప్పుడువచ్చింది ప్రభుత్వం 195 టిఎంసిల నీటిని అవసరం అని గుర్తించి కార్యక్రమాలు చేపట్టాము. తరువాత వారి నాయకుడు 200 టిఎంసిలు కావాలని అన్నారు. మాకు కొత్త డిమాండ్ రావడం సహజమే. ఒక పని మొదలు పెడితే ఇంకొక కొత్త డిమాండ్ వస్తూనే వున్నది. పని మొదలు పెడితే డిమాండ్, నేను కాదనడంలేదు. ఇదే అసెంబ్లీలో చర్చకు వచ్చింది, ఆ ప్రస్తావన వచ్చింది. అసెంబ్లీలో 200 టిఎంసిలు కావాలని ప్రస్తావన వస్తే నేను అసెంబ్లీ ద్వారా అంతకుముందు ప్రభుత్వం ఏ ఏ పథకాలకు ఎంత కేటాయించింది చాలా స్పష్టంగా 175 టిఎంసిలు సబ్జెక్టు కరక్షన్ వన్ ఆర్ టు కంప్లీట్ డిటేల్సు కావాలంటే మీకు పంపిస్తాను. అదనపు నీటి వినియోగం ప్రజల అవసరాల మేరకు చేపడతాము కాదనే ప్రశ్నలేదు. అదే విధంగా నక్కలగండికి కూడా సర్వే, టెండర్సు పిల్చామనే మాట, ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని తెలియచేస్తుంది. ఎస్ఎల్‌బిసి పనులు మొదలు అవుతున్నాయి. ఇచ్చంపల్లి విషయం ప్రస్తావించారు. ఈ విషయంలో చాలా కష్టాలు ఉన్నాయి. తెలంగాణా ప్రాజెక్టు కాబట్టి తెలంగాణా ప్రజల మనోభావాలు, ఇది చేయాలనడంలో ఇమిడిపడి ఉన్నాయి. మీకు తెలుసు అయినప్పటికి ఇప్పుడు ప్రస్తుతం అంతరాష్ట్ర జల వివాదాలు ఏ రకంగా ఏ విధంగా ఉన్నాయి ప్రత్యామ్నాయ మార్గాలు ఏ విధంగా ఉన్నాయి, మహారాష్ట్రలో మాగ్జిమమ్ ముంపు అక్కడ అవుతుంది. కాబట్టి కాలయాపన జరుగుతున్నది. అయినప్పటికి ప్రభుత్వ పరంగా ఇప్పటికే వారితో చర్చించాము, లేఖలు రాస్తున్నాము, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి దగ్గరకు రమ్మనిమని కోరుతున్నాము. ఇది గతంలో ప్రస్తావించినారు. అది తప్పనిసరిగా ఆ విషయంలో చర్యలు తీసుకోబడుతాయి. డిటేల్డు ప్రాజెక్టు విషయాలు చెప్పాను. తరువాత ప్రాణహిత-చేవెళ్ల విషయంలో కూడా టెంటర్లు పిల్చి ఓపెన్ చేయడం జరిగింది. త్వరలో ఒప్పందాలు ఏర్పడుతాయి. ఎల్లంపల్లి విషయంలో కూడా మీరు ప్రస్తావించారు. పని పురోగతిలో వున్నది. పద్మరాజుగారు థర్డుపార్టీ చర్యలు విషయం ప్రస్తావించారు. ఆ విషయాలు ఇప్పటికే చేపట్టబడ్డాయి. బట్టివిక్రమార్క్‌గారు ఖమ్మం జిల్లాలో 4 లక్షల ఎకరాలు ఆయకట్టు కొత్త ప్రాజెక్టులు , ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ట్రైబుల్సుకు ప్రత్యేకంగా 50 శాతం అదనంగా ఇచ్చింది, గిరిజనులు గిరిజనేతర ప్రాంతాలకు తరలించబడితే లేదా మరో చోట 25 శాతం ఇచ్చే విషయం కూడా పథకంలో వున్నది. రాజలింగం గారు 1984 నుంచి వరద కాలువ విషయంలో ఆ ప్రాంతంలో ఉద్యమాలు జరిగాయి . ఉద్యమాలు తరువాత వచ్చిన ఇప్పుడు ప్రభుత్వం చేసింది చాలా చెప్పారు. దేవాదుల లోపల గండిగామ విషయంలో కూడా నాతో చర్చించారు. జాయింటు కలక్టరును ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా నియామకం చేయడం జరిగింది. వారు వెంటనే ప్రాజెక్టు స్థలానికి వెళ్లి కార్యక్రమానికి ఇబ్బంది లేకుండా చూడమని ఇప్పటికే ఆదాశాలు ఇచ్చాము. అవసరం అయితే వారితోబాటు నేను కూడా వెళ్లి ఆ ప్రాంతం సందర్శించి పనులు ఆగకుండా తప్పనిసరిగా చర్యలు తీసుకోబడతాయి.

తిప్పేస్వామిగారు ఎఐబిపి విషయంలో ఇతర ప్రాజెక్ట్సు బ్రీచెస్ విషయంలో కూడా ప్రస్తావించారు. వీటి అన్నిటిని కూడా కార్యక్రమాలు జరుగుతున్నాయి. రామిరెడ్డిగారు అభినందించారు రాళ్లపాడు విషయం పాత ప్రాజెక్టులలో ఆధునీకీకరణ కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ఇప్పటికే సమాధానం చెప్పాను. రాళ్లపాడు రిపేర్లు విషయం ప్రస్తావించారు. మెకానిక్‌ను గుర్తించే విధంగా చర్యలు తీసుకుంటాము ఈ విషయం కూడా నాదృష్టిలో వుంది, తప్పనిసరిగా మిమ్ములను కూడా ఆహ్వానిస్తాను అటువంటివి ప్రోత్సహించదు ప్రభుత్వం తప్పనిసరిగా చేస్తుంది. నీరు ప్రాజెక్టులలో నిల్వచేయకముందే పునరావాస కార్యక్రమాలు నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. భూసేకరణకు సుమారు 2400 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. పునరావాసానికి 65 కోట్ల రూపాయలు ఇప్పటికే ఖర్చు పెట్టింది. ఇంకా ఖర్చు చేయవలసిన అవసరం వున్నది. 2400 కోట్ల రూపాయలు చిన్న ఎమౌంటు కాదు. అందుకే ప్రభుత్వం అతి త్వరగా భూసేకరణ జరిపితే పెరిగే ధరలను దృష్టిలో పెట్టుకుని వారికి ప్రత్యామ్నాయంగా తీసుకొనే అవకాశాలు మెరుగుపర్చడానికి ఈ పథకంలో భాగంగా కన్‌సెంటు అవార్డు చేస్తున్నాము. అదే విధంగా మోహనరెడ్డిగారు ఈ ప్రాజెక్టుల విషయంలో అభినందించారు. నిజాంసాగర్ మోడ రైజేషన్ గురించి అడిగారు. మొన్ననే శాంక్షన్ ఇచ్చాము. చౌడిపల్లి హనుమంతరెడ్డి స్కీమ్ అడిగారు బహుశ 3,4 మాసాల్లో పూర్తి అవుతుందని నేను ఆశిస్తున్నాను. లక్షణరావుగారు సిఎజి రిపోర్టు లోని 57,58 పేజిలలోని విషయాలు ప్రస్తావించారు. మేము ప్రొద్దునే పత్రికల్లో చూశాము, పత్రికలతో కూడా చెప్పాము. ఇక్కడ కూడా విషయాన్ని చాలాస్పష్టంగా తెలుసుకోవలసిన అవసరం వున్నది. సిఎజి ప్రస్తావంచిన రెండు అంశాలలోనే సమాధానం కూడా వున్నదని మనవిచేస్తున్నాను. ఒకటి ఏమిటి ఎస్టిమేట్సు పెంచారు అనేది ఇది వాస్తవం కాదు. ఓపెన్ టెండరు సిస్టమ్‌లో అతి తక్కువ కోడ్ చేసిన సంస్థకు మాత్రమే నిర్మాణ పనులు అప్పచెప్పబడతాయి, ఆ ఎమౌంటు ఫ్రీజు అయిపోతుంది. అది పెంచే అవకాశమే లేదు. ప్రాజెక్టు పనులకు ఆలస్యం కావడానికి ఆ నివేదికలో భూసేకరణ కారణమని అన్నారు. ఆ మాట వాస్తవం . భూసేకరణ కారణం అయినప్పుడు నిర్మాణ సంస్థలు పనిపూర్తి చేయకపోతే లిక్విడేటర్ దగ్గర డ్యామేజస్ ఎలా వసూలు చేస్తారు? కోర్టుకు పోతే ప్రభుత్వ పరువుపోతుంది. మనం భూమి ఇచ్చి పనిచేయకపోతే లిక్విడేటర్ దగ్గర డ్యామేజస్ వసూలు చేయాలి. మనం భూమి ఇవ్వలేదని ఒక రకంగా చెప్పుకుంటే లిక్విడేట్ డ్యామేజస్ 36 కోట్ల రూపాయలు అంచనా వేశాము వసూలు చేయలేదంటే దీనికి రాతపూర్వకంగా సమాధానం పరిష్కార మార్గం .

మిస్టర్ చైర్మన్: దాంట్లో ఏమన్నారు అంటే ఆబ్‌సెన్సు ఆఫ్ అస్యూర్డు పవర్ రిపోర్టులో అది వున్నది, అది అడిగారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, నేను ప్రస్తావన చేయలేదు కాని ఆ విషయం వున్నది. అందుకే లిఫ్టు ఇరిగేషన్ క్రింద గోదావరి జలాలు ఎగువ ప్రాంతం లేకపోతే కృష్ణా జలాలు ఎగువ ప్రాంతానికి లిఫ్టు ఇరిగేషన్ తప్ప మోక్షం లేదు. నీరు క్రిందకు పారుతుందని కాని మీదకు పారదు. కాని కొంతమంది ఇంకా ఏదో మాట్లాడుతున్నారు బయట, నేను అంశం ప్రస్తావించదల్చుకోలేదు. రాష్ట్రంలో జల విద్యుత్ కేంద్రాలు నెలకొల్పే సంకల్పంతో పులిచింతల ప్రాజెక్టులో జల విద్యుత్ కేంద్రం, పోలవరంలో 960 మెగావాట్లు విద్యుత్ కేంద్రం , మిగతా ప్రాజెక్టులలో జల విద్యుత్ కేంద్రాలు మొత్తం కూడా 1700, 1800 మెగావాట్లు జల విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాము. 1780 మెగావాట్లు గ్యాస్, బొగ్గు ఆధారిత ప్రాజెక్టులు కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చేపడుతున్నాము. వరంగల్ జిల్లాలో భూపాలపల్లిలో 500 మెగావాట్లకు పనులు ముమ్మరంగా కొనసాగడం, రెండవ దశ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇవి అన్ని కూడా చర్చించబడ్డాయి.

అందుకే అస్యూర్డు పవర్ లేదనే విషయం వాస్తవం కాదు. ఇవి తప్పనిసరిగా ఆలోచించి చేశాము అనే మాట ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. సుధాకరరెడ్డిగారు కొత్త రిపోర్టు ఏమిటి? దేవాదుల విషయంలో త్వరగా పూర్తి చేయాలనే విషయం ప్రస్తావించారు. వెంకటరామిరెడ్డిగారు నిజాంసాగర్, సింగూరు విషయాలు ప్రస్తావించారు, గతంలో సభ దృష్టికి తీసుకొని వచ్చినందుకు చాలా సంతోషించాను. నిన్ననే అధికారులతో మాట్లాడడం దీనికి కావలసిన నీటిని విడుదల, శాశ్వత ప్రాతిపదికన సింగూరు జలాలు వాడుకొనే రీతిలోపల చర్యలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. మీరు ఇచ్చిన సలహా చాలా మంచి సలహా, ఈ సలహా గతంలో అధికారులకు వచ్చివుంటే కొంతమేలై ఉండేది. ఏమైనా మీ సలహావల్ల మా డిపార్టుమెంటుకు చలనం కల్గింది. ఇప్పటికే మెట్రో వాటర్ వర్క్స్ వారు మున్సిపల్ సెక్రటరీ సంబంధించిన వాళ్లతో సమావేశం జరిగింది నిన్ననే, ఆ రిపోర్టు కూడా నేను మీకు తెలియచేస్తాను. ఈ విషయంలో ఎవరికి అభ్యంతరాలు వుండకూడదు . (
రా.9.50

అదే విధంగా మాది ఒకటే లక్ష్యం. రాజుల కాలం నుండి, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఈ రాష్ట్రంలో కేవలం కోటి ఇరవై, కోటి ముప్పై లక్షల ఎకరాల్లో ఇరిగేషన్ వ్యవస్థ ఉంటే, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత కోటి ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యం తీసుకుని రావాలనే లక్ష్యంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని మొదలుపెట్టాము. ఇది చాలా పెద్ద ప్రయత్నం. ఈ ప్రయత్నానికి అందరి సహకారం ఉండాలని, అడ్డంకులు సృష్టించవద్దని, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడ కూడా ఇతరులతో రాజీ పడవద్దని చేతులెత్తి నమస్కరిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్. ఇ.పి.సి. విధానం చాలా బ్రహ్మాండంగా ఉందని, ఫూల్ ప్రూఫ్ విధానమని మీరు అంటున్నారు. Whatever it is, I appreciate your marathon reply. నేనేమంటున్నాను అంటే, ఏదయితే వంద కోట్ల రూ.ల ప్రాజక్టు రిపోర్టును మీరు దాన్ని రూ. 200 కోట్లు, రూ. 300 కోట్లు చేసి ఆ రకంగా జలయజ్ఞాన్ని ధన యజ్ఞంగా మార్చారని నేను ఇంతకు ముందు అన్నాను. దానికి సపోర్టుగా మీరు ఇందాక కోట్ చేయని సి.ఏ.జి. రిపోర్టులోని 61వ పేజిలోని ఒకే ఒక వ్యాక్యాన్ని మీకు చదివి వినిపిస్తాను.

" ఇ.పి.సి., టర్న్ కీ ప్రాతిపదికన పనులు చేపట్టిన కంట్రాక్టర్లకు తమ స్వంత డిజైన్లు, డ్రాయింగులు ప్రకారమే పనులు చేసేందుకు వీలు కల్పించారు. ఆ విధంగా కన్సల్టెంట్లు తయారుచేసిన అంచనాలు, చివరకు *ఆమోదం పొందిన డిజైన్లు, ఆ డిజైన్ల ఆధారంగా వాస్తవంగా జరిగిన పనులకు ఒక దానితో ఒకటి పొంతన లేకుండా ఉన్నాయి " సాక్ష్యాత్తు సి.ఏ.జి.* ఇచ్చిన నివేదికలో ఉంది. అందుకని మీ అంచనాలు తప్పు అని, ఇ..పి.సి. విధానంలో లోపాలున్నాయని మీకు చెపుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మంచి అంశాన్ని ప్రస్తావించారు. దాన్ని నేను ఆహ్వానిస్తున్నాను. ప్రాథమికంగా నేను ఇప్పుడే మీడియా వారికి కూడా చెప్పాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : నేను కూడా సి.ఏ.జి. గురించి చెప్పాను. అందులో 16 పేజీల్లో ఎక్కువ భాగం ఆక్షేపణలే ఉన్నాయి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సిఏజి లో ఆక్షేపణలు గాక, అప్రిసియేషన్స్ ఎక్కడ ఉంటాయండీ? అది మానిటరింగ్ సంస్థ. ఈ ఆక్షేపణల్లో ఏ మాత్రం నిజం ఉందో ప్రభుత్వం వివరణ ఇచ్చిన తరువాత, సిఏజి మళ్లీ రిపోర్టు ఇస్తుంది. అది కూడా చూస్తే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : ఆడిట్ రిపోర్టు కూడా ఉంటుంది కదా !

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : రెండూ ఉంటాయి. పాత వ్యవస్థ, పాత పద్ధతులు, కొత్త వ్యవస్థ కొత్త పద్ధతులు. మేము ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం చేస్తున్నప్పటికీ కూడా, డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఇరిగేషన్ అధికారులకు రెండు రోజులు, మూడు రోజులు ఇ.పి.సి. విధానం మీద ట్రైనింగ్ ఇచ్చాం. ఇంకా ఇస్తున్నాం. ఇంజనీర్లతోపాటు, ఫైనాన్స్ వారికి, ఇతర సంస్థలకు కూడా ఈ విధానంలో ఎలాంటి మార్పులు, పద్ధతులున్నాయి, వాటిని మనం ఎట్లా అన్వయించుకోవాలో సుశిక్షితులైన నిపుణులకు శిక్షణ ఇస్తున్నాం. సి.ఏ.జి. ఆక్షేపణలు తెలియచేసింది. వాటికి సమాధానాలు కూడా ఉంటాయి. ఆక్షేపణలే ఆరోపణలు అనుకోవడం, వాస్తవం అనుకోవడం సమంజసం కాదు. ఆ అవకాశం లేదు. రూ. 100 కోట్లను రెండొందలు, మూడొందలు చేసే దానికి అవకాశం లేదు. అందుకే ఎల్ –1 అంటే ఏమిటి, నిర్దిష్ట కాలపరిమితిలో ఆ అమౌంట్‌కు చేయవలసిన అంశాల్లో పాత పద్ధతులకు, దీనికి వ్యత్యాసం ఉంది. కాబట్టి ఆ అవగాహన కోసం మరింత సమయం పడుతుందేమో. మేము మా చర్యల ద్వారా, మా వివరణల ద్వారా తప్పకుండా సమాధానం ఇస్తాం. అయితే ఏ మాత్రం అభ్యంతరాలు ఉండకుండా చూసే పద్ధతులు అవలంభిస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : శాసనపరిషత్తు మూడవ సమావేశానికి సంబంధించిన స్టాటిస్టిక్స్ చదువుతాను.

## శాసన పరిషత్తు మూడవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Council sat. | ::: | 09 |
| 2. | No. of Hours for which the Council worked. | ::: | 30 hrs 51 Minutes |
| 3. | No. of starred Questions answered orally. | ::: | 81 |
| 4. | No. of Short Notice Questions answered. | ::: | 09 |
| 5. | No. of answers to starred Questions placed on the Table of the House on 20.11.2007. | ::: | 118 |
| 6. | No. of Un-Starred Questions placed on the Table of the House on 20.11.2007. | ::: | 14 |
| 7. | No. of Notices under Rule 311 and Statements made by a Ministers | ::: | 02 |
| 8. | No. of Supplementaries. | ::: | 262 |
| 9. | No. of answers to SNQs placed on the Table of the House on 20.11.2007. | ::: | 12 |
| 10. | No. of Notices under Rule 70 admitted and Statements made by the Ministers. | ::: | 03 |
| 11. | No. of Speeches made by the Members. | ::: | 112 |
| 12. | No. of Statements made by the Ministers. | ::: | 23 |
| 13. | No. of Bills Passed. | ::: | 14 |
| 14. | No. of Short Discussions. | ::: | 02 |

**PARTY POSITION IN THE COUNCIL AS ON 20.11.2007**

| | | | |
|---|---|---|---|
| 1. | Indian National Congress | ::: | 38 |
| 2. | Telugu Desam Party | ::: | 13 |
| 3. | Telangana Rashtra Samithi | ::: | 03 |
| 4. | Communist Party of India (Marxists) | ::: | 01 |
| 5. | Communist Party of India | ::: | 02 |
| 6. | All India Majlis Ittehad-Ul-Muslimeen | ::: | 01 |
| 7. | Progressive Democratic Front | ::: | 07 |
| 8. | Democratic Peoples Front | ::: | 04 |
| 9. | Independents | ::: | 06 |
| 10. | Nominated | ::: | 12 |
| 11. | Vacant | ::: | 03 |
| | **Total** | ::: | **90** |

MR. CHAIRMAN: Now, with the consent of the House, I adjourn the House sine die.

(Then the House adjourned sine die at 9.56 p.m. sine die)